C

శ్రీరస్తు.

సమారకుమారవిజయము

పుష్పగిరి తిమ్మనకవి ప్రణీతము.



చెన్నపురి:

వావిళ్ళ రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్ వారిచే

ప్రకటితము.

1929.

894.827
THI

All Rights Reserved.

G.I

సవిూరకువరవిజయము

పుష్పగిరి తిమ్మనకవి ప్రణీతము.

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11096

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11096

చెన్నపురి:

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే
ప్రకటితము.

1929

All Rights Reserved,

894.8271
THI

Printed at
the "VAVILLA" Press,
Madras.—1929.

V. R. M. LIBRARY
V. R. M. LIBRARY
D. F. R. I.
Acc. No.

AOUA104B112

ఉపోద్ఘాతము.

శ్రీకృష్ణభగవానుఁడు గీతలలో నత్యుత్కృష్టపదార్థమునుండి యతినికృష్టపదార్థమువఱకును గలవిశేషాంశములు తనస్వరూపముగా వేర్వేఱ విభజించి చెప్పుచుఁ జెప్పుచుఁ గట్టకడ కొక్కమాటలో బ్రహ్మాండ మంతయు నిమిడి పోవునట్లుగా

"యద్య ద్విభూతిమత్సత్వం శ్రీమదూర్జితమేవ వా,
తత్తదేవావగచ్ఛ త్వం మమ తేజోంశసంభవమ్."

అని తనవిశ్వరూపమును ప్రకటించి యున్నాఁడు. దీనింబట్టి చూడఁ బ్రతివ్యక్తియందును భగవదంశ మంతో యింతో యిమిడియే యున్న దని చెప్పక తప్పదు. ఇట్టిచో వివేకవంతుఁడగుపురుషునియెడ భగవదంశ మున్న దనుటలో సందియము లేదు. అంతో యింతో భగవదంశము కలవా రయ్యును దామసగుణసంభూతు లైనవారి విషయమటుంచి సాత్త్వికులును, వివేకవంతులు నగుప్రతివారును దాముజన్మ మెత్తినందుల కేదో యొకరూపమున సార్థక్యమును సంపాదింపవలె ననియే ప్రయత్నించుచుందురు. ఆప్రయత్నములును నొక్కరూపము లేకాక యనేకరూపములుగా నుండెడుఁగానఁ దలాయొకరీతిని వారివారికిం గలప్రజ్ఞావిశేషమునుబట్టి పచరింపఁబడుచుండును. అట్టివానిలోఁ గృతి నిర్మాణ మొకటి. ఐహికాముష్మికసంపాదకము లగుసన్నికార్యములలోను నియ్యదియే శాశ్వతము. కనుకనే ప్రపంచస్థాయి భావమునకిది యాధార మగుచున్నది. ఇప్పటి కెన్నఁడో జరిగిన వైన నేమి నేటి దాఁక నాఁటిపరిస్థితులను గన్నులఁ గట్టినట్లు పొడకట్టఁ జేయున దిదియే యయ్యేఁగాని మఱొకటి గాదుగదా! అట్టి లోకోత్తరకార్య మొనరించి మృతజీవులైయున్న కవిమహాశయులలో సమీరకుమారవిజయ

మనునేఁడాశ్వాసముల యీప్రబంధమును రచించి శ్రీరామచంద్రున
కర్పించి లబ్ధప్రతిష్ఠుఁడైన లోకోత్తరపురుషుఁడు

పుష్పగిరితిమ్మన్న

యొకఁడు. ఇతఁడు వైదిక శాఖాబ్రాహ్మణుఁడు. ఇంటిపేరు పుష్పగిరివారు. ఆశ్వలాయనసూత్రము. విశ్వామిత్రగోత్రము. తండ్రి అప్పనార్యుఁడు తల్లి ఓబుళమ్మ. అగ్రజులు వేంకటకృష్ణయ్య, వేంకటకవి. వీరిలోఁ బెద్ద వాఁడు బ్రహ్మవేత్త. రెండవవాఁడు కవీశ్వరుఁడు. మన తిమ్మకవి శ్రీ హనూమత్పాదసేవాగతాధ్యాత్మతత్త్వ కవిత్వనఁ హత్త్వవిదుఁడు. ఈ విషయము పీఠిక 12-వ పద్యమువలనఁ దెలియఁబడుచున్నది. ఇతనియను భవమునుబట్టిచూడ నీతఁడు కేవలము కవియును, గేవలము వేదాంతియే గాక యోగశాస్త్రమునందును, మంత్రశాస్త్రమునందును, సగుణనిర్గుణో పాసనయందును, గానశాస్త్రమునందును మిగులఁ బ్రవీణుఁడని పీఠిక 21-గద్య. షష్ఠాశ్వాసములోని మంత్ర-గానవిద్యాపరీక్షలు-వీనివలన స్పష్ట మగుచున్నది "ఈకవినివాసస్థలము నెల్లూరిమండలములోని మోడె గుంట (కోవూరు తాలూకా) యయినట్లు నెల్లూరిమండలచరిత్రసంగ్రహ మునందు వ్రాయఁబడి యున్న" దనియు, "నీకవి పదునెనిమిదవశతాబ్ది మధ్యము ౧౭౫౦ మొదలుకొని ౧౭౯౦వ సంవత్సరమువఱకును కవిత్వరచన చేసి యుండవచ్చు" ననియు నాంధ్రకవులచరిత్రములో వ్రాయఁబడియున్నది ఇతని కిష్టదైవము హనుమంతుఁడు. తనయిష్టదై వమే గురువుగా దయచేసి తనకుఁ దత్త్వమస్యాది మహావాక్యముల కర్థ మెఱుకపఱచె నని

"స్వప్నమున మున్ను నాకు సాక్షాత్కరించి, తత్త్వమస్యాదివాక్యసంతతికి నర్థ
మెఱుకచేసినగురుఁడ నేనే యటంచు, నానతిచ్చినహనుమంతు నభినుతింతు."

(పీఠి. 7.)

అని తత్కృతజ్ఞతగాఁ జెప్పికొనియున్నాఁడు. ఇటఁ బ్రసంగసంగతిచే వచ్చినది గనుక స్వప్నవిచారమునుగుఱించి యించుక ముచ్చటించుట యప్రస్తుతము గా దని తలంచుచున్నాను.

స్వప్నవిచారము.

ఇటీవల నాధునికవిమర్శకులు తఱచుగాఁ గృతికర్తలు తమ కృతులయందు నిరూపించుకొనిన స్వప్నప్రసంగములం గూర్చి హేళన సేయుచున్నారు. ఇతఁగపూర్వస్థితి యెట్లుండెనో యని శంకించుట కిట్టి హేళనలు కస్పట్టకపోవుటచే నపు డొకవిధ మైనయాస్తికత్వ మాస్వప్నభాగమున నున్న దనియే మన మూహింపవచ్చును. ఇందుల కప్ప కవి స్వప్నమును నహో బలవండితుఁడు బలపఱచుటయే నిదర్శనము. ఇందులో నాత్మగౌరవార్థ మయియే యిదియు నొక్కవిషయముగాఁ గల్పించి యెవరిమట్టునకు వారు పూర్వపూర్వులం జూచుకొని పులిని జూచి నక్క వాఁత బెట్టుకొన్నట్లు తమతమకృతులయందుఁ గూర్చు చున్నా రేగాని యింతయు నిజమా యని పాఠకలోకమునకు లేనిపోని మిథ్యాత్వబుద్ధిని గల్పించునంతఁ యగుచున్నది. ఈవిషయమై నితాంతము విచారించి చూచినచో నాహారనిద్రాభయాదులు గల ప్రతిప్రాణికిని స్వప్నావస్థ యున్న దనియే చెప్పక తప్పదు. ఇట్లని వివేక విశిష్టు లైనమానవుల కెవరియంతరాత్మకు వారికే తెలియకపోదు.

స్వప్న మనఁగా నది యెక్కడనుండియో యకస్మాత్తుగాఁగాని, యొకరిచ్చినదానఁ గాని వచ్చునదిగాదు. అది మనోవ్యాపారమునుబట్టి కలిగెడు నొకానొకయవస్థావిశేషము. దత్తరామపండితుఁడు స్వప్న ప్రకాశికలో స్వప్నమునుగుఱించి చెప్పుచు స్వప్నమువచ్చుటకుఁ గారణముల నిట్లు చెప్పియున్నాఁడు—

"మనోవహానాం పూర్ణత్వా ద్దోషైరతిబలైస్త్రిభిః,
స్రోతసాం దారుణాత్ స్వప్నాత్ కాలే పశ్యత్యదారుణాన్."

(మనస్సు సంచరించుటకు యోగ్యము లగునాడులయందు వాత పిత్త శ్లేష్మములు విషమముగ సంచరించుటవలనఁ గలిగినదోషములచే శుభా శుభము లగుస్వప్నములు గలుగును.)

"సర్వేంద్రియాణాం విరతే మనోఽనుపరతం యది,
విషయేభ్యస్తదా స్వప్నం నానారూపం ప్రపశ్యతి."

(విషయేంద్రియము లన్నియుఁ దమతమవ్యాపారములను జాలించి

యుండ మనస్సునకుమాత్రము వ్యాపారము గలిగి యుండునపుడు నానాస్వప్నములు గలుగును.)

ఇట్లు గలిగెడిస్వప్నములును,

"దృష్టశ్రుతోఽనుభూతశ్చ ప్రార్థితః కల్పితస్తథా,
భావికో దోషజశ్చైవ స్వప్నస్సప్తవిధో మతః."

(1. పగలు గనినవస్తువు రాత్రి నిద్రలోఁ గనఁబడినచో దృష్టస్వప్నము, 2. ఇదివఱకు వినినమాట నిద్రలో వినఁబడినచో శ్రుతస్వప్నము, 3 మేలుకొనినపుడు దా ననుభవించినవస్తువులు నిద్రలో ననుభవించినచో అనుభూతస్వప్నము, 4 మేలుకొనినపుడు కోరినవస్తువును నిద్రలోఁ జూచినచోఁ బ్రార్థితస్వప్నము, 5 పగలు కల్పించినవస్తువు రాత్రి నిద్రలో గనఁబడినచోఁ గల్పితస్వప్నము, 6 ఇదివఱకెప్పుడును నెఱుఁగనివస్తువును నిద్రలోఁ జూచినచో భావికస్వప్నము, 7 వాతపిత్తశ్లేష్మప్రకోపమువలన నిద్రలో నొకవస్తువును జూచినచో దోషజస్వప్నము.) అని యేడువిధము లని నిర్వచింపఁ బడి తదంతర్భేదములు కావలసినన్ని పెరిఁగిపోయినవి. కనుక నంతర్జ్ఞానేంద్రియవ్యాపారము లున్నంతవఱకును స్వప్నములు గలుగుచుండుట నైజమే యని తలఁచుటకు సందేహము లేదు. ఇది యొక బూటకమే గాని యందఱకును నొక్కమాదిరిస్వప్నములే గల్గునా? యని శంకించుటకు మనస్సు పాఱువోవచ్చును. అందఱకును గల్గు సంకల్పాదు లన్నియు నొక్కపోలికవేగాన నట్లు కలుగవచ్చునని సమాధానము చెప్పుట యటుంచి

"ఏకపత్న్యశ్చ కుశలాస్తిస్రే సుప్తాః ప్రయతమానసాః,
నిశాన్తే పశ్యతి స్వప్నం శుభం వా యది వాఽశుభమ్."

(స్వప్నమును గోరువాఁడేకవస్త్రధారి యై నిర్మలహృదయముతో దర్భాసనముపైఁ బరుండెనేని వేకువజామున శుభస్వప్నమును గాని యశుభస్వప్నమును గాని గాంచును) అని కావలెనని స్వప్నమును జూడవలె ననుకొన్న నిట్లు చేయవలసిన దని స్వప్నప్రకాశికలోనే చెప్పఁబడినది. ఇట్టిపరిస్థితులలో సాంప్రదాయసిద్ధముగ వచ్చుచున్న

యాస్తిక్యబుద్ధి గల్గి యిష్టదైవ మని యొండొక దేవుని నమ్మినవారల కాయిష్టదైవము స్వప్నావస్థలో సాక్షాత్కరించి తనభక్తుని నేదే నొక రూపమున ననుగ్రహించుననుట కల్ల యని మనము మనయాత్మ సాక్షీకముగాఁ జూచుకొని బూటకముగాఁ దలఁచుటకంటె "నేపుట్టలో నేపామున్నదో" యని తలఁచి తద్విశ్వాసిజనుల కుండు విశ్వాసమును భంగపఱుపకుండుటయే భావ్యమని యింతదూరము మనవిచేయవలసి వచ్చినది. ఈవిధముగనే మనకవియును బ్రయత్నపూర్వకముగ స్వప్నము దెప్పించుకొని భగవత్సాక్షాత్కృతిం బడసినట్లు పీఠికలో౭౦ నుండి తెలియఁబడుచున్నది. నిజమును డాఁచినఁ జెప్పఁ జాలము గాని యిందులోని సత్యాసత్యములను నిర్ణయింపవలె నన్న నింతకును దన్మయత్వముండవలయును. మఱియొక్క మనవి. ఇందఱికిని నిట్టి కలలే వచ్చుననుట యసంగత మందు రని ముందే మనవి చేసి యున్నాను. ఒకటి యాలోచింపవలసి యున్నది వారివారి కాలమున నున్న జనసంఖ్యలు నీనాఁడు మనకు లెక్కకు వచ్చువా రుద్దిష్టకవులును,—వారిచేఁ దెలుపంబడినవారును—ఇంతియే గాని తదితరులు లెక్కకు రారుగదా! అంతమందిలో నొకరిద్దఱుగా వచ్చుచు నీనాఁటికి మొత్తమునకు వచ్చిన కొలఁదిమందియును 'లోకోత్తరపురుషు లగుటవలన వా రందఱికిని నొక్కటే స్థితిఁ బట్టుట యసంగతము గాని, కల్పితము గాని కా దని నమ్మవచ్చును. రామాయణములోఁ ద్రిజటకు స్వప్నము వచ్చినట్లు స్వప్న వృత్తాంత మున్నది గదా! హరిశ్చంద్రుఁడును, ఉషాకన్యయుఁ గలగాంచినారుగదా! ఇటీవలఁ గాదంబరీ దశకుమారచరిత్రాదులలోఁ దత్సంగ మున్నది గదా! కనుకఁ దిమ్మకవికిఁ దనయిష్టదైవమే గురువుగా వచ్చి వేదాంతమును బోధించె ననుట సత్యమనియే భావింతము.

ప్రబంధనిర్మితిమీమాస

"ఏకశ్శబ్దస్సుప్రయుక్తస్సమ్యఙ్జ్ఞాతస్స్వర్గే లోకే చ కామధుగ్భవతి"

(సుష్ఠురూపముతో నొక్కశబ్దమును బ్రయోగించినవాఁడును, ఒక్కశబ్దమును లెస్సగాఁ దెలిసికొనినవాఁడును స్వర్గమునందును, నిహలోకమునందును నభీష్టఫలభాజకుఁ డగుచున్నాఁడు) అని శ్రుతి. సాహిత్యదర్పణములో విశ్వనాథకవిరాజు కావ్యమహిమను దెల్పుచు

"చతుర్వర్గఫలప్రాప్తిస్సుఖాదల్పధియామపి,
కావ్యాదేవ యతస్తేన తత్స్వరూపం నిరూప్యతే."

అని చెప్పి తనచెప్పినది ప్రాచీనసమ్మతమే యనినమ్మకమును పుట్టించుటకై

"ధర్మార్థకామమోక్షేషు వైచక్షణ్యం కలాసు చ,
కరోతి కీర్తిం ప్రీతిం చ సాధుకావ్యనిషేవణమ్."

అని పురాణవాక్యమును నుదాహరించి యున్నాఁడు. ఇట్టిసుభాషిత ములు వినినతరువాతఁ బ్రతివానికిని దత్ఫలాపేక్ష గలుగుచుండుట సహజమైయుండఁగాఁ దత్ఫలప్రాప్తికి సాధనభూత మైన కవితాకలా విలాసముగలవానికిఁ గల్గుననుట వింత గాదు. కనుకనే ప్రతికవీశ్వ రుఁడును దా నొక్కకృతిరచన చేసి తన్మూలమునఁ దనజన్మము సార్థ కము చేసికొనవలయు నని యూహించుచున్నట్లు తెల్పికొనియు న్నాఁడు అట్టియాస్తికతాపరాయణులగు మహనీయులవాక్యములు కాలదోషముచే మనకు వెగటనిపించి హేళనక్రిందికి దిగుచున్నవి. కాని వారికున్నతన్మయావస్థలో నేయించుకంతేని మనమును బాల్గొని నచో నందలియార్థ్యత మెఱుకపడక పోదు. ఇట్టిప్రబంధనిర్మిమాప యీకవిమహాశయునకును గలిగినట్లును, ఇష్టగోష్ఠిలో దానిని జీవబ్రహ్మై కత్వనిరూఢమనస్కులును, అంతర్ముఖులును, దనకు హితులు నగు తన యన్న వేంకటకృష్ణయ్యకును, తొడిపర్తి కేశవపెరుమాళ్లకును, ప్రబల రఘుపతికిని దెలిపి వారి ప్రోత్సాహనుం బడసినట్లును (పీఠిక 13) విశదీ కరింపఁబడినది.

ప్రబంధనిబంధనములు.

సాధుకావ్యరచనవలన దుర్లభం బగుచతుర్వర్గఫలప్రాప్తి కల్గు నని నిర్వచించినపెద్దలవాక్యముపై విశ్వాసము గలవాఁడు తక్కటివా నికంటెను సాధ్య మైనంతలో సులభముగనే ఫలప్రాప్తి గలుగునట్టి సత్కావ్యనిర్మాణమునకుఁ గడంగకపోఁడు కడంగినపుడు తల్లక్షణము లను, దన్నిబంధనములను ననుసరింపక తప్పదు. ఆపద్ధతి యాకాలమున విశేషగౌరవపదవిలో నుండె నని మన మూహింపవలసినదే గాని యీనాఁటి దేశ-కాల-వ్యక్తిపరిస్థితులకు సరిగాలేదని వానిని నిందిం చినదానఁ బ్రయోజనము లేదు. కవికాలమేదో, తత్ప్రవర్తన మెట్టిదో,

తత్కాలపరిస్థితు లెట్టివో నిర్ణయించుకొని మనమును దత్కాలపు వారమే యయి చూచినచో సర్వమును గోచరింపక మానదు.

మహాకావ్యమునకు

క. "పురసింధునగర్త్వినశశి, సరసీవనమధురతిప్రసంగవిరహముల్
పరిణయ త్రనయోదయ నయ, విరచనయాత్రాజిదూత్యవిభువర్ణనముల్."
(నరసభూ. ద్వి. 166.)

అనునష్టాదశవర్ణనములు సమగ్రముగాఁ గాని, యీషదల్పముగ నసమగ్రముగాఁ గాని యుండవలయు నని లక్షణకర్తలు నిబంధించి యున్నారు. అప్పకవి 22 వర్ణన లుండవలె నన్నాఁడు. (చూ. అప్ప. ప్ర. 28) ఇంతకును

"వాక్యం రసాత్మకం కావ్యం దోషాస్తస్యాపకర్షకాః,
ఉత్కర్షహేతవః ప్రోక్తా గుణాలంకారరీతయః." (సాహి. ద. ప్ర. పరి.)

అని విశ్వనాథపండితుఁడు నిర్వచించి యున్నాఁడు. కనుకఁ గావ్యనిబంధనములకు లోఁబడినప్పుడు సాధ్యమైనంతవఱకు నపకర్షకహేతువులైన దోషములకుఁ జోటీక, యుత్కర్షహేతువు లైనగుణాలంకార రీతులనే పొసఁగించుచుఁ బ్రబంధనిర్మాత తనకల్పనాచాతుర్యమున నేమి, మఱొక్కటనేమి యెట్లయినను "సమానానా ముత్తమశ్లోకో అస్తు" అన్నట్లు గడంగఁ జూచును. ప్రాచీనలక్షణముల నుల్లంఘించుటచే మహాకావ్యత్వమునకు భంగము వాటిల్లు నని పాటించినవారు పూర్వులు. అవి మనముక్కునకు సూటిగా లే వని యాయాయంశముల నెత్తితప్పి వట్టుట యంత సమంజస మనిపింపదు. ఈప్రబంధనిర్మాతయుఁ బ్రాచీన నియమములను సమగ్రముగాఁ బాటించి కృతార్థుఁ డైనవాఁడు.

గ్రంథకర్తృత్వము.

నెల్లూరుమండలములో నేకకాలమున నొక తావునుండియే యీప్రబంధరాజముతోపాటు బయలుదేఱినమహాప్రబంధములు మఱి రెండు గలవు. కంకంటి పాపరాజుగారి యుత్తరరామాయణ మొకటి. ధరణి దేవుల రామమంత్రిగారి దశావతారచరిత్ర మొకటి. ఈరెండు ప్రబంధములను గూడఁ బుష్పగిరి తిమ్మనయే రచించి వారి కొసఁగెనని

కొంద అనుచున్నా రనియుఁ, బుష్పగిరి తిమ్మన్న ప్రౌఢకవి యగుట చేతను, అందఱును నొక్కదేశములో నుండుటచేతను నిట్టిప్రవాదము గలిగినదే గాని కవిత్వశైలిని బట్టిచూడ నీగ్రంథకర్తృత్వారోపణము నిరాధారమనియు, నందులోను బాపరాజునకు మాత్ర మితఁడు సహాయుఁ డైనాఁడే గాని దశావతారచరిత్రములో నేమాత్రమును నీతనికి సంబంధము లేదనియు వీరేశలింగం పంతులవారు కవులచరిత్రలో నిర్ణయించి, యుత్తరరామాయణకర్తృత్వారోపణమునకు లోకప్రవాద మిట్లున్నదని వ్రాసియున్నారు.-"కంకంటి పాపరాజు ప్రళయకావేరీపట్టణ ములో నవినీనుగా లౌక్యాధికారమం దుండినవాఁడు ఆకాలమునందే యీయనవద్దఁ బుష్పగిరి తిమ్మన్న కొంతఋణముచేసి యీయప్పు తీర్వలేక యీపుస్తకమును దానిక్రిందఁ జేసి యియ్యఁగా ౧౭౯౦ వ సంవత్సర ప్రాంతమున నుత్తరరామాయణనుమ బాపరాజు తనపేరితోఁ బ్రచురిం చెనని చెప్పు చున్నారు.".అని, "లేనిది పుట్టఁబోదు అనునది కొంతవఱకు నిజమని యాలోచించినచో నిది కూడఁ బొసఁగవచ్చును. కావ్యం యశ సేఽర్థకృతే..." అని యున్నది గదా! కంకంటిపాపరాజు ధనాఢ్యుఁ డై యుండి తనసహాశ్రోతకుఁ గొంత ధనసాహాయ్యము చేసి తానును దన సహాశ్రోత యంతవాఁడే యగుటం దన్నిష్కృతియనుపేరిటఁ బ్రబంధము చేసి యీవలసిన దని యన్నను నసవచ్చును. లేదా గ్రంథము వ్రాసికొని వచ్చి యిది దానికి సరిపుచ్చుకొనవలసిన దని కోరఁగా నొప్పుకొని యైన నుండవచ్చును. ఇరువురిమనస్సు లొక్కటి యైనప్పు డెట్లు చేసినను జేయవచ్చును. ఈయూహావలన మహాప్రౌఢ ప్రబంధకర్త యగుపాపరాజున కసమర్థత్వము నారోపించుట గాదు. ఆతఁడు "చతుర్విధానవద్యకవిత్వవిద్యావధానాధునాతనభోజరాజ... విష్ణుమాయావిలాసాభిధానయశోగాన నిర్మాణప్రవీణ..."అని తనచెప్పి కొన్నంతట సమర్థుఁడే యని యనుటకు సందియము లేదు. కవితాశై లినిబట్టి చూడ నుత్తరరామాయణమునందు ఆదిశ్రీకారమునుండి యంత్యాక్షరమువఱకును బదగుంఫనమున నేమి, సమాస జాటిల్య ముననేమి, నేర్పు కూర్పువలననేమి, యూహాపోహాలనేమి పద్యముల యొత్తుగడలనేమి, యతిప్రాసప్రయోగముల నేమి, పుష్పగిరి తిమ్మన్న యే

సమీరకుమారవిజయము వ్రాసినతరువాత వ్రాసినట్లుగాఁ దోఁపకపోదు. ఉత్తరరామాయణరచనకుఁ బుష్పగిరి తిమ్మన్న తోడ్పడినట్లు,

మ. "హనుమద్దివ్యపదారవిందమకరందానంద నేందిందిరా
త్మ నానేకాంధ్రకృతిప్రకల్పనసమర్థం బుష్పగిర్యిప్ప నా
ర్యునిసత్పుత్రునిఁ దిమ్మనాఖ్యకవిచంద్రున్ మన్మహాస్తోత్రం బొ
ద్దున నేఁ బిల్వఁగఁ బంచి కన్నకల సంతోషంబునం దెల్పినన్. (ఁ ఆ. 24.)

మ. అతఁ డానందముఁ జెంది నన్నుఁ గని యన్నా జాళువాపైఁడికిం
గృతవర్ణాంచితరత్న మబ్బినటు లయ్యెన్ నీవు వాక్సృష్టిమ
గృతి నేయంగఁ దొడంగురామకథకుం గృష్ణుండు రాజౌటఁ బ్ర
స్తుతిఁ గావింపఁగ మాకు శక్యమె భవత్పుణ్యప్రభావోన్నతుల్? (ఁ ఆ. 25.)

తే. అని కిరీటికి శౌరి తోడైనయట్లు, లమ్మహాకవి సాహాయ్య మాచరింపఁ
గృతి నొనర్పంగఁ బూనినయేను మొదట, నెంతు మద్వంశవిధ మది యొట్టు లనిన."
(ఁ ఆ. 26.)

అని పాపరాజు చెప్పుకొని యున్నాఁడు. కనుక నుత్తరరామాయణములోఁ దిమ్మన్నకవిత్వమున కవకాశ మున్నది. అది యెంతవఱకు—ననునదియే తేలనియంశము. అయినను నొక్కింత పరికింతము. ఉభయత్ర సాకేతపురవర్ణన మున్నది. ఉభయత్ర భగవత్సాక్షాత్కారమును, వరప్రదానమును నున్నవి. ఆంజనేయజన్మాది వృత్తాంత మున్నది. ఉత్తరరామాయణములో రంభా వేదవతీ రావణుల సమావేశమును, సమీరకుమారవిజయములో ధాన్యమాలీశౌండిల్యసమావేశమును నున్నవి. ఉభయత్ర ఋతు గాని సూర్యాస్తమయ చంద్రోదయాది వర్ణనము లున్నవి. వీని యన్నింటను ముందు రచియించిన సమీరకుమారవిజయములోని భావములను బోలికను మఱింత పెంచి వ్రాసినట్లుగా నొక్కవాక్కున వెలువడినధోరణిగాఁ గన్పట్టక మానదు. సమానకథానకవర్ణనముపట్ల పూర్వగ్రంథములోనిపదములును, భావమును దాఱుమాఱైయయిన రెండవదానిలోఁ గన్పట్టకపోవు. వాని నెల్ల నిటఁ జూపుటకు వలను పడదు అయినను దిఙ్మాత్రముగఁ జిత్తగింతురు గాక. ఆంజనేయజననఘట్టములో

ఉ. "ఈతఁడు సర్వలోకహితుఁ డీశ్వరవీర్యజుఁ డాంజనేయుఁ డ
ఖ్యాతతబాహుశౌర్యనిధి యయ్యును గేవలశైశవంబుచే
... ... (సమీ. ద్వి. 137.)

క. పం డుండఁ జేరి కన్నుల, పండువుగా నేఁడు చూడఁబడసితి ననియు
ద్దండతఁ గవిసిన రవి వే,లొండొకమతి వేఁడి చూపకుండె నెనరునన్."
(సమీ. ద్వి. 138.)

చ. "జగదుపకారి యాప్లవగచంద్రుఁ డటుంచుఁ దలంచి భానుఁడున్
దగదగ మండుచుండు కిరణంబుల వేఁడిమిఁ జూపఁ డయ్యెఁ." (ఉత్త. పం. 104.)

తే. "బాహుబలభూతి శ్రీగంధవాహసూతి, ప్రళయరుంరూసమీరంబుభాతిఁ గదియ
నభ్రమాతంగమును శారదాభ్రరీతి, భీతిఁ దెరలిన జంభాభియాతి కనలి."
(సమీ. ద్వి. 157.)

తే. "కేసరికిశోర ముద్భటక్రీడ మీఁది, కుఱికినంత భయభ్రాంతు లొంది చండ
పవనహతిఁ దూలుశారదాభ్రంబులీల, నభ్రమువిభుండు దెరల జంభారి గెరలి."
(ఉత్త. పం. 110.)

బ్రహ్మ కేసరితో నంజనాజన్మవృత్తాంతము చెప్పుఘట్టములో

సీ. "పదనలోచనకైతవమున రాకాచంద్ర కమలంబులకుఁ బొండు గలుగఁజేయ
మందస్మితోష్ఠదంభంబునఁ జంద్రికోదయరాగములకు బాంధవ్య మునుప
గమనలీలాపలగ్నచ్ఛలంబున మత్తకరికేసరులకు సఖ్యంబు నెఱప
సరసభాషారదచ్ఛద్మంబునను శుకీదాడిమీబీజాళి దగులుపఱప

తే. నేఁ బ్రయత్నంబు చేసి యీయిందువదన, సృజన సేయఁట దెలియక చేసె దలుక
కుమ్మరికి నొక్కయేఁడును గుదియ కొక్క, పెట్టనెడుమాట నిజము గాన్పించెనిపుడు."
(సమీ. ప్ర. 183.)

ఉత్తరరామాయణమున బ్రహ్మ యింద్రునకహల్యాశాపవృత్తాంతమును జెప్పుఘట్టములో

సీ. "కమలవైఖరిసుధాకరకళావిభవంబు లొకటియై చెలువొంది యుండుటకును
భ్రమరసంపదలు సంపఁగెపువ్వువిలసనం బొకటియై చెలువొంది యుండుటకును
దాడిమీబీజసంతతి శుకవసుణిముఖం బొకటియై చెలువొంది యుండుటకును
శంఖసౌభాగ్యంబుఁ జారువీణాస్వరం బొకటియై చెలువొంది యుండుటకును

తే. నేఁ బ్రయత్నంబు సేసి యిన్నెలఁతకన్ను
గవ మొగము చూపుగమి నాసికయు రదములు
మోవి కంఠంబు సుస్వరమును సృజించి
కాంచితి సురేంద్ర! యఘటనాఘటనపటిమ." (పం. 26.)

హనుమంతుని విద్యాభ్యాసఘట్టమున సమీరకుమారవిజయములో

మ. "జలజజాప్తునకుం బ్రదక్షిణనమస్కారాలు గావించి ముఁ
బలి నర్థించి త్రివిక్రమస్ఫురణఁ జూపంబూను విష్ణుండునుం
బలెఁ దారల్ మొలనూలుముత్యములరూపం బూన నానాదిశా
వలయవ్యాపకుఁ డై కపీంద్రుఁ డలరెఁ బ్రైవర ప్రచారోద్ధతిన్." (ద్వి. 217.)

ఉత్తరరామాయణములో

క. "మును హరి త్రివిక్రమాకృతి, గనిపించినయటుల నూర్ధ్వకర్వరమెల్లన్
దనుమయముగ నిండిన నీ, హనుమత్కపిఁ జూచి వెఱచె నఖిలజగంబుల్." (పం. 139.)

సమీరకుమారవిజయములో

శా. "భానుం డద్భుతచిత్తుఁ డై పలికెఁ." (ద్వి. 222.)

ఉత్తరరామాయణములో

శా. "భానుం డద్భుత మంచె నంత." (పం. 140.)

సాంతము చిత్తగింపుఁడు.

సూర్యాస్తమయవర్ణన. సమీరకుమారవిజయములో

చ. "ఉదయధరాధరాగ్రమున నుండియు నస్తముఁ జెందఁ దాను ము
ప్పది గడియల్ ప్రయాసపడుపద్ధతి నొక్కఁ క్షణంబులోపలం
బదములు నిల్పునట్టి హనుమంతుఁడు చూడఁగ నెట్టు నిల్వఁ బో
యెద ననుసిగ్గుచేబలె దినేంద్రుఁడు పశ్చిమవార్ధిఁ గ్రుంకినన్." (తృ. 66.)

ఉత్తరరామాయణములో

మ. "తరుణాదిత్యుల నిగ్రహించుటకుఁ గా దండెత్తె నాదిత్యభీ
కరుఁ డిప్పుడక్షిముఖాసురుం డితని రంగద్ధోగ్రప్రతాపంబు నే
జరతాదిత్యుఁడ నోర్వనేర్తునె వృథా చండిత్వ మింకేలనన్
కరణిన్ భానుఁడు మందరశ్మి యగుచుం గాన్పించెఁ దోడ్తోడుతన్." (చ. 149.)

సమీరకుమారవిజయముకంటె నిందుఁ దమోవర్ణన మధికము.

చంద్రోదయవర్ణనము. సమీరకుమారవిజయములో.

సీ. "నిశ చకోరద్విజనికరంబునకు నిడ్డ కెంపుటక్షితలపొన్నిన్నె యనఁగ
... ..." (తృ. 242.)

ఉత్తరరామాయణములో

సీ. "యామిని ప్రాణనాయకురాక విని వానియడుగుల కిడినట్టిమడుఁ గనంగ
... ..." (చ. 160.)

తరువాతిపాదములును సమానములుగానే దీనిలోఁ జంద్రికావర్ణన మధికము.

గానవర్ణనము. సమీరకుమారవిజయములో

సీ. "గవుసెనఁ సడలించి కవవీణె లూని తంత్రులు దీటి మటి బీరడలు బిగించి"

పద్యమంతయును గ్రంథమునఁ జిత్తగింపుఁడు. (షష్ఠ-200)

ఉత్తరరామాయణములో

చ. "గవిసెన దీసి హొన్నుజిగికాయలు చన్నులు దాఁకఁ దంత్రులొ
క్కవరుస దీటి మెట్టు లొడికంబుగ నొత్తి స్వరంబు లన్నియిఁ
సవురు వహింపఁ దాళలయసంగతి గీతములుం బ్రబంధముల్
ప్రవణత నొక్కలేము నరపాలునకుఁ వినిపించె వీణెయున్." (షష్ఠ. 134.)

సమీరకుమారవిజయములో

మ. "స్వరసందర్భ మయాఁకె!, మేల్! శ్రుతులు, మజ్జారయ్య! కాయంబు, బొ
పుకె! యాలాపము, స్థాయి యకార!, గమకంబుల్ మమ్మ!, గీతంబు ల
ద్దిర!, ముక్తాయము చాఁగుకే! యని మరుద్దేవాత్మజన్ముండు, తుం
బురుదేవర్షుల మెచ్చె గానరస మింపుఁ సొంపు గావింపఁగన్." (షష్ఠ. 201.)

ఉత్తరరామాయణములో

మ. "స్వరము లయాఁకె!, మేలు! శ్రుతి, చాగుకె! మూర్ఛన, కంపితంబు బొ
పుకె!, బళిరయ్య! డాల్, మెఱిసెఁబో! నెఱిమీటుకులంబు, కాయి య
ద్దిర!, స్ఫురితంబు మమ్మ! యని తేనియ లొల్కెడుజిల్గుపాటతోఁ
దరుణి వినంచి మీటె వసుధాపతి మెచ్చుకొనఁ రసజ్ఞతన్." (షష్ఠ. 135)

రతాభిలాష. సమీరకుమారవిజయములో

ఉ. "కొ ప్పొకచేతఁ బట్టి తభుకు నునుఁజెక్కిలి నొక్కి తేనియల్
చిప్పిలుమోవి పంటఁ దగిలించుక సత్కృతి నింపఁ గెంపులం
గప్పి కవుంగిలించుకొను గాఢత మున్నుగ నీవి వీడఁగా
ముప్పిరి గొన్న మోహమున ముద్దియఁ గూడి సుఖించు టెన్నఁడో." (తృ. 240.)

ఉత్తర రామాయణములో

ఉ. "కొ ప్పొకచేతఁ బట్టి మదిఁ గోరిక లీరిక లెత్తఁ దేనియల్
చిప్పిలుమోపిఁ గ్రోలి నునుఁజెక్కిలి నొక్కుచు గుబ్బ లంటుచున్
గప్పురవీడె మిచ్చి తమకంబున సీవి వదల్చ యంత నీ
గొప్పసిఱుందుపై నొలసి కూడిన మేటికి స్వర్గ మేటికిన్" (చ. 199.)

సాకేతపురవర్ణనములో సమీరకుమారవిజయమునందలి.

మ. "పురిఖేయంబుఁ బయోధినిం గని జనంబుల్ రెంటికిఁ భేదమే
ర్పఱుపం జాలకయున్న బ్రహ్మ విపరింపం బూని వారాశిపైఁ
గర మొప్పఁ మషిముద్ర వైచె నదియే కాకున్న నీలచ్ఛవిఁ
ధరియింపం గత మేమి యేటికి సముద్రఖ్యాతి మున్నీటికిఁ."

అను (ప్ర 49) నీపద్య మే యుత్తర రామాయణమునందును (ప్ర. 56) గూర్పంబడినది. రెండుగ్రంథములను సవిమర్శముగా సాంతము చూచి నచో నొక్కముఖమునుండి వెలువడినవాక్కుగనే గన్పట్టకపోదు. అతి ద్రాఘిష్ఠంబు లగుసమాసములును, వచనంబులును, అచ్చ తెనుఁగుకూర్పు లును, లోకోక్తులును, అర్థాంతరన్యాస ముక్తపదగ్రస్తాదులును రెండింట నుగలవు మొత్తముపైని సమీరకుమారవిజయముకంటె నుత్తర రామా యణములో మెఱుఁగుపెట్టఁబడిన దని చెప్పక తప్పదు. పైని గనఁబఱి చినయేకదేశసామ్యమునుబట్టియే గాదు సాంగముగాఁ దిలకించినచో దిమ్మకవియే సమీరకుమారవిజయమును రచించినతరువాతఁ గంకంటి పాపరాజునకు సాహాయ్య మొనరించుపేరిటనేమి ఋణమోఁగుట కొఱ కేమి యుత్తర రామాయణమును రచించె నని చెప్పుట కనువుగ నున్నది. ఎట్లు లేదన్నను నుత్తర రామాయణములో నతనికవిత్వము ముప్పాతిక పాలైన నున్నదిగాని లేక పోలేదు.

పుష్పగిరితిమ్మకవి భర్తృహరి నీతిశతకమునుగూడ నాంధ్రీకరించి యున్నాఁడు. ఇతఁడు మహాప్రౌఢకవి. వశ్యవచస్కుఁడు. దేవతావరప్రసాది. ఇతనికవిత్వ మతిథారాళము. సందర్భోచితశైలిని జక్కఁపఱచుటయే యితనియందుండెడిమహిమ. ఏఘట్టమును జదివినను బాఠకలోకమును దన్మయావస్థలోఁ దలమున్కలుసేయు ప్రతిభ యీతనికవితయందు నిబిడీకృతమై యున్నది. అర్థాంతరన్యాసములపొందిక చాల మనోహరము. మఱియు నీతనికవిత్వమునందుఁ గైశిక్యాదివృత్తులును, వైదర్భ్యది రీతులును, ఓజఃప్రభృతి గుణంబులును, శృంగారాది రసంబులును, మున్నగునవి తత్తదుచితస్థలంబులం దెచ్చటఁ జూచిన నచ్చట మూర్తీభవించి యున్నవి. ఇక్కవికుంజరుఁ డాంధ్రగీర్వాణభాషాసాగరమున నిచ్చలవిడి విహరించినవాఁడు. అతివిచిత్రములైన వాగ్గుంభనములు. అనుపమానము లైనపోకడలు. అసాధారణమైనధార. ఇందులో నొక్కొక్కదాని కుదాహరణములు చూపవలె నన్న గ్రంథము పెరిఁగిపోవును గనుక నాయాభాగములను గ్రంథమునందే చిత్తగింపఁ బ్రార్థించుట సముచితము.

ప్రయోగసాధూకరణము.

పరమేష్ఠిసృష్టియే రమణీయతలో నొక్కింత లోటుపాటుకల దని మహాకవికాళిదాసు 'ప్రాయేణ సామగ్ర్యవిధౌ గుణానాం పరాఙ్ముఖీ విశ్వసృజః ప్రవృత్తిః' అని చెప్పి యున్నాఁడు. కావునఁ బరమేష్ఠి సృష్టిలోఁ జేరినప్రతియొక్కదానికిని నీదోషము పట్టక తీఱదు. కనుక నీవిషయముగూడఁ బ్రస్తావనకుఁ దేక తప్పదు. ఆంధ్రభాషకు వ్యాకరణ మత్యల్ప మనియు, నసమగ్ర మనియు, ఆంధ్రవాఙ్మయము వ్యాకరణాతీతముగ నున్నదనియు నెల్లరు ననుచున్నమాటయే. పూర్వపూర్వ లక్షణగ్రంథముల నుత్తరోత్తరములు మించి పోవుచున్నం గూడ నీనాఁటికిని సమగ్రత్వమును సంపాదింపఁ జాలకున్నవి. ఆలక్షణ గ్రంథముల లోను గొన్ని పక్షపాతబుద్ధితో సంతరింపఁ బడినట్లు కాననయ్యెడిని. అభిమానమూలమున నొక రొప్పినదాని నింకొక రొప్పక నానాముఖములుగ నున్నవి. కనుక నొకలక్షణకవిమతప్రకార మసాధు వైనది మఱొకలక్షణకవిమతప్రకారము సాధు వగుచున్నది. ఇన్నిటికిని సమగ్ర లక్షణ గ్రంథము లేనికాలములో రచింపఁబడినగ్రంథములలోని ప్రయోగములే కొంతవఱకు స్వయంసాధువులు గావలసి యుండును. ఇట్టిస్థితిలో నట్టిప్రయోగముల నిందు విచారింతము.

ఈకవికి రేఫ ఱకారమైత్రి సమ్మతము.

'అటువలె, ఇటువలె, ఎటువలె'ననునవి 'దానివలె, దీనివలె, దేనివలె' అనియుండవలె నందురు. ఈరూపములు చాలమంది మహాకవుల కృతులలోఁ గన్పట్టుచున్నవి. కనుక నివి 'అటువంటి, ఇటువంటి' యను విశేషణరూపములకే యుపమానరూపము లగుట సాధువు లన వచ్చును.

'ఎత్తుక, పూనుక' మొదలైనరూపము లిందుఁ గలవు. ఇవి 'ఎత్తుకొని, పూనుకొని' యని యుండవలసి యుండును. ఈరూపముల విషయమై 'ఉత్తరస్యాం కొంకోత్థాతోఃకం బుధాఃకేచి దూచిరే.' అని హరికారికావళిలో (ప్రకీర్ణ. ౧౧ శ్లో.) సాధించినది. ఇది మనసునఁ బెట్టుకొనియే 'కొనుథాతువిరహితము లైనక్త్వాంతరూపములు భాస్కరరామాయణము, అప్పకవీయము, అచ్చతెనుఁగురామాయణము మున్నగు గ్రంథములలో ననేకప్రయోగములు గన్పట్టుచున్నను వానివిష

యము బాలవ్యాకరణములో నెత్తుకొనలే' దని గుప్తార్థప్రకాశికలో హెచ్చరిక చేయఁబడినది. హరికారికావలీమతమున నీరూపములు సాధువు లగుచున్నవి.

వ్యతిరేకక్త్వార్థము లై కళలైన 'లేక ఉండక' మున్నగువానికి ద్రుతాంతరూపములు (లేకఁ-ఉండకఁ) ఇందుఁ బ్రయుక్తములు. ఈ రూపములను ప్రౌఢవ్యాకరణము సాధించినది. (చూ. సంజ్ఞా. ర. శబ్ద ౧౧౬)

ఏనుఁగుకు (ద్వి ౧౯౬) ఖగరాజుకు (షష్ఠ. ౧౩౮) అనునవి 'ఏనుఁగునకు, ఖగరాజునకు' అనియే యుండనలె నందురు. ఇందులకు

సూ. కువర్ణకంబు పరం బగునపుడు కవిత్రయంబువారి ప్రయోగములం దక్కుఁ దక్కినమహాకవి ప్రయోగములందును గొన్నియెడల నగాగమంబు చూపట్టదు. (శబ్ద. ౧౯.)

అని ప్రౌఢవ్యాకరణములో సూత్రకల్పనము చేసి కుత్సార్థదోషస్ఫుర ణము లేకుండ, పువర్ణాంతశబ్దములపై నిత్యముగా నగాగమము వచ్చి తీఱువ లెనని వివరింపఁబడినది. కవిత్రయములలో నొక్కఁడగు నెఱ్ఱాప్రెగ్గడ నరసింహపురాణములోను నగాగమకహితములైన ప్రయోగములు రెం డున్నవి.

క. "గరుడాచలాంచలోజ్జ్వల, గరుడాసీనునకు సిద్ధగరుడామరుకున్. (ప్రీతిక. 38.)
చ. ...నీ, కనినపదంబుఁ ద్రిప్పఁగ జగత్పతిపద్మజు కైనఁ బాడియే." (ఉ. ఆ. 28.)

చేతుఁ (తృ-ఎర షష్ఠ-౭) ఇట్టి విందుఁ గలవు. 'చేతురు కోతురు ఇత్యాదు లసాధువు లని యెఱుంగున' దని బాలవ్యాకరణము. (క్రియా ౧౦౯) ఇట్టిప్రయోగములు లక్షణకర్తలగు కూచిమంచి తిమ్మ కవ్యాదులకృతులయందును దఱచుగఁ గానంబడియెడి.

వచ్చి తసురేంద్రా! (ప్ర-౧౫౮.) వచ్చితిఁ + అసురేంద్రా = వచ్చితి నసురేంద్రా యనియే యుండవలసినట్లు బాలవ్యాకరణసిద్ధాం తము. 'నిత్యమనుత్తమపురుషక్రియా స్వితః' అని యాంధ్రశబ్దచింతా మణి. దీనికి వ్యాఖ్యానము సేయుచు నహోబలపండితుఁడు 'సేవించి తిఁ + అచ్యుతుని = సేవించి తచ్యుతుని-సేవించితి నచ్యుతుని' అని

యుదాహరించియున్నాఁడు. భారతము వ్రాఁతప్రతులయం దిట్టిరూపము లున్నవని పరిశోధకులు చెప్పుచున్నారు. కనుక నీసంధి యహోబలపండితుని మతమున నసాధువు గాదు.

'ఒసఁగ నన్న న్నట్ల కా నిమ్మటంచు' (తృ-ద2) 'లుక్సంశ్లేషానాచి' అను సూత్రమును బట్టి 'ఒసఁగ నన్న నట్ల' అని సాధురూపము. ఇట్టిరూపములను సాధించుటకే ప్రౌఢ-సంధి-3 వ సూత్రము కల్పితము. ఈవిషయమై గుప్తార్థప్రకాశికలో 'వలసినచోఁ గ్వాచిత్కంబుగా ద్రుతమునై ద్రుతము ప్రయోగింపవచ్చు నని వ్యాకరణకర్త లెల్లరును నిర్వివాదంబుగా సమ్మతించుచున్నారు' అని యిట్టిరూపములపట్ల 'ఒసఁగ నన్న + ను + అట్ల' అని ద్రుతమునై ద్రుతముగాఁ జెప్పవలయునే గాని నకారద్వయసహితస్థలంబులు సంశ్లేషంబు లనఁ గూడ'దని ప్రౌఢ వ్యాకరణాభిప్రాయమును సంస్కరించియున్నారు. (చూ. గుప్తా. సంధి. ౧౮ వ సూత్రవివరణము.)

కల్పించక, ఘోషించక (తృ. 265) ఇత్యాదిరూపములు పకారాదేశము వచ్చి కల్పింపక, ఘోషింపక అనియే యుండవలె నని బాల. వ్యా. క్రియా 88 సూత్రము విధించుచున్నను వీనిని ప్రౌఢ. వ్యా. క్రియా 16 సూత్రము సాధించుచున్నది.

సి.తే. ... ఇది తపోధనపరితోష మిది విశేష,మీసరంబు సరంబులమీసరంబు(చ.౧౫౫)

అని సాంత మైనసరశ్శబ్దము సరం బను రూపమునఁ గానంబడి యొడి 'పయః' ప్రభృతులసకారంబునకు లోపంబు లేదు. 'పయస్సు, వయస్సు, సరస్సు' అని బాల. తత్స. ౯౦ వ సూత్రోదాహరణము. దీనింబట్టి 'సరము' అని కాఁగూడనట్లు తేలుచున్నది. గుప్తార్థప్రకాశిక లో, 'సరము' అనుటకు ఘటికాచలమాహాత్మ్యమునందలి యొకపద్యము నుదాహరించి 'యీపద్యముయొక్క ముఖస్థమగు సీసమందలి ప్రతి పాదాంతమందును గ్రమముగా, సపసరంబు, కలధ్వురంబు, మౌక్తికపర వరంబు, రోలంబపరికరంబు, అను నంత్యనియమముతో మానససరంబు చేర్పఁబడి ప్రయోగింపఁబడినది. ఈప్రయోగంబునకు సహాయమైన ప్రయోగాంతరంబు గానిపింపదు' అని వ్రాసియున్నారు. ఇచటఁగూడ 'మీసరంబు' అను దానింబట్టి యంత్యనియమముతో 'ఈసరంబు,

సరంబుల' అని ప్రయోగింపఁబడినవి. కనుక నిట సరం బనియే కవి ప్రయుక్తమైన పాఠమగును. అగుచో నీశబ్దమునకుఁ బ్రయోగాంతరము గానిపింపలేదన్న గుప్తార్థప్రకాశిక కిదియొక సాహాయ్యకారి యగుచున్నది.

విచారణీయములు.

శా. "న న్నాలించు ననుక్ గణించు ... ... సర్వాత్మనా
న న్నే కాని భజింపఁ డన్య నితఁ డన్నా," (షష్ఠ. 24.)

ఇట 'సర్వాత్మనా' యనునది సంస్కృతవిభక్తిపైననే నిల్చి వాడుకప్రకార మతిరమణీయతను గూర్చుచున్నది. అనుకరణరహితము గను గొన్నిప్రయోగము లున్న వని ప్రౌఢ. వ్యా. సంజ్ఞాఙి వ సూత్రము సాధించినను నయ్యది వాక్యపరముగా నున్నది గాని పదపరముగా లేదు. అయినను వాడుకలోని కమనీయతంబట్టి కాఁబోలునిట్లును మతికొందఱు ప్రయోగించి యున్నారు.

సీ. ఆ. "వచ్చునే ప్రధానవైరేణ మరణంబు, ధ్రువ మనంగ వినఁడె దివిజవిభుఁడు"
(నన్నెచోడుని కుమారసంభవము.)

ఉ. "తారకనామమంత్ర జపతత్పరుఁడక్ తప దానదానసుఁడక్."
(అధ్యా. రా. ఆర. 50.)

కవి ప్రౌఢుఁడు గనుక స్థితస్య గతి శ్చింతనీయా యని యున్న ప్రయోగములకు సాధ్యమైనంతలో గతి గల్పించుటకే లక్షణకర్తల యభిప్రాయములను దెలియఁబఱచితిని. అనభిమతము లైనయంశములను బ్రాజ్ఞులు తమయనుభవమునఁ ద్రోసి పుచ్చి సాధురూపములనే భజింతురు గాక యని నాప్రార్థన.

మ. "తరమేఘోపరి ... ...
దరిసింపక్ వనరాశి యా టొదవు ముక్తాజాలమో! నాఁగ ... (ప్ర. 126.)
ఉ. ఇచ్చినమచ్చిక్ వినయ మేర్పడఁ గైకొని వీరపత్ని యా
టిచ్చ రణంబు సేయుతమి హెచ్చినసిగ్గున మోము వాంచె." (పం. 69.)

ఇట రెండుచోట్లను 'ఔటక్' అనునది హేత్వర్థబోధక మయి ప్రకాంత మయ్యి సంధి చేయంబడినది. ఇది విచార్యము.

ఉ. "ఆపవనాత్మజున్మనిమహత్త్వము లివ్వియ కావు రాఘువ
క్ష్మాపకులేశ్వరుండు హయసత్రసహస్రము లాచరింపఁగా
నాతనికై యొనర్చెను సహాయము లవ్విధ మెట్టులన్న." (పం. 164.)

ఇట ధర్మవాచక మైనసహాయశబ్దము 'తోడ్పాటు' అనునర్థ మిచ్చు ధర్మార్థవాచకముగాఁ బ్రయుక్తము. ఈశబ్ద మమహత్తున సహా యము అని యయి తోడు అనుధర్మవాచ్యత్వమును బడయుచున్నది. 'తోడు' అనునర్థమం దమహద్రూపముతోఁ దిక్కన కేతన శ్రీనాథాదుల కృతులలోఁ బ్రయోగములు కానఁబడుచున్నవి.

ఉ. "... కౌరవనాథుఁ డిట్లనియెఁ గయ్యము సేయువగ సహాయముం
గోరి ... ..." (భార. ఉద్యో. ప్ర. 69.)
(మా. భార. విరా. పం. 18. ఉద్యో. ప్ర. 15-30.)
(దశకుమారచరిత్రము. తృ. 90.) (శృంగార. నై. తృ. 63.)

ఇట సాహాయ్య మని ధర్మపరముగనే యర్థము చెప్పవలసి యున్నది. అగుచో నీప్రయోగము విచారింపవలసి యుండు.

శా. "హస్తద్వంద్వము మోడ్చి...బ్రో
శస్త్యం బొందిన మీ రెఱుంగరె." (ష. 197.)

ఇటఁ బ్రాసము మానినది. సంయుతాసంయుతప్రాస మని చెప్పిన దానిలో నప్పకవి రేఫలకార శ్లిష్టములకే యంగీకరించినాఁడు. (చూ. తృ 214.)

సీ. "గర మూఁత గొని చివుక్కునఁ బైకి లంఘించి (ద్వి. 75.)
శా.భానుం డద్భుతచిత్తుఁడై పలికె నో ప్రత్యక్షరుద్రావతా
రా! నన్నుం జను లాదరించుటకుఁ బేర్మిన్ వచ్చినా వింతె. (ద్వి. 222.)
మ. మకుటంబుల్ నిజపద్మరాగయుగ మంజీరాగ్రరత్నప్రభా. (పం. 64.)
మ. అమృతాంధోవర!... ... ...భాగ్య మా
యె మజేమి? యనుచున్ సుధాకలశ మియ్యం గొంచు నేతేరఁగన్."(పం.245.)

వీనిలో యతిభ్రమణములు గాన్పించుచున్నవి. వ్రాఁతప్రతు లను బరిశీలించి చూచినచో వీనిలోఁ గొన్నిటికైన మార్పు లుండక పోవు.

పారావరము. తృ. 130. భుంజించు (భోజనార్థములో పం. 117 హానుమంతుఁడు, షష్ఠ. 11. ఉ...కుందనపు బొజ్జయగారు వచించె నేర్పు నఁ. ద్వి. 172 (బహువచనక ర్తృ కేకవచనక్రియ)ఇవి క్రొత్తగాఁ గనఁబడు చున్నవి. వీనింగుఱించి కోశపరిశోధన చేయవలసి యున్నది. ప్రత్యంతర సాహాయ్యము లేమిఁజేసి యచ్చటచ్చటఁ బోయినచోట్ల నట్లే యుంచ వలసి వచ్చినది. ముద్రణస్ఖాలిత్యములు కొన్నియుండవచ్చును.

ఆ కూర్పునేర్పు.

శా.“మాం పాహీతివచస్కులై భయమునఁ మాటాడలే కంగముల్
గంపింపఁ జపమాలికల్ విడిచి సాక్షాత్కాలరుద్రక్రియా
సంపన్నుం డిదె వచ్చె లోకము గ్రసింపం బూని యిమ్మేటికిఁ
సంపశ్యామి వచింపవే శుభకటాక్షం బించవే మాయెడఁ.” (ద్వి. 135.)

ఇట ఫలభ్రాంతిచే సూర్యునిమీఁది కేఁగు హానుమంతునిఁ జూచి భీతులైన సూర్యపారిపార్శ్వికులు తమ్ము రక్షింపు మని సూర్యునితో మొఱపెట్టుకొను సందర్భమున మనకవి వేదపరిభాష చేసియున్నాఁడు. ఈఋక్కు యజుర్వేదమునందు మొదటికాండలో శివప్రశ్నలవ అను వాకములో నిట్లున్నది.

“సంపశ్యామి ప్రజా అహ మిడప్రజసో మానవాఃి,
సర్వా భవంతు నో గృహే.”

దీనికి

“సంపశ్యామి ప్రజా అహ మితి గృహాఁపేక్షతే”

అని కల్పసూత్రము.

ఇట నీపరిభాష ‘మావారిని నేను జక్కఁగాఁ జూచుచున్నాను. వీరందఱు నాగృహమునందే యుందురు గాక. నేను జాగరూకుఁడనై గృహమును గాపాడుచున్నాను’ అనునర్థమును బోధించెడిని. ఋక్కులోని యేదే నొక్కపదమును సంకేతించుకొని వేదపరిభాష చేయుచుండుట వైదికుల కభ్యాసము.

‘హేళనచేసినాఁ’ డనుటకు ‘యద్ధేవా చేసినాఁ’ డని—నెయ్యికి ‘తేజోవా’ అని—ధనమునకు ‘సంతాన్వి సించామి’ అని—రూప్యమునకు ‘వాయవ్య’ మని వేదపరిభాష. ఆఋక్కులు:—

యద్దేవా దేవహేళనం. తేజోవా ఆజ్యం. సంత్వా సించామి యజుషా ప్రజా మాయుర్ధనంచ. వాయవ్యగ్ంశ్వేత మాలభేత."

ఇట్టి వేదపరిభాష వ్యవహారానుకూలముగఁ గొంతవఱకుఁ గలదు.

"సుఖ స్యానంతరం దుఃఖమ్ (తృ. 87.)
చదువఁ బెట్టిన మునుపటి మతి వోయె. (షష్ఠ. 217.)
కుమ్మరికి నొక్కయేఁడును గుడియ కొక్కపెట్టు." (ప్ర. 183)

ఇత్యాది లోకోక్తులు—

"బ్రహ్మచారీ శతమర్కటిక" (షష్ఠ. 158.)

ఇత్యాది హాస్యార్థములు.—

"బుద్ధి ర్బలం యశో ధైర్యం" (షష్ఠ. 87.)

ఇత్యాది శ్లోకార్థములు.—

"ఘనప్రభావులకుఁ జిత్రమై యుల్లము చల్లసేయుటల్." (చ. 166.)
'తన్నుమాలి యైనం బరబంధురక్షణ మొనర్చుట పెద్దలశీలమే గదా!' (పం. 135.)

ఇత్యాది. (తృ. 94-171 షష్ఠ 9) అర్థాంతరన్యాసములు—

గర్భకవిత్వ చిత్రకవిత్వ బంధకవిత్వాదిచ్ఛందోవిశేషములును, సమాసపుష్టి - శబ్దజాటిల్యములును, యతిప్రాసప్రయోగవైచిత్రియు, అచ్చతెనుంగుకూర్పులును, సర్వాంగీణముగా నీగ్రంథరత్నమునకు మెఱుంగువెట్టుచున్నవి. ఇట్టి లోకోత్తర ప్రబంధమును రచించి యాంధ్రలోకమునకుఁ బ్రసాదించి చిరస్మరణీయుఁడైన శ్రీతిమ్మకవి సార్వభౌమునకేగాక దీనిని నూతనషష్కిని ముద్రించి యాంధ్రలోకమునకు సమర్పించి పుణ్యము గట్టుకొన్న శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రుల వారికిని నితోధిక శ్రేయోభ్యుదయాకాంక్షతో భాషాసేవకులపరమున ధన్యవాదము లర్పించుచున్నాను.

విమర్శనీయాంశము లింకను ననేకము లుండి పోయినవి. విస్తరభీతిచే మానవలసి వచ్చినవి. వాని నెల్లఁ బాఠకమహాశయులే చిత్తగింతురుగాక. యథాశక్తి విలోడించి విన్నవించుకొన్నదానిలోని లోపాలోపములను మన్నింపఁ బ్రార్థన. •ప్రతిపద్యహృదయంగమమైనయీ ప్రబంధరాజమునుండి మచ్చునకుఁగా నేకొన్నిటినో పద్యముల నెత్తి

వ్రాయుట యమృతసాగరమునుండి గరిటెడమృతమును దీసి యిచ్చి నట్లగుంగాన నేయంశముల నైనను గ్రంథమునందే తిలకింపవలసిన దని ప్రార్థించుచు శ్రవణానందముతో విరమించుటకుఁగా రెండుపద్యము లను బఠించుచున్నాను.

ఉ. "చిత్తము వంచుటో హరి భజించుటొ బంధము లూడ్వ ధైర్యపుం
గత్తి భరించుటో నియతి గెల్కొని మించుటొ యాత్మ గాంచుటో
చిత్తజరోగముల్ పెనుచు సీ కసుమాలపుఁదోలుబొమ్మతో
హత్తుట లేమి? పొమ్మన కహమ్ములు మూఁడు వితా క్రమించిరిక్." (తృ. 249.)

ఉ. రిక్కలటెక్కు ద్రొక్కు తెలిపెక్కలపక్కహుమాయి నెక్కి పెఁ
మక్కువ నక్కరంబుచెలిమాటలపెక్కువ నిక్క వేల్పు లిం
పెక్కి భజింప గాడ్పునకడ కేఁగి కడానిమెఱుంగుఁబోఁడిరా
పొక్కిటిపాప కుందనపుబొజ్జయగారు వచించె నేర్పునన్." (ద్వి. 172.)

తేజస్వి నా వధీత మస్తు.

ఓం శాంతి శ్శాంతిశ్శాంతిః.

ఇట్లు,
విద్వజ్జనవిధేయుఁడు,
కావ్యతీర్థ మద్దులపల్లి. వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి..
ప్రధానాంధ్రపండితుఁడు, మునిసిపల్ హైస్కూల్

కవితాసామ్రాజ్యము,
నంద్యాల.
4-12-29.

విషయసూచిక.

విషయము.			పుటసంఖ్య.
పీఠిక	...	...	1
షష్ట్యంతములు	...	...	5

ప్రథమాశ్వాసము.

కథాప్రారంభము	...	...	6
శ్రీరాముని వద్దకు నగస్త్యమహాముని వచ్చుట	...	...	9
శతకంధరునివృత్తాంతము	...	...	10
శ్రీరాముఁడు శతకంధరుని జంపువిధము విచారించుట	...	...	12
ఏకపాదరుద్రావతరణకథ	...	...	13
ఏకపాదరుద్రావతరణకారణమును రాముఁడు సీతకుఁ దెలుపుట		...	17
శివునివనవిహారాదివృత్తాంతము	...	...	18
కేసరి యనువానరునివృత్తాంతము	...	...	21
కేసరి శంబసాధనుని వధించినవృత్తాంతము	...	...	22
అంజనాజన్మాదివృత్తాంతము	...	...	25
అంజనావానరరూపిణీత్వాదివృత్తాంతము	...	...	31
ఆశ్వాసాంతము	...	...	32

ద్వితీయాశ్వాసము.

అంజనాపూర్వజన్మవృత్తాంతము	...	...	31
కుంజరుఁడనువానరుఁడు పుత్రార్థియై తపస్సుచేయుట	...	...	36
గౌతముఁడు కుంజరున కంజనను కూతుగా నిచ్చుట	...	...	37
అంజనకు ధర్మదేవత యెరుకత యై వచ్చి యెరుకచెప్పుట	...	...	42
అంజన పెనిమిటియాజ్ఞచే వాయువునుగూర్చి తపంబుచేయుట		...	44
గ్రీష్మఋతువర్ణనము	...	...	45
వర్షఋతువర్ణనము	...	...	46
శిశిరఋతువర్ణనము	...	...	47
వాయుదేవునియనుగ్రహమున నంజన గర్భముధరించుట	...	...	,,
ఆంజనేయజననాదివృత్తాంతము	...	...	49
అంజనాదేవి ఆంజనేయుని గానక చింతిల్లుట	...	...	54
కేసరి యంజన నూఱడించుట	...	...	,,
దేవతలప్రార్థనవలన బ్రహ్మ హనుమంతుని మనుచుట	...	...	,,
బ్రహ్మదు లాంజనేయునికి నలభ్యములైనవరము లిచ్చుట	...	...	56
వాయుదేవుననుగ్రహముచేఁ దనవద్దకు వచ్చిచేరినకొడకు నంజన లాలించుట.			57

పుటసంఖ్య.

హనుమంతునిశైశవక్రీడాదికము 57
హనుమంతుఁడు తల్లియాజ్ఞచే సుగ్రీవునొద్దఁ జేరుట 58
హనుమంతుఁడు సూర్యునొద్ద విద్యాభ్యాసము చేయుట 60
ఆశ్వాసాంతము 62

తృతీయాశ్వాసము.

రామసుగ్రీవమైత్ర్యాచరణాదివృత్తాంతము 64
సూర్యాస్తమయవర్ణనము 72
ఆంజనేయుని సీతాసందర్శనాదివృత్తాంతము 73
మకరీశాపవిమోచనము 91
ధాన్యమాలి తనశాపవృత్తాంతమును హనుమంతునకుఁ జెప్పుట 93
చంద్రోదయవర్ణనము 96
ఆశ్వాసాంతము 103

చతుర్థాశ్వాసము.

హనుమంతుఁడు బ్రహ్మలోకమునుండి గంధమాదనుం దెచ్చుట ... 109
రాముఁడు బ్రహ్మహత్యానిష్కృతికై శివప్రతిష్ఠసేయుట 111
ఆశ్వాసాంతము 131

పంచమాశ్వాసము.

ఆశ్వాసాంతము 166

షష్ఠాశ్వాసము.

రాముఁ డగస్త్యునకు హనుమన్మంత్రమాహాత్మ్యముం దెల్పుట ... 169
శ్రీకృష్ణుఁడు హనుమంతునిచే గరుడగర్వభంగము చేయించుట ... 180
శ్రీకృష్ణుఁడు హనుమచేఁ దుంబురునారదుల గర్వమడగించుట ... 194
ఆశ్వాసాంతము 199

సప్తమాశ్వాసము.

శ్రీకృష్ణుఁ డర్జునునిసేతుబంధనమును హనుమచే భంగపరపించుట ... 202
ఆంజనేయార్జునులు పరస్పరము పన్నిదము సరచుట 204
భీముఁడు హనుమవాలము నెత్తలేక పరిభవపడుట 206
హనుమంతుఁడు భీమునకు యుగధర్మములం దెల్పుట 209
హనుమ భీమునకు విశ్వరూపంబు చూపుట 210
భీముఁడు పురుషమృగమును దోడ్తెచ్చుట 213
ఆశ్వాసాంతము 218

శ్రీరస్తు.

సమారకుమారవిజయము

పీఠిక.



లీలం దిలకంబు కస్తురిని జిత్రింపంగ నీచెక్కుట
ద్దాలం జూచెద నీడ నానఁగఁ దదుద్యత్కాంతికర్పూరకే
ళీలక్ష్మిం గన మింత యంచు మఱి దక్కిం జూడు నాఁ జూచి వీ
క్షాళిక నల్వగ మెచ్చుసీత నగురామాధీశుఁ జింతించెదన్. 1

సీ. కులుకుసి గ్గాలుకుచూపులు భర్తమూళిపై నలరుఁదావికి వ్రాలునళులఁ దెల్ప
మైసౌరభము నాథునాస గంధవహాఖ్య కస్తోకసాఫల్య మావహింపఁ
గనకతాటంకకంకణకాంతి పతినీలమేఘవిగ్రహయుక్తి మెఱుఁగుఁ బోల
నానవైందవమందహాసామృతము చెల్వుచూపుల కనిమిషస్ఫూర్తిఁ జూపఁ
తే. గేలుఁదలిరులతో సౌరసాలశాఖ
కల్పకమునీఁద విరులీనుకరణిఁ దరణి
కులునిపై ముత్తియపుఁబ్రాలు వెలయ నించు
సీత లోకైకమాత రక్షించుఁగాత. 2

మ. మదనాగోద్ధతి మాన్చి స్వచ్ఛత రహింపన్ బర్వతాగ్రస్థిరా
స్పదలీలన్ విపులాగమైకవనసంచారస్థితిన్ మించి యు
గ్రదశన్ బంచముఖాఖ్యుఁ గాంచఁ దగు దుర్గాశైలదుర్గస్థసీ
హృదయాధీశుఁ దలంతు మత్కలుషమత్తేభచ్ఛిదాకేళికిన్. 3

ఉ. బేడిసడాలు కన్నుఁగవబెళ్కులఁ జిల్క హుమాయిపల్కులన్
వేడుకచెయ్వులన్ మరునివింతవగల్ గనిపింప శంభునిం
గూడి నిజాంగసంశ్రయతఁ గూర్చి పునర్జనితాంగజోజ్జ్వల
క్రీడ నెఱుంగనీయని గిరిప్రభుకన్య నుపాశ్రయించెదన్. 4

ఉ. సారసగర్భసంజ్ఞను రజస్థితుఁ డై చతురాస్యుఁ డొంటి భా
షారతిఁ జెంది బ్రహ్మతను సత్యగతిం గని యాత్మభూత్వబృం

దారకమూర్తి యాట సుమనఃప్రియుఁ డై విధి గాన జన్మవి
స్తారకుఁ డై చెలంగుపరదైవము మాకుఁ జిరాయు వీయుతక్.

శా. శుభ్రాంగద్యుతిశారదాభ్రతతితో జోడయ్యి శబ్దోజ్జ్వలా
దభ్రస్ఫూర్తి నలంక్రియాస్ఫుటతటిత్కాంత్యున్నతిక్ బర్హ్మ బ
ర్హ్మ భ్రాంతిప్రదకేశవైభరి విచిత్రాకారయాశారదా
సుభ్రూరత్నము మాకు సంతతము నిచ్చుక్ నైకవాగ్వైభరుల్. 6

సీ. సరసభాషాసక్తి సత్యవైభవయుక్తి భావిపంకజభవప్రభుత దోఁపఁ
గనకాంగదస్ఫూర్తి దనుజాపహృతీక్షిఁ దనహరిత్వము యథార్థముగఁ దోఁప
స్మరవిభేదప్రౌఢిఁ బురవిదాహనిరూఢి సర్వజ్ఞగతి మహేశ్వరత దోఁపఁ
బుష్కరాశ్రయరీతి బోధహేతుఖ్యాతి హంసత్వమును దనయంచె దోఁప

తే. స్వప్నమున మున్ను నాకు సాక్షాత్కరించి
"తత్త్వమస్యాదివాక్యసంతతికి నర్థ
మెఱుక చేసినగురుఁడ నేనే" యటంచు
నానతిచ్చినహనుమంతు నభినుతింతు. 7

మ. వినతానందనతక్ సుధాపహరణోద్వేలోక్తి నార్యాను వ
ర్తనసంపత్తి హృతాబ్జవైభవముభోద్యల్లీల గాంగేయప
ఱునిరూఢిక్ శతకోటిభాస్వదమలఖ్యాతిప్రభాతిప్రవ
ర్ధనతక్ మించువినాయకుండు గెడపుక్ బ్రత్యూహసర్పచ్ఛటక్. 8

ఉ. కౌముదివన్నె గాంచి బుధకావ్యగురుప్రమదావహైకలీ
లామతి మించి ప్రాంచితకళల్ వహియించి సుధాసమానభా
షామహసీయవర్ణసరసస్థితి సర్వపదార్థదర్శక
త్వామలవైభరిం దగుమహాకవిరాజుల సంస్మరించెదక్. 9

చ. పరభృతశబ్దముల్ వినినపట్ల సహింపక ప్రాస మెత్తివిక్
పరువులుహాఱుచుక్ మలినభావము మానక మంచిశబ్ద మెం
జెఱుఁగక యొండు గన్న మఱియెద్దియుఁ గానక దుష్పథప్రదో
గరతిఁ జరించుకాకవులు కావ్యవిలాసము గాంచ నేర్తురే? 10

వ. అని యిష్టదేవతాప్రణామఖేలనంబును శిష్టకవిస్తుతిమేళనంబును దుష్టకవిజనాపహే
ళనంబునుం గావించి. 11

సీ. శ్రీహనూమత్ప్రసాదసేవాగతాధ్యాత్మతత్త్వకవిత్వమహత్వవిదుఁడ
నాశ్వలాయనసూత్రహారివిశ్వామిత్రగోత్రాబ్ధిచంద్రుఁడఁ గుశలమతిని

అలపుష్పగిరియప్పనార్యున కాబళాంబకును సుపుత్రుడ బ్రహ్మవేత్త
యైన వేంకటకృష్ణయాగ్రణికిని వేంకటాఖ్యకవీంద్రున కవరజుఁడను
ఆ. సరసగుణయుతుండ వరకవితిమ్మనా, హ్వాయుఁడ నేను జనన మంది మనుటి
కెల్ల ఫలము గల్గఁ గృతి యొక్కటి రచింప,నూహ సేయుచున్న నొక్కనాఁడు.
సీ. మాయన్న కృష్ణధీమణియును మత్సఖుల్ ధన్యులాతర్మఖుల్ తాడిపత్రి
పాపనార్యుని జెట్టపట్ట నోచినయెల్లమాగర్భశుక్తిని మౌక్తికంబు
క్రియ నుదయించిన కేశవపెరుమాళ్ల ప్రబలవంశాబ్ధితారాకళత్రుఁ
డగుచెన్నభట్టారకాగ్రకుమారుండు రాజయోగవిదుండు రఘుపతియును
ఆ. ఇష్టగోష్ఠి నుండి హితులు గావున నాము, నెమ్మదిని బ్రబంధనిర్మిమాష
గ్రమ్మియునికి యెఱిఁగి నెమ్మియు సమ్మోద, మినుమడింపఁ బలికి రిట్లు లనుచు. 13
క. రసికుఁడవై భావిబిస, ప్రసవభవుని హృదయవీథి భావించుట నీ
రసనాగ్రంబునఁ బాయక, వసియించిన దజునికొమ్మ వరకవితిమ్మా. 14
మత్తకోకిల.
ధార తప్పక చెప్ప నేర్తు వుదారవాక్చతురత్వ మో
హోరె నాఁగఁ బ్రబంధ మొక్కటి యొక్కనాఁటనె సన్నుతా
చారముక్ బరతత్త్వమార్గవిచారముం గలమేటి వౌ
రౌర! తిమ్మనసత్కవీ సరసార్థగౌరవభారవీ. 15
మ. కృతు లేముక్ రచియించినా మనుచు నోయీ కొంద ఱుర్వీక్ వితా
రతియానద్విరదాదివర్ణనలు బ్రారంభించి వర్ణింతు రే
గతిఁ గానం గృతి సేయుచో నుభయలోకశ్రీకరం బై సము
న్నతపుణ్యాశ్రయ మైనఁగాని బుధులానందింతు రెంతేనియుక్. 16
మ. నీవు కవిత్వతత్త్వముల నేర్వరి వౌటకు సత్కులంబుగాఁ
బావని నీకు సద్గురుఁడుఁ బ్రాణవిభుండు నభీష్టదైవముం
గావునఁ దచ్చరిత్ర లూడికంబుగఁ గూరిచి సేయుమా జగ
త్పావనమై ప్రవర్తిలఁ బ్రబంధము దుష్కృతబంధముక్తికిక్. 17
క. అని జీవబ్రహ్మైక, త్వనిరూఢమనస్కు లైనవారలు చెలుపక్
విని సంతసించి మంచిది, వినిపించితి రిట్టికథలె విరచింతు నిఁకక్. 18
క. బలకాంక్ష నెమక నమృతపుఁ, జెలమఁ దెలిసినటులు తృణముఁ జెనయఁగ సంజీ
వలతఁ గలిగించినటువలెఁ, జెలఁగెక్ హనుమకథ బోధసేయుట లనుచుక్. 19
మ. వారి నుతించి మంచిమతి వాయుజుపుణ్యచరిత్ర లన్నియుక్

గూరిచి తత్ప్రబంధమునకుఁ బతి నెవ్వరిఁ జేతు నంచు లోఁ
గూరినజాలి నొండొకరిఁ గూడి వచింపక యొక్కనాఁడు గౌ
రీరమణాలయంబుకడ శేపటివేళ వసించి నిష్ఠతోఁ. 20

సీ. స్వస్తికాసనమున వసియించి యమనియమంబులు సవరించి మారుతంబు
పూరకకుంభకంబులఁ గట్టిగాఁ బట్టి చూపు నల్ త్రోవలచోట నిలిపి
తనువుతో విశ్వ మంతయును శూన్యము చేసి వ్యాపార మందనియాత్మఁదెచ్చి
ఖేచరీముద్రలోఁ గీలించి పరిపూర్ణ చిత్తవిశ్రాంతిమైఁ జిన్మయైక

ఆ. గగనరీతి రెండు గానియఖండతా, వ్యాప్తిఁ ద్రిపుటికొంత యడఁగి వింత
సుప్తిఁ బోనితుర్యసుఖముఁ బ్రాపించఁగా,నంతలోన నాత్మకద్భుతముగ. 21

తే. నిష్కళనిరంజనసమాధినిష్ఠ నడఁచి, మిక్కుటపుమించు నిర్మించుమించుతోడ
నీలజీమూతకాంతుల నిగుడుపఘ్ను, మని మతిస్థైర్యమునఁ ద్రోయునంతలోన. 22

సీ. సీమంతపదవిఁ గూర్చినముత్యములడాలు తనదరస్మితకాంతి ననుసరింపఁ
గడకంటినచూపుబెడఁగు తా నిడికొన్ననీలహారస్ఫూర్తి నివ్వటిల్లఁ
దళుకుఁగమ్మమెఱుంగు దనభుజాంగదభగద్ధగితరత్నశ్రీకి దండ గాఁగఁ.
గరసరోజాగ్రకంకణమణిప్రభ దనకటిహైమపటదీప్తిఁ గౌఁగిలింపఁ

తే. దొలుతటితటిద్ఘనము లాకృతులు ధరించె
నొక్కనాఁ గొమ్మకేల్ దమ్మి యొక్కకేలఁ
గ్రమ్మి శతకోటిమదనశృంగారమూర్తి
ఘనుఁ డొకానొకపురుషుండు గానిపించె. 23

చ. రవిశశిమండలంబులస్థిరత్వము మానక కొంతలోపలం
దవిలినగాడ్పు వీడకమనస్కతకై గుటియందు డిందుబిం
దువు వెలిఁగ్రమ్మనీక యటుఁదోఁచినరూపులు ద్రోయఁ గ్రమ్మఱిం
దివిరిననన్ను లేనగవు దేరఁ గనుంగొని యాఘనుం డనున్. 24

ఉ. ఓయి సుధీంద్ర నీవిమలయోగవిరోధము సేయరాము మే
మీయెలనాఁగ సీత విను మే రఘురాముఁడ మామరుత్సుతుం
బాయక కొల్చి తత్కథఁ బ్రబంధము చేసెద వంకితంబుగాఁ
జేయుము మాకు నీ కెఱుక చెల్వగు నంచు నదృశ్య మాటయున్. 25

ఉ. అంత సమాధి మాని హృదయంబున విశ్వము దోఁప నంతవృత్తాం
తముఁ జింతచేసి యవురా! నిజదాసకథల్ గణింపఁగా

నెంతయు సంతసించి తమరే చనుదెంచి పురాణదంపతుల్
స్వాంతము రంజిలం దమకె యంకితమిమ్మని రెంత భాగ్యమో! 26

ఉ. మోమటుద్రిప్పఁబోఁడు కయి మోడ్చిన మెచ్చును మెచ్చి మ్రింగఁడే
కామితమైన నీఁగలఁడు కా దనఁ డొప్పును దప్పు గల్గినన్
రామనరేంద్రఁ డట్టిప్రభురత్నము శాశ్వతకీర్తిగల్గఁగా
నేమిటి కీనరాభములఁ కిత్తురో యుత్తమకావ్యముల్ కవుల్? 27

మ. జనకావాసవిభూతి వర్ణి రసాంచజ్జన్యయుక్తిఁ నుతుల్
గని నిర్దోషతఁ జేఁజరిల్లి విహితాలంకారవిస్ఫూర్తి నూ
నినమత్కావ్యవసుంధరాతనయ నెంతే యేకపత్నీవిలో
లనరూఢిం దగు రామచంద్రుఁడు దమిఁ లాలింప కెట్లుండెడుఁ? 28

క. శుభకరుఁ డగుసంజీవ, ప్రభునిచరిత్రమఁట తత్ప్రబంధము సీతా
విభుఁ జేరిటివఁట గలవే, యుభయగతుల్ దీనఁగాక యొండొకకృతులన్.
29

క. అని మదిఁ దలఁచి మదాప్తుల, ననుమతి నతిసుకృతవతికి నస్మత్కృతికిన్
మనుమలపతి నధిపతి గా, మొనయించి తదీయమహిమములు వరింతున్.
30

సీ. అభినవాంభోదమోహనలీల: జెలఁగియు హంసవంశోద్దీపకాత్ముఁ డయ్యెఁ
జండమార్తాండతేజఃప్రాప్తి వెలిఁగియుఁ గౌశికానందసంఘటకుఁ డయ్యె
వరవసంతవిలాసవై చిత్రి మించియు నమితపలాశసంహరుఁ డయ్యె
సుగుణరత్నాకరస్ఫూర్తి వర్తించియుఁ బరవాహినీభయాపాది యయ్యె
తే. దుస్తరము గాదె త్రిభువనస్తోత్రపాత్ర, చిత్రచారిత్రధాముఁ బవిత్రనాము
నార్తరక్షావిచక్షణాయతకటాక్ష, వీక్షణస్తోము రఘురాము వినుతి సేయ.
31

షష్ఠ్యంతము లు.

క. ఏవంవిధగుణమణిసం, భావితహృదయాంబుజునకు బహుకలుషారం
భావనపరకర్బుర రం, భానన కుంభీంద్రకరవిభాసిభుజునకున్.
32

క. గహనాయతబహువిహరణ, కుహనాహరిణాపహరణగురుశరభృతికిన్
మహితాత్మైక్యసమాహిత, విహితానుష్ఠానహితవివేకాదృతికిన్.
33

క. సాధ్వాచరితమహోధ్వర, విధ్వంసోద్ధత్యచైత్యవీరోద్యతమా
యాధ్వాంతపద్మహితునకు, విశ్వవతంసాజముఖదివిజవినుతునకున్.
34

క. భువనాధికవిబుధాంతర, సవనాలంకారునకును సత్తామాత్ర
ప్రవిమలతావితతశివమరు, దవనీసలిలాభ్రమహదహంకారునకున్.
35

క. తారకమంత్రాభ్యాసవి, హారపరాధీనునకు సుధాశనరక్షా
చారుగుణాధారఘృణా, సారపణాయితవిలోకసంతానునకున్.
36

క. నందనహరిచందనహర, కుందనటత్కీర్తిధనునకును వినతజనా
నందనునకు దశరథవర,నందనునకుఁ బవననందన ప్రమదునకున్. 37

క. నూతనరుషకేతనసమ, చేతనమోహనమహావిశేషాకృతికిన్
శ్రీతారుణ్యావతీసమ, సీతాలావణ్యరతికి శ్రీరఘుపతికిన్. 38

వ. అంకితంబుగా నాయొనర్పం బూనినసమీరకుమారవిజయం బనుమహాప్రబంధంబునకు శ్రవణక్రియాప్రవణజనామితజనుష్కృతాయతదుష్కృతలతాలవిత్రం బగుకథాసూత్రం జెట్టి దనిన. 39

ప్రథమాశ్వాసము

కథాప్రారంభము.

తే. అఖిలభూతదయానిష్ఠుఁ డగువసిష్ఠుఁ
డానతిచ్చినరామాయణార్థగణితి
నమరుమరుదాత్మజునిమహిమములు కొన్ని
విని శతానందుఁ డానంద మెనయ ననియె. 40

మ. యతిమూర్ధన్య దశాస్యనిర్మథనహేలావార్యుఁ డౌరామభూ
పతిచారిత్రము మీరు తేటపడఁ జెల్వంబింటి నందున్ మరు
త్సుతుమాహాత్మ్యము కొంత చెల్వొలరి తద్భూరిప్రభావంబు వి
స్తృతవాగ్వైభరి నామపుర్వి నిఁక చెల్వం'దగన్ బ్రేముడిన్. 41

క. విన వేడుకయ్యె శతముఖ, దనుజహృతియునొడవుఁ డనిసఁ దత్కథ లెల్లన్
వినిపింతు నీకు వినుమని, దిననాథాన్వయపురోధ చెలువఁదొడంగెన్. 42

సీ. చారుముక్తామయసౌధశోభావళ, క్షితనభశ్చరదబ్జహితహాయంబు
పౌరందరగ్రావబద్ధతోరణవిభాశ్యామితామరశునీసారసంబు
పృథుశోణమణిరమ్యకృతకాద్రిభానిరంతరసాంధ్యరాగితాంబరతలంబు
మరకతస్థాపితవరసాలలోలప్రభాపలాశీకృతభద్రజంబు

తే. రంగదుత్తుంగగోపురరజతసింహ, దర్శనాగతభీపునర్భావదంబ
రావగానీరపానస్పృహాగతేంద్ర, భద్రగజ మొప్పు సాకేతపట్టణంబు. 43

సీ. ఘనపద్మపద్మరాగప్రతీకమునకు సాలవజ్రచ్ఛాయ చర్చ గాఁగఁ
గేళివనాళిమధూళిసమ్మేళితపవనంబు తనుసౌరభంబు గాఁగ

సౌధశృంగోజ్జ్వలస్తనకుంభములకుఁ దారకలు ముత్యాలహారములు గాఁగ
వరసరస్నిగ్ధదళివ్రాతనీలిమనాభిపరిసరోదితరోమపఙ్క్తి గాఁగ
తే. విపణిమార్గసమగ్రనవీనవస్త్ర, నిగ్రహగ్రామతోరణానీక మఖిల
లోకలోకైకమోహనాలోకములుగ, మించు సాకేతనగరలక్ష్మి మృగాక్షి. 44

ఆ. గోపురాగ్రహైమకుంభస్తనంబుల, కేతనాంశుకంబు వాతజాత
సంచలచ్ఛలమునఁ జారఁ దత్పురలక్ష్మి, విష్ణుపదముఁ జేర్చు విస్మయముగ. 45

క. ధరవర్షయైనమానస,సరసిం దగఁజేరి హంససంతతి మఱి త
త్పురసౌధచరస్త్రీకచ,భరము నిరీక్షించి దిగులుపడు మొగులనుచుక్. 46

చ. అహహా! విసీలసీలయుత మై తనరారినసౌధశృంగభా
మహిమ దినేశమండలముమధ్యమమంతయు నిండఁ గంకణ
గ్రహణము పట్టె నంచు ధరఁ గల్గుజనావళి విస్మయంబుచే
నహరహముం గనుంగొను నయూఢపురంబు విచిత్రవైఖరుల్. 47

మ. సొగటాలాడినఁ బండె మియ్యవలె నంచుక్ రంభ కొట్లాడఁగా
నగి కాబేరి యదే సరాట యనఁగా నాకేల యాకొమ్మలే
తగ వీడేర్తు రటంచుఁ దత్పురవిధసౌధస్థాయిపాంచాలులక్
దగ వేఁడక్ హసియింతు రగ్రనివసన్నారీశిరోరత్నముల్. 48

మ. పురిఖేయంబుఁ బయోధియుం గని జనంబుల్ రెంటికిక్ భేద మే
ర్పఱుపక్ జాలకయున్న బ్రహ్మ వివరింపం బూని వారాశిపైఁ
గర మొప్పక్ మషిముద్ర వైచె నదియే కాకున్న నీలచ్ఛవిక్
ధరియింపం గత మేమి? యేటికి సముద్రఖ్యాతి మున్నిటికిక్? 49

సీ. శ్రుతివిశంకటవస్తుసరస్వత్యాప్తి భువనాంచితక్రియాస్ఫురణఁ దనరి
శ్రితపరక్షోణిభృత్సతర్కితఘనవిసర్జనయుక్తి గాంభీర్యసరణి మెఱసి
శ్రీవిలాసాస్పదస్థితి సముజ్జ్వలమాక్తికాదిరత్నవిభూతి నధిగమించి
చటులసత్త్వప్రశస్తత మహాభంగలీలారూఢికలన నంతంతఁ బొంగి.
తే. హరిని లోపలఁబూని మర్యాద నూని, యఖిలవస్తువిధానవిఖ్యాతి నధిక
విక్రమసమృద్ధి జలరాశివిధము దోఁప, దగుద్విజ క్షత్ర వైశ్య శూద్ర జనమచట్ల

క. కటవిగళన్మదలహరీ, పటలఝరులగిరులసిరులఁ బ్రబలుఁ బురి మదో
త్కటనుల కెటువలె నీ టగు, నట నట్టత నావహించు నాశాగజముల్. 51

క. మొదలఁ దనతేజి మద మఱి, కదియ నదరి పొదల సొర నగరహయజవసం,
పద కొదిఁగి తాను వడి చెడి, పదరింఖారేణుపటలిఁ బవనుఁడు గలసెక్. 52

తే. చక్రసంయుక్తిఁ జక్రివేషంబుఁ బోలి, కేతువిస్ఫూర్తి గ్రహశాస్త్రరీతిఁ బోలి
లలితగంధర్వగతి సురాచలముఁ బోలి, యందుఁ జెల్వందు స్యందనబృంద మెపుడు.

మ. కళుకుం గెంపులవాతెఱల్ బలరిపుగ్రావమ్ములం గప్పుఁగో
ప్పలు వజ్రమ్ములదంతముల్ మెఱుఁగుఁగ్రొమ్ముత్యంపురాలక్ నఖం
బులు గల్పించి యజుం డొనర్చె రతనంపుంబొమ్మలక్ ఖ్యాతి వీ
రలకుం గల్గ నటించు నెంచ గణికల్ రాణింతు రాస్థ్రీలనక్. 54

తే. తావి గులికెడుపారిజాతంపువిరుల,సరులు సిగఁ జుట్టి సురతానుసరణలీల
మీకుఁ జేకూర్తు మే యని మృదులఫణితి, విటులఁ దేల్తురు పుష్పలావికలు వీట.55

క. సారవ్యైరవసారస, సౌభగగౌరవవిహారసారసమీరా
గారములు పురవసీశ్వం,గారములు శుకాదికోపకారము లలరున్. 56

మ. ఇన్ని తెఱంగులం గణుతి కెక్కినతత్పురిఁ బ్రోచు రక్షసం
ఛన్నకిరీటనూత్న జలజప్రియదీప్తిముఖాబ్జసంస్థితా
భ్యున్నతచంద్రికైకసమయోదితపాదనతాననాంబుజో
ద్యన్నయనోత్పలోల్లసనతాద్భుతధామఁడు రాముఁ డెప్పుడున్. 57

శా. ఆరామక్షితిపాలమౌళి సమరాహంకారనిశ్శంక లం
కారక్షోప్రభుకంఠలుంఠనకళాఖండప్రచండాంబకా
సారప్రాప్తయశఃప్రతాపకలనాంచద్గంధకాశ్మీరచ
ర్చారంజద్దశదిగ్వధూనిచయుఁ డై సామ్రాజ్యముం జేయఁగన్. 58

శా. శోక క్రోధ జరా విరోధ మద సంక్షోభ ప్రలోభార్తి హృ
ద్వైకల్య జ్వర పీడనేతరవధూవ్యామోహకృత్కామలీ
లాకార్శ్యంబులు తృప్తిపాసలు దురాలాపాలు మర్త్యాళియుం
దేకాలంబున సైనఁ గానఁబడవయ్యెన్ రామరాజ్యంబునన్. 59

సీ. కడకంటఁ గనుఁగొన్నఁ గడకంటఁగ నశించు దమితదోర్దర్ప్యాంధతమసపటలి
బలుకేల విలు గొన్నఁ బలు కేల యనకపో రతిభీతి నఖిలలోకాధిపతులు
వెఱ వీడుకొను మన్న వెఱవీడులే కొందుఁ గృపణుండు నిరుపాధికపుఁబదవికిఁ
జను వింత మొనయింపఁ జనువింతబలిముఖప్రముఖతిర్యగ్యోనిభవుల కైన

తే. నధికకారుణ్యరౌద్రాభయప్రదాన, సత్యసన్మానముల నేరు సాటి యనుచు
జగములు నుతింప రఘుకులస్వామి దాల్చి, నిజభుజభుజంగఃభులీల నేల యెల్ల. 60

వ. ఇత్తెఱంగున నత్తరణికులసుధార్ణవపూర్ణిమాచంద్రుండు నిస్తంద్రకీర్తిప్రభాసాం
ద్రుండై ప్రజారక్షణం బొనర్చునొక్కనాఁడు వేఁడివెలుంగుఱేఁడు పొడుపుఁగొం

డదండ దండిఁజెందకయ ముందర బృందారకతరుప్రసవమరందబిందునిష్యందకంద
ళితవచోరచనాభినందివంది స్తవంబులవలన మేలుకొని కాలోచితకృత్యంబులు నిర్వ
ర్తించి రత్నభూషణాలంకృతశరీరుం డయి జానకీకంజనయనాంజనేయులు వామ
దక్షిణభాగంబుల రాఁ గైదండ గొని చండప్రభామండలదండితరవిమండలంబులగు
కుండలంబుల మెండుకొనుమెఱుంగులు మొగంబునందుఱంగలించుతెలినగవులు పాల
కడలికడ నల్లికొని యల్లసిల్లుప్రవాళవల్లికలచెల్లుబడి కొల్లలాడ నాడాడనిద్దంపు
నీలంపుగుంపులసొంపు నింపం జాలునెమ్మేనిక్రొమ్మొగులుడాలునకు జాళువాచేలచెఱం
గులయొఱపు మెఱుంగులతెఱంగు నెఱప సరసపదవిన్యాసంబునఁ గొన్నికొన్ని
కక్ష్యాంతరంబు లతిక్రమించి ముందర మందాకినీసమల్లోల కల్లోలకేళీవిలోలామరలో
లాక్షీవిలాససూచకోదంచిత కాంచనస్తంభసంభృతచిరత్నస్థగితపాంచాలికా ప్రతి
బింబవిడంబనాడంబర నిధానసుధాకర శిలామిళదిలాతలంబును, అగణితగుణఘన ప్ర
ఘణోపగతోపకారికా కదంబ సంబంధ సుగంధ గంధిలసౌగంధిక బంధురిత
వితానప్రతాన మధుప్రతాయమాన సునాశీరోపల గోపానసీప్రభాపరివృతంబును,
ప్రస్ఫుర త్స్ఫటిక దృషత్పటల ఘటితాభోగ కుడ్యభాగ విచిత్ర చిత్రాయమాన
నానావిధ శారికా కీరికామయూరికాది గృహోచిత విహగకులకలరవాకలితం
బును, ప్రత్యహర్ముఖ ప్రత్యయ ప్రదేశ ప్రవేశ నార్పణ ప్రవణ నవిధ ధరణీత
లాధ్యక్ష వక్షస్థలన్యస్త కస్తూరికాది ప్రవిమల పరిమళ చర్చితప్రాంగణంబును,
మాక్తిక రంగవల్లీ ససమ్మర్ద విత్తర్దికా ప్రకాశితంబును నై నీటుగులికెడు కొలువుకూ
టంబున కేతెంచి పద్మరాగమయభద్రాసనంబున నాసీనుం డై వామపార్శ్వప్ర
దృశ్యమానజానకీనయనచకోరంబులకు నిజముఖేందుమందస్మితచంద్రికలు విందు
పొందుపఱుపఁ దనపురోభాగంబునఁ బురందరధనుర్విభాలవాలం బగువాలంబు
పరివేష్టించుకొని నిశ్చలదృష్టింగనుంగొనుభవిష్యత్స్వప్నసృష్టి పతి దయాదృష్టి నీక్షించుచు
భరతలక్ష్మణ శత్రుఘ్న సుగ్రీవాంగద నల నీల జాంబవ ద్విభీషణాది సోదరసేవక
సేవ్యమానుండును, వసిష్ఠ వామదేవాది సాధుజన గీయమానుండును, నానాదేశా
ధీశకోటి కోటీరరత్నప్రభారాజినీరాజితాంఘ్రిరాజీవవిరాజమానుండును, పాఠక
స్తూయమానుండును నై యాఖండలుమెండున నిండుకొలువుండుసమయంబున. 61

శ్రీరాముని యొద్దకు నగస్త్యమహాముని వచ్చుట.

సీ. తెరగంటిపగవారి కిరవు చూపినవారిరాశి యెవ్వానికాపోశనంబు
వెడమాయ లడరించుగడుసురేద్రిమ్మరిబొంది యెవ్వానికి భోజనంబు

బ్రహ్మర్షిదేవర్షిపటలి తక్కెడకంటె నెవ్వానితనువల్లి యింతబరువు
సర్వగ్రహనిరోధగర్వధూర్వహమహాపర్వతం బెవ్వానిపాదపీఠి
తే. క్రొత్తవేలుపురాయల క్రొవ్వుసోఁకుఁ, డడఁగె నెవ్వాని ఘోరశాపాక్షరముల
నట్టిలోకైకతనుతుఁ డగస్త్యమునిమౌళి, హేళివంశజు దర్శింప నేఁగుదెంచె. 62

క. ఇటువలె నట కరుదెంచిన, ఘటసూతిక హృదభియాతిఖండనహేతిక
దటుకునఁ గని విభుఁ డంజలి,పుటము నిటలతటముఁ జేర్చి పూజ ఘటించెక. 63

క. ఈగతి రఘుపతి యతిఁ బూ,జాగతి నలరించి వినయజాగ్రత్ఫణితిక
యోగక్షేమము వేఁడిన, నాగుణనిధిఁ జూచి మునికులాగ్రణి వలికెక. 64

క. నీమహనీయాంబకకల,నామహిమము కుపథశిక్ష నయపథపథిక
స్తోమపరిరక్షఁ బూనఁగ, క్షేమము మా కేమికొఱఁత సీతాధిపతీ! 65

మ. తనతోఁబుట్టువు బైలు వట్టె ననుసంతాపంబు శైలేంద్రనం
దనకుక భర్త యడంగె నక్కవగపు నానానిమ్నగాశ్రేణికిక
జనియింపక శరవహ్ని మ్రందినసరస్వంతుక దయాంచద్విలో
చనవీక్షామృతనిర్ఝరావళిఁ బునస్సంపూరితుం జేయవే. 66

సీ. లేనవ్వువెన్నెలల్ నెలవొందఁ దెఱగంటితెలిగంటిగమి మోవితలిరులందు
దివిజేంద్రవజ్రమ్ముక్రిక్కడా లొరసె వెల్ల గజముసిందూరంపుఁగటములందుఁ
దావిగందపుఁబూత దగిఁ జిల్వజవరాండ్రకులుకుగుబ్బపసిఁడికుండలంబు
బారిజాతపుఁబూలు బాగు గైకొనెసిద్ధ గణక్షత్తరత్నలింగములయందుఁ
తే. దావకోదాత్తకీర్తిప్రతాపమహిమ, లైక్యమొందినచందాన నందమయ్యెఁ
ద్రిదశరిపుబాధలుడిగింపఁ ద్రిభువనైక, జనులనైసర్గికంబు లిక్ష్వాకుతిలక. 67

ఉ. దుర్జయుఁ డైనపజ్జ్రకముఖు దోషనిధిం బరినూర్చి దోర్జవో
పార్జితకీర్తిఁ బేర్చి తని యాదశకంధరముఖ్యదైత్యజ
న్మోర్జితకర్మముల్ దెలుప నుత్సవ మందుచు నున్నచో నభో
గీర్జలజాయతాక్షి పలికెక రఘునాథున కమ్బుతంబుగక. 68

శతకంధరునివృత్తాంతము.

మ. అనిలోఁ బజ్జ్రకముఖుం జయించుటకె యత్యానందముం జెందెదో
జననాథా దధిసాగరావృతమహాశాకాంతరీపాంతరం
బున మాయాపురి రాజధానిగ జగంబుల్ గెల్చి పేర్మిక శతా
ననుఁడక దైత్యుఁడు నిన్ను గెల్తు నని యున్నాఁడయ్య వెయ్యేటికిక?. 69

క. నావుడు రాముఁడు విస్మయ, మావహిలక్ శతముఖాసురాగ్రణికథనం
బేవిధ మచుంబితంబగు, నీవిధ మెఱిఁగింపుఁ డన ముసీంద్రుఁడు పలికెక్. 70

క. వినుమిపుడు వినినదనుజుని, జననము వివరింతు నీకు సంకుచితోక్తిన్
మును కశ్యపునకు సతియై, వనజానన యొకతె కలదు వసువనుపేర్క. 71

ఉ. ఆసరసీరుహాక్షి మదనాతురయై బుతు వందియుండి సం
ధ్యాసమయంబునందుఁ బతి నంటిన నాసురతప్రసక్తిచే
నాసురతం జనించి వికృతాకృతియై శతకంఠుఁ డంబుజా
తాసనుఁగూర్చి ఘోరతప మంచితనిష్ఠ ఘటింప సాగినన్. 72

చ. అతనితపోవిభూతి కపు డంబుజసూతి ప్రసన్నచిత్తుఁ డై
శతమఖముఖ్యదివ్యుల కసాధ్యములైనవరంబు లిచ్చినన్
శతముఖదైత్యుఁ డిష్టవరసంపదఁ బొంపిరివోవుచున్ జగ
త్త్రితయధురంధరస్ఫురణఁ దేజము తేజరిలంగ నుగ్రుఁ డై. 73

సీ. తనమస్తకములకుఁ దారకస్తోమముల్ మల్లికాకుసుమదామములు గాఁగఁ
దనకర్ణములకుఁ జంద్రదినేంద్రనవమండలములు కాంచనకుండలములు గాఁగఁ
దనసముద్దండదోర్దండకుండలులకు నవధిభూధరగుహా లవధి గాఁగఁ
దనయుదగ్రసమగ్రతరవిగ్రహమునకు నింగి దట్టపునీలియంగి గాఁగఁ

తే. దనపురికిఁ గాలకేయాది దానవేంద్ర, సైన్యరింఖోళివజ్రపంజరము గాఁగ
లక్షయోజనపరిమాణలక్ష్యమాణ, తనుఁడు శతకంఠుఁ డాహవోత్కంఠుఁ డమరు.

ఉ. ఈపగిదిం ద్రిలోకముల! కెగ్గుఘటింపఁగఁ జాలి శూలి గా
శీపతి నిష్టదైవము భజించి తదీయదయాసుధాసము
ద్దీపితదృష్టివైభవవిధేయత నిర్జరభావ మొంది మా
యాపురి నున్నవాఁడు కలహోవని వాని వధింపు రాఘవా. 75

క. అని కుంభజుఁ డాడిన విని, మనుజేంద్రుఁడు చింత చేసి మఱియు నగస్త్యం
గని వాఁ డెటువలెనగపడు, ననఘు డెలుపు మీవు డెలిసినటు లొనరింతున్. 76

ఉ. నా విని కుంభజుండు రఘునాయక తావకదివ్యబాణవి
ద్యావిధి కేడనేనిఁ గలదయ్య యసాధ్యము సర్వజీవభా
వావహమూర్తి వై యిల రహస్యము లెల్ల నెఱుంగునీకు నే
నా వినిపించువాఁడనే ననినన్ రఘువంశవరేణ్యుఁ డిట్లనున్. 77

చ. మునివర మీయనుగ్రహ మమోఘము గావునఁ దావకీనశా
సనమున భూసురుల్ సురలు సంతస మంద శతాస్యసిగ్రహం

బును ఘటియించువాఁడ నని మ్రొక్కి యగస్త్యునిఁ బంచి శత్రువ
ర్తనము దలంచి కార్యదశఁ దమ్ముల మువ్వురఁ గాంచి యిట్లనున్. 78

శ్రీరాముఁడు శతకంధరునిఁ జంపువిధము విచారించుట.

సీ. కలన రావణకుంభకర్ణాదిదైత్యులఁ జెండాడి శ్రాంతతఁ జెందినాఁడ
నతికాయశ క్రాహితాదివీరులఁ ద్రుంచి సౌమిత్రి నాతోడిజాడ నొందె
గంధర్వబృందనిర్గంధనోద్యత భరతుఁ డెంతేనియు బడలినాఁడు
లవణాసురునితో బలప్రౌఢిఁ బోరాడి శత్రుఘ్నుఁడును జాలశ్రమముఁ గదిసెఁ
తే. జాటిమున్నీటినూఱుయోజనము లెడయు
నంతమాత్రకె యధిక ప్రయత్నమయ్యె
దుస్తరములైనబహుతోయధులఁ దరించి
వైరి నేరీతి ననిఁ జీఱువార మింక. 79
మ. అని యొక్కింత నిజాంతరంగమునఁ జింతాక్రాంతుఁ డై రామభూ
జనచింతామణి చెంత నంతటఁ గరాబ్జంబుల్ నిటాలంబునం
గనిపింపం దనుఁగాంచుకాంచనధరాగణ్యాకృతిఁ మారుతిఁ
ఘనపుణ్యాదృతిఁ గాంచి ప్రాంచితవచోగాంభీర్యమేపారఁగన్. 80
శా. ఓయీ వాయుకుమార! సారజవశౌర్యోత్సాహబాహాబలో
పాయజ్ఞుల భవత్సమానుఁడు దలంపన్ లేఁడు లోకంబునం
దేయుద్యోగములన్ సమర్థుఁడవు నీకేయేకపాదాభ్య చె
స్సాయెన్ నాయమె నీవు సేయఁగలకార్యం బిట్లుపేక్షింపఁగన్? 81
ఉ. నా విని యాంజనేయుఁడు ప్రణామము చేసి భయంబు భక్తి స
ద్భావము మీఱ నిట్లను నపారకృపావనరాసు లైనమీ
దీవనరాసు లెంత ననుఁ జెక్కి సహోదరసైన్యయుక్తి స
ద్ధీవికి దాఁటిపోయి పగ దీర్పుఁడు నావుడు హృష్టచిత్తుఁ డై. 82
క. కాకుత్థ్సుం డటువలె విన, యాకలితమనస్కుఁ డైనయనిలజు ననఘా!
యేకడ మగఁటిమి నీకే, కాక మఱిం గలదె? యనుచుఁ గౌఁగిటఁ జేర్చెన్. 83
ఆ. పవనతనయునిటులు పరిరంభణము చేసి, ప్రేమఁ బొగడుచున్నరాముఁ జూచి
జానకీమృగాక్షి సంభ్రమాద్భుతరసా, యత్తమానసాబ్జ యగుచు ననియె. 84
ఉ. శ్రీకరమూర్తి సర్వబుధసేవితుఁ డీకపి యేకపాదరు
ద్రాకృతి యంచుఁ బల్కితి మహాత్మక తాదృశుఁ డీధరిత్రిలో

నీకపివేష మందుటకు నేమిగతం? బతఁ డెట్లు పుట్టినాఁ
డీకథ చెల్పవయ్య! హృదయేశ, వినం గడు వేడు కయ్యెడున్. 85
క. తావకపాదసరోరుహ, సేవకజనపటలి నితఁడె శ్రేష్ఠుం డనుచున్
బావనిచరితముఁ ద్రిభువన, పావని వేఁడుటయు రామభద్రుఁడు పలికెన్. 86

ఏకపాదరుద్రావతరణకథ.

ఆ. ఏకపాదుఁ డనఁగ నింపొందు ముక్కంటి, యీమరుత్కుమారుఁ డిపుడు తొంటి
రూపు విడిచె నని నిరూఢిఁ బెద్దల నంటి, వారిచేత వింటి వాలుఁగంటి. 87
తే. సడలు నేవిద్య జన్మసంసారకర్మ, బంధ మావిద్య మూమక ప్రథమపాద,
మట్టిదివ్యానుభూతి నీయన చెలఁగుటఁ, నమరు నీతని కేకపాదాహ్వయంబు. 88
ఉ. మానితశౌర్యధైర్యముల మత్సముఁ డైనమరుత్కుమారుది
వ్యానుపమేయపుణ్యచరితామృతపానము సేయువారికిన్
గానియభీప్సితార్థములు గల్గునె యీవిమలాత్మపూర్వజ
న్మానుగతప్రభావము సమస్తము చెల్వొద విన్మ జూసకీ. 89
సీ. పంచభూతములచేఁ బ్రత్యక్ష మైనయా బ్రహ్మాండమున కావరణము లగుచు
వనతత్త్వ మగ్నితత్త్వము వాయుతత్త్వంబు గగనతత్త్వము నహంకారతత్త్వ
మునుమహత్తత్త్వంబు మొనసి యొండొంటికి దశగుణాధికము లై తనరువాని
కావల శుద్ధసత్త్వాఖండతేజోవిరాజమాననిరూఢి రమ్య మగుచుఁ
తే. దామసము లేక మదము మత్సరము లేక, క్రోధశోకాదిగుణముల త్రోవఁ బోక
నెగడుప్రాణుల జోకవర్ణింపరాక, నలవడువధూటి యొకపద్మజాండపేటి. 90
సీ. మన్ననీరును దక్క మిన్ను గాలియు మంట గలసి యేగోళంబు వెలుఁగుచుండు
నెచ్చోటిప్రాణుల కెల్లఁ జల్లనిమంట నెప్పు డాఁకలిడప్పు లెడలియుండుఁ
దలఁప నెచ్చటివారి కలగాలి త్రోవలు గాలితోవలలీల గతుల కొదవు:
దననేర్పు వెలయ బ్రధ్నసమాఖ్య గలబ్రహ్మ సృష్టి యే తావునఁ జేయుచుండు
తే. వలయురూపంబు లెక్కడివారు గాంతు, రేస్థలమువారి కణిమాదు లిష్టసఖులు
దలఁపు లెం దున్న ప్రజలకుఁ జలన మొంద, వట్టిబ్రహ్మాండమలనియె యభినుతింప? 91
ఉ. మారుతనాళకేళిగృహమధ్యములం దమప్రాణవల్లభుల్
దారు రమింప దేహముల దట్టము లై పులకాంకురావళుల్
చేరవు కూర్మి వాయ నునుఁదెక్కులఁ జిక్కఁగ భావ్యచారులున్
జారవు వారిజాక్షులకుఁ జల్లనియూర్పు స్మరాగ్ని దక్కఁగన్. 92

చ. జననము నొందినప్పుడయ జవ్వనముక్ జెలువంబు నేరుపుల్
గనినవధూవరుల్ మరునికాఁక లొకానొకవేళనైన లో
నెనయరు వహ్నిచే నతిశయిల్లినరుద్రునితావు గావునన్
దనచల మెక్కుదంచు సుమధన్వి భయంబు వహించెనో యనన్. 93

క. ప్రాఁగెంపురాలసంపద, లాగించు మిటారిగములలలితాధరముల్
రాగమునఁ గ్రోలునాయకు, లేగతి నమృతంబు గనిరొ యెఱుఁగ లతాంగీ. 94

క. కరుణానిధి యగుసీతని, చరణారాధనము చేసి జంతువు లంతకి
కరణావరణార్తి జరా, మరణాదు లెఱుంగ రందు మానిని వింటే. 95

ఆ. అయ్యజాండ మేలు ననిశంబు ద్వాత్రింశ, దర్బుదముల రుద్రు లనుసరింప
జ్ఞానశక్తిఁ గూడి సానందచిత్తుఁ డై, యేకపాదరుద్రుఁ డెందు నబల. 96

తే. కాలపరిణామములఁ బాయుకర్మగరిమ, కర్మపరిణామములఁ బాయుఁ గాలగరిమ
ప్రజల కెచ్చోట నచ్చోటిప్రాణితతులఁ, గాలకర్మము లెఱుఁగ వీఘనునికరుణ. 97

సీ. పవమానసంచలత్పావకాద్భుతకీలికామాలికలు డోలికాచయములు
మహదహంకారాదిమహనీయభూమికాభ్యంతరంబులు విహారాస్పదములు
తత్త్వమస్యాదికత్రయ్యంతవాగర్థకలితసుజ్ఞాన మాకారగరిమ
పదనతాధ్యాత్మికప్రముఖతాపత్రయప్రోద్భేదమహిమసమున్యమంబు

తే. ప్రాకృతవిచారదూరనిర్వాణకన్య, కాభియోగంబు నిత్యకల్యాణపదము
గాఁ జెలంగు ననేకలోకప్రకాశు, నేకపాదమహేశు నూహింప వశమె? 98

క. ఈలీల వినతమానస, కేళీనాళీకనాళకీలితగతిఁ ద
ద్గోళాధిపతి యొకానొక, వేళ మహారుద్రగణము వినుతి ఘటింపన్ 99

సీ. అభయదాననిదాన శుభగుణాధీన మా రక్ష రక్షయటంచు బ్రహ్మఁ డేంచ
సద్భక్తితోడ నిచ్ఛాశక్తి మొదలైనరమణీమణులు చామరములు వీవ
శాంతిదాంతివిరక్తిసత్త్వాదిగుణము లాకారముల్ ధరియించి చేరి కొలువ
ననిమాదివిభవంబు లావ లీవల నిల్చి సాహోనినాదంబు సంఘటింప.

తే. హస్తమస్తకసంయోగ మభిలషించి, పరమభక్తులు దనచాయఁ బ్రణతి సేయ
ననవధికదివ్యతేజోమయాసనమునఁ, గలికి యామేటి పేరోలగమున నుండి. 100

క. నను నిష్కళరూపంబునఁ, దనమనమునఁ జింత సేయుధన్యుఁడు గానన్
గనకాంగి సర్వపరిపూర్ణుని సత్తామాత్రు ననుఁ గనుంగొనువేళన్. 101

సీ. తలఁపు మానినచోటితెలివివేడుకయేటిబలుతేట నొకరూపు గలిగినట్లు
డెందంబు దిటవు గట్టుం దొప్పుఖనినీలములనిగన్నిగలమై మొనసినట్లు

లోచూపుఁదమ్మిఁ గీల్కొనుతావి మేకొన్నయెలదేఁటిపొక్కిడా లెనసినట్లు
కడలేనిపెరిమ నిల్కడ గులుకుచద లాట మిగులఁ గ్రొమ్మొగు లాక్రమించినట్లు
తే. గట్టురాచూలి మది పట్టుగట్టి జపము, చేఁతికుత్తిక వేల్పుసంజీవనంబు
వెలఁది మద్దివ్యమంగళవిగ్రహంబు, తోఁచె నపు డేకపాదరుద్రునిమనమున. 102
క. అగుణముఁ దలఁచుమనంబున, సగుణముఁ గని కొంతవింత సంతస మెసఁగ
జగదద్భుత మావిగ్రహ, మగణితరుచిదురవగాహ మైనది మదికిన్: 103
ఉ. ఎన్నఁడు నిట్టిరూపు గని యే నెఱుఁగన్ మదిలో సమాధివే
ళ న్నిరవద్య మైనసకలంబు వహించుట కేమికారణం
బెన్నఁగ నన్నుఁ బ్రోచుజగదీశ్వరుఁడే కనిపించెఁ గాని లే
కున్నఁ దదన్యవస్తువుల కూర్జిత మిట్టిప్రభావ మున్నదే? 104
క. అని తలఁచు సంతసిలు మన, మున మఱియుం జూచు లేచు మ్రొక్కుఁ గరుణతో
నను నేలుట కిది కారణ, మను 'నద్యాహం ప్రభో కృతార్థోస్మి' యనున్. 105
వ. ఇప్పగిది నప్పరమపావనుండప్పు డుప్పరంబునఁ గప్పుజిగిగప్పిన నాయొప్పిదంబు
విప్పగు మెప్పునం దప్పక చూచి ముప్పిరిగొనుభక్త్యనురాగసంభ్రమంబుల మత్ప
రాయణుండగుటంజేసి యచ్చోటు వాసి మధీయసన్నిధిఁ బెన్నిధిఁ గన్న పేదచం
దంబున డెందంబు గందళింపఁ దనమనోవృత్తి ననుసరించు శరీరంబు సభృత్యపరి
వారంబుగా మఱిచి దూరంబున నున్ననన్నుఁ జేరం బూని కూర్చున్నయటుల
తద్దగనంబున కుద్గమించునయ్యంచితాత్మసంచరణంబున సంచలించి యొండొరుల
కత్తెఱం గెఱింగించుచు, సభాసదులు సదా తదాసక్తులగుట నిమ్మహాత్ముం డేమికా
రణంబున నెచ్చటి కరిగెడినో యనువారును, ధ్యానకాలంబున నేవిశేషంబు గని
పించెనో యనువారును, మన మెఱుంగ నెంతటివార మనువారును, తనభక్తుల
హృదయంబు శోధింప నివ్విధంబు వహియించెఁ గాఁబోలు ననువారును, సర్వజ్ఞుం
డితనికి శోధింపం బనియేమి యే మో! యిది విస్మయం బనువారును, నమ్మినవారి
విడిచి యన్యపథంబునకు గమింప నవధరింపఁడు గదా! యనువారును, లోకాను
గ్రహార్థం బెత్తెఱంగు నిత్తఱిఁ జిత్తగించెనో! యనువారును, రాజానుమతంబు
ధర్మం బగుట నందఱము తోడఁగూడ నరుగుద మనువారును నై సభ్యులభ్రమా
ర్ణంబున 'రక్ష క్షేత్రి' భాషలఁ గొంతద వ్వరుఁ దెంచి తద్విగ్రహంబు దృగ్గోచరంబు
గాకున్న విన్ననై యున్నెడ, జ్ఞానక్రియాప్రముఖశక్తులు, షడ్గుణైశ్వర్యాదులు
నతని డెందంబుననుసరించి యరుదెంచెఁ వక్కునరుద్రులు నితనిఁ జింతించుచుఁ గొంత
కాలంబునకుఁ బునరావృత్తిరహితం బగుమత్పదంబుఁ బ్రాపించిరి యంత నిక్కడ

నక్రమలగర్భాండపతి నిజపదార్పితప్రాణధనం బైన భక్తజనంబు విడిచి వాయు పథంబు గడచి నిర్మలాంతరాకాశంబున శతకోటిభాసప్రభా సముద్దీపం బగునారూ పంబున కున్ముఖుండై మరుద్గతినతిశయించు మనోగతియు మనోగతిననుకరించు దర్శ నాభిలాషయుఁ దదనుకూలగ బగుదృగ్గోలంబు మేలంబు సూప నిరాలంబగతి నంత నంత నాచెంతఁజేరుచుఁ దనుప్రాణ పంచేంద్రియ మనో దృష్టి భేదంబులునాయంద పొందించువాఁడగుట దూరంబరుదెంచుటయు నెఱుంగక వెంబడిం బడి వచ్చివచ్చి యచ్చో నవిచ్ఛిన్న వజ్రస్వచ్ఛప్రభాచ్ఛాదితం బైనమహత్తత్త్వావరణంబు మీఱి పారంవరనీలజాలవినీలవిభాలవాలం బగునహంకారసాలంబు దూఱి యంత ననంత పథావకాశం బైనభూతాకాశంబు డాసిమీఁదట నిర్నిరోధ నినాదఘోరం బైనసమీరంబుదారిం జేరి పిమ్మట ముహుర్ముహుర్మరుత్ప్రేరణ ప్రజ్వలితజ్వాలి మాలికామహత్త్వం బగువహ్నితత్త్వంబు దాఁటి దాఁటినపిదప మాటిమాటికినభంగ రంగత్తరంగసంఘసంఘాతసంఘటితఘుమంఘుమారవజంఘూకాలావసానార్ణవోద్దీర్ణలీ లాచరణంబగునీరావరణంబు తరణంబు కావించి యావెనుకఁ గనకద్యుతిసంసర్గి బైనయాయజాండకుహరాంతర్గతమార్గంబునం బఱతేంచు నన్ననుసరించునతనియ ఖండతేజోమండలంబు నిండినయుపరిలోకంబుల లోకులయాలోకంబులకు దుర వలోకం బగుతదాలోకంబు గనుంగొనం జాలక నాలోకేశుకడ కేఁగి చాఁగిలంబడి స్వామి! మే మెన్నఁడు కని విని యెఱుంగని దుర్నిరీక్ష్యతేజోవిశేషంబు దొట్టినఁ బట్టు చాలక భువన జాలకంబున నెట్టుకొనుచున్నయది యిది పరిశుద్ధజ్యోతి యయ్యును జేతనలకు భీతివిస్మయహేతు వయ్యెడు నీయండంబున కావరణం బగుతే జంబు జలంబులం గ్రోలినాళీకభవాండకోటరంబు పరిస్ఫోటితంబు గావించి యిటు లు చటులద్యుతిపటలంబుతో నిట లంఘించినదో కాక నిటలాక్షవీక్షణాశుశుక్షణి జ్వాలల కీలాగు కాలాంతరంబునం గాని కానేరదు భారతీవల్లభ! యెల్ల భంగుల నీయభంగతేజంబు ప్రాణిభంగంబునకు వ్యాసంగంబు గాకుండంగావు మని వేఁడు కొనియెడు వేలుపుచాలుపు విన్నపంబు విని యన్నలువ మున్నుగా నున్నపిన్న పెద్దలు సంభ్రమాశ్చర్యధుర్యులై యట్టె యజ్జగజ్జెట్టిమేనిదట్టంపువెలుంగు గనుంగొని యట్టి ట్టన నేరక యూరక నిర్విణ్ణులై యాపన్నులచెన్నునఁ గరకమలతిరోహితలోచను లును ధైర్యరమావిమోచనులఁను భయజాతస్వేదధారావిరచితసర్వాంగనేచనులును నై పాహిపాహి యనుచున్నయన్నెల్లవు గడచి నిత్యసత్యకృత్యం బగుసత్యంబున నడచి నిరంతరాశ్రాంత తపోలోకం బగుతపోలోకంబుతోర్వం బడి యావెంబడి సనకాదిమునిజనరంజనం బగుజనంబువెడలి సన్నుతాఖండలం బగు ధ్రువమండలంబు

చక్రం జిక్కక సర్వగ్రహమండలోద్దండభారావక్రం బగుశింశుమారచక్రంబు
తరలి తరళీకృతదుష్కృతాలోకం బగు మహాలోకంబునంబయబడేఱి స్వర్లోకవా
సుల కాశ్చర్యసంపాది యయి యాదట భువర్లోకంబు తరించి భూలోకంబున
కవతరించి పార్వతీశ్వరనివాసం బైనకైలాసంబునఁ ద్రిలోకశంకరుం డైనశంక
రుండు మదీయతారకబ్రహ్మమంత్రజపానుష్ఠాననిష్ఠాగరిష్ఠుం డైయుండుం గావున
నతనినాసికారంధ్రాంతరాకాశపథంబు ప్రవేశించి చనునావెనువెంట నంటి నాతో
న భూతనాథునిచేతనం బ్రవేశించె నంత. 106

క. ఈశానుమూర్ధసీమఁ బ్ర, వేశించి సుషుమ్నఁ జొచ్చి వెన్నాడి హృదా
కాశమున నన్నుఁ గానక, యాశివభావమున నాతఁ డైక్యముఁ జెందెన్. 107

ఉ. భావము భావమం దొడలి ప్రాణముఁ బ్రాణమునందు దివ్యతే
జోవిభవంబుఁ దేజమునఁ జొన్పి న నిర్వురు నొక్కరూపమే
కావున నీట నీరువలెఁ గాయము భేదము లేక యేక మై
యావెనుకం గనుంగొనియె నప్పటిరూపము నెప్పుడుంబలెన్. 108

ఆ. పవనవహ్నిగగనభౌతికంబై యున్న, యాశరీరమభవునండ కలసె
ననఁగ నన్నె తలఁచు నతినిర్మలాత్మకు, లైక్య మొందు టురడె యబ్జనయన. 109

చ. అన విని విస్మయంబు వినయంబు భయంబుఁ బెనంగొనంగ రా
మునిఁగని సీత పల్కె భవమోచన నిన్నె భజించుచున్నయా
యనఘుని నీయజాండమున కాగతిఁదెచ్చినకార్య మేమి? శం
భుని మదిజెందియున్ మరలఁబుట్టిన దే? ట్టితఁ డానతియ్యవే. 110

క. ప్రారంభించి హనూమ, చ్చారిత్రము మీరు దెలుపసాగిన మొదలున్
సారసుధారసధారా, పూరమువలెఁ జెవుల కింపు పుట్టెడు ననినన్. 111

క. ప్రాణేశ్వరితో రామ, క్షోణీశ్వరుఁ డనియె నిటులు శూలధరజటా
శ్రేణిరటద్ధాంగఝురా, క్షీణతరారావచుంబిజృంభితఫణితిన్. 112

ఏకపాదరుద్రావతరణకారణమును రాముఁడు సీతకుఁ దెలుపుట. ఏ

క. పరమరహస్యం బిదివిను, తరుణీ యీయనఘమూర్తితనవిమలాంతఃక
రణమున నామరూపే, తరముగ నన్నుఁదఁలచి ముక్తితప్పరుఁడైనన్. 113

ఉ. ఓరిక జార్చి నిష్కళత గూర్చి మహత్తరచిత్తవృత్తులం
దూర మొనర్చి యున్నమదిఁ దోఁచి తదీయసమాధిఁద్రోచి యీ
తీరున నిందుఁ దెచ్చి శివదేహముఁ జొన్పితి నిచ్చటన్ జగ
త్కారణమూర్తి గాఁదగిన కారణ మీతనియందుఁ గల్గుటన్. 114

క. వృత్తి వినాశం బైనను, జిత్తము నశియించు నది నశించిన మోహా
యత్తుఁ డగుఁ గాన నితనికిఁ, జిత్తజయం బెపుడుఁ గలుగఁజేసితి మబలా. 115

మ. తనసద్భక్తుల కెంతచింతయగునో తాఁ బ్రోచుబ్రహ్మాండ మె
వ్వనిచేఁ బాలన మందునో దనహితవ్యాపార మెట్లుండునో
యనఁ డూహింపఁడు సంచలింపఁడు మదీయాకారరేఖావిలో
కనపారింపరి నేకపాదుఁ డిట కేకస్ఫూర్తి నేతెంచుచోన్. 116

క. అచ్చటనుండియు నిచటికి, దెచ్చినగతి దెలుపు మన్నఁ దెలిపితి శివునిన్
జొచ్చియుఁ గ్రమ్మఱఁ బుట్టిన, సచ్చరితం బడిగి తదియు సకి విను మింకన్. 117

శివునివనవిహారాదివృత్తాంతము.

శా. నాళీకోద్భవజంభభిత్ప్రముఖనానాదేవకోటీరహీ
రాలోకాయితభూతిలిప్తభవభక్తాంగప్రభారుద్రక
న్యాళిస్మేరముఖాంశుగంధరసచర్యావేశితాశాంగ మా
కైలాసాచలరాజశృంగమున శ్రీకంఠుండు సోత్కంఠుఁ డై. 118

సీ. అంగీకృతోల్లాస భంగీపదన్యాస భంగీశనర్తనాభీక్షణములఁ
బ్రజ్ఞాన్వితాజాది విజ్ఞాపనాపాది తాజ్ఞాపన క్రియాహ్లాదనముల
విద్యాధరాభేద్య హృద్యార్థయుతగద్య పద్యాది కాకర్ణనోద్యమముల
ముఖ్యాశయాసన్న విఖ్యాతసంపన్న సఖ్యార్హ హేలాప్రశంసనముల

తే. బ్రమథపరికల్పితార్చనాప్రార్థనముల, నొలసి వెలసియు నొకవేళ యుబుసువోక
వనవిహారంబు గావించువాంఛఁ బిలుచు, సతిమతియెఱిఁగి దగుహాళి చంద్రకాళి.

సీ. సమదకీరమయూరశారికారోలంబ కలకంఠకంఠముల్ ఘుంటికలుగ
దట్టంపుకొమ్మావి తలిరులేఁబిగురాకు గమిచంద్రకావిటెక్కములు గాఁగ
నానావిధానూనసూనప్రతానముల్ నవచిత్రపటవితానములు గాఁగఁ
దీఁగెయుయ్యెల లూఁగుదేవకాంతలకపోలములు ప్రాఁగెంపుటద్దములు గాఁగఁ

తే. మొల్ల మొగ్గలు ముత్యాలజల్లులుగను, డంబు గులుకుచుఁ జైత్రరథంబుఁబోని
చైత్రరథమున కంగనాసహితుఁడగుచు, శంభుఁ డరుదెంచివిహరించుసమయమునను.

క. చల్లనివలపులు మై వెద, చల్లుచు నుల్లసితబాలసాలమహీలా
పల్లవరతిపల్లవనవ, భల్లవలద్విహరణైకపవనము లొలసెన్. 121

సీ. జవరాలిగబ్బిజక్కవగుబ్బకౌఁగింతలు వినోదాద్రికందరములందు
వగలాఁడిభంగారుజిగిచెక్కునునుముద్దు చిన్నెలు నెలరాలతిన్నెలందుఁ

డెలిగంటికెమ్మోవితేనెద్రావుడుచొక్కుపడకలు చిగురాకుఁబొన్నులందుఁ
గులుకుగుబ్బెతమబ్బుగులుకుపెంజెడమించుటల్లికల్ పాళికుంజాళియందుఁ
అ. జెంది యందంద డెందంబు గందళింప, నందనందననందనానందకేళి
కందమై నందనవనం బనం దనర్చు, నందు నిందు ధరుం డిట్టు లనియె సతికి. 122
క. కాంత వసంతము కాంతా, కాంతమనశ్చంద్ర కాంత కాంతదినాంత
క్రాంతనిశాకాంతం బయి, యెంతయు వింతయ్యెఁ గంటె? యివ్వనవీథిక్. 123
క. నవపల్లవానురక్తిం, దవిలెడుకొమ్మల రమింపఁ దమ కిఁక నుచితం
బవునె? యని కడఁక నరిగెడు, సవురునఁ గారాకు లురిలె సకి! కనుఁగొంటే?. 124
ఉ. పంచశరుండు పాంథజనబంధనబంధురబుద్ధి దండువో
నెంచ ధనాపసంతుఁ డతఁ డెత్తెడుకత్తులబేజుమాలు నే
యించెనొ నాఁగ పల్లవము లెల్ల నగంబుల మించెఁ గోయిలల్
గాంచె ననూనతానకలగానసుధానకుహూనినాదముల్. 125
మ. తరమేఘూపరితారలో మధులతాతస్వీపరీరంభభా
స్వరఘుర్ణాంబుకణంబులో వనఖనిక్ జన్మించువజ్రంబులో
దరిసింపక్ వనరాశి యా టొదవు? ముక్తాజాలమో! నాఁగ బం
భరడింభంబుల కింపుగా? ముకుళముల్ బాగొండెడిం దొయ్యలీ! 126
చ. భ్రమరహితప్రసిద్ధి యతిరమ్యవిశుద్ధి విశేషవాసనా
సముదయభాసురస్థితి రజఃపరివర్ధనరీతి కోశతా
క్రమణనిరూఢి భవ్యఫలకారణసంగతి రాజియోగిచి
త్తము లెఱిఁగొనె సూనసముదాయము నల్గడ నిండి యివ్వనిన్. 127
సీ. వెసఁ దన్నితివొ ప్రసవించె నశోకంబు నవ్వితో సురపొన్న ననలు నిండె
మొగమెత్తితివొ విరుల్ మొనయించె సంపెంగ కొఁగిలించితో క్రోవిఁ గలిగె నలరు
లూర్పు వుచ్చితివొ పూ లూనె వావిలి మాట లాడితో గోఁగున నయ్యె సుమము
తిలకించితివొ సూనములు పూనెఁ దిలకంబు చే నంటితివొ మావిఁ జెలఁగెఁ గుసుమ
తే. ముమిసితివొ పూచెఁ బొగడ గీతముపహించి, తే మొపుష్పించెఁ బ్రేంకణమింతి! మాకుఁ
గానివానికిఁ జెఱుకువిల్కాని కిటులఁ, జటులశరకోటి ఘటియింపఁ జనునె సీకు. 128
క. ఫాణితవాణీకరగత, వీణారీణారవంబునిసికిని మృగకం
ఖాణము నిలుచుటయు జగ, త్ప్రాణం డిచ్చోటు మందభావముఁ జెందెన్. 129
ఉ. వింతప్రియంబు గాంచుటలు వేమఱుఁ గూడుట లింత వాసినన్
జింతిలు టంతఁ గన్గొనిన సిగ్గఱుటల్ బిగికౌఁగిలింతలుం

దెంతయు మేనులొక్క టని యెన్నుట లింపుగఁ దోఁచెఁ గామినీ
సంతతి కెంతసంతస మెసంగె! వసంతునివంక నంతటన్. 130

సీ. కొనముక్కునసగంబుగొఱికి కాంతుఁ డొసంగుఫలము పొత్తున మెక్కి గెలయుచిలుక
కలికిమచ్చిక మెచ్చి కమ్మఁగెంజిగు రిచ్చి చెలులఁ బైకొనెడుకోయిలలవలపు
దలపురా విరితేనియలు గ్రోలి సకులతో మధుపముల్ ముదససామ్రాజ్య మేలు
మేలెంచినలినీమృణాళముల్ మగువనోటి కొసంగి రతికిఁ గోరిక ఘటించుఁ

తే. గొలనిరాయంచ వెలయించుకలయికలను, వలను గని మీఱి బకదారిచెలువ చేరి
జిలుగుపలుకులఁ గులికెడుచిన్నె లెల్లఁ, దెల్లమయ్యెను గనుఁగొంటె? పల్లవోష్ఠి! 131

సీ. చిగురాకుపయ్యంటచెఱఁ గొకింత దెమల్చి సముద్గ్రమంజరీస్తనము లంటి
కడఁగి పుప్పొడిగందవొడి మీఁద నించి కాసారనాభిప్రదేశములు పుణికి
తమ్మిపూనెమ్మోము తావులసొం పాని బలుఁరీతిబింబోష్ఠతలము నొలసి
లవలీదళకపోలలాలితస్థితి గాంచి కడవన్నెయనఁటిపెందొడల నడరి

తే. రావిచిగురాకుమరుహజారము రమించి, వనవనజగంధి నలరించె వాయువిటుఁడు
కంటె? తెలిగంటి! యనుచు ముక్కంటి నొడువ, నానానా ననబోఁడి యూనసమువంచె. 132

ఉ. ఇటువలెఁ బార్వతీసతి మహేశ్వరసంగతిఁ గ్రీడ సల్పఁగా
నట నొకచోట మేను లెసయంగ మొగంబు మొగంబు నిక్కి నొ
క్కటి యయి తోఁక తోఁక పెనఁగంగ నెదురొక్కని క్రీడ సేయుమ
ర్కటమిథునంబు మన్మథసుఖస్థితి దృష్టికి గోచరించినన్. 133

ఉ. తగ్గనిసిగ్గునం బురవిదారిముఖాబ్జము డేఱి చూడ లే
కగ్గిరికన్నె యున్న తెఱఁ గాతఁ డెఱింగి లతాంగి మంచిడే
యిగ్గతిఁ గూడి క్రీడ ఘటియించుము రమ్మని మర్కటాకృతిన్
డగ్గఱి చిగురుబంగరుకటారివడీరుని కేళిఁ దేలఁగన్. 134

క. సురతాంతతాంత మంతట, పరిభరితం బగుడు సతియుఁ బతియు స్వలీలా
భరతకపిదంపతీత్వ, స్ఫురణ లుడిగి యాత్మ రూపముల వెలయు నెడన్. 135

మాలిని. తెల్లనివేలుపు తేజపుభారము దేవి భరింపఁగ దేఁకువ లే
కుల్లము జల్లన నోపరమేశ్వర! యోపిక లే దిది యోరువ నేఁ
జెల్లమటోఁ డెడఁ జేర్వఁగదే యని చెప్పెడుమాటకుఁ జిత్తములో
నల్లన నవ్వుచు నాబలుతేజము నప్పుడు దారుణియం దిడినన్. 136

క. దశశతవత్సరములు భూ, మి శివోదితతేజ మాక్రమించి భరింపన్
వశగాక దీనదశతో, గృశితోన్నతి నేఁగుదెంచి యీశ్వరుఁ బలికెన్. 137

మత్తకోకిల. ఏడుశైలము లేడువారిధు లేడుదీవులు మోచినన్
వాఁడుచెందనినాకు దేవరవారితేజము దాల్పఁగాఁ
గూడకున్నది వానికంటెను ఘోరమైనది దీనినీ
వేడనైనను నిల్పవే పరమేశ! మ్రొక్కెద నావుడున్. 138

భుజంగ ప్రయాతము. రసాకాంతకుందుర్భరం బైనతేజం
బసాధారణప్రక్రియం దాల్పు మన్నన్
హసా దంచుఁ గొన్నేఁడు లయ్యగ్నియుం దా
ల్చి సత్వేతరత్వాప్తి శ్రీకంతుఁ బల్కెన్. 139

ఉ. ఈశ్వర నీదుతేజము సహింపఁగఁ జాల వహింపవే యనన్
విశ్వహితేచ్ఛ దానిఁ గొని వేయుసమల్ భరియించి పిమ్మటన్
శాశ్వతసత్వసంపదఁ బ్రశస్తత కెక్కినగాడ్పుఁ బిల్చి గౌ
రీశ్వరుఁ డమ్మహాబలున కిచ్చె భరింపు మటంచుఁ దేజమున్. 140

క. ఆవాయువు వేయేఁడులు, శైవం బగుతేజ మూని చరియించి జగ
త్పావని కంజన కిచ్చిన, ననావరమున నితనిఁ గనియె నవసీత యనున్. 141

ఉ. ఓవిమలాత్మ! వేయిసమ లోపికం దాలిచి వాయుదేవుఁ డ
ద్దేవుని తేజ మంజనకుఁ దెచ్చి యొసంగిన దేమి? యంజనా
దేవి యనంగ నెవ్వనిసతీమణి? యెవ్వరికూఁతు? రామె కీ
పావనుఁ డుద్భవింపఁ గలభాగ్యము గల్గుట లేమి? లెల్పరే. 142

క. ఈతనికిఁ దండ్రి యై ప్ర, ఖ్యాతి వహించినజగద్ధితాత్మునిచరితం
బే తెఱఁగో తెలుపఁదగు నన, సీతకుఁ గౌతూహలమున శ్రీరాముఁడనున్. 143

కేసరి యనువానరునివృత్తాంతము.

ఉ. పూర్వమునన్ సుపర్వగిరిభూమి నశేషవిశేషశేముషీ
గీర్వ్భుఁ డుగ్రవైరికరికేసరి కేసరి నా జటీశ్వరా
శీర్వచనప్రవృద్ధశుభశీలుఁడు వానరపాలుఁ డొప్పుఁ ద
న్నర్వదివేలుపర్వతమునందలివానరు లాశ్రయింపఁగన్. 144

సీ. బహుగోత్రరక్షణోపాయధుర్యుఁ డయ్యు బహుగోత్రరక్షణప్రౌఢి విడఁడు
హరివిక్రమకళాపారంగతుం డయ్యు హరివిక్రమకళావాప్తి మానఁ
డార్యాశయగ్రహకార్చనాపరుఁ డయ్యు నార్యాశయగ్రహకార్చ వదలఁ
డాశాజయాపతీపాత్తైకధృతి యయ్యు నాశాజయాప్రతీపాత్త వదలఁ

తే. డతఁడు సామాస్యుఁడే సమస్తాగమాబ్ధి
మథనమంథాయమానధీమండనుండు

చండకరమండలాంశుచంచత్ప్రభుండు
ఘనుఁడు కేసరి శాఖామృగప్రభుండు. 145

మ. బలముం దేజము భాగ్యముం గలిమియుఁ బ్రాయంబుఁ బ్రౌఢత్వముఁ
గలవాఁ డయ్యును బ్రహ్మచర్యనియతిఁ గాఢప్రభావోన్నతిఁ
జలనేచ్ఛావిషయాభిమానమదహింసాదైన్యశూన్యాత్ముఁడై
సలిపెఁ ఘోరతపం బతండు దివిషచ్ఛైలేశ్వరాధిత్యకఁ. 146

మ. తనదుర్వారతపోమహత్త్వమున నాతం డొందె స్వేచ్ఛాప్రవ
ర్తనముఁ ధర్మదయాపరత్వము సమస్తప్రాణిభావజ్ఞతా
ఘనవిజ్ఞానము రుగ్జరామరణశోకక్లాంతిశూన్యప్రభా
వనిరూఢాంగదృఢత్వ ముత్తితమనోవ్యాపారలోపత్వముఁ. 147

క. మాసరభాసురధైర్యర, మాసరసిరుహాయమానమానసుఁ డై యా
కేసరి శమదమములఁ దన, కేసరియును లేక లోకహితగతి మన్నఁ. 148

కేసరిశంబసాధసునివధించినవృత్తాంతము.

శా. తత్కాలంబున శంబసాధనుఁడునా దైత్యుం డొకం డుగ్రశా
ర్యోత్కర్షేచ్ఛఁ దపం బొనర్చి విధిమెప్పొందించి లోకత్రయా
పత్కారిత్వవరంబు లూని యహిరాట్పృథ్వ్యగ్రబాహాగ్రజా
గ్రత్కాఠేయకుం డై సుపర్వ లడలం గ్రౌర్యం బవార్యంబుగఁ. 149

సీ. తలల నాసరికి రత్నము లూనెదరే? యంచుఁ జిలువరాపడగలు చిదిమివైచు
ననుఁ మీఅవలసి మీరును బూనెదరె దపం? బని మహర్షులను హింసన మొనర్చుఁ
దొలివేల్పుదొరను నన్గొలువ రా రే? లంచుఁ జెఱగంటితెఱవలఁ జెఱలుపట్టు
మఖభాగ మింకైన మా కొసంగరెకదా యని యాడితేయుల నాఁకఁబెట్టు

తే. గాయసంసిద్ధి మీవలెఁ జేయరాదె? యనుచు సిద్ధులఁ బట్టి యిట్టట్టు సేయు
నసహకహకహకలితాట్టహాసనచలిత, జంభమదభేదనుఁడు శంబసాధనుండు. 150

క. ఆదానవమూర్ధన్యుని, చే దైన్యము నొంది దివిజశేఖరులు ముదం
బేది భయాతురు లై ది, క్కేదీ? యిటమీఁద నాశ్రయింపఁగ మనకుఁ. 151

క. ఆవేధ కెఱుక సేయుఁడ, మీవేధ యటంచు నంద ఱేఁగి వినతు లై
దేవా యిఁక మముఁ గృపఁ గన, లేవా దేవారి నోర్వలే మని వేఁడఁ. 152

ఆ. నలువ వాని గెలువఁ గలబలాఢ్యునిఁ దెల్పి
యలబలంబుమాలి యరుగుఁ డనిన

మనుచుఘనునిఁ గంటి మనుచు బంగరుగుంటి
కరిగి యలకపీం,ద్ర నందుఁ గాంచి. 153

క. అశీర్వాదముచేసి శు, భాశయ సీమహిముఁ దెలిపె నంబుజగర్భుం
డాశంబసాధనుని నిఁక, నాశం బొనరించి ప్రోవు నాకుల నెల్లన్. 154

సీ. విద్యాధరులు హీనవిద్యాధరులు గాఁగ సిద్ధులు వెఱ నప్రసిద్ధు లైరి
గంధర్వులనుబంధిగంధర్వ లై యున్కి ఖచరు లనేకదుఃఖచరు లైరి
సాధ్యు లాసురదండసాధ్యులై దుఱపిల్లఁ ద్రిదశు లారభ్రపత్రిదశు లైరి
భాస్వరుల్ గిరిగుహాభాస్వరు తాటచే భోగు లానమదాత్తభోగు లైరి

తే. శంబసాధనతీక్ష్ణతేజమున నాక, లోక మంతయు నిర్గతాలోక మయ్యె
నేమి చెప్పుదు మింక మాకెల్ల నీవె, యాపద హరింప నొడయుఁడ వనెడువేళ.

ఉ. నారదుఁ డంతయున్ గని రణప్రియుఁ డౌటను శంబసాధనేం
ద్రారికులేందుఁ జేరి శుభమస్తు నిశాచరచంద్ర యన్న జో
హా రిడి యేడనుం డెటు ప్రయాణము లోకములో విశేషముల్
నారద యేమి తెల్పు మనినన్ దనకోర్కి ఫలించె నం చనున్. 156

తే. ఏటివింతలు డైత్యేంద్ర హేమశిఖరి, నుండి వచ్చితి నచట నాభండలాది
దివిజు లాదఱు నిన్నువధించుకొఱకు, నొకవనాటునిఁ బ్రార్థించుచున్నవారు. 157

శా. ఆకార్యం బెఱిఁగింప వచ్చి తసురేంద్రా! (?) యన్న నాజ్యాహుతి
వ్యాకీర్ణాగ్నియుఁబోలె మండి యహహా! యీలాగుకార్యంబునేఁ
డాకాంక్షించిరె? యెంత లే దని తమున్ బ్రాణాలతో నిల్పినన్
నాకుల్ మంచిది క్రోఁతిబల్మి నెటులన్ న న్నెల్లరో చూచెదన్. 158

క. కావరమునఁ గన్గానక, నీవఱకున్ లేనిహాని యిపు డూనిరిగా
నావరబాహుబలోన్నతి, దేవర కను మనుచు నుగ్రతేజోధికుఁ డై. 159

క. క్ష్మోణి చలింపఁ ద్రిలోక, ప్రాణిహతిప్రవణకాలపాణియుఁబోలెన్
బాణిఁ గృపాణమరీచి, శ్రేణి దెసల మసల నసుర చెచ్చెర రాఁగన్. 160

మ. దనుజగ్రామణి యట్టహాసరవ ముద్దండత్వ మొండన్ బ్రతి
ధ్వనిదంభంబున శత్రురాక నిజగోత్రస్వామిసూఁటింప నా
ననముల్ వెల్వెల వోవ గుండె లగలం దైన్యంబుతో నల్దెసల్
కనుగీర్వాణులఁ గాంచి కేసరి హితాలాపంబులం జేర్వఁగన్. 061

ఉ. ఆరజనీచరాగ్రణి లయావసరాసితనీరదాకృతిన్
దారుణ రాఁ గనుంగొని యథాయథలై సుర లద్రిరాడ్గుహల్

దూఱెడువారు నిచ్చ విధి దూఱెడువారు కపీంద్రవెన్కకుఁ
జేరెడువారు కావు మని చీరెడువారును నై తలంకఁగఁ. 162

ఉ. పోకుఁడు పోకుఁ డింక నెటుపోయెద రిందఱి నొక్కపెట్ట మ
ద్భీకరశక్తి కిట్టి బలి వెట్టక పోదునె? యంచు రోషభా
షాకనదట్టహాసపరుషధ్వని వేల్పులవెంట నంటఁగా
నాకపిసార్వభౌముఁ డపు డడ్డము వచ్చి మహోగ్రుఁడై యనుఁ. 163

క. ఏరా? యోరిదురాత్మక!, మేరా యీరాపు? నీకు మృత్యువు నే రా
నీరాజస ముడిగించెద, రారా మారాడ నేల? రణమున కింకఁ. 164

క. యెదిరించు నను జయించిన, పిదపఁగదా త్రిదశపటలి బెదరింపఁదగుఁ
వద రటు పోయెదు నిలునిలు, మిదె వచ్చితి నని నిశాచరేంద్రునిఁ బొదువఁ. 165

క. గిటగిట పండ్లు గీటుకొని కేసరి డాసి యిసీ వనాట! ని
న్నెటువలె నీడు చేసికొని యే నని చేసెద? నన్ను మారొక్కనఁ
నిటలతటాక్షుఁడుఁ నెఱచు సీ వన నెంత యొకింతసేపు చెం
గట నిలు మంతమాఁత్ర నెటు గాఁగలవో కనుఁగొందుగా కనిఁ. 166

క. పాఱెడుబండికిఁ బదమిడఁ, జేరెడివీఱిడి విధాన జేజేలకుఁగా
బోరెడుపనికై పూనుక, యాఱడి మడియంగఁ దొరఁగి తని యసి యెత్తఁ. 167

క. సట లూడ్వఁ బడినకేసరి, యటువలెఁ గేసరి భయంకరార్భటి దిక్కుల్
పెటిలివడఁ గన్నుఁగొనలఁ, జిటచిటశిఖ లెగయ శిఖరిఁ జేకొని వైవఁ. 168

క. ఇదిగద నీసాధన మని, యది గదఁ జిదురుప లూనర్వ నార్చుచునవురా!
పదరకు మని యసురయురం, బదురఁగుధరశిఖర మొకటి యుడరించుటయుఁ. 169

ఉ. అమ్మనుజాశి సొమ్మసిలి యమ్మెయి గ్రమ్మఱఁ జేరి హూమికఁ
హుమ్మని హుంకరించి దగునోరి వనాటుఁడ నీభుజాబలం
బిమ్మెయి మద్గదాభిహతి యెట్టిదొ కన్గొనుమంచు నుగ్రవే
గమ్మున వైవ నొమ్ముకడఁ గ్రమ్మి వడిం బొడి యై ధరం బడఁ. 170

క. ఒకయింతయు దానఁ జలిం, చక యున్నం గినిసి శంబసాధనుఁ డరుణా
బకుఁ డై శూలము గైకొని, పకపక నగి వైచె దీన బ్రతుకు మటించుఁ. 177

తే. ఆకఱకుశూల మురవడిఁ బైకి రాఁగ, ఱాఁగతనమునఁ గాలసర్పంబునొడియు
గరుడమనివిధాన నెదిరించి కై గ్రహించి, బలిమి కేసరి మోఁకాలఁ బట్టివిఱిచె. 172

క. శూలము వేలముసన కర,వాలము జళిపించి నఱక వచ్చి యతండుఁ
వాలముఖంబున నడిచినఁ, గేల జడిసి యడిద మపుము క్రిందం బడినఁ. 173

అ. పడినకత్తి మరలఁ బట్టుదునే యని
యప్పు డసురభుజము లప్పళించి
యడుగుచప్పుడులను బుడమి యిట్టట్టు గ్ర
క్కదల రొదలు చదలఁ బొదల నడరి. 174

క. తడవాయెఁ గడఁగి వేల్పుల, తడ వాయం జేతు నని యతండు పిడికిటం
బొడిచిన రుధిరము వాతం, బుడబుడ గ్రక్కొని యసుర పుడమిం బడియెన్.

క. మేరలు మీఱెను భేరులఁ, దారలయారవము దివిని ద్రైవతదారో
దార ప్రమదా శ్రూదక, ధారలు గంధర్వతురగధారలు వెలసెన్. 176

చ. కినుక హిరణ్యుఁ దున్మినన్ననృకేసరి నాఁ దగుకేసరిన్ సుధా
శను లటఁ గాంచి మిక్కిలి ప్రశంస యొనర్చిరి గాడ్పు కాలిము
ల్లనిమిషకోటి గుండెదిగు లర్కశశాంకులకన్నులం దెసం
గునెరసు వాపి యాతఁడు నకుంఠితకీర్తి వహించె నెంతయున్. 177

చ. శమదమసత్యశౌచము లెసంగ వహించితి బ్రహ్మచర్య మిం
క ముదముతో గృహస్థవిధిఁ గైకొనుమంచు సురల్ హితోపదే
శ మొసఁగి పోవ నంత నిజచారుగుణాన్వయలీల కానుకూ
ల్యముగల కన్యఁ గైకొనఁ దలంచి పరామరిసించుచున్నెడన్. 178

అంజనాజన్మాదివృత్తాంతము.

సీ. ముందు హెచ్చునుగుందుకఁ దుఁజెందనిచందుఁ బగలింట నొగలనితొగలతెగల
మలినత్వ మొలయనిమణిదర్పణంబులఁ దొగరారిముదురనిచిగురుటాకు
మొన విచ్చి విరిసిపోవని మొల్ల మొగ్గలఁ బంకంబువంకఁజూపడనిసంకుఁ
దనతావి వీడి వాడనిపూవ్రబంతులఁ గాకలే కెసఁగుబంగరుసలాకఁ

తే. దా సృజించుట లేకున్క ధాత నఖన
యన కపోలోష్ఠ రద గళ స్తన శరీర
కాంతుల ఘటించి కన్య నొక్కతె నహల్య
యన సృజన చేసి గౌతమమునికొసంగె. 179

క. ఆమదవతి పలినేవా, సామగ్రి రహింపవలచి శతమఖుఁ డెదలోఁ
గామించి కలసి వాని,గ్రామణి కినుకఁ గన వేయుకన్నులఁ గనియెన్. 180

ఆ. అంతఁ గాంతచెంత నంతకాంతకు నంత
వింత కినుకఁ బూనుటంత యెఱిఁగి
తనయమీఁది నెనరు తనమది నెనయంగ
వనరుహాసనుండు వచ్చి పలికె. 181

ము. పవడంపుంజిగివాతెఱిక సుధయు రంభామోహనస్ఫూర్తి యూ
రువులక మందగతిక సితేభవిభుతీరుక దంతసంపత్తి వ
క్రవిలాసంబు దగక స్వవస్తుచయవిభ్రాంతిక సురాధ్యక్షుఁ డీ
నవలా మేలొనె నేరి నేల కినియక? నాతప్పె కా కింతయుక. 182

సీ. వదనలోచనకైతవమున రాకాచంద్రకమలంబులకుఁ బొందుకలుగఁ జేయ
మందస్మితోష్ఠదంభంబునఁ జంద్రికోదయరాగములకు బాంధవ్య మునుప
గమనలీలావలగ్నచ్ఛలంబున మత్తకరికేసరులకు సఖ్యంబు నెఱప
సరసభాషారదచ్ఛద్మంబునను శుకీడాడిమీబీజాళి దగులుపఱప

తే. నేఁ బ్రయత్నంబు చేసి యీయిందువదన
సృజన సేయుట దెలియక చేసెబలుక
కుమ్మరికి నొక్కయేఁడును గుదియ కొక్క
పెట్టనెడుమాట నిజము గాన్పించె నిపుడు. 183

తే. మందయానలడెందంబుమందమలుకఁ
జెంద నేటికి నాపల్కఁ జిత్తగించి
యువిద కిది గాక నేరంబు లొకటి కొండు
గావు మని వేఁడుకొని పద్మగర్భుఁ డరిగె. 184

క. అంచహుమాయివజీరుఁడు, పంచినపని గాదు నాక బలురోషముఁ జా
లించెక యతిపతి యలసతిఁ, గాంచెక హరితేజమున నొకని సుకుమారుక. 185

మ. అకలంకేందునిభాస్య గౌతమతపస్యాశాలిచంద్రావతం
సకుసంగంబున నంతగర్భ మొదవక సంపూర్ణరాకాశశాం
కకళాగర్భితపూర్వదిక్పతిమదశ్రేఖం బాండురశ్రీవిశా
లకపోలద్యుతి మించి యొక్కశుభవేళక గూఁతునుం గాంచినక. 186

క. మంజులమతి గౌతమయతి, కుంజరుఁ డలరారఁ గొమిరె కొమరొందె దర
త్కంజనయనగుణరంజన, యంజన యన్నుపేర మతిజితాంజన యగుచుక. 187

సీ. కమ్మనెత్తావులు గ్రమ్మ సంపెఁగనూనెఁ దలయంటి పన్నీట జలకమార్చి
తెలిగొత్తచలువపొత్తుల మేనిదడి యొత్తి రక్ష నెన్నొసటను రక్షవెట్టి

కళుకు కాటుక రేఖ కన్నుల నొలయించి జిలుఁగుపయ్యెదఁ జేర్చి చెక్కు నొక్కి
మోము మోమునఁ గూర్చి ముద్దాడి యాఁకటిపోరార్చి చన్నిచ్చి బుజ్జగించి
తే. జాళువా మేలిడోలలో బాల నునిచి, హాళితో లాలిలాలమ్మలాలి యనెడు
జోలపాటల లాలించు చనుదినంబు, జనని పోషింప శశిరేఖ సరణిఁ బెరిఁగె. 188

చ. కలకలనవ్వు మోమునఁ దెలిగన్నులకాటుక రేఖ నీలపుం
గులుకు మెఱుంగుముంగురులుఁ గుందనపుంజిగిచెన్నుఁ బన్నువ
న్నెలు నునుఁజిన్నెలుం గలిగి నేర్పులొనర్పనిచిన్నికన్నె యై
యలరె వయస్యలం గలసి యాటలఁ బాటల ముద్దునూటలన్. 189

సీ. బెళుకులానవిడాలు గులకరింపనె కాని తొలఁకరింపదు కన్నెతళుకుఁజూపు
గొప్పచక్కెరకుప్ప గుప్పళింపనె కాని చదురుపల్కదు చిల్క నెదురుపల్క
మొన చూపి పైఁటమాటునను డాఁగనె కాని చక్కనిక్కదు ప్రాఁపచన్నుదోయి
చంద్రిక మోవిపైఁ జెంగళింపనె కాని ముఱిపంబు నెఱపదు మొలకనవ్వు

తే. మిక్కుటపుఁ డెక్కుపెక్కువ నెక్కఁ గాని
చొక్కపుటొయారమెనయదు చక్కఁదనము
మాటలమిటారి గారాబు మనుమరాలు
చిన్ని పాయానఁ జెన్నొందుచున్న వేళ. 190

క. మునిదార మన్ను వేలుపు, దునెదారికిఁ గన్నకొడుకుతో నంజన కిం
పొనరించుచుఁ బతిసేవం, దనరించుచు నొక్కదినమునను బుతుమతి యై. 191

సీ. తనమోము జిగి సోముపనినోము టీఁకించువేడుక నాత్తమ్మివిరులు విరియఁ
దనకప్పుజడయొప్పుఁ గని యప్పుడుడివోవురహినిగాఢాంధకారములు దెరలఁ
దననిబ్బరపుగబ్బిచనుగుబ్బగవఁ బ్రబ్బసొబగునాజక్కవల్ జోడుగూడఁ
దనకన్నుఁగవచిన్నెలనువిన్న నై యున్నలాగున నీలోత్పలములు మొగుడఁ

తే. దననఖరసారరుచి మీఱఁ దాఁపెననఁగ, దారకలు జాఱి మానిబ్బందారకేంద్రు
తరుణి యరుణోదయమువేళ సరసిఁజేరి, క్రుంకి చేరువవని విరుల్ గోయువేళ. 192

సీ. ననలకై నిక్కఁ గ్రన్నన నీవి సడలినఁ గనిపించువాభిపాంకంబు మెచ్చి
విరులు పయ్యెద నించువేళను గాన్పించు సిబ్బెంపుగుబ్బలచెలువుఁ బొగడి
మొకరితేఁటులరాయడికిఁ ద్రిప్పికొనుమోము నెత్తమ్మితేటకు నివ్వెఱపడి
చిలుకల నదలింప జీనిచక్కెర లుప్పతిల్లుపల్కులకు గ్రుక్కిళ్లు మ్రింగి

తే. కొమ్మ కెంగేలి కందనికొమ్మ వంచు, కొఱకుఁ జేసాఁప నుదిరిబంగరు మెఱుంగు
లొలుకుకరమూలరుచులమే లుగ్గడించి, యప్పు డుదయించుభానుఁ డిట్లనిగణించు.

తే. అందమగుదినిచనుఁగొండ లాశ్రయించి, వాలికమెఱుంగుచూపుక్రొవ్వాఁడితూపు
గములు కనుబొమ జీనిసిఁగాణివింటఁ, దొడిగి మరుఁడనుచెంచు పాంథులఁగలంచు.

సీ. చక్రపాలనలీల సమకొన్నపుణ్య మీసతిచన్నుఁగవఁ జేర్పఁ జాలదొకొ్క?
మేరుప్రదక్షిణామేయధర్మనిరూఢి దీనిమ్రోఁ గదియింపఁ బూనదొకొ్క?
విష్ణుపదవ్యాప్తివిఖ్యాతసుకృత మీచెలికొనుఁ జే నంటఁజేయదొకొ్క?
సారసవనవృద్ధి జరగుసత్కర్మ మీ సఖిమోము ముద్దాడ సలుపదొకొ్క?

తే. యేల మదిఁ జాల నీలీలజాలిఁ జెంద?
బాలికామణి కీవేళ మేలు దెల్పి
కేలుదెమలించి రతికేళిఁ దేలకున్నఁ
దాళఁగాఁ జాల ననియెంచి తమి వహించి. 195

సీ. మండేహృత్తేయబ్బందాహవోత్సాహవిజయదోహళలీల వీటిఁబుచ్చి
ఫాలకీలితహస్తవాలఖిల్యస్తవాకర్ణనోల్లాసంబు గాదు పఱచి
మాతరోద్దండాదిమాగధప్రత్యగ్రసాహోనినాదంబు చొకచేసి
యర్ఘ్యాదికానంతరావనీదేవతాకృతవందనాస్తిక్రిందుపఱచి

తే. పచ్చతేజీల నడపించుపిచ్చుగుంటు
చతురతాగతి నుతియించుజాడ మఱచి
కలువరాయలచలువమ్రోఁ జెలువ మమరఁ
గదియ నేతెంచె మదిరాక్షిఁ గర్మసాక్షి. 196

క. వచ్చిన వెచ్చనిజిగిదొర, కెచ్చినభయభక్తిఁ బూజలిచ్చిన మై మీ
వచ్చినపని యే మని వా, క్రుచ్చిన నచ్చెలికి భాస్కరుఁడు తమి ననియెన్. 197

ఉ. ఇచ్చటికేల వచ్చితని యీవన నేమని మాఱుమాట వా
క్రుచ్చెదఁ దుంటవింటిదొర కోయని యూర్చుచుఁ బువ్వుటంపఱిం
గ్రుచ్చఁగ భీతి నీదుచనుఁగొండలు రెండిపు డాశ్రయింపఁగా
వచ్చితి శత్రుభీతుఁ డగువాని ననుంగరుణించు కోనులీ. 198

సీ. వెఱపు మాలిచి నీవు వెనుకవై చికొనంగ వేణియై తిమిరంబు వెలయలేదొ
వగపుమానిచి నీవు మొగమోటసేయంగ ముఖలీలఁ జంద్రుండు ముఱియలేదొ
కలఁక జాఱిచి నీవు కనుసన్న గావింప నీక్షణోన్నతిఁ గల్వ లెసఁగలేదొ
రహిఁ జూపి నీవాచరణయుక్తి మొనరింపఁ బదనఖస్థితినుడుల్ ప్రబలలేదొ

తే. తమము సెలకల్వ లుడులు నాదాయలయ్యెఁ, దెఱవ నినుఁజెంది నేనన్న వెఱవకున్న
తెరువు సరిపూని నేను నీమఱుఁగు సొచ్చి, చెఱకువిల్కాని నొకయింతసరకుసేయ.

మ. దరహాసద్యుతి బొండుమల్లెగమి దంతచ్ఛాయఁ గుందచ్ఛటల్
సరసాలోకనదీప్తిఁ గల్వ లధరోష్ణశ్రీల బంధూకముల్
పరిమాణేతరలీలఁ గీలుకొన నేలా ప్రూల కంచుక్ నిరం
తరగండోపలచండపద్ధతిఁ బదన్యాసంబు గావింపఁగన్ ? 200

ఉ. ఇంతచలంబు చేసి యలయించినఁ గాంత యొకింత తాళ నే
కాంతపువేళ యేలు మని గ్రక్కునఁ బైఁటఁ దెమల్చినంతఁ గొం
డంతగృహస్థు కొంగొడియ నక్కట యేమనవచ్చు నంచు వి
భ్రాంతిఁ బడంతి యున్నఁ బ్రియభావ మెఱింగి పతంగుఁ డింపునన్. 201

ఉ. గ్రక్కున నోమిటారి బిగికౌఁగిలి వీడకు మేమి వచ్చునో
చక్కెరవిల్తుచే నుదిరి సంపెఁగమొగ్గలకోరి భూని వి
ల్లెక్కిడి పొంచినాఁ డఱుతనే యిటు రమ్మని కౌఁగిలింతతో
నొక్కనికుంజమంజుగృహ మెయ్యనఁ జేరిచి తత్తరంబుతోన్. 202

చ. జిలుఁగుఁబయంటలో బెళకుసిబ్బెపుగుబ్బలయుబ్బ చూచినన్
గొలుపదు చెక్కు నొక్కఁదఱుకున్ నునుఁజెక్కిలిపెక్కువల్ గనన్
వలపదు మోవి యూన నునువాతెఱ గాంచిన నీవి వీడ్వఁగాఁ
దలఁపదు భూను నెమ్మది సుధామధురాధరచెల్వ మెట్టిదో. 203

సీ. శుకవాణియధరోష్ఠచుంబనచ్ఛలమున నాస్యచంద్రునిఁ జూచి యాఁడు కఱచి
జవరాలిచేర్చక్క సవరించునెపమున వేణికాతిమిరంబు వీఁగ నొత్తి
శృంగారవతికుచాశ్లేషకైతవమున హారతారలఁ దాఱుమాఱుజేసి
వనజాస్యరతిపారవశ్యదంభంబునఁగన్ దొగల్ ముకుళింపఁగా నొనర్చి
తే. తనస్వభావంబు రతియందు మునుకొనంగఁ, దరణి బహుబంధచాతుర్యసరణిమొనసి
తరుణి నలయించి సొలయించి తనివహించి, లలితరతికేళికానందలహరిదేలి. 204

సీ. అరగంటిసొక్కులు చిఱునవ్వుటెక్కులు మరులూనుచెయ్యులు ముఱిపములును
గిలిగింతకైపులు మెలిగొన్నరూపులు జిలిబిలిముచ్చటల్ కులుకుసటలు
సరసంపుమురువులు సరిగాంచుహరువులు కళలాటువెరవులు కలికివగలు
రతినూనుసన్నలు రాకొట్టుచిన్నెలు కొదలేనిమమతలు గూర్చుజతలు
తే. మీఱియొకయింత యెఱలేనివారిరువురి సురతసౌఖ్యాంబునిధి కీడుజోడుగలదె?
యిద్విధం బెవ్వరైనచో నెఱిఁగికేని, నిగ్గుచే టనువెఱి పొండుచెఱిచెఁగాక. 205

ఉ. అంత రతాంతతాంతతనుఁ డై యినుఁ డింతికిఁ దెల్వి యేఁగులా
గంతయు స్వాంతవీథిఁ గని యాడకు గౌతముఁ డేగుదెంచి

కల్పాంతకృతాంతలీలఁ జటులాక్షులఁ గీలలు గ్రమ్మఁ బద్మినీ
రంత దురంతచింత బెదరం బరుషస్థితిఁ గాంచి యి ట్లనున్. 206

సీ. మూర్తిత్రయాత్మకస్ఫూర్తివర్తిలుమూర్తి పరవధూమూర్తికై పాలుపడెనె?
వేదవేదాంగముల్ వినువీను లన్యకాంతామణిమణితంబుఁ దారసిలెనె?
ప్రణతరక్షాదీక్షఁ బ్రబ్బికొన్ననిరీక్ష యితరాంగనఁ గనంగ నియ్యకొనెనె?
జేజేలతలలెక్క శ్రీపాదపద్మముల్ పెఱిదానికొఱకురాఁ బెల్లెస గెనె?

తే. నిరతిశయహంససుఖపయోనిధిరహించు, హృదయ మొకబోటిరతికేళి నింపుగనెనె?
కటకటా! యెంతవాఁడ వీకిటుకుపనికి, నెటుల నొగ్గితి? వపకీర్తి యెంచవలదె? 207

శా. ఓహో! లోకహితుండ వీవె యిటుగా, నున్నయ్య లన్యాంగనా
మోహం బూన నఘుంబుగాఁ దలఁతురే మోసంబు మోమోట మీ
దేహం బూరక జాఱి నేరదు సుధారోహైకబోధోక్తిచే
రాహుగ్రస్తుఁడవై తలంకు మని కార్యవ్యాప్తి సాపించిన. 208

క. ఆపంకజాప్తుఁ డానుడి, నేపటి గడగడ వడంకె నెంతటివాఁడున్
బాపము గలిగిన భయసం, తాపముఁ బ్రాపించు ననుట తథ్యంబెకదా! 209

క. ఈవిధి నతశేవధి చిం, తావధి గన లేక యెఱుఁగ కంటితిఁ దప్పా
నావలన శాపమోక్షము, గావింపఁగదే యటన్న గౌతముఁ డనియెన్. 210

ఆ. ఎప్పుడంటకుండ నేఁటేఁట గ్రహియించి, విడుచు రాహు నిన్ను విశ్వజనుల
కదియె పుణ్యకాల మయ్యెడుఁ జను మన్న, బ్రతుకు గంటి ననుచు భానుఁడేఁగె.

క. మును తనకు బ్రహ్మ దెలిపిన, మనవి మనంబునఁ దలంచి మానినిమీఁదన్
గినుకఁ గొనఁడయ్యె ముని యల, వనితయు రవివలన నొక్కవరసుతు గనియెన్.

క. ఆగ్రావభేది కొదవిన, యగ్రసుతుని వాలి యనియు నరోక్షభవునిన్
సుగ్రీవుఁ డనియు మానికు, లాగ్రణి నామము లొనర్చి యలరుచునున్నన్. 213

మత్తకోకిల. కోడెపాయపుగబ్బిగుబ్బెతఁగూర్చి వేలుపుఁబ్రోడ దాఁ
గోడి యై యొకరేయి కూయిడఁ గోడిగబ్బని నెమ్మదిన్
జూడ కమ్మని యేటి కేఁగినచోఁ దదాకృతిఁదత్పతిం
గూడుటల్ సుతుఁ డుద్భవించుట కూఁతు రంతయుఁ గాంచుటన్. 214

ఉ. గౌతముఁ డేఁగుదేరఁ దనకన్నది కన్నియ విన్నవింప నా
జ్యాతతకీలికావృతమహానలముంబలె మండి దేవతా
నేత నధఃకరించి యతినిష్ఠురభాషల శప్తుఁ జేసి భా
గ్యేతరతన్ శిలాకృతి వహింపఁ గళావతి బెట్టు దిట్టినన్. 215

క. గడగడ వడఁకుచుఁగనుఁగవ, జడిగొని బాష్పాంబు లురుల శాపావధిఁ దా
నడుగుటకు నడుగుఁజూపరి, యడుగులఁబడి పడఁతి కడిఁది యడలునఁనొడివెన్. 216

తే. ప్రాణనాయక మీదారి బలవిదారి, చేరి వడి మీఱి గడిదేఱి చెఱచు టెఱుఁగ
నేర మెంతైనఁగలదు మన్నించి శాప, మోక్షము వచింపవేయన్న మునివరుండు.

క. రామాభిరామ శ్రీరఘు, రామాంఘ్రిసరో జయుగపరాగము మీఱి
నీమీఁదఁ బొరయ నఘు మఱి, యీమేను వహించెదవన నింతి ముదమునన్. 218

క. మును గనినతనయులనువలెఁ, గనఁదగు నీనిసువు ననుచుఁ గలికి యపుడు దాఁ
గనినకుమారుని లజ్జా, వనతానన యై యొసంగ వాచంయమియున్. 219

అంజనావానరరూపిణీత్వాదివృత్తాంతము.

ఉ. ఇందునిభాస్యఁ గాంచి విను మింతి! శతక్రతుఁ డిచ్చ నిశ్శతా
నందము లొంది పొంద జననం బితఁ డొందుటఁ నేఁడుఁకన్ శతా
నందుఁ డనం దనర్చు నిజనందను లందఱు నన్యజాతుల
న్నుం దలవంపు లై మది కనారిలెఁ గాన నొకండు వల్కెఁదన్. 220

సీ. మున్ను నీకు జనించి యున్నయింద్రదినేంద్రతనుజాతు లీయున్నతనువు లుడిగి
కన్నతండ్రులయంద కలసి తదంశంబు లొందవ వేఱొకకపి కుదయ మంది
వనచరాకృతు లయ్యు వాలిసుగ్రీవాఖ్య లెప్పటివలెఁ దాల్చి యిద్ద ఱొక్క-
యింతికి భర్త లై యీసుచే నొండొరుల్ కయ్యంబు గావింపఁ గలరటంచు

తే. శాప మిచ్చిన వార సంతాప మంది, యింతకోపంబు సుతులపై నేల? ప్రోవు
తండ్రి! యనివేఁడనామాటతప్పదటులఁ, బుట్టుఁడనిమానియటఁబాసిపోవ్రటయును.

ఉ. అంత నహల్య శక్రసుతుఁ డంజనఁ జూచి యయో! భయోన్నతిన్
ఛింతిలఁగానె యే మనుచుఁ జెప్పితి విప్పని బాలవయ్యు నీ
వింతటిజంతవం చెఱుఁగ మింతకు మూలము సేవె కావునం
గాంత! బిటార మీఱి కపికాంతవు గమ్మని శాపమిచ్చినన్. 222

క. సుగ్రీవుఁ డపుడు వెఱవడి, యగ్రజునిం జననిఁ జూచి యఘటనఘటనో
ద్యగ్రత విధి చేసినపని, కాగ్రహ మెదవింప నేల యంజనమాఁదన్? 223

మ. తనకర్మంబె శుభాశుభస్థితులు తత్తద్వేళలం బ్రాణికిం
గనిపింపం బరు లెవ్వ రిందులకనంగా లేక మిథ్యావిమో
హనిరూఢాత్మకు లై హితాహితమనీషాయత్తభేదప్రక
ల్పనలం జిక్కుదు రల్పు లంచు భగినిం బాటించి యాతం డనున్. 224

శా. తల్లీ! తల్లియు నన్న నిన్నుఁ గినుకఁ దట్టించి రంచాత్మఁ జిం
తిల్లంబోకు విసేకశాలి యగువానిఁ వానరుం బెండ్లి యై
మల్లోకంబులు నెంచ సర్వగుణధామం బుత్రునింగాంచి
రండిల్లం గాఁగల వాసుతుం బసుపునా స్నేహంబు వాటింపఁగఁ. 225

క. అని యియ్యకొలిపి వీడ్కొని, యినసుతుఁ డినుఁ గలసె వాలి యింద్రునిఁ బ్రాపిం
చెను మరల ఋక్షరజుఁ డను, వనచరునకుఁ బుత్రు లైరి వారలు నవలఁ. 226

తే. ఆయహల్యయు శిల యై మదంఘ్రికమల, రేణువున మేను గనె నన్న క్షోణికన్య
యవలనంజనకథ యేమియానతియ్య, వలయునని భర్తనడుగుటెలుపుటయును. 227

ఆశ్వాసాంతము.

మ. హరకోదండవిఖండనప్రవణబాహాదండవేదండ
దుర్భరశుండాహతచండవిక్రమరణోద్దండారిరంభావనా!
చరణానమ్రశుభావనా! తరణిభూసంభావనా సజ్జనో
త్కరనిష్కల్మషభావనా! నటసముద్యద్దివ్యచిద్భావనా! 228

క. ప్రదరాహతశాత్రవదీ, ప్రదరాచ్ఛయశఃప్రచార! భక్తాభీష్ట
ప్రదరాజద్గుణ గోవి, ప్రదరాపహ జననివహపర్వతభిదురా! 229

పంచచామరము. అహంక్రియావిదూరసేవకాగ్రియాగ్ర సేవధీ!
మహోనలస్ఫులింగదర్కమానిభావనావధీ!
మహీధ్రరాజకన్యకాసమర్చితార్చనావిధీ!
బృహచ్ఛిలీముఖాగ్రశీకరీకృతాయతాంబుధీ. 230

గద్య. ఇది శ్రీమదంజనాతనయదయాసలసత్కటాక్షవీక్షామహత్త్వసంప్రాప్తకవిత్వ విద్యావధానగుణనిర్గుణధ్యానవాసనాభిధానమానసవిసపుష్పగిర్యప్పనార్య కుమార సమాశ్రితబుధాచారగురుజనవిధేయ తిమ్మన నామధేయప్రణీతం బైన సమీర కుమారవిజయంబనుమహాప్రబంధంబునం దిష్టదేవతావందనంబును, సమాధిలక్షణం బును, సాకేతనగరవర్ణనంబును, కలశజాగమనంబును, జానకీప్రశ్నంబును, నన్య బ్రహ్మాండవర్ణనంబును, నేకపాదరుద్రావతరణంబును, బార్వతీశ్వరవనవిహారంబును, గేసరిప్రభావంబును, శంబసాధనవధయు, నంజనాజన్మప్రకారంబు నన్నది ప్రథమాశ్వాసము.

శ్రీ రస్తు.

ద్వితీయాశ్వాసము.

మానితగుణముక్తా
దామ! శతసహస్రతపనధామ! దరసుధా
ధామసుధాసోమవిధా
క్షేమంకరకీర్తిభామ! సీతారామా!

తే. అవధరింపుము భూతదయాగరిష్ఠుఁ
డగువసిష్ఠునిఁ గని గౌతమాత్మజుండు
సీత కవ్వలికథ యేమి చెప్పె? రాముఁ
డానతియ్యఁగదే యన్న నాతఁ డనియె. 2

చ. అనఘ! ధరాజ యూకరణి నాకథ వేఁడిన నాతఁ డిట్లనుక్
విను కలకంఠి! గౌతమమునిప్రభుఁ డాశ్రమసీమ వాసి పు
త్రుని జనకక్షితీంద్రునిపురోహితుఁ గా నొనరించి యంజనం
గని నెనరుక్ విషాదమును గ్రమ్మెడుభావము దోఁప నిట్లనుక్. 3

ఉ. బాలిక వింటె మంచియెలప్రాయము నీ కిఁకఁ బెండ్లి సేయఁగా
వేళ కుమారికం దగినవేళ నొసంగకయున్నఁ దండ్రికిం
జాలదురంతచింత యగు సర్వగుణంబుల నంబుజాలయం
బోలిననిన్నువంటి విరిబోఁడి వనాటున కెట్లొసంగుదుక్. 4

సీ. పరునిపాలింతే యేపాటివేడుక యంచుఁ బుట్టినప్పుడె పుట్టు బెట్టగునెగు
లింత యై యంత యై యెదుగఁగానే యెవ్వఁ డొడయుఁడో దీనికం చడరుజాలి
యనువైనచో నిచ్చి యత్తవా రేలాగు నడిపింతురో యంచుఁ బొడము నడలు
మగఁడు లాలనసేయ మట్టు మాఱికువారి యెటు లగునో యంచు నెనయు వనట

తే. యప్పటప్పటి కరిగి మే లరయకున్న
వెచ్చనూర్చునో సుతయంచు హెచ్చుఁ జింత

కన్యకను గాంచు టెల్ల దుగఖంబుగొఱకె
మానశాలికి నోతల్లి మాట లేల? 5

సీ. నిండుచేదొరఁ గేరు నెమ్మోము సృజియించి సోగమో మెరయ నేజోకఁ జేసె?
లలితలక్షణలీల లొలయుచెల్వముఁ గూర్చి నగుఁబాటుసొబ గెట్లు తగులఁజేసె?
సరసమంజులసుధాసదృశోక్తుల నొనర్చి మొఱకుఁబ లేఁకరీతి మొనయఁ జేసెఁ?
జారుగౌరవకల్యసౌశీల్యము రచించి చలపీల మేలాగు గలయఁ జేసెఁ?

తే. గలికి! నినువంటి తెలిగంటిఁ గరుణ లేక
మరకటపుఁగూట మేలీల దొరయఁజేసెఁ?
దగినమగువకుఁ దగవైనమగనిఁ గూర్ప
కజుఁడు దననేర్పుసడి నేల నడరఁజేసె. 6

వ. అని వెడవెడ నడరుకడిందియడలునం బడలువడి యడుగడుగు వెడందకంటిచూపరి
జడదారి యిట్టియిడుమలం బఱుట కిప్పుడుచు తొంటియొడల నేమిగఁ దాఁ
బని గడించినదో యని యంతరంగంబునం జింతించి యంతయు నెఱింగి చింత
దొఱంగి కురంగటికురంగనయనం గనుంగొని. 7

అంజానాపూర్వజన్మవృత్తాంతము.

తే. తొంటిబామున నంటినదుడుకు వాలు
గంటి! యెటువంటివారికి గెంట దుఱక
వెంటవెంటనె వచ్చు నేవెంట నగుటఁ
గంటి నీతొంటితెఱఁ గేమియంటివేని. 8

సీ. పాట వాడినచోట మోటులే కలకంఠవితతికి బువ్వంపువిందు వెట్ట
మాటలాడినజాడ మరల జేజేరాజు లవధరించినకూటిచవి గణించ,
బెళికిచూచినవంక వలఱేనివెలిడాలు బలుతూపు లొకమాత్ర బయలుసేయ
వెలసినవ్వినచాయఁ దెలిగప్పురపుదండి నిండించుపండువెన్నెలలు గాయ

తే. సోయగము జాణతనము లేఁబ్రాయ మలర
గానమున మింతుగాన సుకంఠి యనెడు
• పేర విజ్ఞప్తికౌతుకాభిఖ్య దాల్చి
యమరువిద్యాధరుని పుత్రివై చెలంగి. 9

క. ఒకనాఁడు తోడికూరిమి, సకియలువెయ్యోఱుమంది సనుదేర హిమా
ద్రికిఁ జని తద్విపులాధి,త్యకవని విహరించి శ్రమకణాపనయేచ్ఛన్. 10

చ. కువలయశోశవిస్ఫురణ శ్రోణిపసంపదఁ బోలి పుష్కర
ప్రవిమలబిందుయుక్తి యతిభావముఁ బోలి మహోర్మిసంగతిన్
భవమునుబోలి సారసవనస్థితి భూసురవృత్తిఁ బోలి యిం
పవుకొల నొండు గన్గొని వయస్యలు నీవును గౌతుకంబునన్. 11

చ. అచ్చపుటంచఱెక్కతుద లంటిన తెమ్మెరఁ దమ్మిపూవులన్
మెచ్చిన పుప్పొడుల్ నెరసి యచ్చట నచ్చటఁ బచ్చపచ్చనై
మెచ్చుల నిచ్చునీటడిగి మీఱుమనోజునివారువంపుబా
రచ్చెరు వొప్పఁగాఁబసపులాడెడుజాడలఁ గ్రీడ లాడుచున్. 12

లయగ్రాహి.

విప్పగలతామరలపుప్పొడిదుమారముల గుప్పుచుఁ గరాబ్జములు ద్రిప్పుచు మరందం
బుప్పతిలఁ జప్పుడులఁ గప్పికొనుతుమ్మెదల రొప్పుచు జలాహతుల కొప్పుచుదళంబుల్
విప్పుచు విశేషములఁ జెప్పుచుఁ దరంగముల చొప్పున నిజాంగరుచులుప్పరమునిండన్
గప్పుచుఁగటూక్తులను దెప్పుచుబహుక్రియల నొప్పుచుసరోజముఖు లప్పడలరారన్.

తే. తావకవధూమణీకరాగ్రావధూత, తోయజాతమరందబిందువుల నైన
చంద్రకము లెంచ మించెఁ గాసారరమకుఁ, గొమ్మలొసఁగినమగరాలకమ్ము లనఁగ. 14

క. ఉప్పతిలె గొప్పభంగము, లప్పులఁ బ్రమదాళి మున్ఁగ నది నిజమెకదా
యప్పుల మునిఁగిన భంగము, లెప్పట్టున నుప్పతిల్ల కేల యడంగున్? 15

సీ. లేయాఁద లేయాఁద లివగణింతము గోల నీకేల నీకేల నీరజంబు
నాచాయ నాచాయఁ జూచితే యోచెల్వ! రాయంచరాయంచ సోయగంబు
ప్రమదాళి ప్రమదాళి పద్మాస్యములఁ గ్రమ్మె నీవారి నీవారి నెంచనేల?
కనుమించెఁ గనునించెఁ గలువక్రొవ్వారి మోఁదఁ జెలిమోను చెలిమోను చెలువ మొందెఁ

తే. దావితా విధియల్లి కాంతామతల్లి, దరులఁ దరులత లొరసె బల్తరఁగ లతివ!
సంకుసంకులగతి డొంకెఁ బంకజాక్షి!, యని యనితరోక్తి విహరించి రబ్జముఖులు.

మ. పతదంభోజరజోమరందకణముద్యాభ్యద్వికేఫాంగనా
శత మాలోలదభంగభంగ మభిగచ్ఛత్తీరవల్లీసమ
న్వితమానోచ్ఛ్రయ మాకులచ్ఛకుల ముద్విగ్నప్రథాంగంబు నై
శతపత్రాకర మించెఁ దావకవయస్యాకేళికావైఖరిన్. 17

ఉ. తమ్ముల నంచకొమ్మలవిధంబునఁ గ్రమ్ముచు నాఁచుమబ్బు మొ
త్తమ్ములఁ గ్రమ్మెఱుంగుజిగిఁదాల్చుచు నూర్మిపటాంతరాగ్రభా

గమ్ములఁ బైఁడిబొమ్మలను గాఁ గనిపించుచుఁ దత్సరంబునం
గొమ్మరొ! నీవు నీచెలులఁ గూడి విహారము చేసి పిమ్మటన్. 18

మ. జలజశ్రీహృతి గాసిఁ జెంది యళిపుంజంబొనానాంభోరుహా
మ్ముల కెంతే మొఱవెట్టుచున్నవొ యనన్ మ్రోయం గుచంబుల్ కుల
స్థలటంచున్ గవజక్రవల్ దొరయరాఁ దోరంపుయూనేచ్ఛ నం
చలుగొల్వం జెలు లీవు తోయవిహృతిం జాలించి గట్టొందినన్. 19

సీ. సేవంతి తెలిచాయపావడఁ దడి యొత్తి తగటిచెఱంగు నెత్తమ్మివింత
వగవ్రాఁతపనిజిల్గుసొగసుకుచ్చెల లెచ్చుగులుకఁ గట్టి మెఱుంగుకొప్పు వెట్టి
యలరుసరుల్ చుట్టి తిలకంబు సవరించి జంటమత్స్యపుకుట్టుసరిగ మెఱుఁగు
జంటిఱవికఁ బూన్చి జాళువాసొమ్ముల నెమ్మేనిజిగి వింతయొమ్మె యొసఁగఁ
తే. జెలులు గొందఱు కైసేయ నెలమిఁ గొంద
ఱూడిగంబులు గావింప వేడుకలనొ
కొలనుకడ నొక్కలేమావికెలన సమరు
చివురుఁబొన్పున నీవున్నయవసరమున. 20

ఉ. వెగ్గలమైనశంకరునివీర్యము దాలిచి యాపథంబునన్
మ్రొగ్గచు సగ్గచుం బడుచు మూర్ఛలు నీల్గుచుఁ దూలఁబోవుచున్
వగ్గఁదనంబునం జనెడువాయుసఖుం గని నీవు నవ్వినన్
భగ్గున మండి నిన్ను గని పల్కఁ నతం డలిరూక్షవీక్షణన్. 21

చ. కొదమమిటారిగబ్బిచనుగుబ్బల నుబ్బెడునిండుపాయపున్
మదమునఁ గన్నుఁ గాన కవమానము చేసితి గానఁ జాన! యీ
యందుటున నీశకీర మఱి యొండొకరూపున కీశపత్ని వై
యిది భరియించి పుత్రుఁ గనుమీ యని శాప మొసంగి పోవుటన్. 22

క. ఆనాఁటిశాపమే సు,మ్మీనాటికిఁ బ్రాప్తమయ్యె నిది దైవకృతం
బోనాతి! కామరూపిణి, వై నీవు వనాటుఁ బెండ్లియాడి మను మిఁకన్. 23

క. పతిభక్తి నిత్యయావన, మతిశయశీలంబు నిగ్రహానుగ్రహసం
గతిసామర్థ్యము నీ కగు, నతివ యని హిమాద్రి కాతఁ డరుదేరంగన్. 24

కుంజరుఁడనువానరుఁడు పుత్రార్థియై తపస్సు చేయుట.

క. ఆకాలంబున వానర,సాకాగ్రణి కుంజరుండు నా నొకఁడు కుమారా
కాంక్ష నచట వృషభప,తాకాంకునిఁ గూర్చి ఘోరతప మొనరింపన్. 25

సీ. చలిగట్టుదొరపట్టిచనుమిట్టలను దట్టుపునుఁ గిట్టలంబుగాఁ బూయుజాణ
జగకందుజిగిఁ జిందుతొగవిందు సిగబొందు సొగసొందు సెగయందు చూపుమేటి
ననవింటనునుదంట తను వంట గనుమంటఁ గనువెంట వెడఁబుచుగాయకుండు
నునుఁదెమ్మెరల తెమ్మ దిని సొమ్మసిలుసొమ్ముకలఁ గ్రమ్ముచెలువమ్ము గలుగుసామి
తే. తనకు సాక్షాత్కరించ సంతసము మించ, హర! మహాదేవ! శంకర! యనుచు భక్తి
వినతుఁడై కుంజరుఁడు మోర్కి విన్నవింప, హైమగిరిధన్వి పలికె నత్యాదరమున.26

శా. ఆశాస్యంబు వచించి తైనవిను కీశాధీశ పుత్రస్పృహా
సాశీల్యాత్మక మైనపుణ్యము పురాజన్మంబునఁ జేయ వీ
క్లేశం బేల కుమారుమా రొదవు నాలేఖ్యాంగి దృక్పాదమా
నీశానాత్మజ నీకుమారి యయి దా నింటం బ్రవర్తిల్లెడున్. 27

మ. సంశయమొందకుండు మలచక్రనికన్యకుఁ బుట్టు నస్మదీ
యాంశమునఁ గుమారవరుఁ డాంతరబాహ్యవిరోధియూధవి
భ్రంశరవిప్రభావుఁ డనపాయగుణాకరుఁ డాతఁడే భవ
ద్వంశము నుద్ధరించు దుహితం గను మంచు గిరీశుఁ డేగినన్. 28

గౌతముఁడు కుంజరునకు నంజనను కూఁతుగా నిచ్చుట. 29

ఉ. ఎన్నఁడు వచ్చు గౌతమమునీశ్వరుఁ డెన్నఁడు తత్కుమారి నా
కన్నకుమారిగాఁ బెనుపఁ గల్గెడునం చతఁ డిచ్చగింపఁగాఁ
గ్రన్నన నంజనం గొనుచు గౌతముఁ డచ్చటి కేగుదెంచినన్
గన్నుల హర్షబాష్పములు గ్రమ్మ నెదురొక్కని వానరేంద్రుఁడున్. 29

చ. అతిథిసపర్య చేసి వినయంబున నేఁడుగడా! మదీయకాం
క్షిత మొనఁగూడె మీరె యిటఁ జేరుట నంచు నుతించి పార్వతీ
పతినిగుఱించి చేసినతపంబును దద్వర ముగ్గడింప న
య్యతి మతి గందళింపఁ బ్రమదాశ్రుపరీతదృగబ్జుఁ డై యనున్. 30

ఉ. నానెగు లెల్లఁ దీఱెఁ గపినాయక! కన్నెను నిన్నుఁ బెంచు మం
చానిటలాక్షుఁడే కరుణ నానతి యిచ్చుట నీవు దెల్పఁగా
నే నిఁక నెవ్వఁడన్? సుత గ్రహింపుము పెంపుము కన్నతండ్రి వీ
వీనలినాక్షి సీతనయ యేటికి నా కిఁక నున్న కార్యముల్? 31

ఆ. ఇంతఁ జూచి చూచి యేనై వనాటున, కెట్టు లిత్తు ననఁగ నీశ్వరుండె
నీవిధాన వచ్చి నావిచారము మాన్పె, ననికుమారి నిచ్చి యతఁడు సనిన. 32

ఉ. పెన్నిధిఁ గన్న పేదలవలెఁ బెంపును సొంపు రహింపఁ గుంజరుం
డన్నగు మోముకన్నెఁ గని యయ్యగో! గౌతమమూనికన్న నే
ని న్నతి లేక ప్రోవఁగల నెమ్మది వింతగఁ జూడఁబోకుమీ
యెన్నఁ డటంచు ముద్దుగొని యింటికిఁ దోకొని వచ్చి మచ్చికన్. 33

ఉ. కామిని! యేమి నోచితిమొకాని పురాతనజన్మకోటులన్
శ్రీమహిళాలలామవలెఁ జెన్నగునిన్నగు మోముకన్నె నేఁ
డామకరాంకవైరికరుణామృతదృష్టి ఘటిల్లఁ జేకుఱెన్
బ్రేమము పెంపునం దనయఁ బెంపుము త్రెంపుము చింతలన్నియున్. 34

ఉ. నా విని యా నటించు నెలనవ్వు ముఖాబ్జ మలంకరింప విం
ధ్యావళి ముద్దుపట్టిఁ దనయక్కున గ్రక్కున నుంచి చొక్కపుం
దావిమెఱుంగుఁజెక్కిలి ముదంబున ముద్దిడుకొన్నఁ జన్నుఁబా
లావహిలెన్ బయంటచెరఁగానఁగ నివ్వెఱ భర్త పూనఁగన్. 35

గీ. తనకు మాటీఁకలే రని జనులు పొగడఁ, దనకుమారికగాఁ గొని తళుకువాలు
గన్నుల నలంచునిడువాలుఁగన్నులందు, నన్నలినగంధి పోషించు ననుదినంబు. 36

క. మును దన్నుఁ గన్న జనసీ, జనకులఁ గలవోలె మఱచి జనసీజనక
త్వనిరూఢిసెలవు కొలిపెన్, వనచరమిథునమున దైవవశమునఁ జెలియున్. 37

సీ. అతివకు శైశవం బనునవిద్య దొలంగె నిండుపాయపుఁదెల్వి నివ్వటిల్లె
నడలజపామంత్ర నామవైఖరి గాంచెఁ గనుఁదమ్ము లనిమిషఖ్యాతి మించె
లేనవ్వు శృంగాటకానుభూతి వహించె శారీర మాంతరస్వరము నించెఁ
గౌను సమ్యక్చిదాకాశలీల భరించె రదము లష్టాంగయోగదశ నించెఁ

తే. బదనఖంబులు తారకాభ్యుదయమొంచె, నాస్యమమృతకరోద్యత్కళాప్తిఁ జెంచెఁ
జిగురుమోవి జపానురాగగతి మించె, లలితశృంగార మానందలక్ష్య మొఱసె. 38

సీ. మాయుచీఁకటిపెంపుఁ బాయుతుమ్మెదగుంపుఁ గలికివేనలిపోల్కిఁ బలుకరాదు
దగుతమ్మివిరిరేపు తొగమాపు ననుఁజూపు చెలికన్నుఁగవయీడు సేయరాదు
ననుఁగెంపువిడివాలు నన కెంజిగురుడాలుఁ బొలఁతిమోవికి సాటిపోల్పరాదు
తెరలుజక్కవజోడు విరులబంతులువాడు వనితచన్నులవంటి వనఁగరాదు

తే. నీలములమేలు వలరాజుమేలిడాలు
డొండపండ్లు కడానిపసిండిగిండ్లు
పూరి గఱవక వెలవెలఁబోక పొదలఁ
జూరక బలుకాఁకఁబడ కున్న జోడు వచ్చు. 39

చ. మనసిజు నిచ్చపండువు సమగ్రమహోజ్జ్వలజన్మభూమి మో
హనదరహాసలక్ష్మినిలయంబు మనోహితకృద్విలాసఖే
లనములప్రాపు లజ్జసఫలత్వము తావిబిడారు నిండుజ
వ్వనము రహింపఁ దండ్రియు వివాహము సేయఁగడంగుచున్నెడన్. 40

ఉ. కూరిమిఁ దోడిచేడియలఁ గూడుక వేడుకనొక్కనాఁడు బం
గారపువన్నెకన్నె తొలుకారుమెఱుంగు తెఱంగు రంగుసిం
గార మెసంగ సంగతిగఁ గమ్మని క్రొవ్విరితేనెసోనలం
జీరుకువాఱుకేళి వనసీమ విహారము సేయుచున్నచోన్. 41

ఉ. అంతకుమున్న కేసరియు నంజనచక్రఁదనంయి దేవతా
కాంతలపాటులన్ వినుటఁ గన్గొనుముచ్చటఁ బోటి తోఁటలోఁ
గంతునియింతిసోయగము గైకొని గానము సేయఁ జూచి య
య్యింతి లతాంతకుంతమున నెత్తయు గ్రుచ్చి మనోజుఁ డెచ్చఁగన్. 42

క. బలువింత నూఁది చెలువుని, చెలు వంతయుఁ జూచి చెలువ చిత్తము గరఁగన్
వలవంత యూన నతఁడును, జెలి నంత్రటఁ జూచి మరులు చేఁ దనలోనన్. 43

చ. అరుదగుకావిమోవి చిగురా కగురా మగరాల నేలఁబ
ల్వరుస బళీ! మిటారికురులా యిరులా తఱులా తరంగముల్
హరు వగుచూపులోనిబెళుకా తళుకా తొలుకారుమించులే
యరయఁగ దీనిఁబోలఁ గలరా యలరాయలరాణివాసముల్. 44

ఉ. ఈమధురాధరంబుజిగి యీబిగితోరపుఁజన్నుదోయి తీ
రీమురిపంపులేనగవు లీమిహిబంగరురం గెసంగుమే
లీమదహస్తియానవిధ మీతెలిపాలుమెఱుంగుఁజూపు సీ
టీమదిరాయతాక్షికె రహించె వహించె మహోజ్జ్వలోన్నతుల్. 45

క. మును విన్నది యిపు డిచ్చటఁ, గనుఁగొన్నది యెక్కఁ తెఱఁగుగా నున్నది సొం
పున నన్నిది వరియించిన, ధన మన్నది యేటి కనుచుఁ దమి దలఁచు నెడన్.

సీ. కపురంపుటనఁటులఁ గనునెపంబున మోముఁదమ్మి గ్రమ్మినచూపుఁ గ్రమ్మఱించి
వెలఁదికోయిలపాట వినువ్యాజమున వల్లకీగానరతిసొక్కు క్రిందుపఱిచి
విరులనెత్తావిఁ బర్వినకైతవంబునఁ బైకొన్ననివ్వెఱపాటు మాఁటి
వనవిహారశ్రాంతి నెనయుదంభంబునఁ బొడమునొంబులకల కెడ యొసర్చి

తే. చెలుల కెవలోనితమకంబు దెలియనీక
తొలుతటివిధాన వారితోఁ గలసిమెలసి

దొట్టకేలకు వనిఁ బాసి యింటి కేఁగి
యువిద విరహాగ్ని వేఁగుచునుండె నచట. 47

ఉ. అద్దమ కేయిదాఁక నలయంజనచక్రఁదనంబుసొక్కునక్
నిద్దుర రాక యక్కపిమనీషి మనోజునిపొన్న బేజుమాల్
పెద్దపిరంగితాఁకుడుల బెగ్గిలి యగ్గల మెట్టకేలకున్
బ్రొద్దుదయింపఁ గాల్యనిధి బోరన దీర్చి వివాహకాంక్షి యై. 48

ఉ. ఆప్తులతోడ నంజన హృదంబుజరంజన యీట దెల్పి త
త్ప్రాప్తి కుపాయ మేమి యని పల్కినఁ గుంజరుఁ డెంచ బంధుతా
వాప్తికి యోగ్యుఁ డాతనిప్రియంబున వేఁడుద మియ్యఁడేని సం
దీప్తభుజాప్రతాపమున దేవరవేకలవియ్యకొల్పఁగన్. 49

క. చెలువంబు గలకొమాఱత, గలిగినయందులకు ఫలముగాదే విభవో
జ్జ్వలమతి బలభృతిలీలా, కలితుఁడ వగునీకు నొసఁగఁ గాంచుట లనఁగన్. 50

ఉ. చారులచేత నవ్విధము సర్వ మెఱింగి మదీయభాగ్యమా
కార! బలాఢ్యుఁ గేసరిని యల్లునిఁ జేసె నటంచుఁ గుంజరుం
డూఱటఁ జెందియున్నకపియూథపుఁ డంపిన పెండ్లి పెద్దలుం
జేరి సపర్య లొంది ప్రభుచిత్తము దెల్పిన వారితోఁ ననున్. 51

చ. పరమతపఃపయోధి మతిబంధురమంధరభూమిభృద్ధురం
ధరత మథింపఁ గల్గిన జనస్తుతి నీజలజాతపాణినా
హా! పరియించు టర్వా మెకదా యని బాంధవమంత్రియుక్తిఁ గే
సరిఁ దొడి తెచ్చి పూజనలు సల్పె వనాటకులేంద్రుఁ డింపునన్. 52

సీ. మహనీయనవరత్నమయరంగవల్లికల్ ధాత్రికిఁ జిత్రవస్త్రములుగాఁగ
గోపురాగ్రసువర్ణకుంభంబు లభ్రనిర్ఘరిణికిఁ బద్మకోశములు గాఁగ
జాళువావిరి మేలి మేలుకట్లు దిగంతదంతిరాజకి సుగంధములు గాఁగ
భవనకేతువులు దివ్యవిమానగతవధూవరులకుఁ జలువపావడలు గాఁగ
తే. బురిఁ గపు లలంకరింప నిర్జరగురుండు, నికటమున నొక్కలగ్నంబు నిర్ణయింపఁ
గుంజరుఁడు కేసరికి నంతఁ గూర్మికూఁతు, దారవోసెఁ గులోచితోచారసరణి. 53

సీ. హైమభూపాదుకూలాదు లిచ్చివియచ్చరాధినాయకులసౌహార్దములను
రహి ముత్తియంపుటారతు లెత్తు తెఱఁగంటిజోటులపాటలసోయగముల
నాశీర్వదించు బ్రహ్మర్షివర్యులవేదసమ్మేళితాఘోషస్వరములఁ
గనకవేత్రములు చేకొని బరాబరులు గావించుచారణులయుద్యోగములను

తే. దివి మొరయుమర్ధళాదిధింధిమిరవముల
నెడతెగనిధార వర్షించునీవి మాని
తావిపూవులసోనలఠీవిఁ బూని
యంజనాకేసరులవివాహము చెలంగె. 54

క. మిహిబంగరుభూషణములు, మహితాంబరనివహములుఁ గుమారిక కిచ్చెన్
బహుదుర్గంబులదశల, ఋహరీంద్రులఁ గుంజరుం డొసఁగె నల్లునకున్. 55

క. పరిణయవిభవముఁ గనుఁగొనఁ, బఱతెంచినదివిజులకు సపర్య లొసఁగి కే
సరి పరమాద్భుతగతిఁ గుం, జరహితుఁడై యంజనానుషంగనిరూఢిన్. 56

సీ. కలికిచిల్కల కల్కిగులుకుపల్కులఁ జొక్కి పలఁతేనియలు గ్రోలుబాళి మఱచె
నెలనాఁగగబ్బిగుబ్బలఁ బ్రబ్బికొని యుబ్బి బహుదుర్గరక్షణప్రౌఢి మఱచె
బాలికాధరబింబఫలచుంబనాడంబరంబున ఫలరసభ్రాంతి మఱచె
నారితీరైనబంగారుమైసవ్వ రెంచి తా మున్ననివసించుతావు మఱచెఁ

తే. జానలేఁగౌను కైవసం బైనదానఁ
దాను బూనిన పేరుసైతంబు మఱచె
నేమి చెప్పుదు శాఖామృగేశ్వరుండు
తరుణిఁ బెనఁగొని తనువిభేదంబు మఱచె. 57

చ. హృదయ మొకింతయుం బెదర కీవును నేనను భేద మేమియుం
బొదలక లోఁ గరంగి సుఖపూర్తిఁ దదన్య మెఱుంగ కొక్కటన్
సదమలయోగివైఖరిఁ బొసంగురహస్యపుబంధభేదముల్
గదిరి రతిం జెలంగి రరగంటనె సొక్కుచు నవ్వధూవరుల్. 58

శా. ఈరీతిన్ గృహమేధియై కపివిభుం డిచ్ఛావిహారక్రియా
పారీణస్థితిఁ బార్వతీశ్వరులదాంపత్యంబు స్వాశ్లేషలీ
లారూఢిం గనిపింపఁ బెక్కుదినముల్ కందర్పరాజ్యప్రభా
ధౌరంధర్యము దాల్చి యంతటను సంతానంబు లేకుండినన్. 59

సీ. ఫలదానము లొనర్తు శైలమిఁగోర్కి ఫలించునని యెంచి తపసిమున్లైదువులకు
వృద్ధోపసేవ గావింతు "రిష్టావాప్తిర" స్తని దీవింప నభిలషించి
ద్విజదంపతులఁ బార్వతీమహేశ్వరులంచు సతతంబుఁ గొల్తు రీస్నితము గలుగఁ
బరితాప మడఁగింపఁ బాంథులజఠరాగ్ని హరియింతు రన్నపానాదికముల

తే. ధనకనకవస్తువాహనధాన్యకన్య, కాదిబహుదానములుసేయు చభిమతార్థ
సిద్ధికై సేయఁగావలసినవి యెల్లఁ, జేసి రక్కపిదంపతుల్ సీత! వినుము. 60

సీ. జలధి కట్ట వినాయకుల సూర్యచంద్రుల వరలక్ష్మి నలమార్గశిరములక్ష్మి
గజగౌరి నుత్తరాగౌరి సాంవత్సరగౌరిని బదియారుగౌరిఁ బసుపు
పట్టెమహాగౌరి నిట్టుప్పగౌరిఁ దంగేటిగౌరిని జల్లకూటిగౌరి
సావిత్రిగౌరిని జల్దిగౌరిఁ గరళ్లగౌరి నయ్యాదిత్యగౌరిఁ గూర్చి
తే. నోఁచె నివి మున్నుగాఁగ మున్నూటిమీదఁ
నఱువదివ్రతంబు లాత్మజాతాభిలాష
నంజనాదేవి యెవ్వ రేమాచరింపు
మనిరొ యది యెల్లఁ దోడ్తోడ నాచరించె. 61

క. అక్కైనఁబెల్లఁ బత్తిరి, యేకడ రా యైనఁబెల్ల నీశ్వరుఁ డనుచుఁ
జేకొని భక్తి భజింపుము, రాకపిదంపతులనియమ మరుదు నుతింపన్. 62

సీ తారార్కుణ యనుచుఁ బెద్దలచేత శకునముల్ గొనకొని చూపించి కొన్ని నాళ్లు
ప్రతివారముల నుపశ్రుతి పూజ యిడి దానిఁ గోరి యాకర్ణించి కొన్ని నాళ్లు
తెలియఁ బ్రాణాచారములఁబ్రాప్తమని పైవసన్నిధి శయనించి కొన్ని నాళ్లు
బుషులదీవన లెంచి యెదురు చూచి దినంబు లెన్ని యూఁబటఁ జెంది కొన్ని నాళ్లు
తే. కడఁగి యూరక చనుచున్న కాలగతికి, ఖిన్నమతితోడ విన్న నై యున్నవేళ
ధర్మదేవత యామెపైఁ గూర్మి గలిగి, యాత్మజోదయ మెఱుకసేయంగఁ దలఁచి.

అంజనకు ధర్మదేవత యెఱుకత యై వచ్చి యెఱుకచెప్పుట.

సీ. విరజాజిసరులఁ బెన్వినగొప్పనునుఁగొప్పు వలపుగుల్కుచందువంకబొట్టు
దంతంపుఁగమ్మలఁ దళుకూనుచెక్కిలి చనుదమ్మిమొగ్గల జాఱుపైటఁ
కళుకుఁగడానిబంగరుసందిదండలు దెలిచాయసంకుఁబూసలసరములు
మేనఁ జందా కెంపుమించుటొడ్డాణంబు మొలనూలి చిఱుగంటఁ గులుకురవళి
తే. జిలుఁగుఁజందురకావిపువ్వలువనెఱిక, మించుమించినయొడలు రాయంచనడలు
పచ్చరాబుట్టి మూఁపున హెచ్చుపట్టి, మీఱు ధర్మువుకొరవంజితీరు దాల్చి. 64

చ. ఎఱుకలసానిలీలఁ దనయింటికి నీగతి వచ్చి మానవే
తెఱవ! విచార మేల? మదిఁ దెల్పుదు మవ్వ! నిజంబు నమ్మవే
తఱికట గాదు నాయెఱుక తక్కక నిక్కము కోరి వేఁడవే
యెఱుక కటన్నమాట విని యెంతయు నింతియు సంతసంబునన్. 65

ఉ. చెక్కుటఁ జెయ్యి చేర్చి మునుచింతిలుచున్నది పువ్వుఁబాన్పుపై
గ్రక్కున లేచి పాదకటకధ్వనితో మొలనూలినాదుతోఁ

జిక్కినకానుతో బటుపుసిబ్బెపుగుబ్బలజూఱుపైఁటతోఁ
జక్కరబొమ్మ తత్తఱి మెసంగ వెసం దనుఁ జేర వచ్చినన్. 66

క. అమ్మరొ! రావే బంగరు, కొమ్మొరిఁటెను ముత్తియములు గొనితేవే సి
నెమ్మదికోరిక దెలిపెదఁ, గ్రమ్మినకొల్లాపురమ్మకరుణాను దుండీ. 67

ఉ. బంగరుగుంటివింటిదొరపాటి యసం దగుమేటిసాటిమా
రం గలగొంటురక్కసులరాయిడి గెంటెడుపోటుబంటు నీ
యంగదవాపఁ బొపఁ డుదయంబగునా? తెలిగన్నులాన మా
సింగనిపాదమాన నుడి చెప్పినఁ దప్పుటలే దొకప్పుడున్. 68

క. అవ్వా! పతియనుమతి మతి, నివ్వటిలం దపముసేయ నీవెత లెల్లం
దవ్వగు నవ్వితమున ని, యవ్వనజాస్యయు నదృశ్యయై పోవుటయున్. 69

క. ఆశ్చర్యహర్షరసములు, నిశ్చలభావంబు దెలుపునెలఁతుకపలుకుల్
నిశ్చయముగఁ దనపతికి వి, పశ్చిచ్ఛూడామణికిం ద్రపావతి దెల్పెన్. 70

క. బహుకాలమునకు వంశో, ద్వహుఁ డైనసుతుండు లేమిఁ దద్దయుఁ జింతా
వహమానసుఁ డగుకేసరి, గృహిణిపలుకు లాదరించి యిటు లని పలికెన్. 71

క. ఎఱుకలసాని పచించిన, తెఱవునఁ గనఁ గలుగునుతుఁడు దేవస్తుతుఁ డీ
వెరవున కనుకూలం బగు, తెఱఁ గొక్కటికలదు వినుము తెలిపెద నబలా! 72

తే. పడమటిపయోధిచెంతఁ బ్రభాస మనెడు, తీర్థ మొక్కటి వెలయుఁ దత్తీరభూమి
మును భరద్వాజుఁడాదిగామునులుగొంద, ఱుందపోనిష్ఠలువహించియుందురెపుడు. 73

క. వలసినకుసుమసమిత్కుశ, ఫలములుగొనితెచ్చి యిచ్చి బహుమతి వారిం
గొలిచి నిరంతరనిష్ఠా, కలితుఁడనై నేను దపము గావించునెడన్. 74

సీ. తమతండ్రి శంబసాధనునిఁ జంపినయార్వ్య సవరించి తత్సూతి శంఖశబళుఁ
డనువాఁడు మత్తేభమై కాలుమీఱి మా యాశ్రమస్థులకుపహతి ఘటింపఁ
గర మూతఁగొని చివుక్కునఁ బైకి లంఘించి కుంభముల్ పిడికిటికొద్ది పొడిచి
గెడపిననవునోయి! కేసరి వగుదు వీ వని భరద్వాజుండు ననునుతించి

తే. సర్వలోకోపకారి శాశ్వతబలుండు, నిర్మలుఁడు పుత్రుఁ డొకఁడు జన్మించు నీకుఁ
దప్ప దీమాట వేవేగఁ దగినకన్యఁ, బరిణయముచెందు మనుపల్కుఁ బలెక్కినబల!

తే. ఆదయాళునిమాట మోదార్థమాట, నాఁటనుండియు మది వేడ్క నాటి యుండు
నైన సకలార్థములు దపం బాచరింపఁ, గలుగఁ దెలుపు బుధశ్రేణి కమలపాణి. 76

అంజన పెనిమిటియాజ్ఞ చే వాయువునుగూర్చి తపంబుచేయుట.

ఉ. మానవతీలలామ! నియమంబు తపంబునకుం బ్రధానమా
నానియమంబు నిశ్చలహృదంబురుహాంబునఁ గాని నిల్వదా
మానస మున్న చోనెసఁగు మారుతదేవత తత్ప్రసక్తిచే
మానికిఁ గల్గుఁ గోరినసమస్తఫలంబులు నట్లుగావునన్. 77

క. నీ కొకసారము దెల్పెద, లోకములకుఁ బ్రాణమైన లోకేశ్వరుఁడా
లోకింప వాయుదేవుఁడె, గాక తదన్యుండులేఁ డొకఁడు సేవింపన్. 78

సీ. చైతన్యసాక్షి నిచ్చలున చిద్దేహేంద్రియములచేష్టకు మూలమైనవాఁడు
కనిపింపరాకుండియును జల్వ వెదఁజల్లి ప్రజలతాపము లెల్లఁ బాపువాఁడు
వెలి గాక లోఁ గాక వివిధజంతువుల కాయుష్యంబు సాగింప నోపువాఁడు
... ...

తే. సృష్టిసంతుష్టియు విసృష్టి సేయువాఁడు, నఖిలజీవుల కాధార మైనవాఁడు
నన్ని చోటులఁ బరిపూర్ణుఁ డైనవాఁడు, వాయువే గాక మఱియు దైవంబు కలదె?

క. విశ్వవ్యాపకుఁ డగుటను, శాశ్వతబలుఁ డౌట నఖిలజంతుక్రీడా
ధీశ్వరుఁ డగుటను నీ కిఁక, విశ్వాసము పవనునందె వెలయింపఁదగున్. 80

చ. తరుణిరొ! యాసదాగతి సదా గతిగా మది నుంచి ధ్యానత
త్పరత భజింపఁ దత్కరుణ ధర్మ దయా బల కీర్తి సత్య స
త్వర మతి దాంతి శాంతి గుణ ధైర్య పరాక్రమ వేద శాస్త్ర వి
స్ఫురదణిమాదివైభవ విభుత్వహితుండు సుతుండు గల్గెడున్. 81

సీ. జలజాస్య వేలాగు సైరించెదోకదే! బలువాన కాలంబు బట్టబయట
లతకూన వోలె వెత కోర్చెదోకదే! మండువేసవి నగ్నిమధ్యమమున
లోలాక్షి వెటుల నాలోకించెదోకదే! యుదయాస్తములదాఁక నుగ్రకరునిఁ
బ్రమద వేగతిభక్తి ప్రకటించెదోకదే! ఫలదాత యగువేల్పుపాదయుగళి

తే. నబల వేరీతి నిర్భీతి నధివసింపఁ
గలవొకచె! గండభేరుండ ఖడ్గ గండ
కప్రకాండప్రచండమా కానలోనఁ
దెఱవ! దైవాజ్ఞ యెట్టిదో! తెలియరాదు. 82

చ. చెలి! విను పుంజకస్థల మశేషతపఃఫలదాయి యచ్చటన్
నెలకొని గంధవాహు నతినిష్ఠ భజింపుము నేను నీకుఁ గా

వలసినకృత్యముల్ నడపువాఁడ మదాజ్ఞ సమీరదైవముల్
గొలిచిన నీగుణంబునకుఁ గొంచెముగా దని భర్త తెల్పినన్. 83

ఉత్సాహ. అంజనామృగాయతాక్షి ప్రాణనాథు వెంబడిన్
బుంజకస్థలంబు చేరి బోధరంజనున్ ద్విష
ద్భంజనున్ నిరంజనున్ బ్రభంజనుంగుఱించి ని
ష్ఠం జెలంగుచుం దపంబు సల్పఁగాఁ దొడంగినన్. 84

గ్రీష్మఋతువర్ణనము.

తే. మెఱుపు లొకవంక నివసించె మేఘపటుల
మట్టె జడగట్టికొనె గాడ్పు కట్టువడియెఁ
జండరవి కున్మఖతఁ జెందె జాళువాప
సిండి తపియించె నెలరాలు చెమ్మరించె. 85

స్రగ్ధర. కర మొప్పెన్ గ్రీష్మ మంతఁ ఘనమృగమృగయాకల్పనాసల్పతేజో
భరభిల్లీ భిల్లభల్లప్రతిహతవిహరద్భద్రకుంభీంద్రకుంభో
త్కరదావచ్ఛిన్న వేణూద్గతమణిసుషమాతారతమ్యప్రతీక్షా
దరణై కాయత్తవిద్యాధరమిథునవివాదక్షమాభృత్తటం బై. 86

శా. మాయాసంసృతి సత్యసంస్మృతిజనింపం జేసి పేరాసలం
గాయక్లేశము నొంది లోకులు తలంకన్ మించుకాంతేక్షణా
ఛాయం బోలినజాలినాఁగ మృగతృష్ణం జూచి సారంగముల్
తోయభ్రాంతిఁ దపించె సంగఫల మెందుం దప్ప దెవ్వారికిన్. 87

మ. తనమేల్ సైఁపనియంధకారపటలిందన్నించకాత్మీయగ
ర్భనివాసంబున మాటు చేసిన ద్విషద్భావంబు భావించి వై
రినిరాసార్థము చండభానుఁడు ధరిత్రీదేవి భేదించెనో
యనఁ బాతాళము గానుపింప నెఱియల్ ప్రాపించెఁ బేరండలన్. 88

ఉ. రేదొర సొంపొసంగి సవరించినకల్వలజీవనోన్నతిం
బ్రోది యొనర్చె నంచలుక పుట్టి కొలంకుల నింకఁ జేసెఁగా
కాదెసఁ బద్మినుల్ గనులయంబు గనం డిసుఁ డెట్టిబంధువుల్
భేదిలినన్ విరోధుల దలింపక మానరుగా మహాప్రభుల్. 89

క. వాడెంబయిరులు కాఁకలఁ, గూడెంగొలఁకులు దవాగ్నిఁ గుజనిచయంబుల్
మూడెం బ్రాణులపై నడ, యూడెం బలుసెకలగాడు పక్కాలమునన్. 90

ఆ. దుమ్ము కుమ్ము చటుల ఘూర్జటినిటలద్ర
కీ్రలి గాలి విలయకాలమృత్యు
దంష్ట్రికోగ్రరుచులదండ యెండ యజాండ
దహనకేళి హోళి తలఁపఁదరమె? 91

క. అట్టిదినంబులఁ గుంజరు, పట్టి మదిం గాడ్పు వెట్టి పట్టినవ్రతముఁ
గట్టిగఁ గొని పంచాగ్నుల, నట్టనడుమ నిలిచి తప మొనర్చుచు నుండెన్. 92

వర్షఋతువర్ణనము.

సీ. కేతకీతరువాటి కేళికాగృహకోటి భోగిసంఘాతంబు పొందు చేసె
శరశీకరాస్తి సరసీరుహావియుక్తి సారంగసంఘంబు సంభ్రమించె
గగనాంతరాళంబు గహనాగజాలంబు శిఖిశిఖామేళనస్థితి వహించె
మానసాంబుక్రీడ మాలతీతతి తోడ కాదంబవిభవంబు గ్రమ్ముకొనియె
తే. వితతపరివేషసందీప్తవిగతజైత్ర, గమనలీలాప్తి నినమండలము పొసంగెఁ
జక్ర దక్షిణముగను బర్జన్యుఁ డసిత, తోయదహయాళి వయ్యాళిఁ దోలువేళ. 93
తే. స్తనితహేషలు భువనప్రశస్తధార
లచిరరుచికైతవకశాభిహతులు గలిగి
మలయుమబ్బుకరాళి సామ్రాణి యుప్ప
రా లుఱుకసాగెఁ గడఁగి పర్జన్యశిక్షు. 94

మ. తనయభ్యున్నతియండె కాని యితరోద్యద్వేళలం బెంపుసాం
పును బ్రాపింపని చాతకద్విజచయంబుక్ గర్జితస్ఫూర్తిఁ బి
ల్చి నిజస్వర్ణము లిచ్చి తృప్తి మొనయించెక్ భూరిధారాగతిక్;
ఘను లార్తాళికి జీవనంబొసఁగరే కాంక్షించియున్నక్ ఘనుల్! 95

మ. తొలుతం దాను బ్రదాన మియ్య జలదస్తోమంబు ప్రాపించి భూ
స్థలి వర్షించిన జీవనీయము సరిత్సాప్తిక్ ప్రవాహంబు లై
కలయం బొంగు వహింపఁడయ్యెఁ దటినీకాంతుండు గాంభీర్యవం
తులు దా రిచ్చినయావి తమ్ము దొరయక్ లో నుబ్బఁగా నేర్తురే? 96

క. శంపాతత కరకాయము, కంపాతనవాంబుధార ఖద్యోతవిభా
సంపద గనిపింపదు నిశఁ, బెంపగుఖద్యోతకాంతి బెరయుట దక్కన్. 97

తే. నవ్యపుష్కరపూర్ణనానాసరముల, రాజహంసలయాత్రల రహి వహించు
వాహినులకల్మి వనచరోత్సాహగతుల, శారదస్ఫూర్తి జలదావసరముఁబోలె. 98

ఉ. తాదృశదుర్దినంబుల నుదగ్ర శిలాస్థలి బట్టబైటనే
పాదుగ నిల్చి పై నశనిపాతము లొందునొ! వర్ష ధారలన్
ఖేదము గొందునో! యన కకృత్రిమభక్తి మదిన్ సమీరజ్రీ
పాదము లుంచి యాఘనతపస్విని నిశ్చలనిష్ఠ నున్నెడన్. 99

శిశిరఋతువర్ణనము.

చ. వెలఁదులమందహాసములవేడుక లొందుట జంద్రికాస్థితుల్
దలఁపరు ముద్దుగుమ్మలసుధామధురాధరతృష్ణ బొనకం
బులు సవి గొందు రంగనలచొక్కపుఁజన్నులనుక్క గేళికా
చలవిపులోపరిస్థలిఁ బొసంగరు కాంతులు శీతవేళలన్. 100

ఉ. చొక్కపుగింటెపుంగవముసుంగులు సొంపు లొసంగ మేను మే
నొక్కటియైనలీల బిగివొందఁ గవుంగిట నుంచి ముద్దిడన్
బుక్కటివీడియం బొసఁగి మోహపుటింతులగుబ్బసందులం
దెక్కడ సీతు లేమి సుఖియించిరి పుణ్యులు గొప్పరాత్రులన్. 101

ఉ. ఎప్పుడు గాలికింజలకి నింతయు నోర్వనిప్రాణికోటులన్
జెప్పకు మూలమూలల పసించుట సైజము వేఁడివేల్పు నా
నొప్పెడుకప్పుద్రోవదొరయన్ వలి స్రుక్కహసంతికాఁచలం
బుప్పతిలం గురాళముల నొంచెడుపాన్పులక్రింద వర్తిలున్. 102

తే. ఆదినంబులఁ గంఠదఘ్నాంబువులను, నిలిచి వడఁ కింతయును లేనినిష్ఠ భూని
తపముగావించుఁబడఁతిఱుద్యాభకెదుట, దినమొకఫలంబుభవనుండు దెచ్చివైవ. 103

క. ఘోరకయుండిన దైవం, బేరీతి నొసంగు నందు రెఱుఁగనిమూఢుల్
భారముపై వైచినసం,సారికి దైవంబు ఫల మొసంగక యున్నే? 104

క. ఈలీల బాల తప మతి,వేలభృతిన్ సలుప నేమువే లేం డ్లరుగన్
మేలని పుత్రార్థిని యగు,సీలాలక మెచ్చి యయ్యనిలదేవతయున్. 105

వాయుదేవునియనుగ్రహమున నంజన గర్భముధరించుట.

ఉ. ఇందుకళాధరుండు ధరియింపఁగ మున్నిడినట్టితేజ మ
య్యిందునిభాస్యకోర్క ఫలియింప ఫలార్థతిఁ జెంత నుంచి పో
యెన్ దరుణీలలామ ప్రతివాసరలబ్ధఫలంబె యంచు నా
పోసి లోఁ గొనినఁ దచ్ఛివతేజ మమోఘ మాటచేన్. 106

సీ. స్తనచూచుకములు కృష్ణవిలాసరతిఁ జెందెఁ దేటచెక్కులు కౌముదిని ధరించె
వెలసె దృగ్దృశ్యవివేకస్ఫురణఁ గాను కామగమోద్వృత్తిఁ గనియె మనము
తను వలంకారసందర్భవర్ధన మొందె గమనంబు ఛాందసక్రమముఁ జెందె
భరతవిస్ఫూర్తిఁ జొప్పడియె గర్భవిభూతి చండమారుతలీల నిండెనూర్పు

తే. లఖిలవిద్యానవద్యహృద్యావతారుఁ, డగుకుమారుకళాలీల లధివసింపఁ
బట్టు చాలక నీదారి బయలుదేఱె, ననఁగ నంజన గర్భచిహ్నములు దాల్చె. 107

క. ఈరీతి గర్భ మొదవిన, నారీతిలకంబు గని మనంబున నిదియే
కారణమునకో యని నియ,మారంభము మాని విస్మయాన్వితమతి యై. 108

తే. పుట్టినింటికిఁ జొచ్చినయట్టియింటి, కకట! వికటయశస్ఫూర్తి నికట మొంద
నెటుల ఘటియిల్లె నిటువంటికిటుకు సటలు, కటికివేఁకటి సైకతకటికిఁ గలదె? 109

ఉ. పట్టి జనించు నంచును బ్రభంజనుఁ డెంచుట లేదు డెందమున్
బట్టినయట్టి గట్టినియమస్థితి యిట్టటు సెట్టుకొట్టఁగా
నిట్టియెడన్ నిజేశు రమియింపఁగఁ దొట్టెడియిట్టిపోఁడుముల్
నట్టడవిన్ ఘటిల్ల నగునాని తగునాని ననుబోఁటిబోటికిన్. 110

ఉ. ఎమ్మెయు జవ్వనంబు గలయింతి పతిం బెడబాసి యొంటిగాఁ
బ్రిమ్మరుచోట గర్భము ధరించినదన్నను గన్న విన్నవా రె
మ్మెయిఁ గల్ల లేమి గణియింతురొ యెంతురొ బంధుకోటిలో
నమ్మకచెల్ల! నానియమ మాగడ మాయె నిఁ కేమి సేయుదున్? 111

తే. కటకటా! మన సెఱుఁగనికల్ల యొడలు, మఱచినసివంబు లేదంద్రు మహితలమునఁ
గలిగె నావల్ల నేవల్లఁబలుకుదాన,భర్తతోనని పరితాపభరిత యైన. 112

క. సారపుఁబలుకులు నవక,ర్వారపుఁబలుకులతలంపుఁ బుట్టింప సుధా
పూరపుఁబెక్కవ నక్కచ,భారతిమిరవతికి గగనభారతి పలికెన్. 113

సీ. "ఓబాల! నీ కేల యూరక చింతిల్ల మున్ను వానరరూపమున శివుండు
దనలీల మొనయుకామినిఁ గూడి నిజతేజ మామెకు మోయ శక్యంబుగామి
భరియింపు మని మహాబలునియం దుంచిన ననిలుండు బహుకాల మది ధరించి
యట దొల్లి నీహృదయాబ్జసంగతుఁ డౌటఁ బ్రతిదినంబు నొసంగు ఫలము లీల

తే. మందరను వైవ లోఁగొంటి వందువలన,నమ్మ! నీగర్భయుక్తిఁ బ్రత్యక్షశివుఁడు
పెరుఁగుచున్నాఁడు గాడ్పు గర్భీకరించెఁ,గాన వాయుజుఁడనుపేరుగాంచు నిశ్చయ-

ఉ. ఈవరగర్భశుక్తి జనియించు కుమారకరత్న మార్యసం
భావితదివ్యకీర్తి సురపాలకజాలకిరీటఘాటశ్రో

భావహామూ ర్తి సర్వజగదంచితభవ్యగుణానువ ర్తి నా
నావిధరామకార్యఘటనాహృతన మ్ర జనా ర్తి" యం చనక. 115

ఉ. అంత సమీరదేవత నిజాకృతిఁ జూపి నభస్సరస్వతీ
కాంత నిజంబె పల్కిఁ గలఁకం బడ నేటికి? బోటి! యీవిధం
బంతయుఁ దెల్పు నీవిభున కం చతఁ డేఁగిన నయ్యుదంత మా
ద్యంతము కాంతుచెంతఁ దెలియక వినిపించి సుఖించుచున్నెడక. 116

ఆంజనేయజననాదివృత్తాంతము.

క. ద్వాదశమాసము లేఁగిన, నాదట సూర్యాదిక గ్రహశ్రేణి శుభ
ప్రాదుర్భావస్థలములఁ, బాదుకొనిన యొకత్రిలోకపావనవేళక. 117

సీ. నిడుదవాలమువాని నెలఁబొల్పుతలనిల్పుబలువేల్పుతులవేల్పుబలిమివానిఁ
బచ్చచూపులవానిఁ బగడంపుజిగిసొంపు బెగడింపుమైచాయ బెడఁగువాని
నొంటిజందెమువాని నొఱపుంచునెఱిమించు మఱపించుబంగారుమాంజివానిఁ
గుండలద్యుతివాని గురుహారహారహీరశరశారదాకీ ర్తి గరిమవాని

తే. మంచిమదివానిఁ గ్రొంబట్టుపంచెవాని, మంచుమల నొంచుదిట వావరించువాని
వడుగుఁబాపనిచిన్నారిబుడుత నొకనిఁ, గాంచె నావేళ నంజనాకాంచనాంగి. 118

తోటకము:—

మొరసెక సురగోముఖవాద్యతతుల్
నెఱసెక మలయానిలలోలగతుల్
విరిసెక బలుకావిరి నల్దెసలక
గురిసెక విరు లగ్గురులగ్గమునక. 119

శా. తతాకలంబునఁ దండ్రి గన్గొనియె నార్తత్రాణసంచారి సంప
తాకతూహలకారి సూరిజనసంభావ్యశ్రుతాచారి ఘ
ల్లతాకరణ్య హృదబ్జహారి నలబాలబ్రహ్మచారిక మరు
తుకతీకలస్థిరతానుసారిసుమతిక్షుణ్ణాంతరారిక హరిక. 120

భుజంగప్రయాతము:—

విలోకించి లోనక వివేకంబుతోడక
బలా! నేఁడుగా! మాతపఃపుణ్యలీలల్
[illegible]ంచెం జలించెక విపత్కోటు లంచుక
[illegible] బుధారాధనం బాచరించెక. 121

మత్తకోకిల:—

కన్నతల్లి కుమారశేఖరుఁ గాఁగిలించుచు రార నక్
గన్నతండ్రి తపఃఫలాకృతి గౌరినోములపంట నా
చిన్ని ముద్దులకూన! యించుకసేపు పో రిడకుండు మా
యన్న యాఁకలి దీఱఁ బండ్లు వనాంతరంబునఁ దెచ్చెదన్. 122

పంచచామరము.

కృశాంగి పట్టి నిట్టులాదరించి కోమలప్రవా
శశయ్యఁ బర్ణశాలలోపలన్ ఘటించి యందుపై
శిరోత్తమున్ వసింపఁజేసి శీఘ్ర మేఁగుదెంచెదన్
సశాంతలీల నొందు మంచుఁ జాన కాన కేఁగినన్. 123

క. ఆపిన్నపాపఁ డాఁకట, వాపోవుచు జననివెనుక వాయుసమగ్ర
వ్యాపారసత్వరోద్ధతి, దీపింపఁగ జనుచుఁ దూర్పు దెసఁ గనుఁగొన్నన్. 124

సీ. హైరణ్యకూటప్రభాఖర్వపూర్వక్షీమా భృచ్ఛిరోరత్నమకుటమనఁగఁ
దిమిరప్రపంచాపహామహోగ్రసమయేశసంఫుల్లఫాలలోచన మనంగ
నమితలోకాయుష్యసుమనార్థవిధిక్షిప్తరత్నసంఘట్టఘుర్ఘట్ట మనఁగ
క్ష్మాసురోపాస్తిప్రసన్నతాసన్నగాయత్రిసువర్ణసింహాసన మనఁ :

తే. బొడుపుమలచక్కఁ గరకర బొడిచి యట్టె యుట్టిపడ్డట్టు లరుదెంచుచున్నభాను
బింబ మరుణారుణప్రభబింబలీల, నాశపుట్టింప గేవలశైశవమున. 125

క. తొట్టినయాఁకటిబెట్టను, నట్టిట్టు గణింప నెఱుఁగ కది ఫలమనుచున్
బుట్టినదిట్టతనంబున నట్టె యెగసె గాడ్పుపట్టి యాకసమునకున్. 126

మ. శరధుల్ ఘూర్ణిల దిక్కరీంద్రములు మూర్ఛం జెందఁ గ్రందొంద నం
బర మంభోరుహగర్భచిత్తము భయోత్పాతాప్తి క్షోభింపఁగా
శరభంబుంబలె గర్జ సేయుచు జగత్సంహారవేళాభయం
కరభూలాయుధుఁ డొక్కొ! నాఁగ నతఁ డాకాశంబునం బోవుచున్. 127

స్రగ్ధర. వాలం బల్లార్చినంతన్ వడి సెడి జడదవ్రాతముల్ తూల లీలం
దూలెన్ నిర్ఘాతకోటుల్ తొరఁగె సురిఁగె నత్త్రోవలన్ దేవపజ్ఝుల్
రాలెన్ దారల్ విమానవ్రజరుచిరరుచిప్రస్ఫురద్రత్నఘుంటా
జాలానోన్యైక్యసంఘర్షణ ఘుణ ఘుణ నిస్వానముల్ సాలఁ గ్రాలెన్. 128

క. ఆవేళ నతఁడు శౌర్యర, యావేలమహోద్ధతులు భయాద్భుతలీలల్
గావింప యక్ష రాక్షస, దైవత ఫణి సిద్ధ సాధ్యతతి దమలోనన్.

సీ. అఖిలలోకశ్రేణి నాహుతి గొనఁబూని ప్రళయాగ్ని యాలీలఁ బ్రబలెనొక్కొ?
నిఖిలాంత్యకాలాభ్రనిర్భేదఝంఝూసమీర మీరూపున మీఱెనొక్కొ?
యప్రతీపప్రతాపాటోపగతిఁ జూప విలయార్కుఁ డీలాగు వెలసెనొక్కొ?
కాండంబు నిండకే యండంబుఁ జెండాడ నాభైరవుం డిట్టు లయ్యె నొక్కొ?
తే. కానిచో నిట్టిదుర్నిరీక్ష్యప్రభాజ,వప్రతాపాగ్రగతు లెట్టివారియందుఁ
గంటిమే వింటిమే తొంటికలలనైన, నిదిమహాద్భుత మీవీరుఁ డెవ్వఁడొక్కొ?130

ఊ. ఇక్కడ నక్కడం గన కొకించుకఁ గొంచ కనర్గళత్వరన్
దిక్కులు వ్రయ్యఁ దోఁక వడిఁ ద్రిప్పుచుఁ బోవఁగ మేనిగాడ్పుచే
నక్కట! నుగ్గులయ్యె జలదాళి విమానము లింక వీనిచే
నెక్కడి పద్మజాండ మని యేఁగిరి దిక్కులమొగంబులై సురల్. 131

మ. విచలద్వ్యాలముతోఁ దరంగితవళీవిస్పష్టఫాలంబుతో
రుచిమద్ధూమ్రకణాన్వితాననముతో రోదోంతరోద్భేదకా
ర్యచణావార్యరవంబుతోఁ భవనతార్క్ష్యాశ్చర్యకృత్సత్వర
ప్రచురాహంకృతితో నతండు రవిబింబప్రాంతమున్ జేరఁగన్. 132

క. తెఱగంటియేటితరఁగలఁ, దరలనిరాయంచయొక్క దరియ దొరఁగఁ దా
మరతేనెచలువతావుల, నెరసి విసరె గాడు పెంతనెనరొ నిసువుపై. 133

చ. తనవెనువెంటఁ గ్రొంజలువతావులఁ జల్లుచుఁ దండ్రి తోడు తా
వెనుకను ముందుఁ గన్గొనక వేఁడిమిగా యనఁబోక లక్ష్మియో
జనము లతిక్రమించి చని చయ్యన నయ్యినమండలంబుఁ దూ
ఱినఁ గని యెప్పు డయ్యెడఁ జరించుదివాకరపారిపార్శ్వికుల్. 134

శా. మాంపాహీతివచస్కులై భయమునన్ మాటాడలే కంగముల్.
గంపింపన్ జపమాలికల్ విడిచి సాక్షాత్కారరుద్రక్రియా
సంపన్నుం డిదె వచ్చె లోకము గ్రసింపం బూని యిమ్మేటికిన్
సంపశ్యామి వచింపవే శుభకటాక్షం బించవే మాయెడన్. 135

ఉ. నిస్తులదేహదీప్తులను నేత్రము లంధము లయ్యెఁ గాల మే
ఘస్తనితాధికార్భటులఁ గర్ణములుం జెవు డొంది శత్రుసం
త్రస్తమనస్కులన్ మము ననన్యశరణ్యులఁ జూచి యీయెడన్
స్వస్తి యొనర్పవే యసెడువారికి వారిజమిత్రుఁ డిట్లనున్. 136

ఉ. ఈతఁడు సర్వలోకహితుఁ డీశ్వరవీర్యజుఁ డాంజనేయుఁ డ
ఖ్యాతతబాహుశౌర్యనిధి యయ్యును గేవలశైశవంబుచే

నీతఱి నన్నుఁగన్గొని ఫలేచ్ఛ గ్రహింపఁగ వచ్చె నిందునక్
భీతిలనేల? యంచు వినిపింపఁగ నజ్జగజెట్టి యట్టిచోక్. 137

క. పం డుండఁ జేరి కన్నుల, పండుగుగా నేఁడుచూడ బడసితి ననియు
ద్దండతఁ గవిసిన రవి వే, ఱొండొకమతి వేఁడి చూపకుండె నెనరునక్. 138

క. అంత నతఁ డరుణకమలము, దంతిశిశువు తివియునట్లు దారునఁ గేలం
గొంత దెమలించి నలినీ, రంతం గబళించి పట్టి రట్టడి యగుచుక్. 139

క. ఇట్టు నటుచూచి ముఖమున, నట్టె యొకటనుంచివేఁడి యైనను వెడలం
బట్టికొని కేలఁగొట్టియుఁ, దిట్టియు వెసఁబోయి మఱియుఁ దెమలించునెడక్. 140

శా. ఆస్వార్భానుఁడు నాఁడు పర్వదినమా టాభీలనిర్ఘాతదీ
ర్ఘస్వానోచ్చలితాఖిలాంశుఁడయి హుంకారంబు ఘోరంబుగా
భాస్వంతుక్ వివృతాస్యయుక్తిఁ గబళింపం బూని దుర్వారగ
ర్వస్వాతంత్ర్యనిరూఢి మీఱి పఱతేరంజూచి సామీరియుక్ 141

శా. కల్పాంతాగ్రహసర్గభర్గకరజాగ్ద్వ్యగ్ధకాకర్భటీ
కల్పానల్పభయంకరారవమునం గర్జించి ధైర్యచ్యుతిం
గల్పింపం దిగు లొంది కుంది యట చక్కం జూడ శంకించి సం
కల్పక్షోభముఁ జెంది రాహు వుఱుకంగాసాగె వేగంబునక్. 142

క. వెఱపింపఁ బోయి వెఱచిన, తెఱగున నెఱి దఱిఁగి తిరిగి తిరిగి కనుచు ని
ష్వీర నివ్విధ మింద్రున కిక, సరఁగున నెఱిఁగింతు ననుచుఁ జని స్వర్గపురిక్. 143

సీ. జంభాదిదైతేయజయకథల్ వొగడువిద్యాధరస్తుతివిన్కి నడరుసొంపు
తుంబురునారదాదులవీణెలఁదొరంగుగానామృతంబునఁ గాంచుసొక్కు
బిరుదు లొందినవేల్పువిరిబోఁడిరతనాలవింతకోపులచూడ్కి వెలయుమెప్పు
నలికకీలితహస్తులై కొల్చుతెఱగంటిదునెదార్లఁ గడకంటఁ గనెడుపెంపుఁ
తే. దగసుధర్మాసభాస్థలాంతరనితాంత, పృథులచింతామణీభద్రపీఠియందు
నిండుకొలువుండు దేవతామండలేశ్వ,రునిఁ గనుంగొని రాహు విట్లని వచించె. 144

ఉ. మేటిగుణంబు నీయెడనె మించె మఱే మనవచ్చు నిచ్చలుం
బాటలగంధు లింపెసఁగుపాటల నాటలఁ జేటమాటలం
బాటిలుసీటులం దెలివి మాటినజాణకు నీకు నున్నజం
జాటము లేల యన్న విని శక్రుఁ డదే మన రాహు విట్లనుక్. 145

ఉ. ఈలువుమాలి తెల్వెద సురేశ్వర! పర్వము గాన నేఁడుషఃకాలమునక్ రవిం బొదువఁగాఁ జన నంతకు మున్న వచ్చినా

పాలికి దాయ లై రవిని బట్టినవాఁ డొకవింతరాహు వే
నేల యిఁకన్? రవీందుల గ్రహింపఁగ వేఱొకరాహు వున్నెడన్. 146

క. ఈక్షింప నుఱిమి తఱిమిన, భక్షణకుం గాక మరలి బ్రతికితిని సహా
ప్రాక్ష! జనుల్ రాక్షసికిని, బ్రోక్షసి యనుమాట సత్యముగ నేఁడొదవెన్. 147

క. సత్యపతి నీవు నను మును, ప్రత్యబ్దము భాను శీతభానుగ్రసన
స్థిత్యాధ్యుఁ జేసి యొండొక, యత్యున్నతుఁ బన్న నాయ మా నే యనినన్. 148

క. నిట్టపడి మఘువుఁ డేమో?, యిట్టితెరం గెఱుఁగ మెన్నఁ డిపు డొకఁ డినునిం
బట్టెనె? నను నెట్టనె విధి, కట్టడ దప్పించు టెంత కైవస మయ్యెన్? 149

శా. ఓహో! యేల విచార మీ వెఱుఁగవే యున్మత్తవృత్రాదిదై
త్యాహంకృత్యపహృత్యుదగ్ర మగునాహస్తాసి? రమ్మంచు నా
రాహుం బల్కి సితేభ మెక్కి కయి వజ్రం బించ సాధ్యాగ్రణీ
సాహోనాదము మించ వేగము రహించన్ జిష్ణుఁ డేతేరఁగన్. 150

ఉ. నిర్జరరాట్సహాయమున నెక్కొనుఁ బెక్కువ నిర్జితాంబుభృ
ద్గర్జితతర్జనార్భటి సదాగతిసూతి నెదిర్చినంత న
య్యూర్జితశౌర్యుఁ డాగ్రహమహోగ్రత నాగ్రహవక్త్రి మెట్టి నై
గర్జిల మంచిపం డని యెగాదిగఁ జూచి గ్రహించువేడుకన్. 151

క. విపృతాననుఁడై కహకహ, రవమఖిలదిగంతముల నొరయ నుగ్రన్యసిం
హవిధమున మరుద్దారుడ, జవగతి పై నుఱుక నిలువఁజాలక భీతిన్. 152

క. స్వర్భానుఁడుదిగ్భ్రమఁ గొని, స్వర్భవనాధీశుఁ జేరి చంపఁగడఁగె నీ
యర్భకుఁడిదె ననుఁ గైకొని, నిర్భీకునిఁ జేయవే యనిన సురపతియున్. 153

క. ఇంతభయంపడనేల? వి,ధుంతుద నాచేతికత్తిఁ దుత్తుమురుగఁ గా
వింతున్ నీకు ముదంబు గ,డింతుం గను మనుచుదంతి డీకొల్పుటయున్. 154

క. అభ్రంకషఘీంకరణా, దభ్రీరవభ్రమితవలయధరణీధర మై
యభ్రీముపతి సంభృతమద, విభ్రమగతిఁగాలు మీఱి వెసఁబై నడిచెన్. 155

క. ఈపండు ధవళదీప్తుల, దీపించుట దీనిఁ దినఁగ దీపించుఁగుథం
దీపించు నంచుఁ దా నిలఁ, బ్రాపించి క్రసించ నెంచి పాయనివాంఛన్. 156

తే. బాహుబలభూతి శ్రీగంధవాహసూతి, ప్రళయఝుంఝూసమీరంబుఁభాతిఁ గదియ
నభ్రమాతంగమును శారదాభ్రీతి, భీతిఁ జెరలిన జంభాభియూతి కనలి. 157

క. శతకోటికల్పితాశని, శతకోటికఠోరధాటి జళిపించి మరు
త్సుతు వైప హనువు పగిలిన,నతఁ డుదయాద్రిపయి వివశుఁ డైనటు లున్నన్.

క. అంత సమీరుఁడు చింతా, క్రాంతస్వాంతాబ్జుఁ డై జగజ్జనబాహ్యా
భ్యంతరసంచారము లే. కెంతయుఁ గ్రోధించియున్న యెడ నిచ్చోటన్. 159

అంజనాదేవి యాంజనేయుని గానక చింతిల్లుట.

క. మే లెంతయుఁ దా నై తగు, బా లెంతయు మరలివచ్చి పానుపుమీఁదన్
బాలునిఁ గానక ధృతి చెడి, నేలం బడి కొంతవడికి నిట్టూ ర్పుడరన్. 160

మానిని.

హాకులభూషణ! హా గళితేషణ! హా కలభాషణ! హాకొమరా!
యీకడ నిన్నిడి యీవనికిం జన నెక్కడఁ బోయితి వింతటిలో
నీఁకటి పెల్లున నారట మందఁగ నక్కట! వన్యమృగావళి ని
న్నేకడకుం గొనిపోయెనొ యే మని యేమని దూఱుదు నింక విధిన్. 161

క. తల్లి యిఁక ఫలము లిడునని, యుల్లంబున నెంత నమ్మియుండితివో నేఁ
జెల్ల కుమారక! రారా, యెల్లరుచుల్ గలుగుఫలము లిచ్చెద నీకున్. 162

క. ఆటలకు డాఁగినావొ మ,హాటవి నొంటి విడిచనుట కలిగి తొలఁగితో
పాటించి యిపుడు నాతో, మాటాడవ దేమిరా కుమారక! చెపుమా. 163

తే. నేను నోచిననోములు నేనొనర్చి, నట్టితపమును నేఁడు నీపుట్టినందు
వలన ఫలియించెననియుత్సవంబు చెంది, యుంటి నింతటిలో దైవమోర్వదయ్యె. 164

వ. అని బహుప్రకారంబులఁ బలవించుపికాలాపినిం గని త్రికాలజ్ఞానఖని యగుకేసరి
యిట్లనియె. 155

కేసరి యంజన నూఱడించుట.

తే. జాలిఁబడనేల బాల! నీ బాలకుండు, బాలభానుని ఫలమని పట్టుకొనిన
రాహువెఱఁగింపనింద్రుఁడాగ్రహముమించ,హనువు భేదింపనుదయాద్రినవశుఁడయ్యె.

క. ఆపనికి దేవవిభుపైఁ, గోపముఁ బ్రాపించి గాడ్పు కొడుకునకు శుభం
బాపాదింపఁగ సుభగ, వ్యాపారము మానియున్నవాఁడు లతాంగీ! 167

తే. సకలమహిమలు నీదుపట్టికిని జేకు, అంగలా వంగలార్వఁ గురంగనయన!
వలదనిన ఖేదమోదభావంబు లైక్య,మొంద నవ్వేళ కొకయింత యూఱడిల్లె. 168
169

వ. అంత.

దేవతలప్రార్థనవలన బ్రహ్మ హనుమంతుని మనుచుట.

శా. సర్వప్రాణులప్రాణముల్ పవనుఁ డాచ్ఛాదింప నిస్త్రాణులై
గీర్వాణుల్ వెలి స్రుక్కి బ్రహ్మఁ గని భక్తిన్ మ్రొక్కి బాహ్యాంతరా

ఖర్వక్రౌర్యము గాంచెనేమొ తగవింకఁ గాడ్పు నీవింకఁ ద
ద్దుర్వారార్తి హరింపవేయన సురస్తోమంబుతో ధాతయుఁ. 170

తే. గట్టుపగదాయ తనపట్టిబిట్టుగొట్ట, నిట్టిచలమూనెఁ బవమానుఁడింక నతని
గట్టిగా నేను వేఁడినఁగాక కాఁక మానఁడని బ్రహ్మ తద్వాంద్యమానుఁడగుచు. 171

ఉ. రిక్కలటెక్కు ద్రొక్కు తెలిపెక్కలపక్కహుమాయి నెక్కి పెఁ
మక్కువ నక్కరంబుచెలిమాటలపెక్కువ నిక్కవేల్పు లిం
పెక్కఁ భజింప గాడ్పుకడకేఁగి కడానిమెఱుంగుబోఁడిరాపా
కిటిపాప కుందనపుబొజ్జయగారు వచించెనేర్పునఁ. 172

క. సకలజగత్ప్రాణుండవై, సకలజగజ్జనవిహారసంధాతవు నై
సకలాత్మలఁ గలనీకును, సకలాత్మక ! యింతకినుక సనునే యనినఁ. 173

మ. పరితాపంబుదొఱంగి తెమ్మెరయు జంభద్వేషిదంభోళిదు
ర్భరధారాహతిమూర్ఛపాల్పడినలేఁబట్టిఁ మరుల్ పుట్టఁ దాఁ
గరయుగ్మంబునఁబట్టిచెచ్చెర వచోకాంతామనఃకాంతుశ్రీ
చరణాంభోజయుగంబుపైనిడి నమస్కారంబు గావించినఁ. 174

ఉ. స్వస్తియొనర్చి వాయుజునిచక్కఁ గనుంగొని యాతఁ డార్యవ
ర్యస్తవనీయశౌర్యుఁడని యాతనిమేను సరస్వతీలతాం
గీస్తనపద్మకోరకమృగీమదపత్రవిచిత్రలేఖన
ప్రస్తుతహస్తపద్మమునఁస్పర్శ యొనర్చినయంతలోపలఁ. 175

తే. పూర్ణిమాచంద్రకరసుధాసూక్ష్తి వాడి, పడినసస్యంబు క్రమ్మర నడరుకరణి
నాంజనేయుండు దేహదాహంబుమాని, చెంతఁజేరలాడఁజూచి రాజీవభవుఁడు. 176

మ. ఫలకాంక్షాహృతబాలసూర్య ! గిరిశుంభద్ధైర్య రావోయి యం
చెలమిఁ దగ్గఱఁజేరి యెత్తికొని మో మీక్షించి ముద్దాడఁగా
బలుసంతోషముగాంచి గాడ్పుమరలన్ భాషావధూభర్తయం
ఘ్రిలకుఁ మ్రొక్కి తదాజ్ఞ నెప్పటితెఱంగుంగాంచె లోకంబులఁ. 177

ఉ. ఈగతి గాడ్పులోకముల నెప్పటిలాగున నిర్ఘ్నరోధలీ
లాగతి సంచరింపఁ గమలప్రభవుండు మరుద్ధితారియై
శ్రీగిరిజాధినాథ సురశేఖర వాయుసుహృత్పరేతరా
ట్నాగరరాజముఖ్యదివిజప్రభులం దిలకించి యిట్లనున్. 178

బ్రహ్మదు లాంజనేయునికి నలభ్యము లైనవరము లెల్ల నిచ్చుట.

శా. ఓదిక్పాలకులార! ఈపవనజుం డూహింప లోకత్రయా
మోదప్రోద్యముఁడౌట నిత్తము వరంబుల్ మీఁదటఁ సౌభ్యమా
పాదింపంగలఁ డాఢ్యులాత్మలను సంభావింపఁగా శంభుఁడే
ప్రాదుర్భావముఁజెంది నిట్లనిన గీర్వాణుల్ ప్రమోదించుచున్. 179

సీ. తమకింప వేదశాస్త్రములు వచ్చునటంచుఁ దనతోడితేజంబుఁ ధరణి యిచ్చె
నిజపాశములచేత నీట నిర్భయుఁడుగా వరుణుండు కరుణతో వరములిచ్చెఁ
గాలదండము మృత్యుగతి రుజల్ సతతంబుఁ బొరయనివర మర్కపుత్రుఁ డిచ్చెఁ
దనచేతఁ దనమాయయుధములచే విశ్రాంతిఁ బూననిమహిమ మీశానుఁ డిచ్చె
తే. నని జయం బిచ్చి తనగదాహతికి వెఱని, మనికి ధనపతి దయచేసె మును స్వనిర్మ
తంబులౌశస్త్రములభీతి దక్కఁ నొసఁగి, కనకకుండలములు విశ్వకర్మయిచ్చె. 180

మ. తనదంభోళి హనుస్థలిం బెరసియుఁ దారింప లేకుండుటఁ
హనుమంతుం డనుపేర మీరు నని జంభారాతి:వజ్రాయుధం
బున నిర్భీతుఁడుగా వరం బొసఁగె నంభోజాసనుండుం జిరం
తనదీర్ఘాయువు మానిశాపతరణోద్ధత్యంబు నిచ్చెందయఁ. 181

క. అనలాదినిర్జరేంద్రులు హనుమంతున కిచ్చి రంత నంచితవరముల్
వనజాసనుండు గ్రమ్మఱ నిలు నిరీక్షించి యప్పు డరుదుగఁ బల్కెన్. 182

ఆ. అనఘ! నీకుమారుఁ డమలకీర్తివిహారుఁ, డజితుఁ డేకవీరుఁ డధ్వరీయుఁ
డఖిలజగదుదారుఁ డాత్మతత్త్వవిచారుఁ, డాంతరారిదూరుఁ డనఁగమీఱు 183

సీ. అణిమాదు లప్రతిహతము లైతనుఁ గొల్వ నొకరికుత్పాదింప నోపు నితఁడు
కమలజాండము నిరర్గళమనోవేగంబుకలిమినెంచినమాత్రఁ గాంచు నితఁడు
సతతవైరాగ్యోపరతుల నిష్కాముఁడై కామరూపముఁ బూనఁగలుగు సీతఁ
డనివార్యశౌర్యధైర్యదయాదిసద్గుణస్తోమంబులకు జన్మభూమి యితఁడు
తే. కడువిచిత్రక్రియల్ సేయఁగలఁ డితండు
మహిమ నఘటనఘటనాసమర్థుఁ డితఁడు
రామకార్యార్థమై పూని రాక్షసాళి
నెల్ల హరియించి పతికిమే లిచ్చు నితఁడు. 184

క. ఎన్ని యని సన్నుతించెద, నన్నా! నీచిన్నవానియద్భుతలీలల్
కన్నులఁ జూచెద వీవే, యన్నియు నని సనియె విధి నిజాలయమునకున్. 185

సీ. ప్రతిలేని తనప్రతాపము దెల్పుటకు నింతపని చేసెఁగాబోలు ననెడువారు
కాదులే తనకాంతిగతిఁదోఁచిన నసూయ నరుదెంచి కబళించె ననెడువారు
దనత్రిమూర్త్యాత్మకత్వమహత్త్వ మతిశయం బగుట నిక్కముచేసె ననెడువారు
నన్యగోళాధీశుఁ డగు టెఱుంగనిరీతిఁ దనుమూర్ధ్వ మొదవించె ననెడువారు

తే. కాక బాలుర కీజోక లొకములను
గలఁడ? యనువారు నె నిరరులు గణించి
కొనుచుఁ దమలోకముల కేఁగఁ గొడుకుఁ గొనుచు
నంజనను జేరఁ జనుదెంచె ననిలుఁ డపుడు. 186

అవాయుదేవుననుగ్రహముచేఁ దనవద్దకు వచ్చిచేరినకొడుకు నంజన లాలించుట.

తే. వచ్చి యచ్చిన్ని పాపని నిచ్చి నిచ్చ, లిచ్చ మచ్చిక హెచ్చి వియచ్చరేంద్రు
లిచ్చినవరంబు లెఱిఁగించి మచ్చెకంటి, నెచ్చరిక చేసి పవమానుఁ డేఁగుటయును.

శా. నన్నుం బాసి ఫలాశ డాసి యరుణుఁ భక్షింపఁగా నిచ్చఁ జే
కొన్నఁ నిన్ను బలారి వజ్రహతిజేఁ గుందించినఁ వ్రాలి నీ
వన్నా! యేమని నఁ దలంచితివో యంచబ్జాక్షి ప్రేమంబునఁ
గన్నీటం గడిగెఁ ధరాగతపరాగక్రాంతపుత్రాస్యమున్. 188

ఉ. ఎక్కడి కెక్కడయ్య దివసేంద్రమయూఖము లాడనుండి యీ
దిక్కునఁ బాఱినంతటనె దేహము దాహము నొందుచుండఁగా
స్రుక్కక చక్కఁగా నెదిరి సూర్యుని చేకొని మ్రింగె నీతఁ డ
మ్మక్క! మహోత్సుఁ డంచుఁ గొనియాడి రతిధ్వనులం దపోధనుల్. 189

క. మిహిరపరిగ్రహము తమో, గ్రహఘోరాగ్రహము దివిజగణశేఖరుని
గ్రహము శివాదిసురాను, గ్రహముఁ దలఁచి కేసరియు సుఖస్థితి నొందెన్. 190

హనుమంతునిశైశవక్రీడాదికము.

సీ. అమితాగమారూఢినాయాయిశాఖల ననుకూలసంచార మాచరించుఁ
బటుశాస్త్రగరిమఁ జొప్పడినభరప్రాఢి యమరకృత్యాచ్ఛాదనము లడంచు
సవనవర్తనలీల సరి మాఱుకుశలతావర్ధనోదారభావము వహించుఁ
గనినయజ్ఞానసంగతి ధర్మవేదిఁ బాయనినేతియుక్తి మాయను హరించుఁ

తే. గానఁబడుఁగానఁబడ కొక్కకడఁ జరించు, నతులగతులను గురులీల లతిశయించుఁ
బ్రబలమతి మాఱు వానరబ్రహ్మచారి. 191

... ...

క. శిష్టగతి దక్కి మర్కట, చేష్టలు గావింప నేల? శిశులీలలచే
ముష్టింపచులఁ గలఁపని, కృష్టం బని తల్లిదండ్రు లెఱిఁగించుటయున్. 192

క. అలపలుకులు మదజలములఁ, బొలుపగు నేనుఁగుకు నూలిప్రోఁగులయట్లుం
బలె నయి క్రమ్మఱి మునుపటి, నలెఁ ద్రిమ్మర మునులు భరితపరితాపమునన్. 193

చ. భువనము లెల్లఁ బ్రోచుటకుఁ బుట్టినయాఘనుఁ డిట్టిరట్టు శై
శవమునఁ జెంద నేల? యని స్రష్టవరంబున విప్రశాపముల్
దవులమి లోపలం దెలిసి దందడిఁ జెందఁగఁ దాళలేక భా
ర్గవకులు లైనకొంద ఱనఘు వ్రతు లిట్లని రార్యసమ్మతిన్. 194

ఉ. ఇంతటిశౌర్యశాలి కొకయించుక యడ్డము లేకయున్న నే
మింతలు సేయఁజూచునొ భువిం జలరాశికి వేల గల్గఁగా
నింతియ కాక ముంచుటరుదే జగ? మట్లగుటన్ నిజంబు నే
నింతటివాఁడ నం చెఱుఁగ కెప్పుడు నుండెడు సీతఁడం చనన్. 195

క. అందులకు డెందమున భయ, మందినగతిఁ బవనజుఁడు బలాహంకృతి బు
ద్ధిం దలఁపక సాత్వికగతిఁ, బొందినచో నదియు నొక్కభూషణ మయ్యెన్. 196

తే. అఖిలలోకోపకారార్థమై మహత్తు, లెంత తగ్గిన దగ్గగా దెంచిమాడ
దేవకార్యార్థ మై పొట్టిపిట్ట యైన, హరికి నగుఁబాటు వచ్చెనే? యందువలన. 197

క. సాదుతనంబునఁ దనరెను, గాదిలిసుతుఁ జూచి మున్నుఁ గైకొనినమనఁ
బోదంబు వాసి ప్రియకా, న్యాదరణాచరణఫణితి నంజన పల్కెన్. 198

హనుమంతుఁడు తల్లియాజ్ఞచే సుగ్రీవునొద్దఁ జేరుట.

సీ. వినవయ్య సుభ! పూర్వమున బ్రహ్మ నిజసృష్టిచాతుర్య మంతయు సంగ్రహించి
కల్పించినయహల్య గౌతమునకు ధర్మపత్నిగా నిచ్చె నప్పడఁతియందు
బలభేదిసూర్యులు గలుగఁజేసిరి వాలిసుగ్రీవు లమరవారి శూరవరుల
వారిపిమ్మట మానివలన నే గల్గితిఁ గాన వారలు నీకు మేనమామ

ఆ. లమ్మహాత్మపుత్రి నై కుంజరుఁడు వేఁడు, కొనిన జనకుఁ డొసఁగఁ దనుజ నయితి
నాతఁ డాదరించి మీతండ్రి వేఁడినఁ, బెక్కు వలర నన్నుఁ బెండ్లిచేసె. 199

శా. ఆర్తత్రాణపరాయణుండ వగునీ వస్మత్ప్రభో వైభవ
స్ఫూర్తుల్ మించ జనించుటల్ విన ముదంబుం జెందినా రుజ్జ్వల
తీర్తర్శినిధి వాసవాత్మజుఁడు సుగ్రీవుండుఁ గిష్కింధక
గర్తల్ నీకును మాతులుల్ గనుక సఖ్యం బొందు టర్హం బగున్. 200

క. వారలలో సుగ్రీవుని, చేరువ హితమంత్రి వై వసింపుము దమలోఁ
దా రెడసిన సుగ్రీవునిఁ, గూరిచి యిం ద్రజునిఁ గూల్పకుము మామ సుమీ. 201

క. అనయము వినయము పెనఁగొన, సనయస్థితి నెనయు మనిన 'జనని హసా'దం
చని ,మ్రొక్కి భ క్తితో ని,ట్లను హనుమద్బ్రహ్మచారి యంజనతోడన్. 202

శా. తల్లీ! సత్యదయాదిధర్మములు నిత్యబ్రహ్మచర్యత్వముల్
ముల్లోకంబు లెఱుంగ నా కొసఁగినట్ ముఖ్ ధాతకే భ క్తి సం
ధిల్లన్ ,మ్రొక్కి భజింపఁగాఁ దగినమూ ర్తిం గాన నెవ్వాఁడో నా
యుల్లంబుం దను వేలుకోఁగలవిభుం డూహించి తెల్పంగదే. 203

ఉ. నావుడు ధాత సీయొడలినవ్యవిభూషణరాజిఁ గాంచువాఁ
డే వివరింప నీకు గతి యిష్టఫలప్రదుఁ డీశుఁడుట్ జగ
జ్జీవనుఁ డైనవిష్ణుఁ డని చెప్పిన వింటి యథార్థ మైనచో
మీవచనంబునుం గలుగ మేలగు నన్న లతాంగి యి ట్లనున్. 204

ఉ. ఓయి సమీరపుత్ర! కమలోద్భవుఁ డాడినమాట తప్పునే?
సీయొడలం బెడం గగుమణీమయభూషణరాశి దేవ వై
తేయవియచ్చరప్రతిదృష్టికి గోచర మాటఁ గన్నవాఁ
డే యధికారి నీకు నిజమేఁగుము నా ముద మంద ,మ్రొక్కుచున్. 205

ఉ. ఆవనజాక్షియాజ్ఞ తనయాదలఁ దాల్చి యతండు వాలిసు
గ్రీవులచెంత కేఁగి నతికిం దగువారలు గాన ,మ్రొక్కి సం
భావన సేయ నిర్వురను భానుతనూజునిమంత్రి యై సుఖం
బావహిలంగ నుండె; ఘను లంబయనుజ్ఞ క్రమింపరేకదా! 206

క. ఈరీతి మాతులప్రియ, కారణుఁ డై వేదశాస్త్రకలితాభ్యసన
ప్రారంభసంభృతేచ్ఛ, పారంపర నున్న నొకప్రభాతమువేళన్. 207

మ. సరసీజా ర్తి క్రమించె మిం చెనసె దిక్చక్రంబు చక్రంబు హృ
త్పరితాపంబు దొఱంగె రం గెడలె నత్తారాళి తారాళిజా
లరవం బింపు గడించె డించెజిగి కహ్లారంబు హారంబుత
ళ్కు రహిం జల్వ రమించె మించె నరుణాలోకంబు లోకంబులన్. 208

మ. దరపద్మాభ్యుదయప్రసన్నుఁ డగుభాస్వన్మూర్తి మందేహదు
స్తరగర్వంబు లడంచుశూరుఁడు తమస్సంభేదనుం డాప్రభా
కరుఁ డార్యస్తుతుఁ డై జగద్ధితమతిన్ గన్పించు చక్రేశ్వరుం
డరుదేరం గని గంధవాహసుతుఁ డుద్యద్బంధురానందుఁ డై. 209

హనుమంతుఁడు సూర్యునొద్ద విద్యాభ్యాసము చేయుట.

శా. ప్రత్యూహోచితకృత్య మంతయు సమాప్తం బైనఁ దద్ధీరుఁ డా
దిత్యుంగూర్చి మరుద్గరుత్సదుదితోద్వేలత్వరాహంక్రియా
ద్ధత్యం బొప్ప వియద్గతిఁ జని రవిఁ దర్శించి "తుభ్యం నమ
స్సత్యజ్ఞానకళాత్మనే" యని నమస్కారంబు గావించినన్. 210

క. శంక యొకింతయు నిజరుచి,వంకం గనకున్న మెచ్చి "వాయుజ! భవత
స్సంకల్పసిద్ధి ర" స్తని,పంకజహితుఁ డతని కపుడు బహుమతి ననియెన్. 211

క. ఓయంజనామనోవా,క్కాయయుతానేకజన్మఘటితతపఃపు
ణ్యాయుతపరిణామోదయ!, యీయెడ కీ వరుగుదెంచు టేమని యడుగన్. 212

శా. ఆసప్తాశ్వున కాతఁ డిట్లనియె నయ్యా! వేదశాస్త్రాగమా
భ్యాసం బెప్పుడు వేఁడ నప్పుడె యొనర్పం బూనినా రాట నే
మీసాన్నిధ్యముఁ జెందినాఁడ దయకల్మిం బ్రోవరే యన్న నెం
తే సంతుష్టమనస్కుఁ డై రవి తదంతేవాసితో ని ట్లనున్. 213

మ. పటుమూర్ధన్య జగద్ధితార్థమతి నై స్వర్ణాద్రిచుట్టుక్ సము
త్కటవేగంబునఁ ద్రిస్మరన్ వలసె శాస్త్రగ్రంథముల్ మార్గలం
పటసంపర్కమునం బఠింపఁ గఠినప్రాయంబు లై తోఁచు నె
ప్పటిలీలన్ భ్రమ మొంద కిట్లు చరియింపన్ జాలుదే నావుడున్. 214

ఉ. పావని పల్కఁ నోభువనపావన! నావడి నేనె పేరొక్కానం
బోవుట నెంతగర్వ మని బుద్ధిఁ దలంపకు పూర్వపశ్చిమ
గ్రావయుగంబునం బదయుగం బిడి వెంబడిఁ జెంది యుందునో
దేవరకంటె ముందు నడ తెంతునొ యానతి యియ్యవే యనన్. 215

ఉ. ఏడుగుటాలజోదు వచియించె నొహో మహిమాఢ్య! నీకు నీ
కేడుజగంబులందుఁ గలదే? యవిలంఘ్యము రెండుకొండలం
గూడఁ బదంబు లుంచి కనుఁగొన్న వియచ్చరు లిచ్చ మెచ్చఁగా
వేడుకయుం బ్రతిష్ఠ యొదవింపుము నా కని పల్కరించినన్. 216

మ. జలజాతాప్తునకుం బ్రదక్షిణనమస్కారాలు గావించి ముఁ
బలి నర్థించి త్రివిక్రమస్ఫురణఁ జూపంబూనువిష్ణుండునుం
బలెఁ దారల్ మొలనూలుముత్యములరూపం బూన నానాదిశా
వలయవ్యాపకుఁ డై కపీంద్రుఁ డలరెన్ స్వైరప్రచారోద్ధతిన్.

మ. హనుమద్దేవునిదివ్యవిగ్రహము బ్రహ్మాండంబుననిండినం
తనె తద్వ్యాప్తిఁ బటీలనం బగిలి కానక్ వచ్చుచిద్రంబొకో
యని తత్కర్పరమధ్యరేఖ గని భాషాధీశుఁ డుద్భ్రాంతుఁ డై
మొనయం జేయఁగ నేఁగుడెంచి తిరిగెక్ మున్నున్న తీరెన్నుచున్. 218

సీ. సంధ్యాభ్ర తారకాసముదయాభ్యుదయంబువలె నురంబున హారములు వెలుంగఁ
బూర్వాస్తశిఖరాగ్రముల మించుసూర్యచంద్రులదండిఁ గుండలద్యుతి చెలంగఁ
గమలగర్భాండోర్ధ్వకర్పరచ్ఛత్రకాండములీల వాల మున్నతి వహింప
ముప్పేటముంజితో మొనయుమేఖలరేఖ ధరియించి వలయభూధరము వెలయ

తే. జవనిరూఢి విరాట్పీఠి నవఘళించు
కపి విరాడ్వృత్తి సర్వదిక్పాలితుఁ డైన
మునులు దివిజులు "హరయే! నమో నమోస్తు
తే"యని నుతింపనతఁ డుగ్ర తేజుఁ డగుచు. 219

స్రగ్ధర. తనకాలోద్వేగలీలాతరణవిభవముక్ దర్శనీయంబు గావిం
చెనొ నా వాణీశసంయోజితసకలజనశ్రేణికర్తాశ్రయాయు
ర్వానానార్థార్కప్రయాణోద్యమపరిచితపూర్వాస్తశైలంబులందుక్
హనుమంతుం డుంచె భక్తాయతహృదయసరోజాస్పదంబుల్ పదంబుల్. 220

వ. తత్సమయంబున. 221

శా. భానుం డద్భుతచిత్తుఁ డై పలికెనో ప్రత్యక్షరుద్రావతా
రా! నన్నుం జను లాదరించుటకుఁ బేర్మిన్వచ్చినా వింతెకా
కేనా నీ కుపదేష్ట నిన్ను మును నే నేమంటివో బుద్ధిలో
నానేరంబు క్షమింపు మన్న వినతుం డై వాయుజుం డిట్లనున్. 222

ఉ. ఇట్టుల నానతియ్యఁ దగవే జగదీశ్వర! వేదరాశికిం
బట్టగుపెన్నిధానమవు పట్టి నుతింపఁగ నేల? నన్నుఁ జే
పట్టి త్రయీప్రపంచముఁ గృపక్ వివరింపు మటంచు దిట్ట యౌ
యట్టె నిజాకృతిం బొలిచె నానరతేరికి సమ్ముఖంబుగన్. 223

క. పదరక యొకగడియకుఁ దొ, మ్మిదిలక్షలయోజనములమోఁదక్ మఱిడె
బ్బదివేలు దిరుగురవిక, ట్టెదుర నతనికంటె వడిఁ గపీంద్రుఁ డరుగుచున్. 224

సీ. పాడిపదక్రమప్రౌఢినేర్చియుఁ దొల్తఁ బాడిపదక్రమప్రౌఢి నేర్చెఁ
బ్రాభాకరోన్ముఖభావస్థుఁ డయ్యును బ్రాభాకరోన్ముఖభావ మొంది
నియతిఁ బ్రత్యాహారనిపుణుఁ డయ్యును శబ్దనియతిఁ బ్రత్యాహారనిపుణుఁ డయ్యె

స్మృతిపురాణార్థసంగతు లెఱింగియు బహుస్మృతిపురాణార్థసంగతు లెఱింగె

తే. నిరతసంగీతరతగళోద్ధురతఁ గనియు, నిరతసంగీతరతగళోద్ధురతఁ గనియె
విమలవిద్యాధికుం డయ్యె విద్య లెల్లఁ, జదివె సామీరి లోకైకసంగ్రహేచ్ఛ. 225

ఉ. చండకరోక్తశాస్త్రవిలసచ్ఛ్రీవణిక్ప్రభావిపద్మగ
ర్భాండవిభూత్తమాంగచలనాన్వితకర్ణసువర్ణవర్ణమ
త్కుండలకాంతివల్లికలు కొల్లలుగా దిశ లెల్ల నిండ బ్ర
హ్మాండకరండ మంతయును హాటకదీప్తి వహించె నెంతయున్. 226

తే. ఇవ్విధంబున రవిచెంత నింత నంత,ముందుగా నేఁగుచుఁ దధాభిముఖ్యమునను
సర్వశాస్త్రము లెఱిఁగి ప్రాంజలి లగాటఁ,సీమఁ గదియించి వానరశ్రేష్ఠుఁ డనియె.

శా. "విద్యోతత్కరుణారసేన భవతో విజ్ఞాతమర్థాఁ కళా
స్పదోన్మేహి న దాతు మీశ మితి మాం స్వామిన్! గురోర్దక్షిణాం
హృద్యాం స్వీకురు పాదపద్మవినతిం ప్రేమ్ణా కృతాం తే". యటం
చాద్యోరత్నము నంత వీడొకని జగత్ప్రాణాత్మజుఁ డింపునన్. 228

ఉ. గ్రంథము లిట్లెఱింగి బుధగణ్యుఁడు మాతులదర్శనేచ్ఛుఁ గి
ష్కింధకు వచ్చి యచ్చటివిశేషము లన్నియు నింద్రపద్మినీ
బంధుజసన్నిధిం దెలిపి భాస్కరసూతి జగత్త్రయైకపా
వనిందమూర్తియైనతను నెయ్యమొనర్పఁగఁ నుండె నయ్యెడన్. 229

క. శ్వసనప్రియసూతి రవి,గ్రసనవ్యసనాఢ్యుఁ డౌట ఘనతరవిద్యా
భ్యసనార్థి యగుట నొకపరి, రసనాగ్రముఁ జేర్చె నిహపరంబులు గలుగన్. 230

క. అని రాముఁడు వినిపించిన, విని జనకజ యవల నెట్టివిధమున మెలఁగెన్
హనుమ వివరింపఁ గదవే, యని యడిగిన నుడువఁ దొడఁగె నని తెలుపుటయున్.

ఆశ్వాసాంతము.

ఉ. బద్ధనదీన! దీనజనపక్షివిలోకన! లోకనార్థితా
త్యోద్ధవసంగ! సంగరధరోర్జిత దేవన! దేవనవ్యకా
రోద్ధృతిభూమ! భూమహితయోనిజ పావన! పావనత్వసం
సిద్ధవిచార! చారణరుచిశ్రితసీర! సీరజస్పృహా! 232

క. దశనాదాభ్యసనాదృతి!, దశనాసామ్నాయకేళి! ధరహీరలస
ద్దశనాతిశుభద్యుతి! మరు, దశనాధిపకేముషీ! రమాతతవిహ్వతీ! 233

భుజంగ ప్రయాతము.—

బుధాంతస్సమాధిప్రపూర్ణైక కేళీ!, విధాసంవిదాకాశవిఖ్యాత్రశోళీ!
విధూత్తంసహృత్పద్మవిభ్రాజితాళీ!, యధిష్ఠానచైతన్యహారిత్వశాలీ! 234

గద్య. ఇది శ్రీమదంజనాతనయదయాసలసత్కటాక్షవీక్షామహత్వసంప్రాప్తకవిత్వ విద్యావధాన సగుణనిర్గుణధ్యానవాసనాభిధానమానసబిసపుష్ప పుష్పగిర్యప్ప నార్యకుమార సమాశ్రితబుధాచార గురుజనవిధేయ తిమ్మననామధేయప్రణీతంబైన సమీరకుమారవిజయంబను మహాప్రబంధంబునందు అంజనాపూర్వజన్మవృత్తాంతం బును, కుంజరతపశ్చరణంబును, అంజనాప్రాప్తియు, తద్వివాహంబును, అంజనా వ్రతచర్యయు, వాయుమాహాత్మ్యంబును, ఋతువర్ణనంబును, ఆంజనేయావతారం బును, సూర్యగ్రహణంబును, దేవతావరప్రాప్తియు, కిష్కింధాగమనంబును, సూర్యునినలవ వేదశాస్త్రంబు లభ్యసించుటయునన్నది ద్వితీయాశ్వాసము.

తృతీయాశ్వాసము.



కాంతోజ్జ్వలకస్తూ
రీకాశ్మీరాదిసరసరేఖాదృతభృం
గాకారస్ఫురదలకధ
రాకన్యాఫాలఫలక! రఘుకులతిలకా! 1

తే. అవధరింపుము భూకదయాగరిష్ఠుఁ
డగువసిష్ఠునిఁ గని గౌతమాత్మజాతుఁ
డవలికథ యేమి వివరింపుఁ డనిన స్వామి
తెలిపినక్రమంబు విను మని తెలుపఁదొడఁగె. 2

రామసుగ్రీవమైత్ర్యాచరణాదివృత్తాంతము.

ఉ. వాలి ప్రతాపకేళిఁ గడు వాలి కరాళితనాన నానలో
మాలి విరాళి హేళిసుకుమారుని మోహపుటాలి నైంద్రనీ
లాలి మదాలివేణి జవరాలి గ్రహింప నశక్తుపోలికం
దాళె మరుత్సుతుం డతని దండన సేయక తల్లియాజ్ఞ చేఁ. 3

సీ. అగ్రజాగ్రహసమగ్రావమానపయోధి మరుదాత్మభవధైర్యతరిఁ దరించి
కాంతావియోగసంక్రాంతచింతావహ్ని హరివటూక్తిసుధాలహరి హరించి
ఘనరాజ్యరాహిత్యగతదుగ్ధతిమిరంబు తరణిశిష్యునిమిత్రతను గలంచి
నిజపరాజయమనోంబుజరుజాగజరాజిఁ గేసరిశిశుసంగకేళి నొడిచి

తే. తనకఁ గాక హనూమత్ప్రధానుఁ డఖిల, కార్యధౌరేయుఁడై మీఱిఁగా రవిజుఁడు
లేనిచోఁ జానమాని బలాఢ్యనాని, ప్రాణమూని మనోజ్ఞాని బ్రతుకఁగలఁడె? 4

శా. కార్యాకార్యవిధిం బ్రధానుఁ డయి శోకధ్వంసనాయుక్తి నా
చార్యుండై బహుచింతితార్థఘటనాసంపత్తిచే దేవుఁ డై
ధైర్యోత్పాదనశక్తి దాత యయి నిత్యంబున్ మరుత్సూతి త
త్సూర్యప్రోద్భవుఁ బ్రోచె; దీనజనసంతోషప్రదుల్ గా బుధుల్. 5

తే. తనకు గురుఁడైనదాద్వాదశాత్మకుకుమారుఁ, డనుచు మైత్రిని బహుమైత్రినలరఁజేసె
నాంజనేయుండు భర్తృత్వ మైనవారి, కాత్మగురుబంధురక్ష నాయంబ కాదె! 6

ఉ. ఉగ్రమతంగశాపకథనోక్తుల వాలికి ఋశ్యమూకశై
లాగ్రముఁ జేరరామిఁ గుహనాకృతిధారుల నుగ్రభానుభూ
నిగ్రహబుద్ధిఁ బంపఁ దన నెమ్మది సర్వమెఱింగి వీరలో
కాగ్రణి వాయుసూతి తెగటార్చె నసేకుల దుర్వివేకులన్. 7

ఉ. ప్రాజ్ఞుఁడు తజ్ఞుఁ డుత్తముఁడు పావనమూర్తి మరుత్సుతుండు స
ర్వజ్ఞుఁడు గానిచోఁ దపసివాలకముల్ విలునమ్ములున్నవం
చజ్ఞత నమ్మకున్నపవనాత్మజు నమ్మఁగఁ బల్క మమ్ము మా
ప్రజ్ఞ లెఱింగి సత్యమృదుభాషల సంధి ఘటింప నేర్చునే. 8

సీ. విద్వజ్జనంబులో విద్వచ్చిరోమణి కవులలో నుత్తమకవివరుండు
గాయక శ్రేణిలో గాయకశ్రేష్ఠుండు బలియురలో మహాబలసమగ్రుఁ
డలతపోనిధులలో నతులతపశ్శాలి బహుయోగిపటలిలోఁ బరమయోగి
ధీమద్గణంబులో ధీమత్కులస్వామి గుణులలో లోకైకగుణధురీణుఁ

తే. డఖిలవైరాగ్యపరులలో నతివిరక్తుఁ, డధికవీరులలోన వీరాధివీరుఁ
డప్రమేయుఁడజేయుఁడీయాంజనేయుఁ, డితనినుతియింపఁగలఁడె? భోగీంద్రుఁడైన. 9

సీ. ఘనవిరక్తుం డైన గానవిద్యారాశి విజితేంద్రియుండైన వీరవరుఁడు
పటుశాంతుఁడగురిపుప్రళయకాలహరుండు విద్యాధికుండైన వినయపరుఁడు
నతమనస్థాయి యైన మరున్నకోవేగి బహుకార్యవిదుఁడైన బ్రహ్మచారి
సౌశీల్యనిధియైన శాఖామృగస్వామి యతిబలైశ్వర్యాఢ్యుఁడగు నిగర్వి

తే. యఖిలలోకజ్ఞుఁ డాత్మశక్త్యజ్ఞుఁ డమిత, కామరూపధరుం డైనఁ గామదూరుఁ
డనఁగ మీఱుననంతకల్యాణగుణవి,హారగుణసంగతులు త్రిలోకాద్భుతములు. 10

క. లోకంబుల గలవేలుపు, లేకైకగుణప్రసక్తి నెంతయు ఘనతల్
చేకొనిరఁట తత్సకలగు,ణాకరుఁ డనిలజుఁడు కీర్తులందుట యరుదే? 11

తే. సకలదైవప్రభావముల్ సద్గుణములు, పరమసుజ్ఞానవైరాగ్యభక్తికరుణ
లతులకాంతిప్రతాపంబు లైక్య మొంది, పవననందనరూపమై పరిణమించె. 12

సీ. సత్కర్మగతిఁజూపె సద్బ్రహ్మచారియై ప్రార్థ్యాశ్రమాచారభూతిఁ జెంది
భక్తి గన్పించె మద్భక్తాగ్రగణ్యుఁడై స్వాతంత్ర్యలీలావశత్వ మొంది
జ్ఞానంబుఁ బ్రకటించె జ్ఞానప్రభాసియై ప్రారబ్ధమాత్రానుభవత కొదవి
విరతిభావముఁ దెల్పె విరతిసంపన్నుఁడై జన్మప్రభృతి నన్యసంగ ముడిగి

తే. స్వామిభృత్యనయోద్యోగసౌమ్యవినయ, ధర్మదాక్షిణ్యకార్యసంధానధైర్య
శౌర్యచాతుర్యముల నాత్మసరణిఁ దెలిపె, నఖిలలోకోపకారి యక్షాసురారి. 13

క. కాంతారహితుని నిజకుల, కాంతారహితుని నితాంతకాంతస్నేహా
భ్యంతరులఁ జేసె శ్రీహను, మంతునిఁ జింతింప శక్యమా యని పలుకన్. 14

క. భామిని శ్రీరఘునాథ, స్వామినిఁ దిలకించి మైత్రిసమ్మతి మిమ్మున్
సామిరి మైత్రిసలుపుట, యామోఁదటికథలుఁ దెలుపుఁడని వేఁడుటయున్. 15

శా. జంభారాతి శుభప్రదానకలనా సంభూతసంభావనా
హంభావక్రమణాత్రివిక్రమపదాబ్జాంగుష్ఠవేగావధూ
తాంభోజాతభవాండభాండ బహిరుధ్యత్క్షీరరాశిస్రవ
ద్గంభీరాంబు ఘళం ఘళార్భటు లెసంగన్ రాఘవుం డిట్లనున్. 16

క. చెప్పులకుఁ జవులగు హనుమ, త్కవిచంద్రనిపుణ్యకథలు కడువేడుకతో
సవిశేషములుగ నీ కిఁక, వివరించెద నెఱిఁగినంత వినుమవి యెల్లన్. 17

చ. రమణిరొ! పూర్వచంద్రకళ రాహువు మ్రింగినచో జగంబునం
దమము సమగ్రమౌనటులు దైత్యుఁడు నిన్ గొనిపోవ నామనం
బమితవియోగబంధురమహాంధతమిస్రనిమగ్న మైనచో
నిమిషము నొక్కచో నిలువనిల్కడ గానక కానలోపలన్. 18

సీ. నిండుపున్నమ రేలఁ బండువెన్నెలవేఁడికార్చిచ్చువెచ్చలఁ గ్రాఁగి క్రాఁగి
చిలుకతేజీకాతుచెఱకుసింగిణివింటినారిమ్రోఁతలఁ దాల్మి తాఱితాఱి
యలరుపుప్పొడికుమ్ము కెలనఁ జల్లుచుఁ గ్రమ్ముచలువతెమ్మెరదొమ్మి సొలసి సొలసి
చెవులకు ములుకులా చిగురుమేపరిపుల్గు జిల్గుపాటలసూటి చెదరి చెదరి

తే. నెగడునిట్టూర్పుసెగలచే వొగిలి నొగిలి, యిరవు దొరయనివిరహాబ్ధి నీఁది యీఁది
పిదప దరి గన్నగతిఁ గనిపింపఁ బాప, దరిగని వసించి యున్నఁ దత్సమయమునను.

సీ. రాకేందుకరనిభ బ్రహ్మసూత్రంబుతో మెలిగొన్నమౌక్తికావళులవాఁడు
పసిఁడికెంజిగిపట్టుపంచెపై సరిగంచు మొనయుముప్పేటకొమ్ముంజివాఁడు
నవరత్నఖచితకుండలశుభప్రభలతోఁ దళుకెక్కుచెక్కుటద్దములవాఁడు
బాలార్కశోణాస్యలీలతో సరిపోల్పఁదగు కేలిమేలికెందమ్మివాఁడు

తే. పసిమిగోఁచియు ముంగేల మిసిమికంక, ణంబు ధరియించి నిజదేహనవ్యకాంతి
బయలు బంగారు గావించు బ్రహ్మచారి, యొకఁడు మాచెంత! కరుదెంచుచున్నఁ జూచి.

ఉ. సోపరు నంటి యంటి సుగుణోత్తమ! కంటివె యల్ల కొండపైఁ
బాదము లూఁది డిగ్గి మదబంధురసింధురలీల నొయ్యనే

యీదెస సుప్రసన్నశుభదృష్టిని జూచుచు వచ్చుచున్నవాఁ
డాదరణీయుఁ డీవటుకులాగ్రణిఁ జూడఁగ వేడు కయ్యెడున్. 21

ఉ. బంగరుపట్టుగోఁచి మనుపచ్చనిముంజియు నొంటిజందెమున్
ముంగయికంకణంబు జిగిమోహనహారము కుండలప్రభా
భంగకపోలముల్ తరుణభానుసమానముఖాంబుజంబు మీ
అంగవటుక్రియన్ శివుఁడు రాఁడుగదా మనచింత దీర్పఁగన్. 22

తే. శివుఁడె కావలెఁ గాకున్నఁ జిన్నివటుక, పాపనివితాన మనలోనితాప మార్ప
మను మని యకృత్యము సహింప మనవి దెల్ప, వచ్చువాణీశ్వరుండుగావలయునితఁడు.

ఉ. ఉక్తివధూసతీశ్వరుల నొక్కఁడు గా కితఁ డున్న నీశుభ
వ్యక్తియు నీవిరక్తి విభవాద్యనురక్తియు నీమహత్కళా
వ్యక్తముఖాబ్జయుక్తి కలదా? యితనిం గని మాటలాడఁగాఁ
బ్రాక్తనజన్మపుణ్యపరిపాకవశంబునఁ గాక కల్గునే? 24

ఉ. మచ్చిక కెక్కునిక్కపికుమారునిచారుశరీరకాంతిచే
నిచ్చటిచెట్టు లన్నియును హేమపువన్నియఁ జెన్నుమీఱెనే
నెచ్చటఁ గాన నిట్టిఘను నీతనిఁ జూచినయంత నిచ్చలో
హెచ్చె ముదంబు విచ్చె వెత లేమి విశేషము గల్గ నున్నదో! 25

వ. అని పల్కసమయంబున. 26

ఉ. ఇంగిత మాత్మలో నెఱిఁగి యే సనువాక్యము లాలకించి మ
మ్ముం గదియంగ వచ్చి కయిమోడ్పు లలాటమునం దమర్చి సా
ష్టాంగ మొనర్చి మచ్చరిత మంతయు లక్ష్మణుచే నెఱింగి మా
యంగద వాయ రంగదమృతాక్షరసంగ మెసంగ ని ట్లనున్. 27

క. రావించెద సుగ్రీవునిఁ, గావించెద మీకు బంటుగా ననిశంబున్
సేవించెద మీపదములె, భావించెద మిమ్ము స్వామిభావమున నృపా. 28

ఉ. కేసరి కంజనారమణికిం బవమానవరప్రసన్నతం
జేసి జనించినాఁడ నృపశేఖర! నన్ హనుమంతుఁ డండ్రు ప
ద్మాసనుఁజేరి నాకు గతి యీపతిఁ బెల్వు మటన్న నిమ్మెయిన్
భాసిలుభూషలం గనినభవ్యుఁడె పొ మ్మనియెన్ ధ్రువంబుగన్. 29

ఉ. ఆచతురాస్యుఁ డాడినటు లాత్మవిభూషణపాళి నాకు దృ
గ్గోచరమయ్యె వాఁ! మతిలఘుస్థితిఁ బల్కితి సర్వలోకలో

కాచరిత్రియల్ తెలియునంతటిమీ కొకక్రోతి ముండియుం
గోచియుఁ గంకణంబు గనుఁగొంట విచిత్ర మె లోకనాయకా! 30

ఉ. వ్యష్టిసమష్టిభావములయందు నిరంతరసాక్షి వై సదా
సృష్టివివర్ధనప్రళయశీతలమాయ విజృంభణక్రియం
జేష్ట లొనర్పఁ గన్గొనెదుచిన్మయమూర్తివి నీవు నేఁడు నా
దృష్టికి గోచరించుట లదృష్టము గాదె? విశిష్టవైభవా! 31

సీ. హృదయాంధకారంబు లెడలె మీముఖచంద్రు దర్శించుమాత్ర సీతాకళత్ర!
బహుపాతకశ్రేణి వానె నీనామంబు వాకునఁ బలుక నిశ్వాకుతిలక!
పరమపావన మయ్యె భవదంఘ్రియుగళంబు కెలనమే నొలయ సాకేతనిలయ!
కామితార్థము లెల్ల ఘటియించె మిముఁ గూర్చి కమనీయగతి డాయఁ గౌసలేయ!
తే. మొగిడె భవపంకజాతము మోడ్పుఁగేలు,మీ కొసంగినయంత లోకైకకాంత!
నెగడ నితోత్సవశ్రీలు నిన్నుఁ గొల్చి, దండ వాయనిప్రేమఁ గోదండరామ! 32

ఆ. అనుచు మమ్ముఁగనుచు ననుచు మనంబున,మనుచు మనుచు వేఁడుకొనుచు నున్న
యతనిభక్తియుక్తి కత్యనురక్తికి, నాత్మ కందళింప ననుజుఁ జూచి. 33

ఉ. ఈకపికుంజరుండు వచియించినమాటలు వింటివే? నవ
వ్యాకరణార్థదీపకము లంచితశబ్దనిగుంభనక్రియా
శ్లోకము లస్యధా శ్రుతవిశుద్ధపదాస్పదము ల్మనశ్శ్రీవ
శ్లోకహరంబు లిట్టిగుణసుందరు నెందులనైనఁ గంటిమే? 34

సీ. అమృతంబురుచి మోవి యర్థగంభీరసంపద నాభిసరసి కోమలత మేను
తిన్నఁదనంబుపొందిక మందగమనంబు చాతుర్యములు విలాసక్రమంబు
నుతిసంగతి త్రపాగతి నవోఢారూఢి యరుదైనయపశబ్ద మసదుఁగౌను
కనిపించుతేట చక్కనిముద్దులేనవ్వు కనదనర్గళితశృంగారఝరము
తే. రక్తపదపల్లవచ్ఛాయ రమ్యరీతి, సరసభావంబు నవలీలజవ్వనంబు
గాఁ జెలంగుహనూమన్నుఖప్రసక్త,వాణి వలపింపదే యెంతవారి నైన? 35

చ. అని కొనియాడుచున్నసమయంబున వాయుజుఁ డేఁగి భానుజుం
డని ఘనశోకవార్ధి కడగాననినీకుఁ గపీంద్ర! రాఘవుం
డనుదరిదాపు గల్గె నిఁక నాపదలన్నియుఁ దీఱె వేగ ర
మ్మని యిట వచ్చి మీభటున కర్కి-కి దర్శన మియ్యకే యసన్. 36

క. ప్రేమలు నరవానరులకు, నేమించి సఖిత్వ మెసఁగునేర్పున నారా!
యీమహి నఘటనఘటనా,సామర్థ్యము నీకె కలదు సామీరి హరీ! 37

శా. ఈనిర్వ్యాజపరోపకారవిభవం బీనిత్యసత్యవ్రతం
బీనైపుణ్య మనన్యదృష్ట మని నే నెంచంగ లజ్జించుచున్
దా నెంతేఁ దగుభక్తిఁ దోడుకొని చెంతన్ బుశ్యమూకాద్రిపై
భానుప్రోద్భవుఁ గానిపించె నితఁ డాపద్భేది సామాన్యుఁడే? 38

శా. బంధుస్నేహధురీణుఁ డైనరవిజుం బాటించి వాలిన్ సురా
బంధుశ్రేష్ఠమదాపహారబలసంపచ్ఛాలిఁ దూలించి కి
ష్కింధాపట్టణపట్టబంధురునిఁగాఁ జేయింప నేఁ గంటిఁ ద
త్సంధానోచితవాగ్విధాననిధియౌ సామీరి చేకూరుటన్. 39

చ. వినుతసుషేణముఖ్యకపివీరుల నిట్ వెదకన్ దినేంద్రనం
దనుఁ డొకకొందఱం బనిచి దక్షిణభూమికి నంగదాదులన్
బనుపఁగ వారిలోఁ గలసి పావనియున్ జతగూడి పోవఁగా
ననిలజ! యిందు రమ్మని ప్రియంబున డగ్గఱఁ బిల్చి పల్కితిన్. 40

ఉ. నావిధ మంతయున్ జనకనందనతో వివరించి తొల్లఁ ద
జ్జీవన ముద్ధరించి మఱి సీతశుభస్థితి నాకుఁ దెల్పి మ
జ్జీవవిధాయి వై మరులఁ జేయుము తండ్రి! వివాహకార్యలీ
లావిధి సీదయన్ రఘుకులంబు పునర్జననంబుఁ జెందఁగన్. 41

ఉ. అని మణిముద్రికామణి ప్రియత్వ మెసంగ నొసంగ భక్తిఁ గై
కొని శిరసావహించి కనుఁగోనల నుంచి ప్రసాదమయ్య! నేఁ
జని త్రిజగంబులన్ వెదకి జానకిఁ గన్గొని కాని యూరకే
నినుఁ బొడఁగానరా నిదియె నిక్కము స్వామి! యటంచు మ్రొక్కుచున్. 42

చ. బహుమతి మమ్ము వీడుకొని భానుజలక్ష్మణనందమానుఁ డై
సహచరవానరప్రవరసంఘముతోఁ జని పర్వతంబులన్
గహనములన్ మహానదుల గ్రామములన్ ఘనపట్టణంబులన్
బహునగరంబులన్ నెమకి భామిని నిన్ గనలేకపోవఁగన్. 43

స్రగ్ధర. రాణించెన్ వ్యాళరాజప్రజరుచిరఫణారంగరంగన్మణిశ్రీ
శోణాభాయుక్తరంగశ్రుతకరకలనాసూచితానేకనాక
స్త్రైణస్తోకస్తనాగ్రస్థలఘుసృణఘృణీసంగగాంగప్రవాహ
శ్రేణీసంశ్లేషలీలాంచితతతగరిమన్ సింధురా జంతఁ జెంతన్. 44

క. ఆకడలినీటి దాఁటఁగ, లే కడలి కపీంద్ర లలవు లెక్కించుకొనన్
జో కడలి జాంబవంతుం, డాకడ లివఁ జూపకున్న యనిలజుఁ బల్కెన్. 45

సీ. ఘనసత్వసత్వరక్రమనిరూఢిఁ జెలంగి కవిసక్తజీవనఖ్యాతిఁ బొంగి
యవనిభృద్వరకుమారాశ్రయత్వముఁ గాంచి లలితప్రవాళలీలలు ధరించి
బహువాహినీగతిప్రాభవస్థితి మించి పరమగంభీరసంపద పహించి
బొడబస్ఫురణ రూపమునందు వెలయించి పుణ్యజనప్రాప్తిపాలుపు లెంచి
తే. యసిలతనయ! సముద్రుండ వైనసీకు
దుస్తరుఁడ నంచునో మ్రోయఁదొణఁగినాఁడు
ప్రతిఘటించుసముద్రుండు భంగమొంద
నిస్తరించి భవత్కీర్తి విస్తరింపు. 46

మ. అన నుప్పొంగి మరుత్సుతుండు కపులారా? దుస్తరంబైన తో
యనిధిం దాఁటెద లంక మీఁటెదఁ దృణప్రాయంబుగా జానకిం
గని వే వచ్చెదఁ గానకున్న జలధుల్ గాలింతు భూలోక మె
ల్లను దూలింతు నుడుప్రకాండ మిల వ్రాలఁ వంతు నాకాశముఁ. 47

వ. అని పలికి. 48

శా. బాహాస్ఫాలన మాచరించి నిజరూపం బుద్ధతిం బెంచి కా
లాహీశానవిశాలవాలలత మస్తాగ్రంబు హత్తించి తే
జోహంకారత మించి వార్ధిపయిఁ జూపానించి రార్ద్యానిలో
త్సాహశ్రీల రమించి రాము మదిలో ధ్యానించి హృష్టాత్ముఁ డై. 49

లయగ్రాహి.—

అక్కడిసమీపగిరి యెక్కి శిఖరాగ్రధరం
ద్రొక్కి తదుదగ్రశిలచక్కి కరముల్ రెం
డక్కరణి నూఁదికొని చక్కఁగ సురారిపురి
దిక్కు స్థిరదృష్టిఁ గని మిక్కుటపువేడ్కఁ
డక్కె మనభీతి యిఁకఁ జిక్కె దశకంధరుఁడు
స్రుక్కె దనుజాన్వయము నిక్కమని వేల్పుల్
దిక్కులఁ బ్రసూనముల స్రక్కులొలయింప వడి
నెక్కొనఁగఁ బావని చివుక్కునను దాఁటెన్

మ. లవణద్వీపపతీశ్వరోత్తరణవేళాలోలవాలోల్లల
త్పవనప్రోద్ధతి భూపరాగము జగత్ప్రాణాత్మజుం గూడి నో
ప విలోకింపఁగ నొప్పెఁ గూఁతుఁ గనఁగా వాంఛించి భూదేవి వా
యువుపుత్రుం డట పోవ వెంటఁ జన నుద్యోగించెనో! నా దివిన్. 51

మ. హృతబాలార్కుఁడు మెట్టగ్రుంగి యెగయక్ హీనస్థితిం జేలి ప
ర్వతముల్ దూలముకన్నఁ జుల్కఁదనముక్ బ్రాపించి భగ్నంబు లై
తీతిపై వ్రాలె భృతిం ధరించి నెలవుం గేడించి బైనొందుని
ర్గతు లెందుం బడిపోవ కాత్మగతధైర్యం బూనఁగా నేర్తురే? 52

ఉ. మాయవనీజఁ జూడఁ జనుమారుతికిక్ ఫలకోటిఁ దృప్తిగాఁ
జేయుద మీప్రయాణమున జేరువనే చని యంచు వెంబడిక్
బోయి దశాస్యునిం దలఁచి పోవ భయంపడి జాఱెనో యనక్
వాయుజుమైవెసక్ బెకలి వాయుగతిక్ జని కూలె సాలముల్. 53

మ. హనుమద్వీరునిసింహగర్జనలచే నచ్చోటికొండల్ ప్రతి
ధ్వను లిచ్చెక్ సురలార! మీకు భయముల్ వల్దింక నిశ్శంక భూ
తనయం జూడ దశాస్యగర్వ మడఁపక్ దానేఁగుచున్నాఁడు పా
వని యం చున్నతిఁ జాటుచున్నవొ! యనక్ వాగప్రమేయోద్ధతిక్. 54

ఉ. ఆలవణాబ్ధినీరు పవనాత్మజుమైవడిఁ బాయ సప్తపా
తాళములుం గనంబడియెఁ దద్దశకంఠుఁడు నాగబాలికా
జాలముతోఁ స్వరత్నములు సర్వము గొంట రవచ్ఛలంబునక్
బోలఁగఁ దెల్పి లోఁ గలుగుపోడిమి వారిధి చూపెనో యనక్. 55

మ. అఖిలాశ్చర్యకరప్రభావుఁ డతఁ డత్యాసక్తి లంకాపురో
న్ముఖుఁడై పోవ జగద్ధితార్థ మితఁ డెంతో దూర మిట్లేఁగెడున్
సుఖయానంబు వహింపఁ జేయఁదగునంచున్ వార్ధి మైనాకుఁ డక్
శిఖరిం బంచిన నాతఁ డడ్డముగ రాఁ జింతించి చిత్తంబునక్. 56

శా. అక్షీణోద్ధతి రామకార్యఘటనాహంకారిసై పోవఁగా
రక్షోమాయఁ బ్రయాణవిఘ్నమునకై రాఁబోలు దీనిక్ ధృతిక్
శిక్షింపం దగు నంచుఁ గాంచనగిరిశ్రీ మించుమైమించుతో
నాక్షేపించి మరుత్కుమారుఁడు శిఖర్యధ్యక్షు దాఁకెక్ వెసక్. 57

ఉ. మించులమించుబైటవడు మేటిగుఱాలవజీరుచేతి నూ
ఱించులకత్తిపెట్టెఱుఁగనట్టి మహాగిరిపట్టి యంతకున్
మించిన గాడ్పుచూలి బలుమే నొరయక్ ధృతి దూలి యంతలో
నించుక డేఱి క్రమ్మఱిఁ గపీంద్రునిఁ జూచి మనుష్యుఁడై యనున్. 58

మ. కపిలోకేశ్వర! సర్వలోకహితసత్కార్యార్థివై పోవునీ
కపకారం బొనరింప రా నుదధి నీయాత్రాశ్రమం బార్య న

న్నిపు డంపెఁ బహుకందమూలములచేఁ దృప్తుండ వై మార్గసం
గపరిశ్రాంతి దొఱంగి పొమ్మనుచుఁ బల్కఁ వాయుజుం డిట్లనున్. 59

క. ఆకడ గని వచ్చెదనే, నాకుం దగ నేల? విడియ నడిసంద్రములో
నాకుం దగవే యని మై, నాకుం దగ నిల్పి పవననందనుఁ డవలన్. 60

మ. స్వరధీశుల్ స్వపరాక్రమక్రమపరీక్షాబుద్ధి మైఁ బాప నం
బరవీథిం దనకంటె దీర్ఘ మగురూపం బూనఁగాఁ బూనఁగా
సురసాగర్భము సూక్ష్మరూపమున నచ్చోఁ జొచ్చి వేర్చిచ్చే
సరిపుత్రుండుదరంబు వెల్వడియె నంచద్బాలభానుప్రభన్. 61

క. ఆగ్రహమున ఛాయాగ్రహ, నిగ్రహ మొనరించి తోయనిధి దాఁటి సువే
లగ్రావాగ్ర్యాగ్ర ము, దగ్రజవారూఢి నెక్కి యనిలజుఁ డలరెన్. 62

శా. ప్రత్యూహప్రచయం బడంచి ప్రకృతిప్రౌఢత్వ మోడించి సం
సృత్యంభోధిఁ దరించి గట్టు గని వాసిం జెందుయోగీంద్రునౌ
న్నత్యం బొంది తదంతికంబున ధరానాకంబొ! నా మాఱునా
దిత్యద్వేషిపురంబుడంబు హనుమద్దేవుండు వీక్షింపఁగన్. 63

సూర్యాస్తమయవర్ణనము.

చ. రిపుపరిభేదనంబు సవరించి ప్రతాపము మించఁగా ననం
తపథమునందుఁ ద్రిస్థరి పదంపడి రక్తి బయల్పడంగ మో
హపుసతిఁ జేరుకాంతునిక్రియన్ ననుఁగెంపు నడంపుఁగెంపుతో
నపరదిశాంగనం గదిసె నర్కుఁడు తీవ్రత మాని యయ్యెడన్. 64

మ. చరమాస్తాధరశైలికప్రభల నాచ్ఛాదించి వైయచ్చరాం
బురుహాస్త్రీమణిహైమకంకణఘృణిస్ఫూర్తిన్ విడంబించి సా
గరరాట్తుంగతరంగవిద్రుమలతాకాంతిం బ్రదీపించె న
జ్జరతార్కద్యుతి శోణమృత్కలన నాశాకుడ్యభాగంబులన్. 65

చ. ఉదయధరాధరాగ్రమున నుండియు నస్తముఁ జెందఁ దాను ము
ప్పదిగడియల్ ప్రయాసపడుపద్ధతి నొక్కఁ డణంబులోపలం
బదములు నిల్పినట్టిహనుమంతుఁడు చూడఁగ నెట్టు నిల్వఁబో
యెద ననుసిగ్గుచేబలె దినేంద్రుఁడు పశ్చిమవార్ధిఁ గ్రుంకినన్. 66

చ. తడవుగ నెంతయేని వడి దవ్వుఁ జరించుటఁజేసి మిత్రుఁ డ
బ్బడలిక దీర్పఁ జేరుటను బశ్చిమదిక్పతినిల్పువేడుకన్

విడిది ఘటించి చుట్టు నొదవించిన-చొక్కపుటింద్రగోపపుం
బెడఁగుసరాతిరీతిఁ గనిపించెను దద్దిశ సాంధ్యరాగముల్. 67

సీ. సంచరదాయామినీచరవీరఘోరాంగముల మషిచ్ఛాయతో ముచ్చటాడి
సంకేతపదసమాశ్రయపాంసులానీలచేలకాంతులతోడఁ జెలిమి చేసి
వికసితేందీవరప్రకరచంచద్దళప్రత్యగ్రరుచులపై బారు దీఱి
గిరిగుహానిర్ఝచ్ఛ్వదురుమత్తకరిఘటాచటులదేహశ్రీల సంస్పృశించి

తే. నయనయుగళసముస్థలనంబువలనఁ, బ్రాణిపతి కప్రయోజనభావముగను
సూఁదిమొనకైన భేదింపఁ జో టొసఁగని, గాఢతిమిరంబు దిక్కుడుంగముల నిండె.

తే. అభ్రఫలకంబు సకలశబ్దావిదేవ, తావహం బవుటఁ సమయాఖ్యవిఘ్ర
ఘర్చనావేశఁ జిలికింప నమరుచంద, నంపుఁజిదురుపలన నుడుల్ సొంపు మీఱె. 69

చ. అలవిధిపేరియొజ్జలు వియత్ఫలకంబునఁ గాలబాలుకే
లలవడఁ జేయఁబూని వలయంబుగఁ జుట్టిన వానిలోపలం
బలుమఱు దిద్దఁగా మొదటిబా గఱి యాతయు నిండికొన్నసు
న్నలో యివి నాఁగఁ దారలు గనంబడియెఁ బలుబంతు లేర్పడఁ. 70

చ. తనరుచి దిక్కుడుంగములఁ దారొక్కనుచీఁకటిఁ ద్రోయఁబోక చం
కనదురురత్నకుండలయుగప్రభ లంబర మొందసీక య
ప్పెనుతిమిరంబుపెం పడర భీషణవేషము డాఁచి కొంచెమై
హనుమ యవిద్యవాక నసదైనములుండెడునాత్మ నాఁ దగెఁ. 71

క. నెలవునఁ బెన్నిధి దొరయం, దలఁచినజనుఁ డితరజనులదండడి జడియఁ
బలసినగతి నినుఁ గనుఁగొన, నలపురిసందడి యడంగ ననిలజుఁ డొంచెఁ. 72

క. తఱి యొంచి పొంచి లంకా,పురియంతయుఁ గాంచి నిన్నుఁ బొడఁ గని పిదపఁ
మెఱసినయనిలజుబల మీ, వెఱిఁగినదే యనుచు రాముఁ డింతికిఁ దెలిపెఁ. 73

ఆంజనేయుని సీతాసందర్శనాదివృత్తాంతము.

క. అనిన నరుంధతి పెనిమిటిఁ, గని గౌతమసూతి పరమకరుణాకరపా
వని లంక వెపకి జానకిఁ, గనిచేసినబలిమిఁ దెలుపఁగాఁ దగు నన్నఁ. 74

తే. ఆవసిష్ఠుండు పలికె న ట్లాంజనేయుఁ, డసురపురి డాసి యసమసాహసనిలాస
భాసమానస్వభావుఁడై ప్రతిభటాళి,కల్లకలము వాయునందాఁకఁ గాచి యున్న.

సీ. కోలాహలధ్వనుల్ కొంచెమై యటుమీఁదఁ గోటవాకిటివారిగుఱుక లెచ్చెఁ
గటువార లెడలి యంతట ద్వైత్యకాంతల కలువరింతలు ఖింత వెలువరించె

సరసోక్తి లుడిగి విశ్రాంతిమై నట కూరు కొలయుదంపతులయూర్పులు సెలంగె
సకలేంద్రియోవ్యక్తి సడలి పిమ్మటఁ బౌరజనులరూపుల వివశత్వ మొందె

తే. నట్టిసమయాన గజసమయాన నరయఁ, దత్తఱింబున నుత్తరద్వారమునను
జొచ్చి చనుచోట నెడ సొచ్చి వచ్చులంక,బింకమడఁగించి సామీరి పెంపుమీఱి.

క. సాలముల సాలసాలర,సాలముల నిరుద్ధసురఖచరబాలనికా
పాలికలకేళికాగృహ,పాళికల లతాంగి వెదకి పావని యవలక్. 77

చ. పరుల కదృశ్యుఁడై యసురభర్తవిలాసగృహంబు చూచి త
త్పరిసరభూమి రమ్యమణిభర్మవినిర్మితనర్మహర్మ్యముం
దొరసి తదూర్ధ్వమం దరసి తోయరుహాననఁ గాన లేక వా
నరపతి కొంత చింతిలి మనంబున నిట్లని యెంచె వెండియున్. 78

ఉ. ఏలిక దొడ్డవాఁడ వని యెల్లకపుల్ విన సన్నుతించినన్
వాలికతోఁక పెంచుకొని వచ్చితి నిక్రమ్ము చూచి వచ్చెదన్
బాలిక నంచు నాప్రతిన భంగము గా సతిఁ గాన నన్విష
జ్వాలికవంటివార్త యిఁక స్వామికి నే మని విన్నవింపుదున్. 79

సీ. క్రిందుమీఁదై యొడ్డగిలఁ జుల్కఁగాఁ గేలఁ గబలింతునో! యజాండకర్పరముల
ఫణి ఘూర్ణి ముడికచ్ఛపమువీఁపుఁ బ్రాపింప నడఁగఁద్రొక్కుదునో! హేమాచలంబుఁ
బూలపోలిక వాలలీల జల్లున నేల రాలఁజేయుదునో! తారావ్రజంబుఁ
దొండముల్ దునిఁగి వేదండముల్ గీఁపెట్ట నొక్కచో వైతునో! దిక్కు లెల్ల.

తే. నింతచేసిన బ్రహ్మరుద్రేంద్రవహ్ని
ముఖ్యదివిజాధినాయకుల్ ముదిత యున్న
సెలవు చూపెద రని యెంచి యలుకఁ బెంచి
హర్మ్యశిఖరాగ్ర మెక్కి యయ్యగ్రభూమి. 80

ఉ. అక్షయపుణ్యశాలి మరుదాత్మజుఁ డయ్యెడఁ గాంచె శింశుపా
వృక్షము స్వప్రసూనపరివేష్టితకాంత్యరుణీకృతక్షపా
ధ్యక్షము ప్రత్యహస్స్ఫురదపగ్రలతాగ్రనిరుద్ధభానుచ
క్రాక్షము నంధకారసృజనార్హదళాకలితాంతరిక్షమున్. 81

ఉ. ఆయవనేజ మిట్లు గని యచ్చట సీతఁ గనం దలంచి హ
ర్మ్యాయతనంబు డిగ్గి మరుదాహతతద్దత కేతుఘుంటికల్
మ్రోయుటలొప్పె సీత యిదె ముందరిసాలము క్రిందఁ జూడు పో
వోయి కుమార! యంచు నెన రూని సమీరుఁడు తెల్పెనో యనన్. 82

పంచచామరము. అపారదోగ్ధ్రప్రతాపశాలి యక్కపీశ్వరుండు శిం
శుపారసారుహాగ్ర మెక్కి సూక్ష్మకాయుఁడై తదీ
యపాదభూమి హైమవేదికాంతరస్థలంబునన్
ఋపాచరాంగనాగణంబుఁ గాంచి వారిలోపలన్. 83

ఉ. ధారుణి మైపరాగముఖిధంబున లోచనబాష్పవై ఖరిన్
నీరము విప్రయోగశిఖినీటునఁ దేజము వేఁడియూరు పై
మారుతమున్ మనోరథసమగ్రత వ్యోమము గొల్వఁగా జగ
త్కారణలీలఁ దెల్వొడునొకానొకమానిని గానిపించినన్. 84

ఉ. ఆమహనీయధామ "దురితాపహనామ! సమగ్రభోగసు
త్రామ! ద్విషద్విరామ! రఘురామ! పరామరిసింప వేమియున్
నామొఱ యేలొకో విన వనాథశరణ్య! నృపాగ్రగణ్య; నా
స్వామి;" యటంచుఁ బేరొక్కనఁగ జానకి యూనని నిశ్చితాత్తుఁ డై. 85

ఉ. పట్టణం మంతయున్ వెదకి భాగ్యవశంబునఁ జూడఁగంటి నే
నిట్టియెడన్ లతాంగి నని యిచ్చఁ గపీశ్వరుఁ డుబ్బి యంతలో
బిట్టడ లూని కాంత దురపిల్లఁగ "హా! రఘురాముమోహపుం
బట్టపుదేవి కిట్టివెత పాటిలెనే?" యని సాశ్రునేత్రుఁ డై. 86

శా. భర్తన్నమ్మఁగఁ బల్కినట్లు సతి చూపట్టక్ ముదం బెచ్చేఁ గాం
తార్తత్వంబున వెచ్చె నెమ్మది "సుఖస్యానంతరం దుఃఖ" మన్
వార్తార్థంబు మదర్థ మయ్యె మిథిలానాథాత్మజాతార్థమై
స్ఫూర్తిం జెందదొకో తదన్యపదసంబోధంబు శోధింపఁగన్. 87

శా. శార్దూలీగణవేష్ట్యమానహరిణిం జంచత్కరిణ్యాళిస
మ్మర్దాంభోజినిఁబోలె రాక్షసవధూమధ్యంబునం గుందుచున్
దుర్దాంతవ్యథఁ జెందుచున్నసతి నే,త్రోవక్ విచారింతు మ
న్నిర్దోషప్రియభాష లెప్పు డిఁక వినిక్కం జేతు నంచున్నెడన్. 88

శా. దోషాటాన్వయచక్రవర్తి మదనార్తుం డై ధరాపుత్రి దు
ర్భాషామార్గణపట్టిక్ నొంప నతనిక్ భంజింప నుంకించి త
ద్రోషజ్వాలిక శేముషీజలముచేఁ దూలించి లేఖర్షభ
ద్వేషస్త్రీ త్రిజటాఖ్య చెప్పినకలక్ విభ్రాంతి నిద్రింపఁగన్. 89

క. సమయము గని కారుణ్యర,సమయహృదయుఁ డగుట శాఖశాఖలు డిగి భూ
రమణీజాతకు సీతకుఁ, బ్రమదమున నమస్కరించి పావని పల్కెన్. 90

ఉ. రామునిబంట మారుతవరంబున నంజనగర్భశుక్తికన్
మామకజన్మ మంబ హనుమంతుఁ డనం దగువాఁడ స్వామి మీ
సేమ మెఱింగి రమ్మనియెఁ జిత్తములో ననుఁ నమ్మరేని యీ
రామునిముద్రికామణిఁ దిరంబుగఁ గన్గొనుఁ డంచు నిచ్చినన్. 91

సీ. అంగుళీయక మంది కెంగేలఁ గొనినంత రమణిమ్మై బులకాంకురంబు లెనసె
రత్నముద్రిక సాదరమునఁ గన్గొనినంతఁ గలికి కానందాశ్రుకణము లురిలె
నూర్మికామణి చెక్కఁ లొరయించుకొనినంతఁ గాంతదేహం బంత కంపమొందె
నుంగరం బొకఁంత యురముఁ జేర్చినయంత నింతి బాహ్యాభ్యంతరేచ్ఛ మఱచెఁ
తే. జెలువుఁ డంటినఁ గనుగొన్నఁ జెక్కలమిన, నక్కఁజేర్చిన నేసుఖం బావహిల్లు
నాసుఖము ముద్రికాయంత్రమైన వాయు,జునకుఁ బ్రత్యుపకృతిచేయసుదతిమఱచె.

చ. జనకజ యీగతిన్ విభునిసన్నిధిఁ జెందినభంగి నుంగరం
బున ముదమంది తన్ దెలిసి ముందర బ్రాంజలి యైనయంజనా
తనయునిఁగాంచి నీదయఁ గదా! జగదాదరణీయరామభూ
జనవరభద్రముద్రిక ప్రసన్నతఁ జేకొఱ నాకుఁ బావనీ! 9.

చ. రమణుఁ డొసంగె నుంగరము రామ! కనుంగొను మన్నమాత్ర మే
ను మఱచి సొక్కఁ యొక్కటఁ గనుంగొనుచుండితిఁ గాని తత్ప్రియో
దమునకు నాదికారణ మితం డని నిన్ననైతి నెచ్చటన్
భ్రమద లెఱుంగ నేర్తురె? కృపాళు రొనర్చినమేలు మారుతీ! 94

శా. లోకుల్ ప్రాణమె ముఖ్యవస్తు వని యాలోకింతు రా ప్రాణమే
నాకు న్నిల్పితి నీకు దీవన వినా నాచేతఁ గా దొండు స
త్యాకల్పంబుగ వృద్ధిఁ బొందు మిఁక నీవాకల్పపర్యంతమున్
గాకుత్థానన్యాయరక్షణ(?)ఘృణాగణ్యప్రభావోదయా! 95

క. నా విని పావని త్రిభువన,పావనిఁ గని బంటు నేల ప్రణుతింపంగాఁ?
బోవలయు మీశిరోమణి, దేవీ! దయసేయుఁ డన క్షితిజ యిట్లనియెన్. 96

శా. ఆకారం బెఱిఁగించుప్రజ్ఞ జనులం దట్లాట నీప్రజ్ఞ కే
కాకారం బయి యుండ దీయెడలు సత్యంబైననీరూపమున్
నాకుం జూపక రత్న మే నొసఁగనన్న న్నట్ల కానిమ్మటం
చాకారుణ్యపయోధి దివ్యతనులీలాశాపథారోధి యై. 97

సీ. తెలిచాయబలుసామితలపూవుచెలిగంపుచిఱుగజ్జె లడుగుఁదామరల పఱిలఁ
బుడమిమోపరిపాఁపపడగగుంపులసొంపు విడిపింపుమైపెంపు వెఱపు నెఱిప

వినుమానికముచాలు గొనఁజాలుతనడాలు నలుదెస మిసమిసల్ గలయ వెలయఁ
దెఱగంటిదొరవింటినెఱివంటితెఱఁగంటి సరి గెంటినిడుతోఁక చదలఁ బొదల.
తే. మేలిజందెమ్ము కెమ్మోము కేలిమోడ్పుఁ, బసిఁడిముంజియుఁ గ్రొంబట్టుమిసిమి దేర
హనుమ మున్నీటిమొలనూలియన్నుచూలి, కన్నుఁగవ కచ్చెరువు గాఁగఁ గానిపించె.
క. ఇప్పగిది గాడ్పుఁగొమరుని, గొప్పశరీరంబు చూచి కోమలి మదిలో
నప్పు డరు దింపు వెఱపును, ముప్పిరిగొనఁ గన్నుదోయి మోడ్పునఁ బలికెన్. 99
మ. విపులాకారుఁడ వై జగత్త్రితయ మావేశించుసర్వాత్మ నిన్
గపిసామాన్యునిఁ గాఁ దలంచితిని జక్కం జూడఁగా శక్యమే?
చపలాలోకల మైనమాదృశలకున్ జాలున్ భయం బయ్యెడున్
గృప నీయెప్పటిసూక్ష్మరూపమునఁ దండ్రీ! నిల్వవే వేఁడెదన్. 100
క. ఆపాథోనిధిఁ గడచిన, కైపున నామగళవార్ధి కడగాంచుటకై
నాపాలిభాగ్యమే నీ,రూపంబు వహించె నో మరుత్ప్రియతనయా! 101
క. అని యనితరహితఫణితిన్, వినుతింపఁగ నేధమానవిధ మడఁచి మనుం
గనిపించినటుల నిలిచిన, యనిలజునకు మణి యొసంగి యవనిజ పలికెన్. 102
క. వసుధేశుఁ బాసి పదినెల, లసువులఁ బట్టితి భరింప నతిభర మింకన్
మసలిన నసురేంద్రుఁడు నా,కసుర(?)నని హనుమ! యనుమా విభుతోన్. 103
సీ. నను బ్రధానంబుగాఁగొనుటచేఁ దన కీశ్వరత హెచ్చె ననెడు గారవపుమాట
నేను గల్గకయున్నఁ దా నేవిలాసంబుఁ బొరయఁబో ననెడి యబ్బురపుమాట
ఋణము నన్ బాసిన జగ మంత శూన్యమే యొండు గన్నడ దన్ననిండుమాట
సీగుణావళిఁ గూడునే యిట్ట దని నాఁడు సన్నుతింపఁగ నన్నచనుపుమాట
తే. ప్రేమ మున్నాడి మున్నాడి పెంపు సేయు, టెఱుఁగఁడే సర్వసాక్షి దానిపుడుపేక్ష
యేల గావించెనని మాఱు యేను దూఱి, పలికినా నని వివరింపు భర్తకనిన. 104
ఉ. తెమ్మెరమాలి మ్రొక్కి జగతీపతికిన్ భవదుక్తు లెల్ల ని
క్ష్మమ్ము నకాదిగర్జయగు రామధనుర్గుణఘోషణంబు మా
యమ్మ! నిజమ్ము నమ్ము మని యాయమ వీడ్కొని వేడ్క మీఱఁగన్ 105
మ. సుమనోగంధవివర్ధనస్థితి ద్విజస్తోమధ్వనిప్రాప్తి దీ
ప్రమధుప్రస్ఫుటతం బ్రశాంతకలనాభంగిం బలాశిత్వముం
దమయందుం గనిపించె వీనిఁ దొలుతన్ దండింతు నన్నట్లు లం
క్ష్మమితోద్వృత్తిఁ బెకల్చె వాయుజుఁ డశోకానోకహాసీకముల్ 106

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R NARLA
D.P.R.I.
Acc. No. 1096

వ. మఱియును. 107

ప్రస్థర.—

కూల్చెఁ శాఖోపశాఖల్ కుసుమవిసరముల్ కుట్మలంబుల్ దళంబుల్
వ్రాల్చెఁ రాల్చెఁ ఫలంబుల్ వనచరఖచరస్వామి తద్రక్షకాళిఁ
గెల్చెఁ గుండెల్ వగిల్చెఁ గిలకిలనగుచుఁ గింకరశ్రేణిమేనుల్
దొల్చెఁ రక్తాంబుధారోద్ధురత మకరికాతోరణారూఢిఁ బొల్చెఁ. 108

తే. సకలబలహేతుభూతపంచకముకడిమి, జార్చి సప్తప్రధానాత్మజవ్యసనము
లడఁచి విజితాత్ముఁడై సుస్థిరాత్మయోగ,మతిశయిల సంతసిల్లె నయ్యతివిభుండు.

మ. పితృకోపనయాగ్ని రావణి జగద్భీమస్వయంభూశరం
బతిగర్వంబున వైవఁ దచ్ఛరముఁ ద్రోయం జాలియుఁ ధాత్రిజే
వత నీక్షించియు రావణస్థితి గనఁ వాంఛించియుఁ ధీరుఁడై
హుతభుఙ్మిత్రసుతుండు కట్టువడిన ట్లుండెఁ విలాసంబునఁ. 110

మ. అసమబ్రహ్మశరోగ్రతాగ్రసనలీలాగాత్రుఁ డగ్గంధవా
హసుతుం డిగ్గతి నున్న ఘోరభవపాశాయాసవిధ్వంసన
వ్యసనుం డిప్పిరిత్రాళ్ల నిల్వఁ డనిపో కమ్మేఘనాదుండు పా
శసమావేశితుఁ జేసెఁ దామసమతుల్ సత్వంబుఁ జింతింతుఁ జే. 111

మ. దివిషద్ద్రోహి మహోగ్రపాశములు సంధింపంగ బంధిఁపఁగా
వివశుండుంబలె నూరకుండె గుహనావిశ్రాంతలీలఁ గపి
ప్రవరుం డయ్యెడఁ గొంచుఁబోయి జనకాభ్యాశంబునం దుంచ దా
నవమూర్ధన్యుఁ డమర్షదంతురితదంతధ్వానుఁడై యిట్లనున్. 112

శా. ఆశక్రాదులకున్ బ్రయాస మగులంకావాసమున్ బొచ్చి నన్
లేశంబుం గయికోక కేళివనపాళిం గూల్చి రక్షశ్చటా
నాశం బక్షహృతిన్ ఘటించినమదోన్మత్తుండ వెవ్వాఁడ వో
రీ శాఖామృగ! యెవ్వ రంపి రిట వారిం జేప్పరా నావుడున్. 113

చ. ఊరవుగఁ జుట్ట చుట్టుకొనియున్న మహాఫణి నాఁగఁ జుట్టునుం
బరివృతవాలవల్లి దగఁ బాలసముద్రములీల దత్సభాం
తరశశికాంతవేది జిగి దాల్వ నెదన్ ధృతిలక్ష్మి హెచ్చఁగా
హరి పలికెన్ ప్రవర్షసమయాబ్దబృహద్రవగర్భితార్భటిన్. 114

శా. స్వామిద్రోహి! దశాస్య! యౌరి! వినురా సాక్షాద్రమాధ్యక్షుఁ డా
రామశ్మశ్రుపతిబంటు వాయుజుఁడఁ దద్రాకేందుబింబాననా

క్షేమం బారయ వచ్చి యిచ్చట లతాంగిం జూచి యస్మద్భుజా
సామర్థ్యంబొకయింత నీకుఁ గనిపించంజేసితిక్ బోవుచుక్. 115

ఉ. నావినుతప్రతాపకలనం గలనం జలనంబు నొంద కిం
దేవడిబంటు నిల్చుఁ? దగదీపగ దీఱఁగ దీనతోషు సీ
తావిభుఁ జేరి మీఱవలదా? కలదా? యిలఁ దాదృగర్థ మో
రావణ! నాదుబుద్ధి వినురా కనరాకనురా శుభస్థితుల్. 116

క. కైలాసశైలచలనా, భీలభవద్భుజవిలాసభేదనలీలా
లోలగిరీశశరాసవి, భాళున కవసీజ నొసఁగి బ్రతుకుము టన్నక్. 117

ఈ. ఆహనుమంతుమాటల దురాగ్రహుఁ డై దశకంధుఁ డుద్ధతా
జ్యాహుతివర్ధమానదహనాకృతి దగ్గఱివారిఁ జూచి తా
ద్రోహ మొనర్చియుక్ వెఱిక త్రుళ్లెమనివ్వెడక్రోతి వీనిమీ
రాహుతి సల్పుఁ డన్న విని యన్నకు మ్రొక్కి విభీషణుం డనుక్. 118

చ. అలయక స్వామికార్యపరులై పఱతెంచినవార లెన్నిభం
గుల నయినక్ వెడంగుపలుకుల్ పచరింపుదు రవ్విధంబు దూ
తలకు స్వభావ మిం దలుగ ధర్మముగా దటులైనఁ జిత్తమం
దలుక శమింపదేని తగిన ట్లొకదండన కానతిం డనక్. 119

క. ఈయడవిద్రిమ్మరిం గొని, పోయివెసం దోఁక గాల్చి పోనిం డని వై
తేయాగ్రణి సెలవిచ్చిన, నాయనఁ గని వైత్య లత్యుదాత్తస్ఫూర్తిక్. 120

క. పట్టిరి పవనజు మోఁకుల, గట్టిరి తైలార్ద్రపటనికాయము తోఁకక్
జుట్టిరి బెట్టుగ మంటలు, వెట్టిరి రాక్షసులు లోకభీకరభంగిక్. 121

శా. రక్షోవంశవినాశహేతుభృతిజాగ్రద్ధూమకేతుస్థితిక్
వీక్షింపక్ శిఖిభీమలూమలతతో వీరచ్ఛటాధ్యక్షుఁడ
య్యక్షారాతి చరించుటల్ విని తనుక్ బ్రార్థించుసీతాపతో
జాక్షిప్రార్థనఁ జల్లనై యపుడు స్వాహాభర్త తోడ్తాటయుక్. 122

సీ. సుర లుపద్రష్ట లుద్ధురసింహనాదంబు శ్రుతిసూత్రనికరంబు దితిజకులము
పశుకోటి గృహదారుపటల మింధనరాజి కోపవహ్ని మహాప్రతాపవహ్ని
లాంగూలవహ్ని గూడంగ వహ్నిత్రయప్రజ్వలజ్వాలికాపాళి లంకఁ
బూర్ణాహుతిగ రామభూమీశ్వరార్పణబుద్ధిమైఁ గావించి పొలఁతి గాంచి
తే. సౌఖ్యవారిధి నవభృథస్నాత యగుచు, నాహవకళావిశారదుఁ డపుడ మరలి
కడలి లంఘించి యవ్వలికడ వసించు, వానరుల కున్ముఖతఁ జెందివచ్చునపుడు. 123

ఉ. అంబుధరధ్వనిన్ శిఖిచయంబన మారుతిసింహగర్జ న
జ్జాంబవదాము లుబ్బి సతిజాడ గనుంగొను టెంచి హర్ష బా
ష్పాంబునదీవధూటికల నంబుధిడం బడఁగించి విక్రమా
డంబరు లక్ష్మసూతివని డగ్గఱి దుండగముల్ ఘటింపఁగన్. 124

క. దధిముఖుచే రవిసుతుఁ డ,విద్ధ మెఱిఁగియుఁ గినుక గనక వెసఁ బిలిపింపన్
గుధరచరుల్ చని సుగుణాం,బుధి రఘుపతిఁ గాంచి రనిలపుత్రుండంతన్. 125

సీ. అవికారలీలఁ గేల్గవ నిటలతటంబు గదియించి నృప! కంటిఁ గలువకంటిఁ
దరుపుల్లిందవసించి స్థిరదృష్టి వహియించి యుపవాసములఁ జిక్కి యొఱపు దక్కి
నెఱికురుల్ జడగట్టి తెరలుచూరుపు వట్టి భావంబు నినుఁ జేర్చి బాధ కోర్చి
నీనామమె జపంబుగా నుగ్రపుఁదపంబు గావించుచటు లున్నగరితఁ గన్నఁ

తే. గందపన్నె? మనం బశోకవనరాశి, డాసియును శోకవనరాశి గాసిఁ జెందు
చున్నయన్నాతి కీవు ప్రసన్నుఁడవిఁకఁ, గాక మదిగాఁక యేజోకఁ గడపఁగలదు?

క. అని తెలిపి తానుదధిదాఁ,టినగతి మొఱలుకొని యట ఘటించినపని సూ
చనచేసి జీవమణి యి,చ్చినగతి సతిరత్న మొసఁగ శ్రీరఘుపతియున్. 127

మ. అది గన్నఁ మదినున్న తాప మెడఁబాయఁ జేయఁ గన్నట్టు లిం
పొదవం బావనిఁజూచి యాయనితరోద్యోగప్రతాపక్రియా
సదుపాయస్థితు లెందునుంగలవె? యస్మద్వంశసంరక్షణం
బు దయంజేయనె నీశుభోదయము గాఁబోలుం గపిగ్రామణీ! 128

మ. శ్వసనోదగ్రజవోగ్రధాటిఁ దటిసేచక్రేశ్వరుం దాఁటిపో
వసమే? దాఁటినచో సుపర్వభయదస్వైరప్రచారాఢ్యఁ డా
యసురగ్రామణివీడు చూడఁ దరమే? యట్లైన నీరితిఁ బా
ర్యసముద్రైకతఁ జొచ్చి శత్రుహృతి సేయంగూడునే? పావనీ! 129

మ. పవనుండుఁ గరుడుండు దుర్భరగతిఁ బారావరోల్లంఘన
ప్రవణప్రక్రము లింతే గానిపని దీర్వఁ లేరు వారుండనీ
యవలంబోయినరుద్రుఁ డైన మరలఁ ప్రాణాన రానోపునే?
జవముం దేజము మించ నీకిటు ఘటించుం జెల్లెఁగా కెల్లెడన్. 130

మ. కృతకృత్యుండవు నీప్రతాపజవకీర్తిస్ఫూర్తిఁ గీర్తింపఁగాఁ
జతురాస్యుండును నోపఁ డన్యజనతాసాధ్యక్రియల్ నీవు
చేసితిగానఁ బ్రతి గానసైస నిదె సంశ్లేషింతుఁ బాటింపుమా
ప్రతికారంబుగ నంచుఁ గౌఁగిటను సంభావించె వాయ్వర్భకున్. 131

ఉ. అంబతిలోన నిట్లు పవనాత్మజుఁ గూరిమిచేసి డాసి వా
ర్ధిం దరియించి రావణు వధించి మరుత్సుతుసూక్తి నుత్సవం
బొందినసీతఁ గైకొని యయోధ్యకు రాఘవుఁ డేఁగె నాశతా
నందుఁ డరుంధతీప్రభు ననంతమణిప్రభుఁ గాంచి యిట్లనున్. 132

శా. ప్రాణేశుం బెడఁబాసి ప్రాణ మెడలింపం బూనుసీతాసతిక్
బ్రాణాపేక్ష భరింపఁజేసినజగత్ప్రాణాత్మజుక్ సర్వగీ
ర్వాణప్రస్తుతకార్య వెండియము వినక్ వాంఛించుచున్నాఁడఁ ద
ద్వాణీదేవతఁ దత్కథానుగతిఁ జెందం జేయవే నావుడున్. 133

పంచచామరము. భగీరథోర్వరాధిరాట్తపఃప్రసన్నపన్నగ
ప్రగూర్ధ్వమార్గనిర్గళత్తరంగిణీతరంగసం
ఘగర్భితార్భటిక్ వచఃప్రగల్భతావిభూతివా
సిగా దయాగరిష్ఠుఁ డవ్వసిష్ఠుఁ డప్పు డిట్లనున్. 134

మ. అనఘాగ్రేసర! బ్రహ్మకైన నుతిసేయక్ రానిసంజీవరా
యనిచారిత్రము లే నుతింపఁగలనా? యైనక్ విదేహాత్మజా
వనమే కాకతఁడాత్మ రామహితభావం బూని పెక్కండ్రఁ బ్రో
చినయాశ్చర్యకరప్రభావములు సంక్షేపంబుగాఁ జెల్వొదన్. 135

సీ. సౌహృదస్థితి విభీషణునియం బెఱిఁగించి పతిఁజేర్చి స్థిరరాజ్యపదవిఁ గూర్చెఁ
బెద్దనిద్దురవోవు పెనుమూఁకల విశల్యకరణిఁ జెచ్చెర మేలుకన నొనర్చెఁ
గలనఁ గూలినరాముగారాబుతమ్ముని ప్రాణముల్ క్రమ్మఱిఁ బడయ నేర్చెఁ
దనవాగమృతధార మొనయించి భరతేంద్రు గాఢశోకజ్వాల కడకుఁ జార్చెఁ

తే. గదనమునఁ బెక్కుదనుజులమదములార్చె, మఱియుఁదఱిచైనమహిమముల్ దొరసిపేర్చె
బవనతనయుండు శ్రీరామభద్రభద్ర, దయకునిజరూపమునకుభేదంబు లేమి. 136

క. హాయనకోటులు సను రా, మాయణకథ యనెడుహేమమాలికకు మహా
నాయకరత్నం బగురఘు, నాయకభటుమహిమవర్ణనల్ గావింపన్. 137

సీ. వినుము శతానంద! మును రాముఁ డంజనాసుతునిచే జానకీస్థితి యెఱిఁగి
దశకంధరజిగీష దక్షిణాంబుధియోర వీరవానరులతో విడిసియున్న
నది విని దుర్జయుం డగునిర్జరారాతి దుర్జాతిమంత్రులఁ గర్జ నుడుగ
దుర్మంత్ర మెఱిఁగింపఁ దొడఁగిన ధర్మార్థకామమోక్షములకుఁ గానితెరువు

తే. పరవధూసంగమాపేక్ష పరవధూటి, మాత్ర మాసీత లోకైకమాత యామె
కెగ్గు గావించి చెడ నేల? యిమ్ము రామ,చంద్రునకు సీత నని నిభీషణుఁడుఁ దెలుప.

చ. అవిరళకావ్యగౌరవసమర్థతఁ జెందుకవీంద్రమాట లొం
డువిధిఁ దలంచుచుం దనకఠోరపదాహతిఁ జూపఁ బూనుదు
ష్కవివలెఁ దామసీచరశిఖామణి తమ్మునిబుద్ధిమాట లొం
డువిధిఁ దలంచుచుం దనకఠోరపదాహతిఁ జూపె నేపునన్. 139

మ. ఘనకర్తానుగ మైనకాయమునకున్ గాలంబు పర్యాప్తిఁ జెం
దిన నంతగ్గకరణంబుతోఁ దగుగతిన్ దీపింపఁగాఁబోవుజీ
వునితేవన్ సహితుం డతండు జమురావున్ జెందఁ గాలంబు డా
సినపౌలస్త్యునివీడు వీడి పఱతెంచెన్ రామసేవార్థి యై. 140

ఉ. కాకులమూఁకలోఁ బెరిఁగి కమ్మనికొవ్వివిరేళ యైనచోఁ
గాకికుహూకృతుల్ విని వగన్ బెగడించిన గుంపువాయుపుం
సోకిలముంబలెం దశముఖుం బెడఁబాసి విభీషణాసురుం
డీకడ రాఁ గనుంగొని దివేంద్రకుమారుఁడు సేనతో ననున్. 141

క. కంటిరె! కపు లదె మింటన్, వెంటన్ హితు లంట వచ్చువీనిన్ దివిష
త్కంటకుని గెంటుఁ డంటకుఁ, గంటకతరు లూనువారిఁ గని యత్తఁ డనియెన్.

పంచచామరము.—

వలీముఖేంద్రులార! మీకు బంధుఁడన్ మరుద్విష
త్కులీనుఁడన్ మలీమసాత్మకున్ దశాస్యుఁ బాసి ని
శ్చలప్రపత్తియుక్తి రామచంద్రుఁ జేరితిన్ మదా
విలత్వ మీరు సామిఁ జేరి విన్నవింపరే యనన్. 143

క. అక్కపు లక్కజ మెక్కెడు, రక్కసునుడివడువు నొడువ రవిసుతుఁ డదిరా!
యెక్కడిపని? యని రాముని, చక్కఁ జని మ్రొక్కి పటువచనరచన ననున్. 144

క. రావణునితమ్ముఁడఁట! బలు, కావరమున నున్నయన్నఁ గా దని మిమ్మున్
సేవింప వచ్చినాఁడఁట!, యీవింతలు వింటిరే నరేశ్వరతిలకా! 145

శా. భాషం గూర్వరు బుద్ధి బుద్ధిపటిమం బాటింప రుగ్రక్రియల్
దోషం బన్న నొకింతయుం దలఁప రెందుం దూషితస్వాంతు లీ
దోషాటుల్ బహువేషధారులు మదాంధుల్ వీరిఁ జిత్తంబులో
నిషన్నాత్రము నమ్మి చేకొనఁగరా దిక్ష్వాకువంశోత్తమా! 146

క. మార్తుఁ డని విన్నవించితి, వార్తల కెడ యేమి స్వామివారికి బుద్ధిన్
వర్తించినటు లొనర్చుటె, కర్తవ్యం బనిన జనకకన్యాధిపుఁడున్.

ఉ. చెంగటిమంత్రులం గని వచించెఁ గపీశ్వరులార! యన్నతో
డం గలహించి వచ్చెనో దిటంబుగ సంధి ఘటింప వచ్చెనో
యింగిత మేమియో తెలియకే మన కీతని వీడనాడుటల్
సంగతిగా దెఱుంగ నగుజాడ లెఱిం గెఱిఁగింపుఁ డీ రనన్. 148

క. సుగ్రీవుఁ డనియె సీతిస,మగ్రత మన్నింప మమ్ము నడుగుటగా కా
ర్యాగ్రణి! మీ రెఱుఁగనికా,ర్యగ్రహణము లేమి యున్నవని పలికినచోన్. 149

సీ. శత్రుం డతనిగూర్చి మైత్రిచింతఘటింపరా దని పల్కెఁ దారాసుతుండు
తఱిగానితఱి వచ్చు టరయంగ సంశయావస్థార్హుఁ డని జాంబవంతుఁ డనియెఁ
దగువానిఁ బంపి చిత్త మెఱుంగకయె తొడిఁ బడఁగూడ గడుసని నొడివె శరభుఁ
డదియెనిక్కమువీనిహృదయమర్మ మెఱుంగ దొరయుమేలనుచు మైందుఁడువచించె
తే. నివ్విధంబునఁ దమతమయిచ్చ నెనసి, వచ్చు హెచ్చున వాక్రుచ్చువార్తలు విని
యార్తరక్షాపరాయణుం డాంజనేయుఁ, డన్న రేంద్రున కిటు లని విన్నవించె. 150

తే. అవధరింపుము శరణాగతార్తిహరణ!, మీ ప్రధానులపలుకు లేమియు శుభంబు
లనుసరింపమిఁ గార్యబాహ్యములు దోష,హేతువులు గాఁ దలంచెద నెట్టు లనిన. 151

మ. పరమర్మంబు లెఱుంగఁ గోరుకుమతుల్ ప్రాగ్రూపమే పూని వ
త్తురె? వేషాంతర మొందినం బలుకులం దుర్భావసద్భావముల్
పరిశీలింపఁగరాదె? లోఁ బ్రబలమౌ భావంబు నాకారవై
ఖరి మాటంగలఁడే? విధాతయుం బలాత్కారంబునన్ రాఘవా! 152

ఉ. రావణుతోడ నన్నపుడె రాక్షసుఁ జంపుట సొంపటంచు సు
గ్రీవుఁడు తెల్పె రావణునికిల్బిష మీతనిఁ జెంది యున్నదే?
రావణుతమ్ముఁ గైకొనియె రాముఁడు దీనశరణ్యుఁ డన్నచో
దేవర కింతకంటెను ప్రతిష్ఠ మఱిం గలదే? జగంబునన్. 153

ఉ. ఆదశకంఠసోదరుఁడ నౌదు భయార్తుఁడఁగల్ల నాయెడన్
లేదు దురుక్తి కాదు మరలింపక సామికి విన్నవింపరే
యీదృతి నింపరే యనఁగ నంగదుఁ డీతనిశత్రుఁ డంచు నా
హా! దయ లేక పల్కఁ శరణాగతభావము శత్రుభావమే? 154

సీ. వార్ధి దాఁటినమీఁద వచ్చెనేనియు శత్రుదేశంబు గాన సందియముఁ జెంది
యభయ మియ్యరటంచు నటు గాక ముందర నరుగుదెంచుట సదేశాగతుండు
దమయన్నక్రోధంబు దైత్యవంశవినాశ మెదుటిజయంబు నూహించి సమర
మొదవకమును వచ్చు టుచితకాలజ్ఞుండుగావున దేశంబు గాల మరయ

తే. కీతఁ డేతెంచె ననునీతి నీతి గాదు, కూహకము చేయ వచ్చినకుచ్చితుండు
దూత నంపిన హృదయరీతుల నొడువునె?, శరభ మైందులనుడి కార్యసరణి గాదు.

ఉ. సా దుపకారి గోల గుణశాలి యితం డితఁ డాడుమాటలక్
భేద మొకింతయేని కనిపింపద యన్న కుబుద్ధి చెప్పినక్
గా దని తన్ను టంద లెఱుఁగక వివరించఁగ సంశయించఁగా
రా దది గాక యీదనుజరత్నము చిత్తము నే నెఱుంగుదున్. 156

చ. చలమున రాక్షసక్షయము సల్పినయాసున న న్వధింపఁగాఁ
దలఁచినపక్షికంఠనకు ధర్మ్ము నామదికిక్ హితంబుగాఁ
బలికినపుణ్యుఁ డీతనిస్వభావము ధర్మమయం బటంచు నేఁ
దెలిసితి నాఁటనుండి జగతీవర! సందియ మొంద నేటికిన్? 157

మ. కినుకక్ వాలి వధించి భానుజునిఁ గిష్కింధాపురిం బట్టభ
ద్రునిఁ గావించినరీతిఁ బక్షిముఖునిం దూలించి లంకాపురం
బనపాయస్థితి నిత్తు రంచు నభయం బర్థించి రాఁబోలులే
మనలో సీఘనుఁ డున్న దానవులమర్మంబుల్ ప్రకాశం బగున్. 158

క. ఇరవుకొనుతెరువు దోఁచిన, వెరవునఁ దేవరకు విన్నవించితి ననినక్
దిరువడినుఁ జిహ్నరువిడి మదిఁ, బరువడి రఘువీరుఁ డనియె భానుజుతోడన్. 159

క. మ్రొక్కినచేతులు గోయుట, రక్కొనుటే మమ్ముపంటిరాజుల యిందుక్
దక్కక యభయం బిచ్చితి, గ్రక్కునఁ దొడితెమ్ము పొమ్ము రాక్షసరాజున్. 160

తే. అనిన సౌమిత్రి మైత్రి వాగాత్మమైత్రి
నెంత దెలిసిన వినఁడయ్యె నీశ్వరుండు
కార్యభాగంబు హృదయ సంగతి యెఱింగి
విన్నవించిన వటుసూక్తి వినుటఁ జేసి. 161

క. ఇనతనుజాంగదజాంబన, దనుజోక్తులు వినక ప్రియములాడె నితఁడు ముక్
దన కనినమాట వినియెక్, హనుమపయిని స్వామిప్రేమ మతిశయముగదా! 162

క. రాముని నేమ మెఱుంగును, సామీరి సమీరసుతునిస్వాంత మెఱుంగున్
రాముం డితరేతరప్రియు, లామహితాత్మకులఁ బరుల కలవియె తెలియన్? 163

మ. కుటిలవిభూతి యైనతనుఁ గూర్చి హితం బతఁ డాడకుండెఁబో
కటువగునోటు తద్గుణము గ్రాహ్యము సేయుటగాక చేసె నా
కట నుపకార మంచు సమయంబునఁ దెల్పి తదీయకార్యసం
ఘటన మొనర్చె వాయుజుఁ డకారణబాంధవుఁ డెంచి చూడఁగన్. 164

ఉ. ఇంచుక మాటమే లెఱిఁగి యెవ్వరు పల్కినపల్కులన్ నివా
రించి మహోపకార మొనరించె విభీషణుఁ గూర్చి పెద్దకై
యుంచినమంచిమాట పరమోద్ధవసంపద నింపకుండునే?
మంచిధరిత్రి విత్తినసమంచితబీజము రిత్తవోవునే? 165

తే. ఈవిధంబునఁ బతిపల్కు నినకుమారుఁ
డచ్చెరువు గాంచి నుతియించి యపుడె పోయి
యావిభీషణుఁ దోడ్తేర నధికభక్తి
నతఁడు సాష్టాంగ మెరఁగి యిట్లని నుతించె. 166

క. కాకుత్థ్సతిలక! హతనత, శోకా! వీరాధివీర! శుభదాకారా!
రాకేందువదన! కరుణా, లోకశ్రీరామ! సుకృతలోకవిహారా! 167

క. నీవే దిక్కని వచ్చితి, దేవా! నీకంటె నన్యదేవత నెఱుఁగన్
సేవకుఁడఁ బ్రోవు మని నుతి, గావించిన రాముఁ డతనిఁ గౌఁగిట నుంచెన్. 168

మ. ఇనపుత్రాదు లవగ్రహప్రకృతిఁ గీ డెంచంగ నాత్మీయమం
త్రనిరూఢిం దెరలించి రామఘునరారాజత్కృపాంచద్వినో
కనవృష్టిం బరితుష్టుఁ జేసి మఱి లంకారాజ్యపట్టాభిషే
చనసౌఖ్యం బొసఁగెన్ విభీషణునకున్ సామాన్యుఁడే. 169

సీ. శక్తిత్రయాంగపంచకషడ్గుణారూఢఫణితిమంత్రము దెల్పుపట్ల మంత్రి
పనిచిన నెటువంటిపనియైన ఘంచింప కెలమిఁ గావించుశాత్రవులను భృత్యుఁ
డేల చింతిల నంచు జాలి గ్రమ్మినకూర్మిఁ బ్రకటించువేళల బాంధవుండు
మాటపొంది కెటింగి మనసులోనె మెలంగి యింపొందుకఱుదుల నిష్టసఖుఁడు

తే. ప్రస్తుతు లొనర్చుచోటుల బట్టుసుకవి
తోడువినయంబు గనునెడఁ దోడుసుతుఁడు
తానయై రామవిభునిచిత్తంబు వడసె
గాడ్పులొమఱుండు పతి కేడుగడయుఁ గాఁడె? 170

చ. బలమున సీతి బుద్ధి మృదుభావమునన్ సరసోక్తి నెల్లవి
ద్యల బహుకార్యనిర్వహణతాగతి సత్య వివేక కీర్తులన్
బలియుఁడు గాన మెప్పొసఁగె భర్తకు మారుతి యిట్టు లన్నిటన్
మెలకువ లేకయున్నఁ దరమే? నరనాథులకొల్వు సేయఁగన్. 171

తే. వినుశతానంద! రామభూవిభునికరుణ, యాంజనేయునితోడు లే కనువుపడని
జాడ నొడివిరి పల్కీకసాభవాదు, లగుటఁ బరిపాటిఁ దక్కథలాలకింపు. 172

తే. అని వసిష్ఠుండు మఱియు నిట్లనియె నట్లు
దానవునిఁ గూర్చికొని రఘూద్వహుఁ డతండు
దెలుప మూనాళ్లు వార్ధిఁ బ్రార్థించి పిదప
నలవు గుందించి మ్రొక్కిన నభయ మొసఁగె. 173

క. వారిధి సేతువు గట్టఁగ, నేరుచు నలుఁ డనిన ధారుణీపతి నలునిన్
గూరిచి పంపినవానర, వీరులు తరుగిరు లొసంగ వెసఁగట్టునెడన్. 174

మ. మలయ ద్రోణ హిమాద్రి దుర్ధరకుభృ న్మంథాన వింధ్యాభిధా
చల సీలాచల హేమకూట నిషధ స్వర్ణాద్రి తారాదికా
చల శృంగంబు లసంఖ్యముల్ గొని వెసన్ సామాని యేతెంచుఁ జే
తులఁ బార్శ్వంబుల వాలమం దురమునందున్ సందు లేకుండఁగన్. 175

మ. బహుభూజ్వ్రజరాజితక్షితిధరభ్రాజిష్ణుసర్వాంగుఁడై
బహురాజీవభవాండభాండకలనాభాస్వద్విరాడ్వైభవిన్
బహుశాఖామృగకోటిలో హనుమ చూపట్టెం గవుల్ భారముల్
బహువారంబులు దెచ్చు టొక్కపరి లీలన్ దెచ్చుటల్ సాటిగన్. 176

మ. ప్రతిరోమంబున భూధరప్రతతులన్ బంధించి ఝుంఝూసమీ
రతిరస్కారమహోత్వరన్ నలునిఁ జేరన్ వచ్చునే హెచ్చుప
ర్వతపుందొంతులు పువ్వుబంతులొకొ మార్పం గొప్పగా నంచు దే
వత లీక్షింతురు వాయుజుండు గిరులన్ వారాశిఁ గట్టింపఁగన్. 177

వ. వెండియు నఖండగండోపలప్రకాండంబు లొంటి నంటి గెంటి నప్పుడుపొడము చప్పుడు గొప్పయుఱుములచొప్పున గుప్పుగుప్పునం బడుపిడుగులవడిం బెడగడరు రవళిం దవులనవులనవులగుహాకుమారశయాళుబిలేశయచయంబులు భయంపడి వెడలి తడంబడునెడలఁ గడలుకొను మినుకుమినుకుమనుగనగననిమణులఘృణుల మెంపుశంప లసొం పలరింప లలితఝరీపరంపర జలసంపాతసంపద నింప నిలింపపతివారువంబుల తీరుల మెండుకొనుబలుకొండలతండంబులు తండోపతండంబులుగాఁ దెచ్చుచు నలున కిచ్చుచు నిదె తెచ్చెద నని వాక్రుచ్చుచుఁ దరువులబరువునఁ బొరలక పరువునఁ బఱతెంచుకపులమెచ్చుచు నెదురు వచ్చుచుఁ గౌఁగిటఁ గ్రుచ్చుచు దిట్ట తనంబునం బట్టి బలుగట్టు లట్టిట్టు వట్టి బిట్టెడలించుపట్టున బెట్టులికి చిత్తంబున నెత్తినతత్తఱంబున నెత్తంబులపట్టున నెట్టినతమిం దమతమపతులతో నెత్తంబు లాడువేడుకలు వీడి కొడెవయసువేల్పుసిబ్బెంపుగబ్బిగుబ్బెత లుబ్బునెడి యబ్బుర పడి నిబ్బరపువెఱనొగిలినవగల దిగులునం దగులు నూరుపునెగలు బెఱుకు గులు

కుకందొగలు చిఱుచెమ్మటలు గ్రమ్మినచెమ్మోములు చెదరినమరువెలిసాములుగుబులు
కొనుమైతావులు కులు కెడలినమోవులు గడగడవడంకుతొడలు కదుదడంబడియెడు
నడలు చెక్కులం బడుసరులు జాఱినపయ్యెదలు దాఱినపేరెదలు కొలందిగడచిన
సద్దులు కొదదీఱినిసుద్దులును గలిగి యయ్యెడ నడుగు లిడంగూడక భయగూఢ
వ్రీడ లై ప్రౌఢాంగనలు క్రీడల గాఢాలింగనంబునం బొరసినసరససుఖరసలహరి
రహిం గని యహిసురఖచరవరు లహితహాలాహలకోలాహలుం డగుతనుఁ గని
కొనియాడినం గనికరంబునం బయలుపడ కుండుదురె పొండని కొండదిగునంత
వడి యూరక వసియించుచు వియచ్చరు లిచ్చుమచ్చికదీవన లాలించుచు
వారి నుపలాలించుచు గొప్పకొండ లుప్పరం బొరయ మీటుచు మీటి మీఁదికిం
దాఁటుచు దాఁటి వాటీనికరంబులో మాటుచు వింటి నంటినతెఱగంటిదొరలకుం
జాటుచు నుద్యద్భుజార్గళనిరర్గళబలోద్యద్ప్రలాశనప్రాణానిలగ్రసనవ్యసన శ్వస
నోల్లసనజాగ్రల్లూమాగ్రలోమగ్రంథిత వసుంధరాధరవారంబులు బహువారంబు
లకు భారంబులుగా దూరంబు లరుగ నెఱుఁగనికపులయెదుర నిడి సనుచుఁ దరు
లు గిరులు గలదెసలు గనుచు నెట్టిగట్టు నైన సునాయాసంబునఁ గొనుచు బలు
త్రిప్పట నెప్పటిచొప్పు దప్పి దప్పి గ్రమ్మి పడినయడవిద్రిమ్మరుల రమ్మని నిజభుజ
శిరఃకర కటీ వక్షస్కంధాద్యవయవసంధుల సంధించిన ధరాధరవితానంబులఁ గల
కోనలకాననఫలంబులుఁ జల్లనిదొనలజలంబులు నిరూపించి యక్కడి కెక్కించుకొన
నక్కపికోటు లక్కడక్కడఁ గ్రిక్కిఱిసినతరువుల కెక్కి మిక్కిలియగు తేనియలఁ
జొక్కి ఫలంబులుమెక్కి బడలికలుదక్కి పెక్కుభంగులం దనమక్కువఁ బేరొక్కని
కడలిచక్కి నొక్కండునుంజిక్కక కొండలు డిగ్గనుఱికి యూరకచనక చన శంకిం
చిన వలసినగిరుల లంకించికొనుండని తాఁ దెచ్చినవి యొసంగుచు నాకసం బగలిం
చుఢాక నెసంగుచు బహుమహీభృన్నివహంబులు మస్తంబున దొంతులిడి హస్తం
బునం బట్టకయే విద్దెంబు చూపుకోపున భూపతుల మెప్పించుచు మునిదేవవిహార
యోగ్యవనపర్వతాదులఁ దప్పించుచుఁ దక్కినవి భారవహుల కొప్పించుచుఁ
బుడమినలుగడలు చలింప దెప్పరంబుగఁ గుప్పించుచుఁ గప్పుజిగి యొప్పు గప్పి
కొనుమలలశృంగంబులు హాటకకుధరకూటంబులు శ్వేతగిరిశిఖరంబులు దెచ్చుతఱి
నవ్వెలుంగులు మువ్వెలుంగుల కనుంగగు టెఱింగించుతెఱం గవధరించుచు వివిధ
వినోదంబులఁ జరించుచు బహుగోత్రోద్ధరణనిపుణుండై మహారాజుతేజంబున
భ్రాజితాగమశాఖాకరుండై ద్విజేంద్రచందంబున రామాలింగితాంగుండై భుజంగ
రంగున నమందసంచరణాంచితుండై కుక్షింభరితెఱంగున దీర్ఘతరశృంగసంగతుండై

భాగ్యవంతువంతున హరిబలసమన్వితుండై యాఖండలుమెండున నదీనపథావలోకి
యై యభిమానిప్రానిక సమవిషమవృత్తప్రస్తరోద్ధరణచణుండై సుకవిహవణికఁ
గామప్రచారానుసారియై సోమునోమున నక్కపిచక్రవర్తి యెక్కడఁ జూచినం
దానయై కపిబలంబునకు బలంబుం బ్రాపునుం జూపుచు సకలసుకృతహేతు వగు
సేతువు నలునిచేతంగట్టించె నట్టియెడ. 178

శా. అక్షద్వేషణుఁ డీవిధంబునఁ ద్రిలోకాశ్చర్యధుర్యక్రియా
దక్షుం డయ్యు హరిత్వముందనకు సార్థంబయ్యె నా రామచం
ద్రక్షోణీంద్రునిమేనఁ బూని సురగోత్రస్వామియై వాసరా
ధ్యక్షుండుండుటఁ గానుపింపఁ జనియెన్ దైత్యేంద్ర బల్వీటియై. 179

శా. ఆమోదన్ నిజవంశజుల్ ధృతి ధన ప్రాప్తేచ్ఛ నీక్షింప సం
గ్రామక్ష్మాతలదుర్గ కుగ్రతరగర్జం గోయుధూమ్రాక్షర
క్షోమేషంబునడంచి తద్రుధిర మచ్ఛోఁ గాల్వలై పాఱఁగా
రామోర్వీవరశేవధిం గనియె శౌర్యశ్రీ నతం డుబ్బుచున్. 180

ఉ. శోణితపంకిలక్షితి కుసుంభరసార్ద్రవితర్దిగా నిజా
క్షీణమవాగ్నిసాక్షి బుధశేఖరు లుత్సవ మొంద నభ్రకం
ఖాణముఖప్రకంపను నకంపను నాతఁడు మిత్తితోడఁ గ
ల్యాణ మొనర్చె వానిబలప్రాణములుంకువలై ప్రవర్తిలన్. 181

చ. పిదప రఘూద్వహాస్త్రముల భేదిలినిల్చుటకప్పరేతరా
ట్సదనము విస్మృతిందెలియఁ జయ్యనఁబొమ్మని వజ్రికంఠ వి
ట్పదలిచి రొమ్ము ముష్టిహతి నట్టెపగిల్చిన వజ్రిసంతికొ
మ్మదటున నూడినేలఁబడె నాసరణిన్ ధృతిలక్ష్మి వెల్వడన్. 182

మ. రణరంగావశు రామువమ్ము రజతగ్రావప్రకంపక్రియో
ల్బణదోశ్శక్తిఁ దెమల్పఁజాలమిఁ బ్రతాపశ్రీరహిన్ దానవా
గ్రణివక్త్రమ్ముల రక్తధార వెడలంగాఁ గ్రుమ్మి కొంపోయె నా
ఫణిరాజాంశజుస్వామిచెంతకు మరుద్బాలత్వముక్ జెందియున్. 183

మ. దనుజాధీశ్వరువీక్షణాళులకుఁ జెందన్ దుశ్శకంబైనకా
ంచనసూనచ్ఛవి మించుచంచలత గాంచంబోనిర్మ్మించుపైఁ
గనిపించెన్ ఘనమంచు నెంచఁగను సంగ్రామంబునన్ రామచం
ద్రునిఁ దాల్చెన్ విమతార్తిఁ దెల్పుప్రతిభానుశ్రీ నతండొప్పఁగన్. 184

మ. వివిధప్రాణినికాయకంఠకుహరావిర్భూతరక్తారుణ
చ్ఛవిలీలం బెనుమంట లద్రిచరహృత్సంప్రాప్తధైర్యాటవిన్
దవ్వులఁ దైత్యవరానుజాతకరముక్తంబై రుమాకాంతుపైఁ
గవియఁ శూలము మట్టువెట్టె నగదంకారత్వమం దేర్పడఁ. 185

మ. నలనీలాదిబలీముఖాస్యబిససూనంబుల్ శరోదారధా
రల దాఱఁ ఘనలీలగాఢతమ మూరంజేయ గ్రీష్మార్క-ని
స్తులతేజస్థితి మించి కాలుకడ కచ్చోఁబంపె దేవాంతకుఁ
విలసద్దేవముదగ్రవర్షములప్రావృడ్వేళ రాఁ గ్రమ్మఱఁ. 186

మ. దశకంఠాపయశంబు గన్నడుగతిఁ దైత్యాంగనాత్మవ్య
ధావశతాలోకనకజ్జలంబు లమరీవక్షోజకస్తూరికా
విశదచ్ఛాయ నెసంగ ఘట్టితరథోద్వేలార్భటుల్ బెట్టుగాఁ
గ్రిశిరుం జంపె జముండు తల్పుగడియల్ దియ్యం దదాకర్ణనఁ. 187

చ. ఖచరతఁ జెందియుం దశముఖప్రియసూతి యసీతిమై పలా
శిచరుల నాశుగాశనులఁ జిక్కులఁ బెట్టి మదాత్మజార్థమై
యిచట వసించి రిట్టియడ రిందఱి కడము చెందుటర్హమం
చచట వసించె నాఁ దనువులందు పరాగము గ్రమ్మ వ్రాలినఁ. 188

ఉ. బంధువు లీగతిం బడినపాటుగనుంగొని ప్రేమనవ్విప
ద్బాంధవుఁ డచ్చభల్లపతిపంపున నప్పుడె హృజ్జనంబునఁ
సింధువు లెల్లఁ దాఁటి గిరిఁజేరి ధృతిఁ సరిఁబోలవచ్చుగ
ర్వాంధత మాన్చి తెచ్చి కృపనందులమందుల లేపెనండఱఁ. 189

మ. బవరం బుత్సవ మస్త్రముల్ తృణము లాపన్నాసురక్షాతిలో
లవిహారంబు స్వభావ మంబుధులు కాల్వల్ దుర్ధరోదగ్రశై
లవరోత్పాటనపాటవంబు లవలీలల్ మానసోద్యన్మరు
ద్భవసంచారమ లంతియానము గణించఁ శక్యమే మారుతిఁ. 190

చ. నగచరసాలజాలము కనత్పరిఘాయుధహస్తవృత్తి ను
గ్గుగ సమరాటవిం దగునికుంభమదేభము నొంచి పంచవ
క్త్రిగరిమ చూపియుం బిదప దైత్యచమూకదళీవనంబులోఁ
దగిలినవేళ యూథపవిధంబు యథార్థము చేసె నెంతయున్. 191

చ. ఘనగతి నిల్చి పోరుదశకంఠకుమారుఁడు క్రింద క్రిందఁబా
యనిభుజగాంశ మొంద నతఁ డంబర మందఁగఁ జేసె నెంతవాఁ

డని సుర లెంచ నూర్ధ్వముగ నప్పరుఁ డేయుశరాళి హుంకృతిన్
జన జయ మిచ్చె రామనృపచంద్రునితమ్మునిఁ బూని పోరునన్. 192

ఉ. సూనునిపా టెఱిఁగి సురసూదనశేఖరుఁ డల్కశక్తి రా
మానుజు మూర్ఛ ముంచ నృపుడాఁ డార్తిఁ గనుంగొని వానరాళికిన్
బ్రాణములిచ్చిన ట్లతిరయంబునఁ దమ్మునిప్రాణ మిచ్చినా
ప్రాణము నిల్పవే ఘనకృపావని! పావని! యంచుఁ బల్కునన్. 193

సీ. శివునిచేఁ దలకుఁ బాసియు మానిపోనిపద్మోద్భవుం డిఁక నాయు వొల్లఁడేని
యస్త్రమించియు నట్టె యడఁగనిరవి పునస్సంచార మెనయఁ గాంక్షించఁడేని
బడబాగ్నిచేఁ గ్రోలఁబడియు నింకనివార్ధి గాంభీర్యము వహింపఁ గడఁగదేని
ధనువయ్యి వంకచెందనికుందనపుగట్టు భూభారము భరింపఁ బూనదేని
తే. మనసుమిత్రాత్మజుఁడు మూర్ఛ మునిఁగి మరల, లేవకుండెడు నింతేల సేవకునకుఁ
గలబలోద్వృత్తి మీ రెఱుంగరె యటంచుఁ,బతికి నతి చేసి ద్రోణాద్రి కతఁడుగదలె. 194

క. దేహద్యుతు లెల్లెడలఁ ద, మోహృతి ఘటియింప వేల్పుమూఁకలు పరమో
త్సాహము గన విసినాచల, వాహిన్యంబధులు గనుచు వడిఁ జనువేళన్. 195

మ. అమరుల్ దైవవనప్రసూన సురభివ్యాసంగభృంగాంగనా
వళి నెత్తావులఁ బిల్వఁబక్వఫలదీవ్యత్కాంతి బాలార్కతోఁ
దులదూఁగన్ శుకశారికాదివిహగస్తోమధ్వనిన్ బైలు మా
ర్వలుకన్ గృత్రిమతాపసాశ్రమము తత్సాన్నింతంబునం దోఁచినన్. 196

క. మున్నడతు నెన్నఁడుఁ గన, నిన్నడుతెరువున వనం బిదెక్కడితెరువో
యిన్నేల సటలు? లేఁడే, యిన్నేల జటీందుఁ డడిగి యేఁగెద ననుచున్. 197

ఉ. ఆల్లన డిగ్గి యగ్గిరిచరాగ్రణిమొగ్గల నగ్గలించుబల్
మల్లెలవల్లులం బెరయుమావులతావులతావు లెల్లెడన్
జల్లుచుఁ జల్లగాడ్పులయుచక్కి వసించి సమాధినిష్ఠమై
నుల్లము నిల్పికొన్నమునియంబలె నున్నయొకండు గన్పడన్. 198

ఉ. నిక్కముమానిగా వగచి నెక్కొనుదాహము దక్క మంచినీ
రిక్కడఁ గల్గదే? యన వహించినకైతవనిష్ఠదెచ్చుకో
ల్మకుక్కవఁ బెకుక్కవాకుక్కల విలంబము చేసి పొసంగ కున్నచో
నకుటిలుం డొకానొకజలాశయ మక్కడిచక్కఁ జూపినన్. 199

మకరీశాపవిమోచనము.

మ. అమరీరత్నము శాపయుక్తి మకరిత్వావాప్తిఁ జెందం దదం
గములక్కామిని పూని యొండుకడ కేఁగక లేక తత్పూర్వవే
షముఁ బ్రాపించఁ దలంచి వచ్చినదొ! నాఁ జక్రాంగచక్రాళినీ
కుముదాబ్జాదులఁ బొంకమై తగుకొలంకుం గాంచి తోయస్పృహన్. 200

మ. పదశోణాంబుజదీప్తిహీరమణి సోపానాళిఁ బ్రాఁగెంపుసం
పదనింపన్ ఘనునాఁచుఁబొసి చనఁ బైఁపైఁద్రోచి నాడీప్రభే
దదశన్ లోనమృతంబు గాంచుయతిచందం బొప్ప నెత్తావిఁ జొ
క్కి దృగబ్జంబులు తత్సరోబ్జములమాడ్కిం బూన సీరానఁగన్. 201

ఉ. ఆనినదంబు మోక్షవివశాత్ముఁడు దక్షిణకర్ణదీర్ఘుం
టానినదంబురీతి విని నానెగు లింక హరింపవే దయా
ధీన యటంచు జక్కవలదీనరవంబునఁ దెల్పి మ్రొక్కఁగా
బూనెనొ! నాఁగ నక్రి కపిపుంగవుపాదము పట్టఁ బట్టినన్. 202

శా. ఏభాగ్యంబు ద్విజత్వ మొంది పరహింసేచ్ఛాచరత్వంబులీ
లాభివ్యాప్తి వహించు టంచు గడదోర్వీయం బోలునాదంతరే
ఖాభంగం బొనరించి తద్రహితభాగం బొందవేలా? రస
జ్ఞాభిఖ్యం దగునీకు నక్రకరణి జిహ్వానాడియుక్ ద్రెంచినన్. 203

చ. అడఁగఁగ మ్రింగఁబూన నసఘై దవకీల లతాగృహంబులో
నడరెడులీలఁ దజ్జలర మట్టె సొరన్ దన కెల్లఁ దక్కఁబో
యెడుకడి గాదు నా కనఁగ నెమ్ములు ప్రేవులతం డగల్వ బె
గ్గడిలి భరింపరానివెత గ్రమ్మినతోన విషంబు ద్రావినన్. 204

ఉ. తొట్టినసీటి కడ్డముగ ద్రొబ్బినప్రేవులముద్దమట్టిచేఁ
బెట్టినపొట్టివేలుపుగఁ బెన్గడుపన్ ఖురళిన్ ఋధాఖ్యకున్
బట్టగుజెట్టిగొట్టి మయిఁ బాటిలునెత్తురుచెమ్మమట్టితో
నట్టె కడిందిజెట్టివలె నాతఁడు వేల్వడ నక్రి యంతలోన్. 205

సీ. సరిప్రొద్దుకడ నెట్లు మెఱుఁగెక్కిఁ బరిపూర్ణచంద్రబింబముతోడ సారసములు
ఘన మెందుఁ గన మెట్లుగనుపట్టె శిఖిపింఛకలనతో మీఱుక్రొక్కారుమెఱుఁగు?
పండువెన్నెల గాయుపట్ల నెట్లు ప్రవింప కందమై చందురా లతిశయించె?
నరుణకాంతివిలాస మలవొందునెలవందు నడఁగ నెట్లు రహించె నుడుగణంబు?

తే. లని మహాద్భుతగతి మించ నర్హమైన, మొగము కన్నులు కొప్పు మై నగవు చెక్కు-
లడుగులు నఖంబు లఖిలమోహనత నినుప, నమ్మకరియప్పు డొకముద్దుగుమ్మ యయ్యె.

చ. అమితదినంబు లాసరసియందె వసించుటఁజేసి తద్విలా
సములె ఘటిల్లెనో యనఁగ జక్రవచన్నులు కల్వకన్నులున్
భ్రమరశిరోరుహంబులు తరంగవళుల్ బిసబాహు లొప్పఁగాఁ
గొమిరె చెలంగె రాహుముఖగోళము వాసినచంద్రరేఖ నాన్. 207

సీ. అరజాఱుపయ్యంటచెరఁగు వెన్కకుఁ దీసి బిగియ ముంగటిమోఁద బెరయఁ జెక్కి-
కరకంకణశ్రేణి కదియ ముత్తెపుఁగుట్టుఱవిక కైముంజేతికవల ద్రొబ్బి
యలిక మంటెడుముంగురులకెంపుబుగడలు చెవిచాయకడకొనఁ దవుల దువ్వి
మొదటిరూపముగన్నమురివంపు చెలువంపుగరువతనంబు మూర్ధ్వమున మాటి
తే. యడుగులట మెట్టకెందమ్ము లడరఁ జేయ, నొయ్యనొయ్యన పచ్చి యూయ్యపాద
ములు నిరీక్షోత్పలములఁబూజలు ఘటించి, కరములు మొగిడ్చినయో క్తిఁగలికివలికె.

మ. జయ సంసారమహాంధకారతరణీ! సౌవర్ణభూభృద్ధ్వ జీ!
జయ నానాగమతత్త్వభవ్యసరణీ! సద్భక్తచింతామణీ!
జయ దుష్టాసురజీవమారుతఘణీ! చంచత్ప్రతాపారణీ!
జయ సాధూత్తమచిత్తవారణసృణీ! శాఖామృగగ్రామణీ! 200

కందగర్భితశార్దూలవిక్రీడితము.—

నీ కే మ్రొక్కెదఁ బ్రోవు మున్నతకృపానిర్మాణదివ్యత్వటా
ఙ్కా! కాకుత్థ్సకులాగ్రగణ్యకరుణాకల్పా! యనల్పవ్రతా!
పాకారిప్రముఖస్తుతప్రతిభ! దుర్భావాఙ్కశిక్షైకద
క్షా! కోకాప్తరుచిప్రకార! గుణనిస్తారా! సమీరాత్మజా! 210

ఉ. ఎవ్వఁడు వార్ధితోడఁ దరియించె భవాంబుధి రామముద్రతో
నెవ్వఁడు యోగముద్ర ధరియించె నిశాచరరాట్పురంబుతో
నెవ్వడు కొంచెపుంబురి దహించి రహించె యశోవిభూతిచే
నవ్వి బుధాగ్రగణ్యు నిను నార్తశరణ్యు భజింతు పావనీ! 211

చ. జడగతికొగ్గి పంకమున సగ్గి దరాతిశయస్థితిక్రియం
పడి వడిసుళ్ళఁ బెల్లడరి భంగము వాయక యింతకాల మేఁ
బడినయవస్థ నీకరుణఁ బాసి నిమేషములో నిజాకృతిం
బడసితి నీవిచిత్రమహిమం బిఁక నే మని నే నుతించెదన్. 212

మ. అమృతోత్పాదికిసీరు చూపునటు లయ్యా! నీకు నే నొక్కకా
ర్యము సూచించెదఁ గాలనేమి కుహనాధ్యానస్థుఁ డై దుష్టస
త్త్వముతోఁ దానును బోనియాసరసిఁ జెందం జేసి మి మ్మిట్టిక
ష్టమతిం గెల్చి ప్రయాణమందుఁ డన నక్షీద్వేషణుం డి ట్లనున్. 213

క. కరివైరిమధ్య! నీవు మ,కరివైఖరి మొదటఁ బొలిచి క్రమ్మఱి బింబా
ధర వై గనిపించుట క,చ్చెరువయ్యెడు నొడువు మనినఁ జెలియిట్లనియెన్. 214

ధాన్యమాలి తనశాపవృత్తాంతమును హనుమంతునకుఁ జెప్పుట.

మ. కరుణాసాగర! నాయుదంత మరయంగా వింత రంభోర్వశీ
హరిణీముఖ్యసురాంగనల్ చెలులుగా యజ్వన్ మహాఘోరసం
గరముక్తాంగులు మేటికాముకులు గా గానాదివిద్యాసము
త్కరసంచాలిని ధాన్యమాలిని యనంగా మించుదివ్యాంగనన్. 215

క. కైలాసంబునఁ గంతే,కాలుం డొకనాఁడు ప్రమథగణములతోఁ బే
రోలగ మున్నెడ నేనా, మేళముతో నేఁగి మ్రొక్కి మృడునియనుజ్ఞన్. 216

సీ. కామసింహము గెల్వఁగల బిరు దనఁగ సింగపుతలాటపుసీలికాసె యెసఁగ
నడలభ్యసింపఁ జేరెడునంచకవఁబోలి యిరువంక ధవళచామరము లొలయ
నలికరేఖకుఁ బోల కళుకుమ్రొన్నెలలీల నెలవంకబావిలీ చలనమంద
నంగముల్ లోకమోహనము లంచు గణించుగరిమ శబ్దకళాసికలు చెలంగ

తే. హొయలు కప్రమునిరములయొఱపుతిరుపు
లాగు మైసరిబెళుకుపల్లటియుఁ గులుక
జక్కిణి నటించి నను మెచ్చి శంభుఁ డిచ్చె
మానితవిమాన మొక్కటి వానరేంద్ర! 217

ఆ. ఆవిమాన మెక్కి శివి మానక మేని
తావులన్నిదిశల నావరింప
నుచితగతుల మెలఁగు చొక్కనాఁ డీజలా
శయమునందుఁ గేళి సలుపువేళ. 218

క. రెండునయననులు మొగిచి ప్ర,చండతపోనిష్ఠ నుండుశాండిల్యమునీం
ద్రుండు జలరవము దనచెవి, నిండినఁ గనుఁ దెఱచి చూచి నివ్వెఱ దవులక్. 219

సీ. చరణముల్ గన రక్తి సంధిల్లఁ బ్రపదంబు లింతగాంచినఁగ్రియ లెల్ల మునిఁగె
జంఘ లన్వేషింప శరధినివ్మన మానె మిహి తొడల్ చూడ లో మెత్తవడియెఁ

బిఱుదు గన్గొన్న నిబ్బరపుటబ్బుర మబ్బెఁ గాను చూచినఁ దాల్మి లేనిదయ్యె
నాభి వీక్షింప డెందపుఁదమ్మి సుడివడె నార రసిన హరిధ్యాన ముడిఁగె
తే. వలిచనుంగవ దృష్టింప బలిసె మేలు
మొగము దర్శింపఁ గళ రేఁగె సొగసుకప్పుఁ
గొప్పుఁ దిలకింప బలుతమి గప్పుకొనియె
జటిలచక్రేశ్వరునకు నాశ్చర్యమొగను. 220

ఉ. చూచినచూపు ద్రిప్పుకొనుచొ ప్పతఁ డప్పుడు గానకున్నచో
నాచిగురాకుబాకుతురకాయన కో యని యూర్చి జాజినే
జాచెయిఁ బూచి వైచె మునిచంద్రునిచిత్తము ప్రయ్య నంతలో
రాచిలుకల్ రొదల్ గులుకురాయిడితెమ్మెరదొమ్మి గ్రమ్మినన్. 221

తే. జపతపంబులు చాలించి శాంతి డించి
తమకమున లేచి యడుగులు తడఁబడంగ
వడి నిగుడ మేను పులకింప వచ్చినిలిచి
పలికెఁ బలుకుల నునుఁదొట్రుపాటు గదుర. 222

మ. అడుగుల్ కెంజిగికుంకుమంబు ధర కియ్యక మేను బై లెల్లఁ బు
త్తడిసేయక నునుచూపు లెల్లెడల నిద్దాకల్వపూమేలుక
ట్లడరింపక నడయాడుమించువలె నొయ్యారంపులేఁబ్రాయపుం
బడుచా! మించఁ జరించఁ గాంచి భరియింపంజాల మన్నింపవే! 223

ఉ. సీముఖపూర్ణచంద్రకళ నిండిన మోహతమంబు గ్రమ్మె నీ
మైమెఱుఁ గావరింప నియమంపుమయూరము చిక్కి సీవళి
స్తోమతరంగముల్ వెలయఁ దోరపుఁ గాఁక జనించె నీదృగ
ద్ధామితలీలచే ధృతిమదాళి చలించె నిదేమె? కోమలీ! 224

చ. ఎలనగ వంకురింప మొగ మెత్తి కనుంగొనరాదొ మేనఁ గ్రొం
బులక లెసంగఁ బై నొరఁగి పొంకపుఁ జన్నొన లుచ్చిపాటిఁ గౌఁ
గిలి దయసేయరాదొ విడికెంపులకెంపు నడంపు మోవితే
నెల వడ దేర్పరాదొ దమి నిల్పఁగరాదొ వధూటి! నాయెడన్. 225

క. ఇప్పు డొకమాట చెప్పవె, తప్పక యోయొప్పులాఁడి తప్పనొడువులన్
నొప్పించెదొ నీమది రతి, కొప్పించెదొ నన్ను మరున కొప్పించెదవో. 226

క. అని తనఘనవర్తనమున, కనుచిత మగుపలుకు పలుకునమ్మునిమూర్ధ
న్యునిఁ గనుఁగొని వినయము నయ, మెనయ నిజం బావహిల్ల నే నిటులంటిన్. 227

తే. అమ్మ నేఁ జెల్ల మునినాథ మిమ్ముపంటి
పెద్దలకు నింతవలవంత పెరిమ యగునె?
యల్పసుఖ మింతే యింత లేదనక యింత
పాలుమాలినఁ దప మెల్లఁ దూలిపోఁదె? 228

శా. అంతర్నాదసుఖంబుకంటె ఘనమే? యయ్యో! రటత్కింకణీ
క్రాంతక్వాణఝరీనినూపురమణీకాంచీరవప్రస్ఫుర
త్కాంతాకంతురణోజ్వలన్మణిత మాకర్ణింప నేలయ్య? వి
భ్రాంతిం జెందెద రింతమాత్రకె ముసీంద్రా! యన్న నాతం డనున్. 229

సీ. సుదతి! నీనెమ్మోము చూచినంతనె కల్గె ద్విజరాజదర్శనోద్వేలఫలము
కలికి! నీచిఱునవ్వు గనినయంత ఘటిల్లెఁ జంద్రికావిభవవీక్షాఫలంబు
వనిత! నీమోవి గాంచినయంత జేకూరె నరుణబింబాలోకనాతిఫలము
చెలువ! నీకంఠ మీక్షించినంతఁ బొసంగెఁ బరమశంఖనిరీక్షఁ బ్రబలుఫలము
తే. అతివ! నీయూరు దర్శించినంత దొరకె నీలవర్ణ విలోకనిర్మిద్రఫలము
తరుణి! మఱియింతకంటెను దపము చేసి, యేను బ్రాపింపఁగలఫలంబేమి చెపుమ? 230

క. వాతెఱ ఫలంబు చెక్కులు, నాతిరొ! లవలీదళములు నాభి సర మురో
జాతములు గిరులు నై తగ, నేతెఱఁగునఁ దపసి వదలు నిన్నియుఁ గనియున్. 231

ఉ. అట్టిటు మాటలాడి విరహాంబుధి ముంచక నన్ను నీదుచ
న్గట్టులఁ జేర్చుకొమ్మనుచు గ్రక్కునఁ బైఁబడి రా జటీంద్ర! హా!
ముట్టకు మే రజస్వలను మూఁడుదినంబులదాఁక దాళుకొ
మ్మెట్టులనైన మీఁద ఘటియించెద నీపదసేవ నావుడున్. 232

క. మొగ మింతై వగవింతై, తగవు దలఁచి నిలిచి యెటులు దమినిలుపుదునే?
మగువా! మూడుదినంబులు, దగవా? ఖగవాహసుతునిఠాటికిఁ ద్రోయన్. 233

చ. అలరుకటారిమన్నెదొరయాయుధశాల సమీర మల్లసం
కులఖురళీస్థలంబు మదకోకిలషట్పదరాజకీరమం
డలి బెడిదంపుమ్రోఁతలకొటారు వనం బెటులొంటి నిల్వఁగాఁ
గలఁ డొకబ్రాహ్మణుం డనక కామిని! యేమని పాసిపోయెదే? 234

ఉ. నీరహిఁ బల్కుచిల్కలకు నీనునుఁగొ ప్పన నొప్పతేటికిన్
నీరుచిరాంగవాసనల నెక్కొనుగాలికిఁ గొంతయోర్చెద
న్వేరెవరాకుగాక తరుణీ దివసత్రయిఁ సన్నఁ దానమై
మేర దలంచి రాఁ దగుసుమీ యని యమ్ముని యెట్టకేలకున్, 235

తే. ఒప్పుకొని వల్మ ఱును జెప్పి యొకవిధమున, నవలి కేఁగిన నతనిమోహంపుఁగోర్కి-
కియ్యకొని వచ్చుదానవై యేను గంధ, మాదనాద్రికిఁజనియున్న మానియచట.236

మ. మరుక్రూరాస్త్రభయాస్తిఁ గుంజము సొరక మత్తాళి మల్లాతిదు
స్తరహల్లోహలశబ్దమం దడర సంతాపించి చూతంబు డా
య రటతోక్కిలపజ్జుక్క లాడ వెత సేయక నిల్వశంకించి వెం
బఱివిత్తై నలువంకలక ముని స్మరాపస్మారలోలాత్ముఁ డై. 237

మ. అవలక షట్పదఝంకృతుల్ దొరయునో యక భీతి నంతర్మద
శ్రవణం బొల్లఁడు వెన్నెలల్ వెలయు నక శంకన్ స్వనాసాగ్రదృ
ష్టి విరాజిల్లఁడు చంద్రుపే రెసఁగు నక చింతాస్థితిక రాజయో
గవిధం బూనఁడు గామ్పుఁ బట్టఁడు మదాకారంబె చింతించుచుక. 238

ఉ. చందనగంధవాహశిశుసంచలదంచితచూతపల్లవా
స్తిం దగుకోకిలంబురొద బిట్టడరక దనుఁ బిల్చెనో యటం
చందుల కేఁగి చూచి మరుఁ డంది వెసక జళిపించువాలురీ
తిం దిలకించి హా గుణవతీ! యిఁక నెప్పుడు పిల్తువే యనుక. 239

ఉ. కొ ప్పాకచేతఁ బట్టి తళుకుక నునుఁజెక్కిలి నొక్కి తేనియల్
చిప్పిలుమోవి పంటఁ దగిలించుక సీత్కృతి నింపఁ గెంపులం
గప్పి కవుంగిలించుకొనుగాఢత మున్నుగ నీవి వీడగా
ముప్పిరిగొన్న మోహమున ముద్దియఁ గూడి సుఖించు టెన్నఁడో. 240

క. అని పలికినదే పలుకుచుఁ, జనియెడకె చనుచుఁ గనినచక్కెయె గనుచుక
దినములు మూఁడెటుపలెఁ జను, ననువనటక మాని దలఁక నమ్మొదటినిశక. 241

చంద్రోదయవర్ణనము.

సీ. నిశ చకోరద్విజనికరంబునకు నిద్డకెంపుటక్షితలపొన్నిన్నె యనఁగ
సమయబాలుఁడు వైవ నమరుక్రొంబచ్చెనఁ గడు హెచ్చుగొడుగుబొంగర మనంగ
గగనవాణీవధూకంఠభాగంబునఁ బొలుపుమీఱినతాలిబొ ట్టనంగ
హరశిరోరుహసంగ యగుగంగలో నొప్పుకమనీయనవ్యకోకనద మనఁగ
తే. జంద్రుఁ డుదయించ వెన్నెలల్ జగతిమించ, నప్పు డప్పర్వతంబుపై నలరుతావి
బుగులుకొనునొక్కపచ్చరాజగతి నుండి, తాయిగా నేను గానంబు సేయువేళ. 242
ఉ. అచ్చటి కేఁగుదెంచినదశాననుఁ డంతయు నాలకించి యే
యచ్చరమచ్చెకంటియొ గదా! యని మెచ్చి మదగ్రభూమికిక

నచ్చి జగత్త్రయిన్ గెలిచి వచ్చినన విరివిల్తుఁ డమ్ములన్
గ్రుచ్చి జయించె నింకఁ గయికొ మ్మని నెట్టనఁ జెట్ట వట్టినన్. 243

తే. దీనమానస నై పరాధీన నగుట,యును రజస్వల ననియు నాతనికిఁ దెలుప
వేశ్య కెక్కడిపరతంత్రవృత్తి? యదియుఁ,గాక పుష్పిణి వగుటసౌఖ్యంబె యనుచు.

చ. బలిమి భుజామృణాళములు పట్టి పయంట దెమల్చి గబ్బిగు
బ్బ లలమి మోనికెంజిగురు పల్లాన లంటఁగ నజ్జునజ్జుగాఁ
బలుమఱు నొక్కి పేరురముపై మృదులాంగముఁ జేర్చి మోహ మ
గ్గలమయి యున్కి నింగితము గాంచక మించి రమించి నొంచినన్. 245

తే. అంతలోపల నతికాయుఁ డనుకుమారుఁ
డుదయ మొందిన సుతుఁ గొంచు ముదముఁ జెంది
యతఁడు సనియెఁ ద్రిరాత్రంబు లైనఁ దాన
మేను గావించి మునిఁ జేర నేఁగుదేర. 246

ఉ. వాఁడినమేను నజ్జయినవాతెఱియన్ గడువిన్నఁబాటుతోఁ
గూడిననెమ్మెయమ్ము పడకున్నడ లంతకు మున్న తెల్పనా
జాడ యెఱింగి నెమ్మదిపొసంగక రాగము కన్నులందుఁ దో
డ్తోడ నెసంగ నజ్జటిలధూర్జటి పల్కె రదాళి గీటుచున్. 147

ఉ. ఏను వరించియున్నతమి యించుక గాంచక కొంచ కెంచ కె
వ్వానికి జవ్వనం బొసఁగి వచ్చితివే? మటుమాయలాఁడి! యే
హీనుఁడు నన్నుఁ జేకొనక యింత యకృత్యము చేసె నయ్యయో!
యేనియమంబు వేశ్యకన కేటికిఁ జేసితిఁ? గాంక్ష నీయెడన్. 248

ఉ. చిత్తము వంచుటో హరి భజించుటొ బంధము లూడ్వ ధైర్యపుం
గత్తి భరించుటో నియతి గైకొని మించుటొ యాత్మ గాంచుటో
చిత్తజరోగముల్ పెనుచు సీ కసుమాలపుఁదోలుబొమ్మతో
హత్తుట లేమి? పొమ్మన కహమ్ములు మూఁడు వితా క్రమించితిన్. 249

తే. ఒకనితో మాటలాడి వేఱొకనిఁ గూడి
యొకనిమనసున నెంచి యొండొకని నొంచి
యెవ్వనికి మర్మమానిమి కెల్ల మొదలఁ
బుట్టఁగాఁ బుట్టినవిగావె యిట్టివగలు. 25

ఉ. కాయము చూత మన్న నతికష్టము నెమ్మది యన్న వక్రభా
వాయతనంబు మోహగుణ మున్నను జంచలచంచలాలతా

ప్రాయము గ్రామ్యధర్మసుఖ మన్నను స్వల్ప మనేకదోషనిం
దాయుత మింతె కాక కలదా? సుఖమింతులయం దొకింతయున్. 251

శా. శీలక్ష్మాధరవజ్రధారలు దయాసింధూజ్జ్వలద్వాడబ
జ్వాలల్ లోభమృషాభిమానమదహింసాజన్మభూముల్ వృథా
కాలక్షేపవిధాదికారణలు జాగ్రత్కీర్తిబాలాని ల
వ్యాళస్త్రీలు వివేకపాకసుకృతవ్యాపారసారంగశా
ర్దూలల్ కొమ్మలు వీరినమ్ముమురె సాధుశ్రేష్ఠు లెప్పట్టునన్. 252

ఉ. కామిని! నిన్ను సాధనముగాఁ గొని కామునకోటి గెల్చిన
కామునిటెక్కపుండెఱఁగుఁ గాంచి విచారము డించి నక్రి వై
యీ మెయిఁ బాసి యుండు మిల నేను వరించినసిన్ను బల్మిమైఁ
గామశరార్తిఁ గైకొనినకష్టుఁడు కామినివంకనే చెడున్. 253

ఉ. తప్పదు పొమ్మటన్నఁ బరితాపము శాపముఁ గ్రమ్మఁ గన్నులన్
జిప్పిలుశోకబాష్పములచే జడదారికిఁ బాద్య మిచ్చి యీ
తప్పు ఘటిల్లె నక్రటిలదైత్యబలాత్కృతివంక నింక నా
యెప్పటిరూప మెప్పుడు వహింపఁగలానొ వచింపరే యనన్. 254

ఉ. ఆమునిరాజు క్రమ్మఱి దయార్ద్రమతిన్ ననుఁ జూచి "సిద్ధసా
ధ్యామరయక్షకిన్నరముఖార్తిహరమోపహృతిక్రియామహో
ధాముఁడు వాయునందనుఁడు దాశరథిప్రియుఁ డిందు వచ్చి నీ
బాము హరించి పోవు"నని పల్కు చనెన్ వినవే గుణాంబుధీ! 255

ఉ. ఒక్కొకచోఁగదా మకరికోజ్జ్వలతల్ వహియింతు రెక్కడన్
జక్కెరబొమ్మ లా గతి పొసంగక తాపసశాపసంగతిన్
గ్రక్కునఁ గోమలాంగ మటి కర్కశదేహము గల్గె నంతలో
నెక్కడఁ బోయెనో గుణము లే నెఱుఁగన్ మకరిత్వ మొందితిన్. 256

శా. శాండిల్యుండు గణించినట్ల తెలిసెన్ స్వామీ! భవద్విక్రమా
ఖండప్రాభవ మాఁడుదానఁ బొగడంగా నేర నేఁబోయెదం
దండం బాశ్రితరక్షణప్రవణ! మీదాసిం దయాదృష్టిఁ జూ
డుండీ యంచు విమాన మెక్కుకొని వీడొక్కన్నం గపిస్వామియున్. 257

మ. తనలోఁ జేరి త్రిలోకభీకరమహోదర్పంబునం బేర్చిన
క్రిని జక్కాడినఁ దత్సరఃకమలభృంగీనాదసంపత్తి దీ

వన గావించి ప్రఫుల్లకైరవరజోవ్యాసక్తహేవాకమో
హనమందానిలయు!క్తి గందవొడిపై కర్పింప మోదించుచున్. 258

తే. కపటమునివేషమున నున్నకాలనేమి, నపుడె వైవస్వతునిపీటి కతిథిఁ జేసి
కహకహార్భటినభోమార్గమున కెగసి, యతిజవంబున ద్రోణపర్వతముఁ జేరి. 259

మ. రతనంపుంజిగినించుకూటములు మీఱం జండవేదండవి
శ్రుతగంధర్వసమృద్ధి వర్ధిలఁ దృణజ్యోతిర్లతాదీపికా
తతి నల్వంకలఁ దోఁప సాను లిరవొందఁ గహ్వారఁ బొప్పారఁగా
క్షితిభృత్సంజ్ఞ నిజంబు సేయుశిఖరిఁ కీర్తించె సౌమ్యస్థితిఁ. 260

ఉ. ఓనగచక్రవర్తి! సుగుణోర్జితకీర్తి! జగద్ధితంబు రా
మానుజుప్రాణరక్షకుఁ ద్వదౌషధముల్ గనిపింపు మన్న స
స్థాన మెఱుంగ కగ్గిరి ప్రమత్తకఁ జెందెఁ గఠోరగహ్వరం
బూనెడుగట్టువాయములు మృదూక్తిస్వభావము ప్రూన నేర్తురే. 261

వ. ఇత్తెఱంగున మొఱకుఁదనంబున సరకుగొనని కఱకుమలం జుఱుకుచుఱుకునం
గనుంగొని. 162

చ. అడరి ధరాధురంధరుల నందఱఁ దాల్చుమహాఫణీంద్రుఁడే
పుడమి సుమిత్రపట్టి యయి పుట్టి సురద్విషదగ్రగణ్యచేఁ
బడి యటు లున్నవాఁ డతఁడు ప్రాణము లొందఁగ మందు లిమ్మటం
చడిగిన మేల్ దలంచికొనవైతి కృతఘ్నత భూధరాధమా! 263

సీ. పలుధాతురాగదంభమున నెప్పుడుఁ గిన్కచేబలె మోమెట్టి చేసికొనుట
పలుకూటములఁ గూడి పరవంశదహనసంపత్తి నొక్కొక్కచోటఁ బ్రబ్బికొనుట
బహుగనుల్ గొనియుఁ దుర్భరతచే ద్విరసనప్రాప్తి నెత్తములసొం పందుకొనుట
పాదంబు సాను లెప్పటికిఁ జెందిన శృంగమిషమున మిన్నంది మెండుకొనుట
తే. నీకు నైజంబు లివి యెల్ల నేఁ డడంతు, చూడు నన్నని పవమానసూనుఁ డడరి
చండదోర్దండలీల నక్కొండదండ, దండధరుఁ జెండుచండీశుదండి నిండి. 264

స్రగ్ధర.—
పంచాస్యధ్వానశంక బ్రమదకరిఘటల్ పర్వ లెత్తం దటోర్వీం
జంచద్విద్యాధరస్త్రీజనముపతులు మెచ్చంగ హాహాశ్లేషముల్ గ
ల్పించఁ దగ బ్రోచువారిఁ బెదరి కుధరమే! పిల్చినోనా గుహల్ ఘో
షించఁ గర్జించి తమ్మిం జెనయుకరిగతిఁ శ్రీహనూమంతుఁ డంతఁ. 265

చ. పదహతిఁ జుట్లపాదములు భగ్నము లై చన మందరంబుచు
ట్టొదవినసర్వరాజుతెఱఁ గొప్పఁగ వాలము గట్టుచుట్టుఁ జు
ట్టి దిటవువాపుటఁ గిరి కడిందివెతం గనుబొప్పవైఖరిఁ
బొదలి ఝరంబు లెల్లెడలఁ బోవఁ బెకల్చి వహించి పోవఁగఁ. 266

శా. గంధర్వుల్ పదుమూఁడుకోటులు మహోగ్రక్రోధరక్తాస్యు లై
సింధూదగ్రగభీరఘోషముల నాశేషించి యిక్కొండ గ
ర్వాంధత్వమునఁ గొంచు నెం దరిగెదం చగ్గంధవాహోత్తమున్
గంధేభంబు నెదుర్చుదోమగమిజోకఁ వీఁకమ్మెఁదాఁకినఁ. 267

మ. పదివేలర్కులరూపుఁ జూపెడుప్రతాపస్ఫూర్తి వర్తిల్లఁ ద
న్మదజాంబాల మడంచుఘోరకరచండవ్యాప్తి శస్త్రాదిగా
ఖదశోద్భూతతమిస్రముల్ విరియఁ గ్రీడఁ వాల మల్లార్చి పె
ల్లదరం గొంతులఁ జుట్టి మింటి కెగవేయఁ వారు భీతాత్ము లై. 268

చ. తునిసినకాలుచేతులును దోరపునెత్తుటఁ దోఁగుమేనులుఁ
ఘనపదతాడనంబుల వకావక లైన యురంబులూని యో
వనచరనాథ! నిఁ దొడర వచ్చినవేరము గాని కొండఁ గై
కొని చను మింక దీనులము కోపము నిల్పకు మంచు మ్రొక్కినఁ. 269

ఉ. ఆదరదృష్టి వారిఁ గని యక్కపిరాజు భుజాగ్రపీఠిపైఁ
బాదుగ నిల్పికొన్నగిరి భాసురసానుతటీచిరత్నర
త్నోన్నతకాంతు లంధతిమిరోద్ధతి మాన్చి పదంబు సూప రా
నాదట మాల్యవంతుఁడు దశాననుపంపున శౌర్యవంతుఁ డై. 270

క. మేటినిశాటులు దశశత,కోటులు గొలువంగఁ బరఁగుకుంతక్షురికా
ద్యాటము మీటుగ నక్కపి,జూటునఁ గని ధాటి కెడరి శూరతఁ బలికెఁ. 271

శా. ఓరీ వానర! సత్వరంబు గల దం చూహించియో యిట్లుప
ల్లారఁ మందులగట్టుఁ దెచ్చె దిఁక నేలా పేర్మి నాముందరఁ
బోరా.దీశ్వరకేశవాదులకు నంభోరాశి నీశైలముం
బాఱఁ వైచినఁ బోవనిచ్చెదను నిఁ బ్రాణంబుతో నావుడుఁ. 272

శా. ఆరామక్షితినాథుబంటు నిడుతోఁ కల్లార్చి యేమంటివో
రీ రాత్రించర! గట్టుమా ఱిపుదు వార్థిం దావకీయాంగమే
పాఱఁ వైచెద బంటువై నిలువు నీపాలింటికాలుండ నే
నే రా యంచుఁ బ్రదీప్తపావకశిఖల్ నేత్రంబులం జూపినఁ. 273

ఉ. బింకపుమాటలాడి వెఱపించి పనాటుఁడు పాఱఁజూచె రం
డింక నికాటులార! చననియ్యక పట్టుఁడు గట్టుఁ డంచు ని
శ్శంకత మాల్యవంతుఁ డనఁ జక్రశరాసనముఖ్యసాధనా
లంకృతహస్తు లై కపిలలామని దాఁకి సురారు లీసునన్. 274

శా. దేహచ్ఛాయలఁ జీఁకటుల్ బలియ నుద్రేకించి శస్త్రాస్త్రసం
దోహంబుల్ నిబిడంబుగాఁ గురిసి రోధోభేదిధిక్కారగ
ర్జాహుంకారము లంకురింపఁ గన లెచ్చన్ దీర్ఘవాలంబుచే
నాహేతిప్రముఖాయుధచ్ఛటలు మాయం జేసి యమ్మేటియున్. 275

సీ. విమతభుజాభుజంగమగర్వతమ మార్చుతఱిఁ బతంగవరప్రతాప మంది
యహితోత్తమాంగశృంగాదికముల గెల్చువేళ ధృతాశనిలీలఁ జెలఁగి
పరనైకనాళీకబహుళహేతు లడంచునెడ ఘనప్రబలత్వ మెఱుకపఱిచి
విద్విషత్పురసముద్వేలలీలలు మాన్చుచోట నుగ్రసమగ్రధాటి నాటి

తే. మూఁక నెల్లను నిశ్శేషముగ వధించి, దండి చూపినమాల్యవంతుండు గినిసి
కార్ముకమునారి సారించి ఖరశరములు, ఘనము నిర్ఘాతతతి నీనుకరణిఁ గురియ. 276

ఉ. అన్నియు వాలహస్తచటులానిలశక్తి శరాఖ్య సిక్కఁ మొం
దన్నడుమన్ దళించియు రణంబునఁ దార్క్ష్యుఁడు పాఁపతున్కఁ దాఁ
దన్నెడుచెన్ననన్ దనువుఁ దన్నిన మందులగట్టు గొన్న వి
ద్వన్నతు గిట్టి బెట్టుగదవైవ నురస్థలి దాఁకి నుగ్గుగాన్. 247

శా. చేతూలంబు దళించి వైచిన ఘృతాశజ్వాలికాభీలమై
రాతూరాగ్రణికేలఁ దట్టి దిగజాఱి ఖడ్గ మంకించి యూ
కాశం బంటినమంట నొంటిముదిరాకాసిన్ సునాసీరము
ఖ్యాశాధీశులు మెచ్చఁ బార్ష్ణిహతి డయ్యంజేసెఁ గయ్యంబునన్. 278

శా. ఆలో మార్ఖిలి తేఱి వైరిపయిరా నక్షారి తక్కంతమన్
వాలాగ్రంబునఁ జుట్టి వార్ధిఁ బడవైవం గూలి దుష్కర్తృజం
బౌలంబుంబలెఁ బంక మంగ మెనయన్ భంగంబునం దూలి పా
తాళద్వారముఁ బట్టి యట్టె సనియెన్ దర్శించుదివ్యుల్ నగన్. 279

శా. జేజేరాజులు పూలవానలు ప్రవర్షింపన్ మహోత్కర్షహ
ర్షాజేయుండయి యేఁగుదెంచి నిజబాహాగ్రాచలాధిత్యకా
భూజాతౌషధయుక్తి లక్ష్మణునసుస్ఫూర్తుల్ గనంజేసె న
య్యాజేయుం డనుజప్రదాయి యని డాయం బిల్చి నెయ్యంబునన్. 280

మ. రవివంశం బనుపైరు మత్సహజమూర్ఛాకుత్సితావగ్రహా
ప్తి వికాసం బఱవోవ నీవు ఘనరీతిన్ భీతిం బోకార్పం బూ
ర్వవిధిన్ వృద్ధిపహించె నింకఁ బ్రతికారం బేది? నాచిత్తమే
భవదాయత్త మటంచుఁ గౌఁగిటను సంభావించి దీవించినన్. 281

ఉ. అద్రిచరాధినాథులముదశ్రుజలంబులతో సుధాశిక
ల్పద్రుమపుష్పవర్షము లపారములై కురియన్ నిశాచరా
చ్ఛిద్రభుజాప్రతాపశిఖి శీతతఁ జెందఁ దదీయకీర్తిదీ
వ్యద్రుచిహంస మేఁగె దివియం దమరీశిఖినృత్యముం దగన్. 282

సీ. పడియున్నసౌమిత్రి ప్రాణంబు క్రమ్మఱఁ బూన్ప మందులు దేరఁబూనుమైత్రి
పూని వార్ధిద్వీపభూము లన్నియుఁ దాఁటి ఋణములుగ గిరిఁ జేరఁ జనెడుజవము
చని నుండలొనఁగూర్పు మని వేఁడినను గొండ యీకున్నఁ బెకలించి యెత్తుకఁడిమి
యెత్తి తద్రక్షకు లెంపఱిడ్డము సొచ్చి దురము చేసిన వారిఁ దునుము తెగువ
తే. తునిమి తెరువున నేవిఘ్నమును బొరయక, వచ్చిప్రతికించి యచ్చటివారిలోన
నొక్కరుం డయి గమకింప కున్నమహిమ,హనుమయెడఁగాకయితరులయందుగలదే? 283

మ. సమరాభీలుఁ డతండు శైలము యథాస్థానంబునం దుంచఁగాఁ
గమియింపం దశకంఠుఁ డంపఁ బటుసంగ్రామస్పృహన్ స్థూలజం
ఘమహాదంష్ట్రమహోదరాద్యసురసంఘాతంబు మారొక్కచో
నమితాహంకృతి నవ్వి రాత్రిచరులారా! నిల్వుఁడం చుద్ధతిన్. 284

చ. శిరములు ద్రుంచి కంఠములు చించి కరంబులు ద్రుంచి శస్త్రముల్
శరములు నొంచి మించి నిమిషంబున సేన నడంచి యమ్మహో
దరముఖసైనికాగ్రణుల దక్షిణదిక్పలిఁ జూడఁ బంచి త
ద్ధరి నలచోట డించి చనుదెంచి రఘూద్వహుఁ గాంచి రంజిలన్. 285

సీ. వానరావళికెల్ల వజ్రంపుఁగోటయై వలనొంది నెవ్వానివాలవల్లి
పరగు నెవ్వని పెంపు పాతాళలంకేశముషితరాఘవబంధమోక్ష మగుచు
నెల్ల వేల్పులకీర్తి లీక్షింప నెవ్వానిసామర్థ్యమున శతాంశంబుఁబోల
వెవ్వానికనుదోయి కిసుమంత మశక మై కనిపించుఁ గఱకురక్కసికులంబు
తే. లట్టిజగజెట్టి గాడుపుపట్టి గట్టి
దిట్టతన మిట్టి దని మాటఁ బట్టుకొలుప
నెట్టివారికి బెట్టు నే నెట్టు లనఁగ
నెట్టుకొనుహేడ్క వినిశ్రోత యిట్టు లనియె. 286

క. పాతాళలంకరాక్షసు, చేతం బట్టువడి రెట్లు శ్రీరఘువర్యుల్
వాతూలసూతి యిరువుర, నేతెఱఁగునఁ దెచ్చెఁ దెలుపవే యని యడుగన్. 287

మ. శరసంధారణ! ధారణప్రియమనస్సద్వాస! సద్వాసవా
సిరమాహృద్యశ! హృద్యశర్వనుత శ్రీసార! శ్రీసారసే
శ్వరతావాహన! గాహనప్రముఖతీవ్ర త్యాగ! ప్రత్యాగమో
త్కరబృందారక! దారకత్వకృతయోఘన్యాయ ఘన్యాయనా! 288

క. సారంగహరణ మునిజన, సారంగఘనాంగ! జనకజాహృన్నలినీ
సారంగ! దశముఖాసుర, సారంగవిభంగకార్యశౌర్యపృగేంద్రా! 289

కవిరాజవిరాజితము.—

ప్రణుతసనందన! బంధురనందనపాలకనందనసేత్రభిదా
చణ! శరపన్నగ! సాధువిపన్నగశక్ర! ప్రపన్నగణప్రమనా!
గణుతివికస్వర! కంధ్యధికస్వర! కంటకకస్వరధీశమనో
వ్రణపరిహార! కరప్రవిహారకరాజితహార! కళాచతురా!

గద్య. ఇది శ్రీమదంజనాతనయచమత్కారసలసత్కటాక్షవీక్షాప్రాభవ్యసంప్రాప్తకవిత్వవిద్యా
వధానసగుణనిర్గుణ ధ్యానవాసనా నిధానమానసవిసపుష్ప పుష్పగిర్యప్పనార్య
కుమార సమాశ్రితబుధాచారగురుజనవిధేయవిష్ణునామధేయప్రణీతంబైన సమీర
కుమారవిజయం బనుమహాప్రబంధంబునందు గుణవర్ణనంబును రామసుగ్రీవసంధానం
బును సముద్రలంఘనంబును సీతాసందర్శనంబును రావణసంభాషణంబును రఘువీర
దర్శనంబును రామచంద్రునకు విభీషణుఁ గానుపించుటయు సేతుబంధనంబును
ధూమ్రాక్షాదిరాక్షసశిక్షయు మకరిశాపమోక్షణంబును లక్ష్మణప్రాణదానంబును
నన్నది తృతీయాశ్వాసము.

చతుర్థాశ్వాసము.



ధర! రుచిదూరితధా
రాధర! ధరణీసుతావిరాజీసుధాధా
రాధర! పరమాదరధా
రాధర! ధైర్యాభిరామ! రఘుకులరామా! 1

తే. అవధరింపుము భూతదయాగరిష్ఠుఁ
డగువసిష్ఠుం డనియె గౌతమాత్మజునకు
విను శతానంద! యక్ష్వాకువీరుఁ డవల
సంఘటించినకార్య మాశ్చర్యముగను. 2

ఉ. రావణుఁ డాంజనేయునిపరాక్రమముఁ రఘురాముఁ శూరబా
ణావళియుం దలంచి భయ మంది నిజాన్వయనాశ మెంచి చిం
తావిలుఁ డై జయంబున కుపాయము గన్గొని నాగలోకలం
కావిభుమాయదాఁ జేలికానిఁ దలంచిన వాఁడు వచ్చినన్. 3

క. శతాక్షలోచితవార్తల, సత్కార మొనర్చి రామజనపతి దన కా
పత్కారి యగుట రాత్రిచ,రోత్కర మిార్లుటయు నొడివి యుడుకుచుఁ బలికెన్.

క. నాపయిని వానరబలం, బేపొందఁగ నిన్నువంటిసిాతశీలుఁడు మా
యోపాయజ్ఞుఁడు గలిగియుఁ, జూపెట్టుక యుండుటకునె సుప్రత యరుదుర్. 5

క. లంకేశుతోఁ రసాతల,లంకేశుఁ డడెంతపని చలంబున నరులన్
గొంకక గొని చని నాపురి,కంకాళికిఁ బలి యొనర్తుఁ గనుఁగొను మనుచున్. 6

ఉ. అప్పుడె వచ్చి యవ్వెడు గహంక్రియతోఁ దనపూన్కి పత్నికిన్
జెప్పిన నప్పయోజముఖి జిహ్వ దడంబడఁ బ్రాణనాథ యీ
చొప్పున కొప్పి రాఁదగునె? చొప్పడునే పెఱవారిమాటలం
గప్పిననేర్పునం జని జగత్పతి రామునిమాయఁ గప్పఁగాన్. 7

శా. సాధింపం దరమే రఘూత్తముని దవ్వన్మంత్రియై భృత్యుఁడై
మేధాశాలి జగత్త్రయైకనుతగాంభీర్యుండు ఖండేందుభృ
ద్వ్యోమముఖ్యబుధేంద్ర దత్తవరవర్ధిష్ణుప్రభావుండు సం
బోధాంభోధిమహాబ్జమిత్రుఁడు మరుత్పుత్రుండు వర్ధిల్లఁగన్. 8

క. ఆతఁడు వానరమాత్రుఁడై, యాత్తప్రశత్రుకులజైత్రుఁడఘటనఘటనా
స్వాతంత్ర్యశుభచరిత్రుఁడు, నీతరమా? యవనినందొడరి నిలువఁగఁ బోరన్. 9

సీ. కపటంపుజడదారిగతిఁ బూని యతనిచేఁ గడతేఱఁడే? నిన్న కాలనేమి
ప్రతిఘటింపఁగ నున్నబలుతోఁక వడి నొచ్చి సురుఁగఁడే మాల్యవత్సరవిరోధి
కామరూపము లూని గమకించి రణకేళి స్థూలజంఘూదులు దూలిపోరె?
చేకొండ విడు మంచుఁ జిత్రసేనాదికుల్ బవరంబులోఁ బడ్డపాటు వినమె?

తే. అక్షధూమ్రాక్షదేవాంతకాదిదుష్ట, దైత్యవిధ్వంసనోద్ధురౌద్ధతి యెఱుఁగవె?
కనియు వినియును జిచ్ఛిఁ గట్ట నేల? చుట్టములకీడు పైఁ బూని గిట్ట నేల? 10

శా. ఆధూమ్రాక్షవిరోధి బాల్యమున బాలార్కుండు జంభాసుహృ
త్సౌధాగ్రస్ఫుటహైమకుంభనిభ మించన్ బింబబుద్ధిన్ నభో
వీథిం బోయి దినేంద్రునిం బొదువఁగా వీక్షించి రాహుగ్రహం
బాధిం జెంది పయోజసంభవున కయ్యాశ్చర్యముం జెల్వినన్. 11

మ. విని రోషించి కపాయితాక్షుఁడయి భావిబ్రహ్మపై బ్రహ్మయున్
దనదివ్యాస్త్రముఁ బూనఁగా నదియు నుద్యత్కోటిమార్తాండలం
ఘనజంఘాలయుగాంతదీర్ఘతరనిర్ఘాతచ్ఛటాభీలని
స్వనభేద్యద్రుహిణాండభాండఘటనాసన్నస్వతంత్రేశమై. 12

చ. కఱకఱ మండుచుం బొదువఁ గన్గొని మారుతసూతి వాలముల్
బిఱబిఱ ద్రిప్పి కొట్టుటయు బెండయి తచ్ఛిరముల్ బెళాలునన్
విఱిగిన జంభవైరిముఖదివ్యులు బాలుర కిట్టిబెట్టిదం
బిరువుగ నెచ్చటం గలుగునే? యని కోయనియార్చి యుగ్రతన్. 13

క. బవరంబున కరుదెంచినఁ, జవిరెం దంభోళికర్కశం బగుతోఁకన్
దివిజులు బెగడఁగ నంజన, జవమునఁ బఱతెంచి పలికె శక్రాదులతోన్. 14

క. చిన్నశిశువు పసిపాపఁడు, కన్నులు దెఱవండు చక్కఁగా బవరము ము
న్నెన్నఁడెఱుఁగం డనిచన, కిన్నిసువుం బొదువఁ జేతు లెట్లాడెనొకో? 15

ఆ. పాలపాపఁ డగుట బాలభానునిఁ జూచి, పం డటంచు వచ్చి పట్టికొనినఁ
బట్టి బట్టి యుగ్గు పెట్టి పోరాఁపక, నిట్టు అట్టు సేయ నేల? యనిన. 16

మ. పరమేష్ఠిప్రముఖామరేశు లనిలోఁ బద్మాక్షి! నీపుత్రతోఁ
దరమే? పో రొసరింప మాదృశులకున్ ధాత్రీశుగస్తంభనో
ద్ధురదోస్తంభవిజృంభణోగ్రుఁడు సమర్థుం డౌట నీమేటికిన్
బరుఁడై మీ యెమువీరుఁ డెవ్వఁ డని సంభావించి రాసాటికిన్. 17

ఉ. మాటలు వేయు నేల? హరుమంతు మహాబలవంతునిన్నిరా :
ఘాటపటుప్రతాపశిఖి గ్రమ్మిన నీవెడమాయ లాయెడు
బాటి వహించునే? యిఁక పై నుఱుకం జను టేటిధాటి?యి
ప్పాటి ఋపాటకోటికిని పాటము గాటముగా ఘటిల్లదే? 18

క. చిత్తేశ! నాప్రియోక్తులు, చిత్తములో హత్తికొనుము శ్రీమారుతిపై
బత్తి గనుము బహుసుఖసం,పత్తి మనుము నీ వటుంచుఁ బడఁతుక దెలుపన్. 19

క. అలదోషాచరుఁ డను ని,శ్చలదోర్బలశాలిఁ దొడరఁ జనిన నెటులు గాఁ
గలదొ యని వెఱవవల దో, జలదోపమవేణి! నామశౌర్య మెఱుఁగవే? 20

క. అని పలికె నంత నిక్కడఁ, దనమగనికి సరమ యవ్విధము చారులచే
వినిపింప విని విభీషణుఁ, డనిలజుకడ కేఁగ దెంచి యపు డిట్లనియెన్. 21

ఉ. టక్కరు లుక్కువుల్ బలుతుటారులు క్రూరులు వేషధారులున్
రక్కసు లాట నెక్కరణి రాయిడి సేయఁ దలంచివత్తురో
యిక్కపికోటికిన్ నృపుల కీవుగదా! బహిరంగజీవ మిం
కొక్కటి పేర్మిఁ బ్రోవఁదగు నింపఱ నేఁ డని విన్నవించినన్. 22

సీ. ఆత్మీయచలనలీలాధూతకంజాతగర్భాండభాండోర్ధ్వకర్పరంబు
నిజకర్బురప్రభానిర్భేదితక్ష్మాధ్రశాసనోదగ్రబాణాసనంబు
ప్రత్యర్థిరాక్షసప్రాణాహృతిక్రియాభీలకాలవ్యాళఖేలనంబు
పర్వతోత్పాటనోద్భటపాటవకఠోరతాటోపవిజితవజ్రాయుధంబు.

తే. నై చెలుఁగెమ లాంగూల మట్టి పెంచి, క్రింద మీఁదట నెల్ల నేకీభవించి
చుట్టు సేనకుఁ గోటగాఁ బెట్టి యొక్క, పట్టునను నెట్టుకొని గాడ్పుపట్టి యుండె.

తే. వజ్రపంజరమున నున్నవానికంటె, నిర్భయస్థితిఁ గపికోటి నిదురఁ జెంది
శ్రాంతిఁ బొండిరి రామలక్ష్మణులు నపుడు, ప్రహరి దిరుగుచు రావణభ్రాత యుండె.

వ. అయ్యవసరంబున. 25

ఉ. గాటపుగావిబొట్టు మొలఁ గన్నపుఁగత్తియు నీలిదట్టిలో
ఘాటినసొక్కుబూదిముడి మాయలమందుకరాట మొంది దో

షాటుఁడు దొంగయంగున రయంబున వచ్చి కపీంద్రువాలపుం
గోటతెరం గెఱుంగుటకుఁ గూర్చినవేఁగలవారిఁ బంపినన్. 26

ఆ. నేల త్రవ్వి త్రవ్వి నిలిచె సూచీముఖుం, డెగిరి యెగిరి ఘటకుఁ డెత్తువడియె
వెనుక ముందు గాఁగ వినికిచేసినవారి, వలనఁ గోటతెఱఁగు వాఁడెఱింగి. 27

పంచచామరము.

విభీషణాకృతిన్ వనాటవీరుఁ జేరి మైత్రిపూ
ర్వభాష లాడి చొచ్చి పోయి రాము లక్ష్మణున్ నిజ
ప్రభావలీలఁ గాంచునాత్మపట్టణంబుఁ జేరఁ బో
యి భద్రకాళిచెంత నుంచి యింట వేడ్కఁ నున్న చోన్. 28

సీ. అంత విభీషణుఁ డవ్విధం బెఱిఁగింపఁ బాతాళలంకేశుపట్టణంబు
మార్గంబు గని పోయి మత్స్యవల్లభనాముఁ దనకుమారు రణంబుత్రఱిఁ దరించి
నగరాంతికమున నున్నఁదదంతరంబున దుర్దండి యనుదానితోడువలన
దనుజుమర్మ మెఱింగి ద్వారపాలురఁ జంపి పురిఁ జొచ్చి పలుసేనఁ బొలియఁజేసి.
తే. తస్కరుసి బుత్రమిత్రపౌత్రంబు గాఁగఁ, దత్ప్రణాబునఁ దునిమి దుర్దండిసుతున
కప్పద మొసంగి యతఁడు తన్నభినుతింప,రాఘవులఁ దెచ్చెఁ గ్రమ్మఱి నాఘనుండు. 29

క. ఇట్టియసహాయశౌర్యం, బిట్టినిగూఢప్రయత్నహితచాతుర్యం
బిట్టిఘనధైర్య మంజన, పట్టికె కా కెందుఁ గలదె? పరికింపంగన్. 30

క. కపు లలరి రుర్వినాలో,కపులఁ గని జగము లుత్సుకత్వ మెనసెఁదో
రపుమహిమ హనుమ నిర్జర, రిపుపాటచ్చరుని సంహరించుటవలనన్. 31

ఉ. ఆప్తుఁడు దన్నుఁగూర్చి యిటు లాపదఁ జెందినఁ బజ్ఝ్రకంఠుఁడుం
ప్రాప్తవిచారుఁ డై మఱి యుపాయము గానక సంగరక్రియో
ద్దీప్తమనోగతిన్ రఘుపతిన్ దొడరన్ జనుదేర విక్రమా
వాప్తిని భద్రరోమునిని వాయుకుమారుఁడు దాఁకె వీఁకతోన్. 32

క. నిస్తులనిజముష్టిహతి స,మస్తము స్తుతియింప దనుజుమస్తముఁ గెడపన్
భూస్తటిఁ బడె వాస్తోష్పతి, హస్తాసిధ్వస్తపర్వతాకృతి వాఁడున్. 33

మ. అసిలోఁ బజ్ఝ్ర ముఖాసురప్రహృతి సేయంజాలియున్ వాయునం
దనుఁ డిచ్చం దశకంఠకంఠదళనోద్దండై కదోర్దండమం
డనకోదండవిముక్తచండతర కాండప్రాప్తకీర్తిప్రతా
పనిరూఢోన్నతి రామభద్రున కదభ్రస్ఫూర్తివర్తిల్లఁగన్. 34

క. పావనిముందర మశకము, రావణుఁ డన నెంత పట్టి రాచఁగలేఁడే?
దేవునికీర్తి జగత్త్రయి, రావుకొనఁగ నూరకుండుటయ కాక యనిక్. 35

మ. కనకక్షౌధరదేహదీప్తి దనరాకక్ ముమ్మునాఁ దెల్ప ఘో
రనిశాటీకరిణీగణంబు హరిగర్జం దారఁ గారానివా
సనిరుద్ధామరకామినుల్ ప్రమదబాష్పస్ఫూర్తి శోకాగ్నిఁ బొ
య నిలాకన్యక డాయ పచ్చి వినతుండై పల్కఁ సౌమ్యోక్తులక్. 36

క. చిత్రచరిత్రుఁడు నీపతి, శత్రునిరుధిరమునఁ గాఁక సడలించెఁ జుమీ!
ధాత్రికి నేఁదెలుపుట జన,యిత్రీ! నిజ మయ్యె నని కపీంద్రుఁడు దెల్పెక్. 37

ఉ. నొచ్చిన నౌషధక్రియల నూలొక్కనఁ జేయుట శత్రు వాసముం
జొచ్చుట హెచ్చుటల్ సహజశూరతఁ జిచ్చినగంధమాదనుక్
దెచ్చుటగాదె! వింత జగతీస్థలి నావిని గౌతమాత్మజుం
డచ్చెరు వొంది తెల్పుఁదగు నాకథ యన్నఁ వసిష్ఠుఁ డిట్లనుక్. 38

మత్తకోకిల.—

రావణాసురవీరుఁ బోరను రాముఁడీగతిఁ జంపినక్
దేవతల్ చనుదెంచి స్వామి నుతించి కూలినవానరేం
ద్రావళిక్ బ్రతికించి పోవ ననంతరంబున జానకీ
దేవితోఁ బతి పుష్పకస్థితిఁ దేఁజరిల్లుచు వేడుకక్. 39

చ. ఘనముఖు లైనవానరశిఖామణులక్ దనపుష్పకంబుపైఁ
గనుఁగొని గంధమాదనునిఁ గానక యెక్కడఁబోయె నావుడుక్
దెనఁగొనుభక్తి నప్పుడు విభీషణుఁ డాతఁడు కుంభకర్ణతో
మొనసిన మైనలంతవడి మున్ననిలోఁ గడతేఱె నావుడుక్. 40

ఉ. వేదనఁ దత్తఱిల్లి రఘువీరుఁడు వల్క- మదీయకార్యలీ
లాదృతిఁ దోడు వచ్చి యకటా! తెగటాఱెనె గంధమాదనుం
డీదురవస్థఁ బాప ఘనుఁ డెవ్వఁడొకో? యన జాంబవంతుఁడే
ల? దురపిల్లఁ బావని గలాఁడు భవద్వ్యథ మాన్ప నన్నచోక్. 41

ఉ. భూపతి సంతసించి ప్రియపూర్వముగా హనుమంతుఁ జూచి మా
యాపద లెల్లఁ బాప మహిమాంబుధి వీవె కదయ్య! శత్రుచే
రూపుతొలిపోయె నాతఁ డొకరుండు సమస్తకపీంద్రకోటిలో
నాపనిఁ బూని వచ్చి తెగినం దగునయ్య? యుపేక్ష సేయఁగక్.

ఉ. ఎక్కడ నున్నఁ దేఁగల వహీనబలాఢ్యుఁడ వౌట నిక్కడం
జిక్కిన కార్యముల్ దడవుసేయక సేయు మటంచు నక్కునన్
గ్రక్కున మక్కువం బొదివి క్రమ్మర మూర్ధపుఁజక్కి మూర్కొనన్
జొక్కపుబత్తి నిక్కి నృపసోమున కాయన మ్రొక్కి యిట్లనున్. 43

ఉ. హనుమంతుఁడు బ్రహ్మలోకమునుండి గంధమాదనుం దెచ్చుట.

ఉ. హెచ్చన నేల? శ్రీరఘుకులేశ్వర! యిప్పుడె మృత్యుగర్భముల్
వ్రచ్చెద దండపాణిభటవర్గముతోఁ బడఁబెట్టి యావలన్
జొచ్చెద నందుఁ జూడఁగలచోటులఁ జూచి నిమేషమాత్రలోఁ
దెచ్చెద గంధమాదనుని దేవర! చూడు మటంచు నుద్ధతిన్. 44

సీ. పెళ పెళ పెళ నార్చుభీకరార్భటులచే దిక్పాళిగుండియల్ దిగ్గుమనఁగ
బిర బిర బిరఁ ద్రిప్పపృథువాలవిస్ఫూర్తిఁ దూలంబులై గిరుల్ తోననెగయఁ
గహ కహ కహ నవ్యుకతెనాట్టహాసంబు సురలఁ గాంతాశ్లేషసుఖులఁ జేయ
బిస బిస బిసఁ బోవ్రపెనువీఁక నిలలేక పైమేఘములు పటాపంచలుగను

తే. నుప్పరమునకు గుప్పించి యుబ్బి గబ్బి
నిబ్బరంబున సంయమనీపురంబు
ద్వారమునఁ బేర్చి యార్చినఁ దత్తఱిల్ల
జముఁడు పటుతెంచి పూజించి సంభ్రమమున. 45

క. సద్భావ మెసఁగ నిట్లను, మద్భవనమునందు గంధమాదనకపి లేఁ
డద్భుతవిక్రమ! సరసిరు,హోద్భవుఁ డెస నిప్పు డాతఁ డున్నాఁ డనినన్. 46

ఉ. మంచి దటంచు మ్రొక్కి పవమానకునూరుఁడు భూర్భువర్మ్రోలో
దంచితపుణ్యాలోకములు దాఁటి క్రమంబున సత్యలోకముం
గాంచి తదీయవైభవము కన్నులపండువు సేయఁ బోయి య
క్కాంచనగర్భుఁ డున్నమణికాంచనకూటము సొచ్చి యచ్చటన్. 47

సీ. ద్వాదశార్కకిరీటతటసీలరుచు లంఘ్రిపద్మంబులకు మధుపములు గాఁగ
నమరఫాలన్యస్తహస్తాంజలులు వాకిటికిఁ బద్మకోశమాలికలు గాఁగ
నటనలీలాప్సరఃకుటిలాలకాలోకనంబులు నీరాజనంబు గాఁగ
వర్ణనాయితయతీశ్వరభాష లాత్మచారిత్రవన్యలకుఁ గీరికలు గాఁగఁ

తే. దనసుతుండు వీణె వినిపించువిధమున
కెవ మయూరంబుగాఁ గూర్మి యిగురులొత్త

నాసరస్వతిఁ గూడి పద్మాసనమునఁ
గమలగర్భుండు పేరోలగమున నున్న. 48

తే. అచ్చటిజనంబు దనమేనిపచ్చనిబిగి, కచ్చెరువుఁ జెంద నలువకు వచ్చి మ్రొక్కి
గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చి నీవచ్చుటేమి, మచ్చిక వచింపు పవనకుమార! యనిన. 49

ఉ. అక్కపిచండ్రుఁ డిట్లను మహాత్మ! సమస్తము నీ వెఱుంగవే?
యిక్కడ గంధమాదనకపీశ్వరుఁ డుండు టెఱింగి వచ్చితిన్
గ్రక్కునఁ బంపు మక్కపిశిఖామణిఁ జూడక పోవకున్నవాఁ
డక్కడ రాముఁ డన్న విని యాతని నిచ్చి విధాత యిట్లనున్. 50

ఆ. ఇతఁడు రామకార్యహితబుద్ధి ఘటకర్ణ, మేన నలఁగి తొంటిమేను మాని
యజరుఁ డమరుఁ డయ్యె నవని కంపఁగఁజెల్ల, ఘైన నీవు రాఁగ నంపవలసె. 51

క. తను వుడిగినజనుఁ గ్రమ్మఱఁ, గొనితెచ్చెద ననుచుఁ బూనుకొని రా వశమే?
వినుత ప్రభావతేజో, ఖని వగునీయండె చెల్లెఁగాక మహాత్మా! 52

మ. అని సార్థంబుగ బ్రహ్మ సన్నుతులు సేయన్మ్రుఁ డై గంధమా
దనునిం గౌఁగిటఁ జేర్చి తోడుకొని రాఁ దత్తజ్జగద్వర్తనుల్
దనతేజోబలధైర్యశౌర్యమహిమల్ వాక్రుచ్చి వర్ణింపఁగాఁ
జనుదెంచెన్ రఘురాముచెంత కఖిలాశ్చర్యప్రభావోన్నతిన్. 53

సీ. వచ్చితె మాతోడినెచ్చెలితన మీవు మఱచితో యని చెంతఁ దిరుగువారు
నీవు లేకుండిన నెందఱు లేనట్లు లుండె మా కని చేతు లూఁచువారు
ఎచట నేతెంచె నీ కిటువంటిదేహంబు మరలనం చంగంబు లరయువారు
నాపేరు చెల్వుమా నాఁడు నే నే మంటి నని తొంటిచందంబు లడుగువారు

తే. ఎచటమంటివి? మముఁ బాసి యిన్నిదినము, లెటుల నచ్చోటి కరుదెంచె నీమహాత్ముఁ
డనుచుఁ గపు లెల్ల గంధమాదనునిఁ జుట్టు, కొనిరి మృతజీవిఁ గ్రమ్మఱఁ గనుటఁజేసి.

క. అనిలజ! నీవె విధాతవు, వినుమది గాకున్న మృతుని వెనుకొని మరలం
గొనిలేవచ్చునె? యితరుల, కని కపివిభు లెంచ స్వామి కనిలజుఁ డంతన్. 55

తే. వినయమున మ్రొక్కి గంధమాదనవనాట, చంద్రుఁ బొడ గాసిపింప నాశ్చర్య మంది
మెచ్చి కౌఁగిట గ్రుచ్చి భూమిపతి యపల, సేతుతటమున శివుఁ బ్రతిష్ఠించె ననిన.

ఉ. గౌతమసూతి పల్కె ననఘా! మును రాముఁడు శంభులింగము
న్నేతువుభూమి నేమిటికి నిల్పె నొకో! పవమానసనందనుం
డాతఁడి నేమిరైన విహితాద్భుతకర్మము లాచరించెనో!
చేతన కింపు గుల్కఁగ వచింపు మనంగ వసిష్ఠుఁ డిట్లనున్. 57

ఉ. ఎక్కడ నద్భుతక్రియ వహింపఁడు? రామకథాంబురాశిలో
నక్కపిచక్రవర్తి సకలాత్ముఁడు రాము శివప్రతిష్ఠ పెం
పెక్కుటకై ఘటించె విను మిక్కథ యక్కరణిన్ రఘూద్వహుం
డిక్కడ గంధమాదనన గేంద్రముచెంతకు వచ్చునంతకున్. 58

తే. ధశరథాత్మజుదండ కాదండకావ, నాంతరంబున నున్నమహర్షివరులు
వచ్చి పూజించి శుభసూక్తివైభవంబు, భాసిలఁగ నిట్టు లభినుతి చేసి రపుడు. 59

సీ. రవివంశసంజాత! సవనావనోపేత! ఘనశాతశరధూతదనుజజాత!
చలితయోషాశాప! దళితశంకరచాప! క్షితిసుతాంకర్దీప! శ్రుతికలాప!
భార్గవాహంకారభయదబాహాసార! సంప్రాప్తకాంతార! జయవిహార!
యినతనూభవపక్ష! యింద్రనందనశిక్ష! సింధుబంధనదక్ష! జితవిపక్ష!

తే. పాలితవిభీషణైశ్వర్య! పరమధైర్య!, రక్షితాయోధ్య! సేవకారంభసాధ్య!
శరణు వొందినమము నేఁడు కరుణఁ జూడు, రవిసహస్రమహాస్సాంద్ర!రామచంద్ర.

క. అని కుంభసంభవాదులు, వినుతించిన సంతసించి విభుఁ డతిభక్తిన్
మునులకుఁ బ్రాంజలి యై వం,దన మొనరిచి ప్రావృడంబుదధ్వని ననియెన్. 61

సీ. అఖిలజీవులకు సంప్రాప్యుఁడ నైననే నతివిశుద్ధాత్ముండ నౌట కేమి
యరుదు మద్దృష్టిగోచర మైనజంతు వెప్పటికిని కైవల్యభాజన మగు
నైన సుస్వాంతవిజ్ఞానసంతుష్టుల శిష్టుల సర్వభూతేష్టతముల
నిరహంక్రియుల శాంతినిధుల జితేంద్రియు లగువారి నెఱిఁగి సాష్టాంగ మెరఁగి

తే. నేవ గావింతు బ్రహ్మణ్యదేవుఁ డనఁగ, నేను వేఁడెదఁ బౌలస్త్యుఁ డైనదైత్య
పతి వధింపంగ నైనదుష్కృతి దొలంగ,నిష్కృతి వచింపుఁ డిపుడు మానివరులార!

రాముఁడు బ్రహ్మహత్యానిష్కృతికై శివప్రతిష్ఠ సేయుట.

మ. అనినన్ మానులు సంతసించి పరమాత్మా! నీకు దోషంబు గ
ల్గునె? లోకంబు ననుగ్రహించుటకు నాలోచించి తట్టైన శం
భుని నిచ్చోటఁ బ్రతిష్ఠ సేయు దుచితంబుల్ వాయు లింగప్రతి
ష్ఠ సుతింపన్ బరమేష్ఠి నేరఁ డన సస్తాద్యగ్గనుల్ నేర్తురే? 63

తే. కాశికాలింగదర్శనాగతఫలమున, కరయ శతకోటిగుణితమహాఫలంబు
గలుగుజనులకు నీపేర గంధమాద,నమున నేపారుశివదర్శనంబు సేయ. 64

క. డం బడరఁగఁ బవనంబు జ,వంబడచు జవంబునన్ భవం బడఁప సదా
లంబ విలంబము సేయక, సాంబుఁ బ్రతిష్ఠింపు మని మహర్షులు వల్కన్. 65

వ. సంతోషతరంగితాంతరంగంబుతో హరిత్తురంగకులతరంగిణీరమణకురంగలాంఛనుం

డు లింగప్రతిష్ఠాపనంబున కభంగురమాంగల్యముహూర్తంబు ప్రసంగించి మునిపుం
గవులవలన ముహూర్తవ్యయమాత్రంబుగా నెఱింగి కుఱింగటం జెలఁగుసమీర
కుమారుం గనుంగొని. 66

క. కలధౌతధరాధరమునఁ, గలిగినలింగంబు నాల్గుగడియలలోఁ దే
వలయు నట పోయి తెమ్మా! వలయుదువే యెట్టిపనుల కనిలకుమారా. 67

మ. అనినఁ సామి! హసా దటం చత్రఁడు బాహాస్ఫాలి యై గంభమా
దన మిట్టట్టయి యూఁగఁగా నెగిరె గంధర్వాప్సరస్సిద్ధసా
ధ్యనిశాటోరగకిన్నరప్రముఖు లాహా యావిజృంభంబుతో
నను కైలాసమె తెచ్చునో యని జవోన్నత్యంబు వర్ణింపఁగాఁ. 68

తే. ఎగిరి కైలాసగిరిఁ జేరి తెగువ మీఱి, యల్లసామీరి శివలింగ మందు వెదకి
వెదకి కానక కానకవిభఁ దనర్చు, నచటఁ కానక వెఱఁగంది యందు నిలిచి. 69

మ. చరణాంగుష్ఠముచేత నూఁతగొని పక్షిద్వంద్వముఁ విచ్చి భా
స్కరు దృష్టించుచు నూర్ధ్వబాహుఁ డయి నిశ్వాసంబు బంధించి బం
ధురవిశ్వాసముతోఁ దపంబు సలుపఁ దోడ్తోన ప్రత్యక్ష మై
హరుఁ డిష్టార్థము వేఁడు మన్న వినతుం డై పల్కెఁ సద్భక్తితోఁ. 70

కందద్వ్యయగర్భితసరసీజవృత్తము.—

ఏనా నిన్నుఁ ధ్యానమహీనాదృతి గొని కనుఁగొన నెద నహహా మహా
మానసికానుల్ భానుసమానుల్ మది నిడ నెఱుఁగక మనికితపడఁగా.
సీనామంబే లోనిడినే నంతటిమిఁ గొలుపఁగ నెరయునఁ దనరఁ
జానందోక్తుల్ మానక యా నంచని మనుపఁగఁ దగు దసదృశనయనా! 71

కందద్వ్యయగర్భితభాస్కరవిలసితవృత్తము.—

తాపము గెడపఁగ నోపినచూపుఁ దాపసమనసుల సొబగగుచూపుఁ
పాపపుదనుజుల మాపినయేపుఁ బంకజవదనకు హితవగుతూపుఁ
గోపురవిలసన మాఁపినమూపుఁ ఘోరహలహలసు మొనసినయేపుఁ
గోపతిగమనము చూపినకోపుఁ గూడితనరునినుఁ గొలిచెద నభవా! 72

ప్రగ్వణీభుజంగప్రయాతగర్భితవృత్తము.—

శ్రీకపర్ది! మునిశ్రేయ! కామాపహా,రీ! కృపావార్ధి; నీరేజహృన్నేకరా
ధ్యాi కపాలస్ఫురద్ధస్త! గంధేభదా,రీ! కపోలోజ్జ్వలశ్రీ! జగజ్జీవనా! 73

తే. వేళ తప్పక రమ్మని విభుఁడు పల్కి, నిష్ట మొనఁగూర్పవే యన్న నీశుఁ డలరి
యతని కప్పుడు లింగద్వయం బొసంగి, తక్షణంబునఁ జూడ నంతర్ధిఁ జెందె. 74

ఉత్సాహ.—

అంత నిందు మూనిచం,ద్ర లాంజనేయుఁ డేమొ య
త్యంతతామసంబు చేసె నయ్యె వేళ నిర్మల
స్వాంత సీత చేసినట్టి సైకతంపులింగ మీ
నింతలోఁ బ్రతిష్ఠ సేయు మేలవేళ పోవఁగాఁ. 75

సీ. అనిన మంచిది యంచు నజ్ఞానకీనేత సీతతో మంగళస్నాత యగుచు
జ్యేష్ఠమాసంబున సితపక్షమున దశమిని జంద్రసుతవారమునను హస్త
తారను గరకరణారూఢ మగువ్యతీపాతయోగంబున భాస్కరుండు
వృషభంబునను గన్య నిందుఁ డుండెడుమహాపుణ్యదశాయోగమునను గంథ

తే. మాదనాచలమున సేతుమధ్యమునను, జేసె లింగప్రతిష్ఠ ప్రసిద్ధి గాఁగ
నఖిలలోకప్రతిష్ఠాత కట్టివేళ, నభవులింగప్రతిష్ఠ యర్హంబకాదె. 76

సీ. ఆవాహన మొనర్చి యర్ఘ్యపాద్యము లిచ్చి భక్తితోఁ బూరుషసూక్తినమక
చమకాదివేదమంత్రములతోఁ బంచామృతస్నాన మొనరించి పవనసంద
నాసీతగంగాది కానేకతటినీజలంబుల నభిషేచనంబు చేసి
వసనవిభూషాదు లొసఁగి శైవసహస్రనామంబులను బూజనంబు సలిపి

తే. ధూపదీపంబు లైనఁ దోడ్తోడ షడ్రసోపేతనైవేద్య మర్పించి యంత వీటి
కార్పణంబుఁ బ్రదక్షిణమాచరించి, సన్నుతిఘటించి శ్రీరామచంద్రుఁ డపుడు. 77

నాగబంధము.—

చ. జయ జయ సామగేయ! హర! సారసగర్భశిరోహరా! పురం
జయవిమలాభిధేయ! మృగసంగతహస్త! మఖాతిభంగదా!
భయదహనాగణేయ! భవభావజగర్వభిదా! యమోహ! యు
వ్యయమతిదా! శివా! యసురవారకపుణ్యద! రామలింగమా! 78

కందగర్భితమణిగణనికరము.—

తొగదొరజిగిబిగి దొరసినసిగయుఁ, నెగగను కనుఁగొనఁ జెనకినపగయుఁ
మగువ సగము గలమయినిగనిగయుఁ, నెగడినచిరు మది సిలిపెద నభవా! 79

ప్రతిలోమవిలోమకందము.—

ధీర హిమభ్రామహి రధీ, తారరనా మదహరాహదమవారరతా
మారవరవీరపరమా, సారసదాయజ దరాధజయదాసరసా, 80

పంచచామరము.—

ధరాధరాధిరాజభూసుధాధరాధరాధరా!
ధరాధరాత్రిదూరసారదాచ్ఛకీర్తిసుందరా!
పురందరావరాగదారణాపురందరా!
సురాసురస్థిరాసురార్చ్యశుద్ధమూర్తిభాసురా! 81

తే. అని నుతించినఁ బ్రత్యక్షమై శివుండు
మీరు నిల్పినలింగ మీ మీఁద సకల
పూజ్యమును దోషహరమును బుణ్యఫలవి
ధాయి యగునిక్క మని యేఁగెఁ దత్క్షణంబ. 82

తే. శ్రీరఘుస్వామి గంగాభిషేకమునకుఁ
దగినశుద్ధోదకములకై తత్సమీప
ధరణిఁ దనవింటికోపునఁ ద్రవ్వి నూయి
సేయ నది కోటితీర్థప్రసిద్ధిఁ గాంచె. 83

ఆ. వినినయంత సుకృతవిభవరీతు లమర్చుఁ
గనినయంతఁ బ్రకృతికడకుఁ జార్చు
శుభము లొసఁగనేర్చు నభిమతం బొనఁగూర్చు
కోటిసరము కలుషకోటిహరము. 84

తరల. —

సురమునీంద్రులు సిద్ధసాధ్యులు శోభనక్రియ జానకీ
వరునిలింగము పూజసల్పిరి వానరుల్ పరమానురా
గరసవారిధి నోలలాడిరి కంజగర్భవిగీశ్వరుల్
పరమభక్తి నుతించి రన్నను బల్కి శ్రోత వసిష్ఠతోన్. 85

క. కాలము దప్పక రమ్మని, లాలించి మరుత్సుతుని నిలాపతి పనుపన్
గైలాసంబునకుం జని, యాలస్యము చేసెఁ దెలుపుఁ డతనికత యనన్. 86

చ. మునిపతి గౌతమాత్మజునిమోము గనుంగొని పల్కి నీగతిన్
దినకరవంశుఁ డీశ్వరుఁ బ్రతిష్ఠ యొనర్చినమీఁద వాయునం
దనుఁడు నమందబుద్ధి శివదత్త మహత్తరలింగయుగ్మముం
గొని ఘనవేగి యై గిరులు ఘూర్ణిల వచ్చెచుఁ ద్రోవలోపలన్. 87

ఉ. ఉగ్రమయూఖవంశుఁడు ముహూర్తము దప్పక లింగమూర్తిఁ బ్ర
త్యగ్రవిసేతి నిల్పఁడుగదా! జగదాదరణీయకీర్తి మ

జ్జాగ్రదుదారబుద్ధిఁ గనఁజాలక యింతటిలోన నన్యులిం
గగ్రహణంబు సేయునె విచారము చెల్ల దటంచు ముంగలన్. 88

సీ. జడి వట్టి కురియునిర్జరులపూవులసోనతావిఁ జెందెడుమిళిందముల,మ్రోఁత
బెళుకుఁజూపులుమించుకళుకు మించ నటించుతెఱగంటిచెలులయందియల,మ్రోఁత
జయ రాజశేఖర! జయ ధరాత్మభవేశ! యనుచు వేల్పులు సన్నుతించు,మ్రోఁత
తంత్రులు సారించి తపసి వీణియమీటఁ బరగుగీతీపరంపరల,మ్రోఁత

తే. మద్దెలల,మ్రోఁత బుషిపాఠ్యమానవేద
మంత్రముల,మ్రోఁత లొక్కటై మట్టుమీఱి
తనకు శ్రీరామలింగసంస్థాపనోత్స
వంబు సూచింప నొకయింతడంబు మాని. 89

చ. ధరణికి డిగ్గి రామవసుధాపతికిఁ నతిచేసి జానకీ
తరుణికిమ్రొక్కి లక్ష్మణుపదంబుల కానతుఁ డై సమస్తవా
నరుల యభీచితస్థితి మనఁగ్రమదాంబుధి మించి సైకత
స్థిరశివలింగపూజనము సేయుమరఘూద్వహుఁ గాంచి మ్రొక్కుఁ డై. 90

క. కంపింపఁ బెనవితో నెద, కెంపుంజిగివన్ను కన్నుఁగ్రేవల నీటం
జెంపలు దడియఁగ శోకప,రంపర నప్పవనసుతుఁడు రాముసిఁ బల్కెన్. 91

క. కనవలవదు ననుఁబోలిన, తనుజాతుని నెప్పఁటికిని దల్లి! నిజం బో
జననాథ! వృథాస్థూలము, తనుపుండిన నేమి లేక తలఁగిన నేమో? 92

ఉ. అందఱిముందఱన్ ననుఁ బ్రియంబునఁ బిల్చి "సమీరపుత్ర! నీ
కెందు నసాధ్యముల్ గలుగ విప్పుడె తప్పక వెండికొండ నెం
చం దగులింగముం గొని వెసం జనుఁ డె"మ్మని తెచ్చునంతలో
దందడిచేసి వాసి సికతామయలింగము నిల్పఁ జెల్లునే? 93

క. నే నెంత నాదుబల మన,గా నెంత యనంతశక్తికలితుఁడ వగునీ
కేనా? యుద్యోగంబులు, పూని ఘటింపం దయాప్రపూరితహృదయా! 94

క. పరితాపానలకీలల, భరియించి వసించుకంటెఁ బ్రాణంబులు వే
గిర మేఁ బెడఁబాసి మఱి నీ,చరణంబులు గనుట మిగులసౌఖ్యం బనుచున్. 95

భుజంగప్రయాతము.—

వగం బుట్టు బాష్పాంబువర్షంబుతోడన్
దగం బిట్టు చింతించుతీవ్రంబు గూడన్

సెగం బెట్టునిట్టూర్పుచే మోము వాడ
దగం దొట్టునజ్జెట్టి దర్శించి క్రీడన్. 96

క. కరుణ జిగి చూపుమాపులు, చిఱునగవు ప్రసన్నముఖము చిన్నివలుకులున్
మరులుకొనఁజేయఁ సోయగ, మరుదుగ నను రామదేవుఁ డనిలజుఁ తోడన్. 97

ఉ. ఇంతవిచార మయ్యెఁగద! యేనును నీ వనుభేదయుక్తినీ
స్వాంతమునందు వర్తిలుట నన్యుఁడు నే ననుచింత యెంతప
ర్యంతము జంతుసంతతిహృదంతమునందు వసించు నంతప
ర్యంతము జన్మమృత్యువుల కంతము లేదు సమీరనందనా! 98

ఉ. ఊరక శోకమందెద వయో! వినయోన్నత! సన్నుతుల్ తిర
స్కారము లాత్మరీతిఁ గన సర్వము దేహగతంబు లెవ్వియుం
జేరక చిత్స్వరూప గతిఁ జెల్వగునీకు శరీరమం దహం
కారము దూర మైన నధికారము గల్గెమఁ దత్త్వసిద్ధికిన్. 99

క. నిత్యానిత్యవివేకము, ప్రత్యేకము దేహ మనెడుభావము నంత
స్థిత్యచలత్వము గల్గిన, సత్యాశయుఁ డొందు ముక్తిసంపద ననఘా! 100

చ. జననము నొందుజంతువులు సంజననం బయి యున్నజంతువుల్
తనువులు వీడు జంతువు లుదారగుణాకర! లెక్కలేవు సం
జననము నొందునప్పుడయ చచ్చుట తప్పదు చచ్చినప్పుడే
జననము దప్ప దేటికి విచారము? నిత్యమె దేహ మేరికిన్? 101

చ. కలిగినయట్టి యున్నవి జగంబులు స్త్రీధనజాతసౌఖ్యముల్
తలఁగనియట్టి యున్నవి సతం బయి దేహము కాలసంగతిన్
నలఁగనియట్టి యున్నది జనంబుమనంబున కింత మాయ వె
గ్గల మని యుగ్గడింపఁ గలకారుణికుండు గురుండు గల్గమిన్. 102

చ. చనియెడువేళ భోజనము సల్పెడువేళ శయించువేళ లే
చినయెడఁ గామినీరతి వసించినవేళఁ గృతాంతుఁ డీజగ
జ్జనముల పెంబడిన్ విడువఁజాలక క్రిమ్మరుచున్కి నిచ్చలోఁ
గనుఁగొనలేక లోకు లధికస్పృహ మాన రదేమొ! మేనిపై. 103

క. ఈదేహమునకు నీకును, లేదనుబంధ మన దేహలీలావిభవా
పాదిత మగునొకవస్తువు, నీది యగునె? యీల భ్రమ? మనీషివరేణ్యా! 104

తే. కర్మవశమున సుఖము దుఃఖము జనించు, నదియె బీజంబు వివిధదేహాంకురముల
కంగసంగతి హెచ్చుగుం దగుటఁ దొలుత, దేహి దేహవిభేదంబు దలియవలయు.

క. పరవస్తువు నావస్తువు, నరి మిత్రుండ నెడువిక్రతి యంతయు నంతగ
కరణవశంబునఁగా యని, పరకించితివేని భేదభావము పాయున్. 106

క. ఏనును నాయది యనునభి,మానంబునఁగాదె జననమరణము లగుటన్!
మానసమున దేహాద్యభి,మానము లేకున్నచోఁ బ్రమాదము గలదే? 107

క. తను వభిమానించినయది, మన మగుటన్ బుద్ధివలన మఱి దోఁచిన వె
ల్లను మిథ్యగా నెఱింగిన, ననఘా! దేహాభిమాన మంత నడంగున్. 108

క. ఒడ లన్య మస్థిరం బని, జడమతి తెలిసికొని దీన సౌఖ్యము దుఃఖం
బెడ చేసి శత్రువుంబలె, విడువుమిఁకం దదభిమానవిభవము వత్సా! 109

తే. నిజము చెప్పెద వినుసీకు నిఖిలజగము, ప్రకృతివశమునఁ గలిగినభాతిఁ దోఁచుఁ
గలిగినది కాదు జ్ఞానియై కాని దాని, కల్పితం బని యితరుండు గానలేఁడు. 110

సీ. ప్రత్యక్ష మైనప్రపంచ మేలాగున సత్యంబు గా దని సంశయించి
కలిగినవిశ్వంబె కాదన్నఁ గనరానియాత్మ నిశ్చయ మెట్లు? లని తలంచి
కర్మాతిశయమునఁ గాదె? బ్రహ్మాదులు ఘనులౌట లని కర్మగతి నుతించి
పరమాత్మకును జీవభావంబునకు భేద మై యుండు నైక్య మె ట్లని చలించి

తే. విపులవిపరీతసంశయావేశ మగుచు, నజ్ఞు లై సిద్ధినాస్తి నన్య మెఱుఁగఁ
జాలక కుయుక్తి గురుభక్తి సలుపలేక, ఁడులు సంసారమునఁ జిక్కఁ చెడుదు రనఘ! 111

క. అంతఃకరణవశంబున, జంతువులకుఁ జావుపుట్టు సంగత మైన
ట్లెంతయును దోఁచుఁ జూచిన, భ్రాంతియకా కందు లేవు భవమరణంబుల్. 112

తే. పవననందన! సకలప్రపంచమునకు, నశ్వరత్వంబు సిద్ధంబు శాశ్వతంబు
బ్రహ్మ మిందున సందియపడఁగనేల? మనన మొనరించి తెలియుమీమానసమున. 113

ఆ. పంచభూతములకుఁ బదియింద్రియములకు, విషయములకుఁ జిత్తవృత్తులకును
దెలియఁబడక తాను తేలివియై యున్నంటిఁ, దెలియుచున్న తెలివిఁ దెలిసికొనుము.

క. జ్ఞాతృజ్ఞానజ్ఞేయము, లేతాదృశబుద్ధి నిడక నేకాకృతి నీ
చైతన్యంబునఁ గనఁబడు, చైతన్యమె చూడు కలుగు సౌఖ్యము లెల్లన్. 115

తే. తనువు కడఁ ద్రోసి మది నొండుతలఁపుఁ బాసి
కన్నులఁగవచూపు చంద్రభాస్కరులమండ
లాగ్రముల నుంచి లింగత్రయప్రముక్త
సచ్చిదానందరూపంబు సరగఁ గనుము. 116

ఉ. తత్త్వము లైదు వాటిలఁగదాఁ దను వయ్యెఁ దదీయమోహసం
గత్వమునంగదా భవము గల్గె నటంచు వివేకి వై రజ

స్వత్వత మోగుణేతరవిశాలమతిం దిలకించి చూడు మా
తత్త్వమసీతివాక్యభరితస్ఫురితార్థము వాయునందనా! 117

క. ప్రీతిని హృదయాకాశము, భూతాకాశంబుఁ గలయ బొందించినచో
నాతఱి గతలక్ష్యం బగు, చైతన్యాకాశ మొదవు సౌజన్యనిధీ! 118

క. పొడవుగఁ బెరుఁగుట లెల్లను, బడుటకొఱకె కూడు టెల్లఁ బాయుటకొఱకే
పుడమిం బొడముట లెల్లను,గడపట లయమందుకొఱకెగా! కపిముఖ్యా! 119

తే. కాన నీలోన దేహాభిమాన ముడిగి, యద్వయజ్ఞాననిష్ఠ నహర్నిశంబు
నాత్మ చింతయె ఘటియింపు మందువలన, మొనయ నేరవుభవరోగములుకపీంద్ర!

క. మత్కృతము త్వత్కృతం బగుఁ,త్వత్కృత మగు మత్కృతంబు దై వ్యతమువలదో
సత్కృతి లింగస్థాపన, సత్కృతి నీవాచరించుసత్కృతిగాదే? 121

ఉ. లగ్నము చారు వౌట జటిలప్రవరుల్ వివరింప భూసుతో
ద్విగ్నమృగాక్షి చేసి యొదవించినసైకతలింగముర్గ్రియా
మగ్నత నిల్పి పూజన లమర్చితి మిచ్చట నింతమాత్రకై
భుగ్నఁడ జొంద నేల కపిపుంగవ! నాపలు కాదరింపుమా. 122

ఉ. ధీరవరేణ్య! నీ విపుడు దెచ్చినలింగము నేఁడె నిల్పు నీ
పేర జగంబులర్ వెలయఁ బెంపుగ నెల్లజనంబు లింక నీ
పేరిటిలింగమూర్ మొదటఁ బేర్కొని పూజ లొనర్చి యంత
నా పేరిటిలింగముం గని యభీష్టగతిర్ భజియింతు రెప్పుడుర్. 123

ఉ. ఈవును బ్రహ్మరాక్షసుల నెందఱనేని వధించి తాఁటిలోఁ
గావున నీదుపేరఁ గుతుకంబున శంభుఁ బ్రతిష్ఠ చేసినర్
బోవు నఘంబు లెల్ల దయఁ బూని మహేశుఁ డొసంగినట్టినీ
దేవుని వామదేవుని ధృతిం దిలకించినవారె యుత్తముల్. 124

ఱ. అని మఱియు నిట్లనియె. 125

మ. సికతాలింగము దీసి లింగముఁ బ్రతిష్ఠింపం దలంతేని దు
ష్కృతమాకార్య మచట్టు లన్నఁ దిలకించర్ సప్తపాతాళభూ
మికలం బాదుకొనెర్ మహేశుఁ డిఁకఁ బేర్కొర్ దియ్యనే ర్వ్యతా
తీకశక్యం బటు గాక దీసినఁ బ్రతిష్ఠింతుర్ భవల్లింగముర్. 126

చ. అనవుడు నెమ్మొగంబుఁ దెలియం జిఱునవ్వున గంధవాహనం
దనుఁడు రఘూద్వహాంఘ్రులకు దండము వెట్టియి దెంతకార్య మో

దినకరతేజ! దేవరప్రతిష్ఠ గదా యని కొంకినాఁడఁ గా
కనిమిషశైలమైన ద్రుహిణాండము దాఁటఁగ మీఁట నేరనే? 127

సీ. అని విజృంభించెఁ బొవని నా శతానందుఁ డావసిష్ఠునిఁ జూచి యచ్చెరుపడి
పరతత్త్వమార్గంబు పతిదెల్ప వినియును దత్ప్రతిష్ఠితశివోత్పాటనంబు
పరుల కసాధ్యమం చెఱిఁగియు స్వామిభృత్యన్యాయసరణి దానధికుఁడయ్యుఁ
దన కసాధ్యం బైన దాశరథీశ్వరోత్పాటనోద్ధతి కేల పాలుపడియెె?

ఆ. నెఱుఁగ కిట్టిచెడ్డి మెనసెనో యెఱిఁగియుఁ, జేయవలసి చేసెనో యథార్థ
వచనరచనఁ జెలుఁపవలయు నావుడు లెస్స, యడిగి తని వసిష్ఠుఁ డతని కనియె.

సీ. శ్రీరామలింగంబు సికతామయంబుగాఁ జింతించులోకులభ్రాంతిఁ బాపఁ
బదరి సాంబద్రోహ మొదవించి ఘనుఁ డైన నెఱి దూలుననుమాట నిర్వహింప
నతలాడిలోకముల్ వ్యాపించె శివ్రఁ డన్న రామువాక్యము నిదర్శనము సేయ
నణురేణు వైన రామావనీశుఁడు నిల్ప నొరుల కసాధ్యమా యెఱుకపఱుపఁ

ఆ. దలఁచి రామనాథదైవతోత్పాటనో, ద్ధతి వహించెఁ గాక ధర్మవేది
పరమపుణ్యుఁ డతఁడు ప్రత్యక్షపరమేశుఁ, డజ్ఞుఁడే చెలఁగ నవల వినుము. 129

వ. ఇవ్విధంబున దశకంధరపరిపంథివచస్సంధిబుద్ధి ననుసరింపక గంధవాహనందనుండు
పుండరీకంబునకు శుండాపండంబు నిగిడించుమదవేదండప్రకాండంబు మెండున
నాఖండలాదిదివిషన్మండలభండనసముద్దండదండధరాఖండప్రతాపప్రచండదైతేయ
మండలేశ్వరమదాంధకారమార్తాండ కరప్రకాండభీకరతరకరప్రకాండంబుసారించి
నిజాటోపవిలోకనజాయమానభయవేపమానగౌరీమానవతీ హరాత్మకల్పితదృఢా
లింగం బగురామనాథలింగంబు ననాయాసంబునం దెమల్చి యగలకున్న దిగులుపడక
కలకల నగుచుఁ గిలకిలార్భటి సముద్ఘటించి మోఁకారించి వాలం బెగవట్టి కరద్వయం
బునం బట్టి దిట్టతనంబున నిట్టట్టుగా నూఁగియుఁ జట్టుకన్న గట్టియై నెట్టుకొన్నయట్టి
లింగంబు నెడ నుట్టిపడుకట్టల్క నహంకారంబున హుంకరించుచుఁ దటత్తట కటత్త
టంబు లదరఁజటులతరలోచనంబులఁ జిటుచిట నిప్పుకలు చెదర గిటగిట పండ్లుగీటుచు
బటపట బ్రహ్మాండభాండంబు వగుల నట్టహాసంబు చేసి యిట్టియీశ్వరాపరాధం
బున నేమి పుట్టునో యని పుడమిపట్టి బిట్టడల నింతయహంకృతి దగునే యని
లక్ష్మణుండు నొసువ నీబలవంతున కింత యసాధ్యం బగుట వింత యని రుమాకాం
తుండు చలింప రామప్రయుక్తకృణంబు ద్రుహిణాస్త్రం బగు నెఱింగియుఁ
దత్ప్రతిష్ఠితలింగంబు భంగంబు నొందింపఁ దలంచుట వివేకంబు గా దని విభీ
షణుం డాడ నాడాడ నంగద కుముద నల నీల పనస జాంబవదాదివనచరనాయ

కులు దమకుఁ దోఁచిన తెఱంగునఁ బలుభంగులం బలుక రఘుకులాధ్యక్షునికటాక్షం
బున జగత్ప్రాణసూనునిప్రాణంబులకు హాని లేకుండెడు మని మహర్షి లాశీర్వ
దింప నభోభాగంబున బారులు దీఱి నగవిదారిప్రముఖబర్హిర్ముఖ గరుడ గంధర్వ
కిన్నర కింపురుష యక్ష రాక్షస సిద్ధ సాధ్యాదివియచ్చరులు మచ్చెకంటులతో నిచ్చ
నచ్చెరుపడి చూడ సప్తమారుతంబులు నిజానుకూలంబుగా వాలంబునకు బలంబు
గూర్ప సాటి యేర్పఱుపరానియున్నిప్రకౌ ద్రంబునఁ బ్రళయకాలరుద్రుని కకాల
రుద్రుం డై దిక్కూలముద్రుజసమున్మూలకల్లోలంబు లై సప్తసాగరంబులు గలంగ
నభంగభయభంగురంబు లై సప్తద్వీపజనంబు లడలంగ సప్తాశ్వప్రముఖగ్రహ
నివహంబులు త్రోవలు దొలంగ సప్తకులపర్వతంబులతో ధరాక్షల మఱ్ఱూఁత
లూఁగ మహాభూతంబు లాక్రోశింప దిక్కరులు ఘీంకరింప భూమిభరంబు భరింప
లేక వ్యాకులపడుకాకోదరలోకనాయకునిఁ బట్ట నట్టిట్టగుజరథకమఠపరివృఢు నాను
టకై ముట్టె బిగఁబట్టి యాదిమకిటిపట్టభద్రుండు గట్టిగాఁ బీఁటపెట్ట నెట్టియుత్సా
హంబు పుట్టె నని పట్టుపుట్టంపుఁబట్టంపువేల్పుపట్టికి బెట్టివపుఁజింత దొట్టికొనఁ
బాశాంకుశ త్రిశూల డమరు ఘకాక్ష టంక ఖట్వాంగాదిసాధనంబులు గైకొని
తత్తఱిం చుకుమారప్రముఖప్రమథులు వారణాననినివారణోక్తులు సైరించి కాచి
యుండ నానతాంగంబున సమంబులుగఁ గరచరణంబు లీలాతలంబునం బెట్టి సింధు
బంధనసమయసముత్పాటితమంధరధరాధరబంధురరేఖాధురంధరవసుంధరాధరజాలం
బగువాలంబున లింగమూల మామూలంబుగాఁ జుట్టి పట్టి చలపట్టి కరువలిపట్టి
యప్ప ట్టించుకయుఁ దప్పించి యుప్పరంబునం బెట్టెదనని చట్టుపలుగనుపట్టి మిట్టి
పడుగట్టు జేనిగుట్టు మట్టుపెట్టుగట్టితనంబున బిట్టెగసి లింగంబు వీఁక తనతోఁక
వెంట నంటిరాక నిరాకరించుటంజేసి యూకసంబున నేకరింపలేక సకలలోకపాలక
హాహాకారంబులతో నవరంధ్రంబుల బుడబుడ నెత్తురులు వడియ వడి యడఁగి
యక్కడికి రెండుగడియలయెడ నొడ లెఱుఁగక పరవశుం డై పుడమిం బడియె
నప్పుడు. 130

క. పవమానతనూజన్ముని, నవరంధ్రములందుఁ దొరఁగునవరక్తము చే
నవలోకసురవధూవృ,క్కవలయవలయ మన రక్తకుండము వెలసెన్. 131

సీ. గమనవేగంబున ఘనజటాబంధంబు గళితమై యంసభాగమున గునియఁ
గేలఁ గుచ్చెలకొంగు గీలించి దగ మించ నసురుసుఁ దై సీత యరుగుదేర
భుజముల వెడజాఱుభుజపత్రవల్కలాంచలము చేఁ బూని లక్ష్మణుఁడు నడవఁ
గెదండ యొసఁగుటకై దండసాఁచినశయ్యముతోడనె విభీషణుఁడు రాఁగ

తే. నేరిపైఁ జింత లేక హాహారవంబు, తోడఁ గన్నీటిమున్నీటఁ ద్రోవ దడియఁ
దడయ కప్పుడు దశరథాత్మజుఁడు వచ్చెఁ,బవనతనయుండు మూర్ఛిల్లి పడినయెడకు.

ఉ. అప్పుడు ధూళిధూసరితుఁ డై కనుదమ్ములు మోడ్చి మఱీకల్
గప్పుగొనంగ నెత్తురులు గ్రక్కెడునక్కపిముఖ్యుఁ జేరి మా
యప్ప! యిదేమిరా? యని ధరాత్మజ కన్నుల బాష్పపూరముల్
చిప్పిలఁ గేలుదమ్మిఁ దుడిచెఁ దనుసక్తధరాపరాగమున్. 133

తే. అచట వసియించి తోడమీఁద ననిలసుతుని, శిరము గీలించి నెత్తుటిచేతఁ దడిసి
పుల్లసిలు మోము గనుఁగొని తల్లడించి, ప్రేమ సీతాధిపతి విలపింపఁదొడఁగె. 134

ఉ. దాయలశూల ముద్గర గదా పరశు క్షురికాది హేతులం
గాయము గీయముం గననికాయ మపాయముఁ జెంది కందెనే
మోయి? మదీయసూక్తి వినవోయి! యి దేటికి మాటలాడ వా
హా! యసహాయశూరవిజయైకవిహార! సమీరనందనా! 135

క. మాతయుఁ దాతయు మీరని చేతులు మొగిడించి సేవ సేయుదువుగదా!
నాతండ్రి! మున్ను నాకును, సీతకు నిపు డేల? భక్తి సేయవు చెపుమా! 136

ఆ. కన్న తల్లిఁ దండ్రి నున్నసోదరులను, జిన్ననాఁటనుండి చెలిమినిండి
మన్నవారి నెల్ల మఱచియుంటిఁగదోయి, గాడ్పుపట్టి నీవు కలుగఁబట్టి. 137

ఉ. క్షోణికుమారికామణి నశోకవనిం గని సంతసించి త
త్కారణము నిర్వహించి వనపాలకులన్ విదళించి రావణా
రీణచమూవరేణ్యుల హరించి చరించుట లెంచ కక్కటా!
స్థాణువుచంద మొంది వివశత్వముఁ జెందుకురయ్య? పావనీ! 138

ఉ. హాటకగర్భబాణము నిశాటకుమారుఁడు నాటనేయఁ బో
రాటము వాయఁ బట్టువడి యట్టిటు మిట్టిపడంగ రావణుఁ
నోటికి వచ్చి నట్టని యనూనభుజాగతి నీటుమీటికిఁ
బాటిలె నేటికిఁ వివశభావము దైవము! యేమి సేయుదున్? 139

క. నేమంబున నీవున్నను మామూర్ఛ లడంచి ప్రాణి మరలింతు వయో
నే మెందఱి మున్నను నిను, నేమంబున మూర్ఛ డెలుపనేరమ తండ్రీ! 140

తే. అకట! కనుసన్న చేసినయంతమాత్ర, నాత్రమున నేఁగి సంజీవనౌషధంబుఁ
దెచ్చి యిచ్చిననినువంటిధీరమణికి, జీవమెడఁబాయనాయె సంజీవరాయ! 141

ఆ. జగతి యేల నేల సౌమిత్రి యేల సీ,తాలతాంగి యేల తక్కియున్న
వార లేల నిన్నువంటిగుణాఢ్యుండు, లేకయున్న నాకు నోకుమార! 142

క. అని పలురీతుల మారుత,తనుజుని పదనాంబుజంబు ధర్మించుచు రా
మన్నృపాలకచూడామణి, కనుంగవపెన్నీట నతనికాయము దడిపెన్. 143

ఆ. అంత మూర్ఛదేఱి యక్షరక్షోవైరి, చింత జాఱి రాజసింహుఁ జేరి
కొంత తన్ను దూఱికొని బత్తిఁ దగుదారి, వింతసూక్తి మీఱి వినులిజేసె. 144

నిరోష్ఠ్యదండకము.—

శ్రీరాజితాకార! సాకారసాకేతరాచారసాకేత రాజన్యసన్యస్తనానాక్రియా! ధన్య సుకీర్తనా సక్తనక్తంచరాదైన్యజన్యాచలాగణ్య ! ధైర్యాశ్రయావాస! నిశ్రేయ సాధార! సాధారణాన్యత్రయీకేళికాశాలినాళీకరాట్సంతతిశ్రీరసిరాకరాధీశ రా కానిశాకాంతశాస్త్రైకరాద్ధాంతగాధేయ యాగాంతరాయక్రియా కారణాదిత్య రాజారినిర్ధారణా! చారణశ్రీహృతాంచజ్జటాధారినారీశిలాకార! శ్రీకంఠకాండా సనా హీంద్రనాగాంతకా శాంతకాంతాంతరంగాధరాకన్యకారీణ కల్యాణకల్యా సకల్యాణ! కల్యాణధాత్రీధరస్థైర్య! రక్షశ్ఛటాహస్తిహర్యక్ష! క్షత్రక్షయాక్షయ్య శక్తిస్థిరజ్యాజిరేశానసంఘుష్ణాశాలితా శ్రాంత సత్కీర్తిసంచన్నదిగ్దేశకర్ణాంత ప్రగీర్ణతానందితానందనాత్యచ్ఛనీరేజతేజో కళానిర్జితానంగరత్నాంగదా! రంగదా కాశగంగాతరంగచ్ఛటాసంగజంఘూలనిర్ధ్వాదఖేదా ! నతాస్థైర్యకదృశ్యద్దశస్యంద నాజ్ఞాదృతారణ్య! తారాకళత్రాననశ్రీచకాసత్కళత్రాశితాశ్లేషణానంద! నానా జటీశాగ్రణీజాగ్రదర్చాలసచ్చిత్త! సత్యాశయాయత్తపారంగ! దైతేయశిక్షాకళా దక్ష! సత్కాంత! సాక్షాచ్చిదాకాశసంకాశహేతీ! కిరాతీకృతానేకసత్కార! సత్కారణై రాదృతాదిత్యసంజాత! శాతాస్త్రసంధాత! లేఖాధిరాణ్ణందనాకంధి సంత్రాససన్నాహచిన్నాదితేయారి! యేరీతి నీరీతి నీరేజజాతాదిధీరాగ్రణీజాతికిం జింత సేయంగఁ జిచ్ఛక్తి రంజిల్లెడిన్ జెల్లరే హల్లకాస్త్రారిదారిన్ గ్రసింపన్ హృషీకేశతాస్తి రక్షింపఁగంజాసనాఖ్యం జగజ్జాతసృష్టిన్ ఘటింపన్ నటింపన్ ద్రిలోకాధినాథాకృతిన్ జెంది నీశక్తి నిత్యస్థితిం గాంచఁగారాని హేలాగతిన్ రాజలీలన్ రజఃకేళి లాలింపఁగా నెంతయాసక్తి యయ్యారె యయ్యాసతీసంగతిన్ రాగలీలాదృతిన్ గన్నచందాన నందంద క్రీడింపడెందానసీక్రీడ ధ్యానించి యజ్ఞా ళిరాజన్యతాజ్ఞాతృచాంచల్యసంగాంతరంగస్థితిన్ జిక్కితర్కించిహీనక్రియంగాంచి కించిజ్ఞధీలీల నీహేల శ్రీలాకుటీసక్తిగానిర్జరాధ్యక్షరక్షావనారక్తిగానెంచి యిష్టార్థ సిద్ధిం గనం జాలె నజ్ఞానరించోళినీహాళికంజాతజాతాండకాండక్రియాశాలిగాఁ గాంచి నీచిత్కళాకారరేఖాగతిన్ జ్ఞానదృష్టిన్నిరీక్షించి చిత్తేంద్రియాదిక్రియా

సాక్షిచైతన్యరేఖన్ నిరాఘాటతన్ జేసి రాజిల్లె శ్రీజానకీకాంత సీచెంతనత్యంత
కాంతాకృతిన్ నిల్పి కల్గింపఁగాఁ గంటి నేతాదృగంగాఖ్యలీశాతదన్యస్థితిన్ గన్ను
నీచేతనే ఖ్యాతి రాజిల్లెడిన్ జండరాత్రించరచ్ఛేదనక్రీడఁ గ్రీడింపఁ దండ్రీ!
జగత్కారణక్రీడ లిచ్ఛాగతిం జెంది యీవ్యంతహీనాకృతిన్ గన్నజెజే గలాఁడో
యిలాకన్యకాచిత్తకాసారసంచార! చంచద్దయాదృష్టి దృష్టించి నాజాతిచేష్టాని
కృష్టేహ దృష్టింప కిష్టాదృతిం జేర్చి రక్షింపఁగా నీకె కా కేరికిం జేరికే? హరి
కల్యాణసంధాయకా! దైత్యహృత్సాయకా! జానకీనాయకా! 145

మ. అని వినుతించి రామవసుధాధిపుచెంత వసించి మూర్ఛిలం
గను గనుదోయిబాష్పములె కౌతుకబాష్పము లైనమాతకున్
జనకకుమారికామణికిఁ జూఁగిలి మ్రొక్కి కరద్వయంబు చ
క్కనుదుటఁ జేర్చి యిట్లనియె గౌరవచారువచోవిజృంభణన్. 146

మత్తేభకందగర్భితసీసము.—

విగతకామాత్ములు విశ్వమాతవుగదా కల్యాణియం చెన్నఁగాఁ దనర్చి
విహితతత్త్వస్థితి విద్యలై త్రిగుణతాహేలాకృతిం జెంది యీక్రమమున
సతతసౌశీల్యవిశాలతల్ వెలయఁగా దర్శించి ధన్యుల్ సదా ముదమున
నిశితబుద్ధ్యున్నతి నిన్నె కొల్తురుగదా సీతా జగత్కారిణీ! తిరముగ

ఆ. ననుచు వివిధగతుల ననిలతనయుఁడు పొ,గడిన వినుచును దగుకరుణ ననెను
జనకనృపతితిలకతనయ ఘనతరల, సదమృతరససుఖదవిదితగతిని. 147

మ. సకలసజ్ఞానకళాకలాపుఁ డినవంశస్వామి లోకావనో
ద్యుక్తుఁడై శాశ్వతభక్తియుక్తి శివు సీచోటన్ ప్రతిష్ఠించినన్
సికతామాత్రునిగాఁ దలంపఁదగునే నేఁడాదిగా నిట్టిగా
యకముల్ సేయకుమన్న! స్వామిహితకార్యాసన్నతం బుత్తమా! 148

తే. తప్పు చేసితిఁ బతి కని తల్లడిలకు, సీమనశ్శుద్ధి యెఱుఁగు నే కాపురిషుఁడొ
పాపఁ డాటల కెనసినపనులు చూడఁ, దండ్రి కానందమయ్యెనా? తప్పు లయ్యెనె?

క. స్వామి నిజమర్మ మంతయు, నీమోఁదియనుగ్రహమున నీ కెఱిఁగించెన్
ప్రేమమున దాఁచ కిప్పుడె, నామర్మము చెలిపెదను సనాత్రనఘిశీర్ష్క! 150

క. రామస్వామిపరాత్పరుఁ, డేమూలప్రకృతిఁ గార్యహేతుస్వరులన్
మే మిరువుర మై చెలఁగుదు, మామోఁదటియొకరహస్య మధిపుఁడె యెఱుఁగన్.

తా. తత్సాన్నిధ్యవిశేష మేఁ గని మహత్తత్త్వాదితత్త్వైకసం
పత్సామగ్రి వహించి తద్విషయరూపవ్యాపకం బైనయే

తత్సర్వంబు సృజింతుఁ బెంతు నడఁతుఁ ద్రైగుణ్యావిస్ఫూర్తిచే
వత్సా! మన్మహిమంబె సుమ్ము మతిదృగ్వ్యాపారదృశ్యాకృతుల్. 152
మ. త్రిపుటీశూన్యున కీజగజ్జననశక్తిస్ఫూర్తి వర్తిల్లఁగాఁ
గపిలాలోకేశ్వర! సత్వసంకలితసంకల్పాకృతిఁ మించి భే
దపుభావంబు వహించి యుండియు నభేదవ్యాప్తి వర్తింతు నీ
యపురూపంపురహస్య మీ వెఱిఁగి నిత్యానందమున్ బొందుమా. 153
తే. తావకీనాంగకీలాలధార జాఱి, వఱలుకుండంబు నీపేర వన్నె మీఱి
ఘోరదురితాపహారప్రకార మగుచు, నిది మొదలుగాఁ బ్రసిద్ధి వహింపఁగలదు. 154
సీ. పొడగన్న నడ రెన్నఁ డిడకున్నఁ గడచన్నయెడ మన్ననల నిల్పు నీతటాక
మరుదెంచు బిరుదెంచునరుముంచు తెరనొంచి పెరిగించు గురుఁ జేర్చు నీతటాక
మనువారఁ దనుఁ జేర నెన రూరఁ దనివార నినపారరుచి సేయు నీతటాక
ముము మానమున మాన కనుతానమున పాన నెనలేని సిరులీను నీతటాక
తే. మిది జగజ్జనజీవనం బిది సుధైక, జీవనం బిది లోకైక పావనంబు
ఇది తపోధనపరితోష మిది విశేష, మీసరంబు సరంబులమీసరంబు. 155
తే. జనులయెమ్ములు నీసరోజలములందు, నెంతకాలంబు వసియించు నంతకాల
మంతకాలయ మొందక చింతమాలి, దివ్యగతి నుందు రమరసదృక్కు లగుచు. 156
తే. హేళిలీల తమగపాళి హళి మాలి, వ్రాలులీల సదాలోకలోలలోక
జాలభవహాలహాలహరి! శూలపాణి, త్వత్సరోమణి మునుఁగ దుర్దశ లడంగు. 157
సీ. భవజటాజూటసంభవ యైనగౌతమీనదిలోనఁ దాన మొనర్చుసుకృతి
కశ్వమేధసహస్రశాశ్వతఫల మబ్బ నబ్బుర ముబ్బింప నంతకంటె
శతగుణాధికపుణ్యసంపద నింపుగంగాపతంగకుమారికాతరంగ
సంగతి గలసరస్వతిలో మునింగిన నానదీస్నానోపమానఫలము
తే. చేరుఁదావకకుండాభిషేకమహిమ, నహిమహేశ్వరునంతవాఁ డైన దీని
నెఱిఁగియిదమిత్థ మని నుతియింపఁగలఁడె, నిజము చెప్పెద విను మింక నిష్కళంక!
క. హనుమత్కుండంబున నే, జనుఁడేని తిలోదకము లొసఁగు ముదమున నా
తనిపితరులు ఘృతకుల్యం, దనరుదు రని సపతిరై జనకసుత పలుక. 159
క. సీతారాములపలుకుల, చేతఁ గలఁకదేఱి యచట శివలింగము సం
ప్రీతిమెయి నిలిపె మారుతి, భూతలజను లెల్ల మొదటఁ బూజ లొసంగ. 160
వ. ఇత్తెఱంగున లోకోత్తరుం డైనమరుత్తనయుండు సీతామత్తకాశిసిచిత్తేశచిత్తహర
లింగంబునకు నుత్తరంబున నిజాయత్తలింగంబు నభంగనిష్ఠం బ్రతిష్ఠించెనట

న్నతనిలాంగూలవేష్టనంబున రామలింగంబు వళిత్రయకలితాంగంబై యిప్పటికి
జగజ్జనదర్శనంబులకు నిదర్శనం బయ్యె నని రామలింగప్రతిష్ఠాపనకథనంబు దురధి
గమజనురంబుధినిర్మథనం బని వసిష్ఠమునిపురుహూతుండు గౌతమసూతి కిట్లనియె.

ఉ. వాయుజుపై ధరాత్మజకు స్వామికిఁ గల్గినప్రేమ తత్కృపా
శ్రీ యిరవొందుటల్ తెలియఁజెప్పినయాకథ విన్నమేటి దీ
ర్ఘాయురుపేతుఁ డై బహుఘనాన్వితుఁడై చెలువొంది యంతటన్
శ్రేయముఁ జెందు నా విని వసిష్ఠతపస్వికి శ్రోత యిట్లనున్. 162

ఉ. హృత్పరితాప మార్చి కృప నీగతి మారుతిఁ బ్రోచి రామభూ
భృత్పరమేశుఁ డెందు వసియించె? విశేషము లెవ్వి? శ్రీహనూ
మత్పరసత్కథామృతము మాటికిఁ గ్రోలెదఁ జెల్వపే యనన్
దత్పరతం దథావిధకథావిదుఁ డమ్మునివర్యుఁ డిట్లనున్. 163

ఉ. రాజకులైకభూషణుఁడు రాముఁడు పుష్పక మెక్కి జానకీ
రాజముఖీసమేతుఁ డయి రమ్యమతిన్ నిజరాజధానికిన్
దేజ యెలర్పఁ బోవుచును దివ్యలపుష్పులసోనతో భర
ద్వాజులయాశ్రమం బెనసి వాయుకుమారునిఁ జూచి యిట్లనున్. 164

చ. పరహృదయజ్ఞతాగరిమఁ బ్రౌఢవచోరచనాచమత్కృతిన్
సరసుఁడ వౌట మాభరతుసన్నిధి కేఁగి మదాగమంబు మ
చ్చరితముఁ జెల్వి రమ్మనుచు స్వామి ప్రియంబునఁ బంపె మారుతిం
దిరువడికంటె నాప్తుఁ డవనీపతి కెవ్వఁడు భక్తిశక్తులన్. 165

ఉ. పంచిన మంచి దం చరిగి పావని మానవరీతి నాతనిం
గాంచి తదంచితార్చనలు గైకొని రామకథామృతంబు వ
ర్షించె హరించె శోకశిఖిజీవన మిచ్చి తటంచు నెంచి హ
ర్షించె ఘనప్రభావులకుఁ బాత్రమె యుల్లము చల్లనేయటల్. 166

తే. హనుమ రాక వహిల్లినయాభరణంబ
దరహసనచంద్రికలు గాయఁ దమము వాయఁ
దఱుచుగా హర్షబాష్పామృతంబు గురియఁ
బటుకళానిధి చెలువొందె భరతుఁ డపుడు. 167

మ. ఘనసేనావళిమేనఁ బూనికొని శాకద్వీపమర్ధక్షణం
బునఁ బ్రాపించినసత్వరంబు దనరం బోనిచ్చి రామాభిషే

కనిమిత్తం బయి యుత్తరాంబునిధి రంగన్నీరపూరంబుకాం
చనకుంభంబునఁ దెచ్చు టేమిటికి నాశ్చర్యంబుగా నెన్నఁగన్. 168

ఉ. మారుతిఁ గూర్చి స్వామి బహుమానము మిక్కిలి చేసి యున్న చో
నారఘురామునానతి మహామణిహారము ప్రూని దీనమం
దార! కుమార! రమ్మనుచుఁ దానె యురంబున వైచి చూచె న
య్యారె! ధరాకుమారి కనిలాత్మజుపైఁగలకూర్మి యెట్టిదో! 169

ఉత్సాహ.—

ధారుణీకుమారికాప్రదత్తరత్నహార మ
క్షారి వక్షమందుఁ బూని యభ్రశుభ్రవాఁడకణో
దారతారకావళీవృతస్ఫురత్సురాచలా
కారుఁ డై చెలంగె నన్న గౌతమాత్మజుం డనున్. 170

ఉ. అప్పుడు రామచంద్రుఁడు శతాననరాక్షసశిక్షఁ బూనుటల్
డెప్పర మైనమారుతికడిందిబలంబునఁ బూనె నంటిరే
యప్పని యెట్లు పూనెఁ బవనాత్మజుఁ డంత సవిస్తరంబుగాఁ
జెప్పఁగదే యనన్ మని వచించు సమంచితవాక్చమత్కృతిన్. 171

ఉ. ఆహవభూమి రామవినుతాత్మశరోదితశోణితోద్భవో
త్సాహబృహచ్ఛతాననశతంబు హతంబుగ నేల మట్టుచున్
వాహన మై ద్విషజ్జయ మవారణ నిచ్చిన మెచ్చి మచ్చికన్
శ్రీహనుమంతుఁ గన్గొనెఁసీత జగత్త్రయమాతఁ గొల్చెదన్. 172

చ. క్షితిసుత మున్ను రాఘవునిచే హనుమత్కృపి యేకపాదరు
ద్రతయుఁ దదంశ మూని యవతారముఁ జెందుట లాలకించె నం
చతని రఘూద్వహుండు గొనియాడిన దెల్లను దేటగా వచిం
చితిఁ గద యంతమీఁదటివిశేష మశేషము విన్న తెల్పెదన్. 173

శా. కాకుత్థాన్వ్రగణి యట్లు లాత్మకథ వక్కాణింప భూపుత్రి య
త్యాకాంక్షన్ వినఁగాఁ బ్రపత్తిమెయి సాష్టాంగంబు సేవించినన్
మీ కారుణ్యమునం జెలంగుభటునిన్ మీ రింత వర్ణింతురే?
యీకారుణ్యచరిత్ర! శత్రుహృతి కుద్యోగింపరే నావుడున్. 174

సీ. పురరక్ష కనురూపబుద్ధిసంపన్ను మహామాత్యు నియమింప నవధరించి
యుఱవైన ప్రజ నేఱుపఱిచి తోతెండని సేనాధిపతులకు సెల వొసంగి

కౌసల్యమొదలుగాఁ గలతల్లులకు మ్రొక్కి వారిచ్చుదీవనల్ వరుస నంది
తమయత్తలకు మ్రొక్కి తాను రాఁ బయన మాఁక్షితిసుతరాక కంగీకరించి

తే. మణిమకుటమూని హైమవర్మంబు దొడిగి
హారకేయూరకరకంకణాదిబిరుద
భూషణాలంకృతాంగుఁ డై భూమివిభుఁడు
వేగమున యుద్ధసన్నద్ధవేషుఁ డయ్యె. 175

సీ. తనవామహస్తంబు దక్షిణమృదుపాణి వహియించి సీత పార్శ్వమున నడప
నాబద్ధతూణీరుఁ డై వెనక్కా సౌమిత్రి శరచాపములఁ బూని యరుగుదేరఁ
దొడి ప్రాసి కట్టి యప్పుడు వచ్చుప్రజఁ జూపి భరతశత్రుఘ్నుల నెచ్చరికసేయ
నుభయభాగంబుల నొడ్డోలగంబుగా సబలు లర్కజవిభీషణులు గొలువ

తే. గజరథతురంగమపదాతికలితమనుజ, దనుజవనచరసైనికోత్కరముతోడ
హనుమ వలపలిమాఁపుపై హస్త మూని, యినకులస్వామి నగరోపవనముఁ జేరి. 176

తే. భరతభానుజపాలస్త్యపతులఁ జూచి, మనబలము లెల్ల వచ్చెనే యనిన స్వామి
యన్నియును గూడె ననివారు విన్నవింప, హనుమకడఁజూడనతఁడుసాష్టాంగమెరఁగి.

క. చుక్కలు మొలపూసలుగా, దిక్కుల కవకాశమిడనిదివ్యాంగముతో
నెక్కడఁజూచినఁ దా నై, యక్కపిశేఖరుఁ డజాండ మంతయు నిండెన్. 178

సీ. ఒక్కజంగకుఁ జాల వుల్లోలకల్లోలసంప్లుతాంబరసప్తసాగరంబు
లొక్కచక్కికిఁ జాల వుగ్రభానుహిమాంశుమండలోద్యద్గ్రహమండలంబు
లొక్కఘట్టన కోర్వ దుర్వరాభర్వధూర్వహవరాహివరాహరాజముఖ్యు
లొక్కయుద్ధతి కాన దూర్ధ్వలోకానీకగర్భితబ్రహ్మాండకర్పరంబు

తే. శక్రవిద్వేషివిభవంబు నాక్రమింప, విక్రమించుత్రివిక్రమోపక్రమమున
నధికుఁ డమ్మేటి కమలగర్భాండపేటి, నిండి నిజమూర్తి విస్ఫూర్తి నిలిచె నపుడు.

సీ. మయి గదల్వఁడు గాక పయిచూర్ణమై రాలుశకలములో నూర్ధ్వలోకంబు లెల్లఁ
జిక్కి నిక్కఁడుగాక ప్రక్కలై పడిపోవు గడి దక్కి యటి మ్రోఁదికర్పరంబు
పదము మెట్టఁడుగాక భగ్గున నడుగంటుఁ బై మోపుతోఁ గచ్ఛపప్రభుండు
బిగువు చూపఁడుగాక పెటిలి బీఁటలువాఱుఁ జక్రవాళముతో దిశావలయము

తే. అఖిలదుస్సహరాక్షసాధ్యక్షశిక్ష, కెనయుతను వావహించుట యింతె కాక
యట్టివిగ్రహమున నాగ్రహమును బూని, నిగ్రహించిన లోకముల్ నీఱు గావె?

తే. మారుతి సమస్తలోకోపకారి గనుక, నొక్కదిక్కున ఘనమూర్తి నొందియున్న
నవని యెక్కడఁ గ్రుంగునో యతిభరమున, ననుచుఁ గకుబంతముల నెల్లనావరించె,

మ. తననిర్ఘాతకఠోరవాలము బృహత్కాయంబు రక్తాననం
బును బద్ధాంజలియై రఘూద్వహపదాంభోజాతవిన్యస్తస
ద్వినయాలోకము దుర్నిరీక్ష్యతనుకాంతిస్ఫూర్తి వర్తిల్లఁగా
హనుమద్వానరవీరుఁ జక్కఁ గనలే రవ్వేళ బ్రహ్మాదులుల్. 182

సీ. ఆపన్నుద్ధారకం బనుమనూత్తమముచే సద్భక్తుఁ డై విభీషణుఁడు పొగడె
మంత్రిగాఁదలఁచుదుర్మదుఁడనక్షమియింపుమనిహస్తములు మోడ్చెనర్కసుతుఁడు
మాత్రివిక్రమమూర్తి మారటమూర్తియే యీ నని బుత్తేశుఁ డభినుతించె
నింతవాఁ డై గర్వ మింతయుఁ గనఁ డంచుఁ గాకుత్థ్సపతి శిరఃకంప మూనె
తే. ధరణిసుత కన్నుఁగవ మోడ్చె భరతుఁ డెంచె
నలరె సౌమిత్రి శత్రుఘ్నుఁ డరుదు సెందెఁ
గొదవవారల నేమి చెప్పుదు కపీంద్రుఁ
జక్కఁ గను విచ్చి చూడ నశక్తు లైరి. 183

సీ. ఆవేళ హనుమంతుఁ డాకాశ మంటినతనదీర్ఘ దేహంబు ధరకు వంచి
పతి కెక్కి నజ్జుగా నతి సేయునటు లున్నఁ దన్హాకంధరాంతరమునందు
ధరణిజ నెక్కించి తానును మున్నెక్కి మెట్టి రాఁ దలఁకుతోఁ బుట్టువులను
నరసైనికుల వనేచరసైనికుల నిశాచరసైనికులఁ జూచి శంక యేల?
తే. హనుమ నారోహణము సేయుఁ డనిన వారు, నేల యీనినచందాననిండియున్న
తమతమబలంబుతోఁగూడి తరుచరేంద్రు, వీఁపుపై నెక్కి వినుతి గావించి రపుడు.
సీ. ఎవ్వానిబలుసేన లెత్తిరాఁగలవన్నఁ బల్లటిల్లుదు రిలాభారవహులు
లెక్కసేయఁగరాని దిక్కున నేరాజుమూఁకపేరుగణించు లోకవితతి
యేరాజువాహిను లెమరొడ్డి లవణాబ్ధి బెట్టిదం బడఁగించి కట్ట గట్టె
నేరాజుబలకోటి నీక్షించి జేజేలు చుక్క లెన్నికయైన సులభమంద్రు
తే. సాగరము వెల్లివిరిసినచంద మొందు, నేమహారాజుదళ మట్టిరాముసేన
యఖిలమును గూడి వీఁపుపై నధివసించె, ననిన సామాన్యమహిమయేమనఁగవచ్చు?
క. హనుమచ్చరమాంగాగ్రం, బున సీతాయుక్తి రామభూవరుఁడలరెన్
గనకధరాధరశిఖరం, బున నిలిచినమెఱుఁగుతోడిమొగులుతెఱఁగునన్. 186
ఉ. సందడి సెంది వందురక సందుల గొందులఁ జిక్కి తొక్కుడుల్
సెందక వెక్కసం బడరి చిందఱవందఱ గాక మూఁక లా
నందము నొందుచున్నరఘునాథునియాజ్ఞ శిరంబునన్ మరు
న్నందనుఁ డావహించి గగనంబున కుద్ధతి నుద్గమించినన్. 187

తే. వనచరేంద్రనిలాంగూలవల్లియనెడు, కాఁడతుదఁ గూడి లోనఁ జుక్కలబెడంగు
దొరసి మెఱసినయూర్ధ్వకర్పరము వొలిచెఁ, బుడమిఱేనికి ముత్యాలగొడుగులీల.

శా. ద్యావాభూపరిపూర్ణభృత్యచరమాంగాగ్రస్థలాధ్యాసి యై
భూవర్యాగ్రణి మింటిత్రోవఁ జనుచుఁ బుణ్యాశ్రమోర్వీరుహా
గ్రావారణ్యసరిత్సరోవరనదగ్రామావళుల్ చూపి సీ
తావామాక్షికిఁ జెల్వె ని ట్లనుచుఁ దత్తద్వర్ణనోదీర్ణతన్. 191

చ. అరిహరణార్థియై చన నిజాయతవార్ణహరీక్షుమంఖుమ
స్వరమున గెల్వుదీవన లొసంగుచుఁ దుంపరము త్తియంబు లు
త్తరళతరంగహస్తములఁ దాల్చి జయార్థము సేస వెట్టెడిన్
గరువలిపట్టికిం గగనగంగ గనుంగొను మంగనామణీ! 192

ఉ. గిబ్బవయాళికానిజడకెంజిగి యంటినొ వేల్పుసిబ్బెపుం
గుబ్బెత లుబ్బియాడుతఱి గుబ్బిల జొబ్బిలుకుంకుమప్రభల్
ప్రబ్బెనొ మంచుగుబ్బలిఁ దొఱంగుట జేగురు రేఁగెనో యనన్
గబ్బివహించె నెఱ్ఱినయి గంగ మరుత్సుతుకాంతి పర్వినన్. 193

మ. సరసభ్రాజదనంతపాదకటకున్ సంఛాదితాశాంబరున్
సురసంసేవ్యు శిరస్సముజ్జ్వలసురస్రోతస్వినీచంద్ర బం
ధురశుభ్రచ్ఛవిమూర్తిఁ బల్లవధనుర్దుస్సాధ్యయోగీంద్ర భా
సురసారంగసముత్కరున్ హిమగిరీశుం జూతు మబ్జాననా! 294

లయగ్రాహి.

రంగుగల పచ్చలమెఱుఁగుఁ గని పచ్చికబెడం గనుచు వచ్చినకురంగములగుంపుల్
చెంగటనె భగ్గునఁ బతంగమణు లంటినమిడుంగుఱులు గెంటితమయంగములఁబాఱన్
చంగునను దాఁటి యుఱుకం గెలన నవ్వెడిసురాంగనలనవ్వులఁ గరంగునెలరాలం
గాంగలహరింబలెఁ దొరంగుచఱులం గెలయుబంగరపుగట్టె కుఱంగట లతాంగీ!

తే. కొంజరేయాంగరుచివల్లికలు కడాని, గట్టు ముంచినఁ గని తెఱగంటిచెలులు
మింటఁ జనుదెంచె రెండవమేరు వనుచు,నుఱక భయవిస్మయము లొందియున్న వారు.

సీ. డిండీరఖండప్రకాండధావళ్య మాననము వెల్వెలఁ జేసికొనుట గాఁగఁ
దోడ్తోఁ బొడముసీటితుంపరల్ నెఱి మేనఁ దవులుస్వేదాంబుబిందువులు గాఁగ
వినువాఁక మొనదాఁక నెనయ నుబ్బుట పత్నిఁగూడియోజింప నేఁగుటలు గాఁగ
సర్వదికూలంకషధ్యాన మిది మానుఁ డని బిట్టు మొఱపెట్టుకొనుట గాఁగఁ

తే. దివిరి ముసు దక్షిణాబ్ధి బంధించినటుల, వచ్చెనో తన్నుఁ గట్టింప వాయుజుఁ డని
బెఱవు మది గ్రమ్మి ముఖ్యంపువిరులఁ బూజ,లొసఁగుచున్నట్టులున్న దీయుత్తరాబ్ధి.
తే. సహజగుంభితశబ్దముల్ శ్రావ్యములుగ, సహజగాంభీర్యమాధుర్యసహిత మగుచుఁ
గవుల నోరూరఁజేయుసత్కావ్యరీతి, యిక్షురసవార్ధి చెలువొందె నింతి కనుము.
ఉ. డొరక మ్రొయ్యచుం దెసల కుద్ధతిఁ దుంగతరంగహస్తముల్
బారలు చాఁపుచుక్ నురుఁగుఁ బైపయిఁ జూపుచుఁ దుంపరల్ పడం
బాఱుచు బొంగుచుక్ బయలు ప్రాఁకుచు గట్టులు దాఁకుచుక్ సురా
సీరధి మించెఁ జూడు తరుణీ! జడభావము మాన దెయ్యెడక్. 299
మ. జలకాంతాకబరీభరోజ్జ్వలమిళచ్ఛైవాలనీలప్రభా
వలయోత్తుంగతరంగసంఘవిచలద్వ్యోమానికానీక మై
జలభద్రేభవిహారముద్రితసమంచచ్చంద్రికావర్త మై
చెలువొందెక్ ఘృతవారిరాశి యెమటుక్ సీతాసితాబ్జేక్షణా. 200
శా. ఆకర్ణాంతవిశాలలోచనశతాస్యాదిత్యవిద్విడ్భుజా
వ్యాకృష్టామితపాలనాన్వితము మాయాపట్టణం బున్నత
ప్రాకారోపరిశృంగలగ్నరవిచక్రక్షేమసాక్షాత్కృతే
చ్ఛాకల్పారుణదోఃప్రయాస మదిగో శాకాంతరీపంబునక్. 201
ఉ. దానవలోకనాథునిప్రతాపశిఖల్ వడిఁ గ్రమ్మి నిల్చిన
ట్టీనగరంబుచుట్టుఁ దగుహేమపుఁగోట త్రిసేత్రుఁ డైనచో
మానిని చక్కఁ జూడ నసమర్థుఁ డనక్ బెఱవారు శక్తులే?
వీనిఁ దృణీకరించి కపివీరుఁడు మారుతి వచ్చెఁగా కిటక్. 202
మ. అతిలోకం బగుదైత్యవానరనరేంద్రానీకముక్ వీఁపుపై
భృతిగావించి నభోగతిం ద్రిజగదాభీలప్రయాణోద్ధతిక్
జతురంభోధులు దాఁటి శత్రుపురిఁ జేర్చ న్నేర్చు నెవ్వాఁడు? మా
రుతపుత్రుం డవలీల నింతపని కారోహించెగా కియ్యెడక్. 203
ఉ. నాలుగువారిరాసులు క్షణంబున దీవులతోఁ దరింపఁగాఁ
జాలినయప్రమేయజవశాలికి ముక్లవణాబ్ధి దాఁటుటల్
చాలబ్రయత్న మే? భువనజాలము లన్నియు నొక్కజంగకుం
జాలునె? కామరూపత బొసంగిననిక్కపిచక్రవర్తికిక్. 204
మ. మన లంకాపురిమీఁదఁ బోవుతఱిఁ నిమ్మూర్తిక్ విజృంభించి ని
ల్చినఁ దద్రావణకుంభకర్ణు లెదురే చింతింప మత్కీర్తిభూ

జను లెంచక్ లవణాబ్ధిబంధనముఖోత్సాహైకసాహాయ్యంబై
తనరక్ నా కితఁ డాప్తుఁ డై, తగ నసాధ్యం బెద్ది లోకంబులక్. 205

క. ఈకడ వింతలు మనము వి, లోకింప జవైకగతిని లోభము వారసెం
గాక మనోజవగమనముఁ, గైకొన నిద్దివి నిమిషగతి కున్నదియే?! 206

ఉ. బాలమరుచ్చలత్కలపాణి చలింపఁ బికాళిరాజికీ
రాళిమృదూక్తిఁ బావని నిజావనిఁ బాదము లూఁదఁ బిల్చుఁ ద
ల్కేళివనాంతలక్ష్మిఁ దిలకించితె? చంచలనేత్ర! యచ్చటం
బాళిము డించి రక్కసులఁ బంపుద మర్కజువీడు చూడఁగక్. 207

మ. అని రామక్షితిపాలమౌళి, సుమనోహారిత్వరంభాదిరం
జన మై సంశ్రితదేవవల్లభరమాసంభావితం బైనసం
దనముంబోనిద్విషత్పురోపవనముక్ దర్శించి వాతాత్మజుం
గని సేనాతతి నీడ డించు మని పల్కక్ భూమికిం డిగ్గుచోక్. 208

ఉ. అబ్బురమయ్యె నద్దిర యజాండము నిండినదండిమేనితో
గొబ్బున వచ్చుచున్న దొకకోఁతి యటం చురుదండపాణు లై
ప్రబ్బినకిన్కఁ బూనువనపాలురు మ్రగ్గగడిగ్గె నేలకుక్
డెబ్బదిరెండువెల్వలును డిగ్గెను డిగ్గిరి సైనికాగ్రణుల్. 209

క. ఆరామనృపతి సతితో, నారామ మలంకరించి యర్కజముఖులం
జీరి సురారిమహాపురి, పై రణమున కరుగుఁ డనుచుఁ బనిచె ననుటయుక్. 210

క. విని గౌతమసుతుఁ డిటువలెఁ, బనిచినపతియాజ్ఞ ప్రమాని భానుజముఖ్యుల్
చని సురవైరులతో నని, మొనసినపని దెలుపుఁ డనుచు మునినడుగుటయుక్.

ఆశ్వాసాంతము.

చ. అసురహరా! హరాజమహితాత్మ! హితాత్మవిచార! చారణా
ప్రసరదయా! దయారసనిరంజన! రంజనభావ! భావనా
భ్యసనపరా! పరాశరముఖాదర! ఖాదరధీర! ధీరతా
హసితధరా! ధరావనసమాహిత! మాహిశబోధ! బోధకా! 212

క. శరణాగతభరణాభ్యా, శరణాహతదూషణాదిశాత్రవ! కరుణా
శరణా! పరిహృతశరధీ!, శరణాకరణాదిదూరసంవిద్ధరణా!.


స్రగ్విణి.—

అబ్జపత్రేక్షణా! యూర్తసంరక్షణా! యబ్జరేఖాననా! యాశ్రయత్రాణనా!
యబ్జకీర్త్యాదరా! యార్యవర్యాదరా! యబ్జసింధూర్భిదా! యచ్ఛబుద్ధ్యాస్పదా!.

గద్య. ఇది శ్రీమదంజనాతనయదయాసలసత్కటాక్షవీక్షామహత్వసంప్రాప్తకవిత్వ విద్యావధాన సగుణనిర్గుణధ్యానవాసనానిధానసమాన సబిసపుష్పపుష్పగిర్యప్పనార్య కుమార సమాశ్రితబుధాచారగురుజనవిధేయతిమ్మనామధేయ ప్రణీతం బైనసమీర కుమారవిజయం బనుమహాప్రబంధంబునందు మైరావణవధయును సత్యలోకగతుం డైన గంధమాదను మరలఁ దెచ్చుటయు లింగప్రతిష్ఠాపనకథయును దత్తోపదేశం బు సేయుటయు హనుమత్తీర్థమాహాత్మ్యవర్ణనంబును హనుమద్విశ్వరూపంబును మాయాపురప్రయాణంబును దత్పురోపవనప్రవేశంబుననన్నది చతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

పంచమాశ్వాసము.



భూతలపుత్రికాకనకపుష్పపరాగపవిత్రితాంగ! సీ
తాకుచకుంభకుంకుమవిధాయకవక్షవిశాలధామ! సం
ధ్యాకరుణాంతరంగ! మునిధర్మసమాధిసమాధిమానస
శ్రీకర! సత్యసంధ! రఘుసింహ! మహాప్రభ! రామచంద్ర! నీ
కీకడ నేమి సేయుదు మహీధరధీరత నీవు మెచ్చునన్. 1

వ. అవధరింపుము భూతదయాగరిష్ఠుఁ, డగువసిష్ఠుఁ డనియె గౌతమాత్మజునకు
విను శతానంద! శ్రీరామవిభునియాజ్ఞఁ గపులొనర్చినరణము సాంగంబు గాఁగ. 2

ఉ. మర్కటసైనికేంద్రుల సమగ్ర బలాఢ్యులఁ బేరుపేరునం
చేరొక్కని యర్కజాంగదవిభీషణముఖ్యుల నన్యసైన్యసం
పర్కముగా శతాస్యపురిపైఁ బుచికొల్పి పరాగపాళిచే
నర్కునిఁ గప్పుచుం గిలకిలార్భటి దిక్కులు ప్రక్కలించుచున్. 3

చ. తరుధరణీధరాశ్మములు దాల్చి సముద్ధతి భూమికోట డ
గ్గటి నలువంకలం గలయగట్టలు పూడిచి కోటఁ గూల్చి గో
పురములు నేల ద్రాల్చి తలుపుల్ బడ డుల్చి యదల్చి పౌరు ల
చ్చెరుపడఁ బెచ్చురేఁగి కపిసేన విభీషణసేన హెచ్చినన్. 4

ఉ. ఎక్కడిక్రోఁతిగుంపు లివి యెక్కడిరక్కసిమూఁక లిప్పురం
బక్కట! లోకభీకరశతాననపాలిత మా టెఱుంగవో
చిక్కకు నిఁ కెందుఁ బోవు నని సింహనినాదము మేదురంబుగా
నొక్కటుఁ గాలకేయు లన నొప్పెడుతప్పురరక్షణక్షముల్. 5

సీ. ఖరకఠారత్సరుత్సూరికాశుగస్పృగాదిబహు సాధనోద్యత్పాణు లగుచు
హయతరత్సుమదేభహర్యక్షముఖసమితోగ్రైకవాహనాయుధు లగుచు

స్వచ్ఛవ్రచ్ఛటోచ్ఛ్రయకంకటచ్ఛవిప్రచ్ఛాదితవ్యోమభాగ లగుచు
భీమాట్టహాససంభేదితాశాకుంజరస్వాంతకర్ణాంతరాళ లగుచుఁ
తే. గనుఁగొనలఁ బ్రస్ఫురస్ఫులింగములు చెదరఁ
జండగుణఘోషణముల బ్రహ్మాండ మగల
గర్జితాపర్కోద్వృత్తిఁ గాలచేయు
లడరి కపిదైత్యనరులపై నడచి రఘుడు. 6

క. కాలవ్యాళకరాళ, జ్వోళజ్వాలోగ్రత న్నిశితకరవాలా
భీలప్రభ లొరసిన రవి, యాలో నద్దంపుబిల్ల యనఁ గనిపించెన్. 7

చ. పొడుపొడు పట్టుపట్టు మడె పోయెడుఁ బోయెడుఁ బోవసీకు మ
న్నొడువుల బెట్టిదం బొదవ నూఁగులసంఖ్యలు గుంపు లై వడిన్
బుడమి చరింప సిర్జరరిపుల్ కపిసేనలఁ దాఁకి లగ్గ లె
క్కుడు గనకుండ బల్లెములఁ గ్రుమ్ముచు రెమ్ముచుఁ బాఱఁజిమ్ముచున్. 8

లయగ్రాహి—

తిట్టుదురు పాదములమట్టుదురు శూలములఁ గుట్టుదురుమోదికెగఁ;గొట్టుదురుజాఱి
జెట్టుదురు పాశముల గట్టుదురు పెన్గదలఁగొట్టుదురు నేలఁ బడఁబెట్టుదురుమోద
జెట్టులును గట్టులును జట్టులును హస్తములఁ బట్టి వెస వైచి కపులిట్టు నటు పోర
జుట్టుకొని యట్టెబలుదిట్టతన ముట్టిపడ నట్టియెడ బిట్టడరి రట్టడి యొనర్పన్. 9

శా. బద్ధస్పర్ధఁగడంగుదైత్యులమహాబాహాబలాటోపసం
పద్ధాటీపటిమం దిటంబు వహియింపం జాల కుద్భ్రాంతు లై
యుద్ధక్షోణిఁ జలించువానరుల నోహో నిల్వఁడీ యంచు స
న్నద్ధుం డైనవిభీషణుండు కపిసేనన్ నిల్పి సన్రోధుఁ డై. 10

మ. అలఘుగ్రావమహోగ్రకాయుల సురౌఘూజేయులం గాలకే
యుల నీక్షించి స్వసైనికోత్తముల కత్యుద్వృత్తి జే వీచినన్
గలహారం భవిజృంభణోద్ధతి పొసంగన్ వానరుల్ వారితో
దళముల్ గూడిరి తారసిల్లి రట శస్త్రాస్త్ర నద్దైత్యులన్. 11

శా. ఉల్లోలధ్వజవిస్ఫుటత్పటపటాత్యుగ్రార్భటుల్ దైవహ్ల
ద్భల్లోద్యత్పటహచ్ఛటాధణధణంధాణంధణల్ శత్రుహా
హుల్లోలస్వనముల్ విభీషణబలాధ్యక్షక్షపాటాగ్రణీ
కిల్లిల్లి ధ్వను లెల్లెడం జెలఁగె నేకీభావ మై యయ్యెడన్. 12

శా. సాహంకారనిరంకుశాహవముఖాహంపూర్వికాలాప మై
బాహాబాహికచాకచిం జల మెలర్పం గాలకేయాసుర
వ్యూహంబుం బొదివెం గపిప్రజము బాహాస్ఫాలనోత్సాహమై బోరె హో
రాహోరిత్ నిజఘోషనిర్దళితతద్రక్షోవధూగర్భ మై. 13

చ. అగచరు లెత్తివైచువిపులాచలశృంగములత్ గణింగునత్
దగిలి మిణుంగురుల్ పొగలు దారొక్కనురక్కసిమిక్కుటంపుటు
క్కుగదలు మింటితో నొరసికొన్న మహోల్కశంకఁ బాఱువె
ల్ల గజము నొల్లఁ డింద్రుఁ డకలంకవిమాన మలంకరించుచున్. 14

క. కరనఖరచరణవాల, స్ఫురణలఁ గపు లసురవరులఁ బొదివిరి వారుత్
శరపరశుకుంతతోమర, కరవాలోద్ధతులఁ గపుల గదిమిరి పోరత్. 15

క. పూనినతరుగిరు లలుఁగుల, చేనొగి చూర్ణములు సేయ సింహధ్వనితో
వానరవీరులు దనుజుల, పై నుఱుకుటె కాని చేటుపాటెంచ రటత్. 16

క. చూచి తమునడవిద్రిమ్మరి, రాచఱికము వైచుటాలు రక్కసిగుంపుల్
డాచేతదట్టివైచిన, ఖేచరులకు మిగులపాడవుకే చనవలసెన్. 17

తే. ఉదుటఁదనమున హరి యొక్కఁ డెదుటివాని
మదమదావళ మరుదేర నెదిరితొండ
మూఁది పట్టి చివుక్కున మీఁది కెగసి
కుంభములు ప్రచ్చె నభముఖోజ్జృంభణమున. 18

సీ. క్రూరాంఘ్రిహతుల దేవారిశతాంగముల్ వారిశతాంగముల్ ప్రక్కలించి
యలవుమైఁ బూర్వదేవాజిసంచారంబు వాజిసంచారంబువై పడంచి
వడి మీఱి దానవవారణస్ఫురణంబు వారణస్ఫురణంబుతీరు మాన్చి
బలుకినక్క శత్రుసంపత్తిప్రాబల్యంబు పత్తిప్రాబల్యంబు పరిహరించి

తే. పోరువానరవీరుల భూరిశక్తి
దాఱి నిల లేక ముందరిబారు విఱుగఁ
గాలకేయావిదనుజు లాగ్రహము మిగులఁ
గపులపై నేనఁ బురికొల్పి కడఁగుటయును. 19

ఉ. శంక యొకింత లేక కపిసైనికు లుద్ధురసింహనాద మ
భ్రంకష మై చెలంగ జలరాశిపదాహతిజాతధూళిచే
నింక భుజాభుజిం దొడరి రే మని చెప్పదు నట్టిపోరునత్
బింక మెలర్ప మార్కొనె విభీషణుసేనలు కాలకేయులన్. 20

క. ఈరీతి సైనికద్వయ, మారూఢమిళ్లోజయార్థ మై రెండునెలల్
హోరాహోరిఁ గడంగి య, హోరాత్రము లని ఘటించు చుండెడుచోటన్. 21

ఉ. ఆనగరాధినాథుఁడు శతాననుఁ డంతకు మున్న శంకరున్
ధ్యాన మొనర్చుచుండి కలహాన్వితసైనికదుర్భరార్భటుల్
వీనుల సోఁకినన్ మది చలింపఁగ నత్తఱి ద్వారపాలకుల్
గానఁబడం బురంబు వెలి గ్రమ్మెనస ద్దది యేమి? నాపుడున్. 22

ఉ. మ్రొక్కి భయంబు మీఱఁ గరముల్ ముకుళించి పరాకు రా జొకం
డెక్కడివాఁడొ యొక్కకపి నెక్కి నరాసురవానరాళితో
నిక్కడ డిగ్గి రెండునెల లేఁగెఁ గపుల్ మనకాలకేయులుం
దక్కక పోరసాగి రిది తద్ధ్వని స్వామి! యటంచుఁ బల్కినన్. 23

క. ఆహా! నాపురిపై నొక, బాహుజుఁ డరుదెంచి కోఁతిబలములతోడన్
బాహాబలమున రణస, న్నాహము వహియించె ననిన నగరే లోకుల్. 24

క. ఆజి బిడౌజుఁడు మొదలగు, జేజే లల వుడిగి నన్ను జేజే యనఁగా
నేజాడ వచ్చె నిచటికి, రాజు వనచరులఁ గూడి రణమొనరింపన్. 25

సీ. గుటగుటార్భటుల మిక్కుటపుబెబ్బులి యున్నపొదలేడినొదమలు పొదివినటులు
అడఁగి యూరకయున్న హర్యక్షపతిగుహాంతర మేనుఁగులగుంపు దొరసినటులు
చుట్టఁబెట్టినభోగి పుట్టపట్టున దొట్టి చిఱుతతెమ్మెరలు గ్రమ్మినయటులు
కడిఁదిమార్జాల మాఁకటఁ బొంచి యున్నచోఁ జిట్టెలుగమి తారసిల్లినటులు
తే. మది మది వసించి మత్తు లై మచ్చరించి, నన్నుఁ బొదివినదనుజవానరనరాళి
పచ్చిపొల శూలశిఖికీల వెచ్చచేసి, భూతకోటులఁ బరితృప్తిఁ బొందఁ జేతు. 26

మ. అని రోషించి కపాయితాక్షుఁ డయి రక్షోధ్యక్షుఁ డాత్ర్యక్షచిం
తనతో నక్షసరంబు డించి సచివాప్తశ్రేణి మన్నైనవా
రిని సన్నద్ధులు గాఁగఁ బంచి రణభేరీభూరిధ్వాణంధ్వణ
ధ్వని బ్రహ్మాండము నించి యుద్ధకుతుకోద్యద్ధామితథ్వానుఁ డై. 27

సీ. ద్విశతపాణింధమోద్దిప్తాయుధప్రభల్ డాలయేలికచపేటంబు ప్రేయఁ.
గరకంకణాంగదగ్రైవేయకాద్యంశువల్లికల్ బ్రహ్మాండ మల్లికొనఁగ
శతమస్తకస్థలాంచత్కిరీటాగ్రంబు లాఁగి నక్షత్రాళి వీఁగ నొత్తఁ
గపటగాఢతమిస్రఘటనాపటుస్ఫూర్తి నిష్ఠురాంగము వొంగి నింగి మ్రింగ
తే. సమరసంరంభసంభృతోత్సాహలీలఁ, గాలనిర్దంధనోత్కంఠకాలకంఠ
నోజ శతకంఠుఁ డుగ్రశౌర్యోపకంఠుఁ, డగుచుఁ బురి నిర్గమించునయ్యవసరమున,

మాలిని.—

బిరుదపటహశంఖాభీలఢక్కాహుడుక్కా
ద్యురుతరరవధూతాహూతసన్నద్ధవీరా
చరితకహకహోదిస్వానని ర్భేదితాశా
శరణకరణకర్ణస్థాన మై సేన మించెన్. 29

సీ. ఘోర మై కురియునంగారవృష్టికిఁ దోడు తురగవాలధినిప్ప లురులసాగె
నెడలేక పుడమి రాలెడుతారలకుఁ దోడు కరులకన్నులబాష్పకణము లూదవేఁ
దమయిచ్చ దివిఁ గబంధము లాడుటకుఁ దోడు ఘనపతాకలమ్రోఁద గ్రద్ద లాడె
దళ మైనభూతబేతాళార్భటికిఁ దోడు మదఫేరవారావ మెదురుకొనియె

తే. మొనయుమృత్యువునిశ్వాసమునకుఁ దోడు,పరగెఁబ్రతికూలవాయువు బలముమీఁద
మొఱకుఁదనమున నవి యెల్ల సరకు గొనక, బెఱసురక్కసి యని సేయుకొఱకు రాఁగ.

ఉ. వానిధగద్ధగోద్ధృతసువర్ణకిరీటశిరశ్ఛతద్యుతుల్
వానివిభూషణోజ్జ్వలదవార్యకరద్విశతాయుధద్యుతుల్
వానిశరీరజృంభణము వానిమదోద్ధతిఁ జూచి జానకీ
జాని శిరఃప్రకంపన మెసంగ మహాద్భుత మంది యుండఁగన్. 31

ఉ. అంత సమీరసూతి నతుఁ డై కరముల్ మొగిడించి స్వామి! యా
ద్యంతవిదూరవిగ్రహుఁడ వవ్యయతత్త్వమ వయ్యు నెంతయున్
వింతగఁ జూడ నేమిటికి? వీఁ డెదురే భవదీయదృష్టికిన్?
జింత దొఱఁగి శత్రుహృతి నేయుము నేఁ డని తెల్పి పొల్పుగన్. 32

సీ. శతకోటిమార్తాండచండలోచనములఁ గాలానలజ్వాల గీలుకొనఁగ
దుష్టరాక్షసవంశధూమకేతువుఁ బోలి కాలంబు విషవీథి జాలువాఱి
దంతసంఘట్టనోద్ధతవిస్ఫులింగముల్ నెఱసి దిక్కుల నెల్ల నిండుకొనఁగ
నుచ్ఛ్వాసపర్యాప్తహుంహుంక్రియార్భటు లెదిరిమూకలగుండె లదరఁజేయ

తే. నిడుదమై వచ్చి యదలించి పిడికిలించి, హనుమ కట్టల్కతో నిదె తిను మటంచు
నడుగుబెడిదంపుఁదాఁకులఁబుడమి వడఁక, బొడిచెవడిమించి శతకంఠువెడఁదలొమ్ము.

చ. పొడిచినపోటున న్నొగిలి భూమిని ద్రెళ్ళి ముహూర్తమాత్రముం
గడచిన లేచి కట్టెదుట గంధవహాత్మజుఁ గాంచి మాయురే!
కడుబలశాలి వౌదు త్రిజగద్భయదాంగుని నన్ను నొంచె నీ
పిడికిటిపోటు బెట్టిదము పేరొక్కన శక్యమె? వానరోత్తమా! 34

శా. ఈలోకంబున నెల్ల: ద్రిమ్మరితి దేవేంద్రానికిక్ష్వాలకిం
ఛోళిం గెల్చితి నింతవాఁడ నయితిఁ శోధించితిఁ వీరులఁ
నీలీలఁ నను నొంచువాని నెఱుఁగఁ నీముష్టి నేఁ గంటి మ
చ్ఛాలం బెట్టిదొ నీవు గన్గొనుమటంచు బేర్చి పెల్లార్చుచున్. 35

మ. తనకంటెం బొడ వైనశూలము సమస్తద్వేషిహృచ్ఛాల మం
జనపుత్రుం గని యూఁచి వైచిన మహాసంవర్తకావర్తక
స్తనితోద్వర్తనవిస్ఫృతాశనిశిఖిజ్వాలాకరాళ ప్రభఁ
జనుదేరఁ దృణలీలఁ బాదహతిఁ ద్రుంచం దైత్యుఁ డత్యుద్ధతిఁ. 36

ఆ. మేలు మేలు నిన్ను మెచ్చితిఁ గొను మంచు, ద్విశతబాహుభరితదీర్ఘముసల
పరశుభిండివాలకరవాలముఖసాధ, నములు వైవ హనుమ నడుమఁ ద్రుంచె. 37

శా. ఆవేశఁ రఘునేత మారుతిశరీరాటోపమున్ దద్భుజా
ప్రావీణ్యంబును గాంచి సంశసిలి యూపైనుండి క్రిందైన ర
థ్రోవీరుం గనుగొంచు లక్ష్మణునిచేఁ కోదండముం దాల్చి త
జ్జ్యావల్లీధ్వను లెల్లెడఁ నిగుడఁ జేయఁ దాయ యుగ్రాకృతిన్. 38

మ. కుటిలభ్రూకుటులుఁ బ్రకోపవశదృక్కోణస్ఫులింగస్ఫుట
స్ఫుటలుం గ్రూరరథచ్చటాగిటగిటస్వానస్ఫుటాస్యజ్వాల
చ్చటులజ్వాలలు నట్టహాసములు మించం జండబాహాశతో
ద్భటకోదండవిముక్తకాండములు నింపఁ రాముఁ డత్యుద్ధతిఁ. 39

క. దోర్జవమున నలినిజధను, రూర్జితవిశిఖములఁ దునిమి యురవడి చూపఁ
గర్జించుచుఁ దర్జించుచు, భర్జించుచు నసురవరుఁడు బవరము చేసెన్. 40

శా. శంకాతంకము లేక యప్పుడు రణోత్సాహంబు వాటించి య
ప్పంకేజాప్తజుఁడుఁ విభీషణుఁడు పైపై శైలశస్త్రాదు లి
ర్వంకం గప్పినఁ ద్రుంచి పాదహతిఁ బాఱం జిమ్మినఁ దిమ్మునఁ
లంకాద్వీపములోనఁ గూలి రిరువు ర్లజ్జాకులస్వాంతు లై. 41

ఉ. ఆలములోన నున్నమరుదాత్మజుఁ డాకడనుండి యాకడఁ
ద్రాలినవారిఁ జూచి దనవాలము చాఁచి చతుర్గపయోఘులఁ
వేలమ కట్ట గట్టి యొదవించెను దత్పునరాగమార్థి యై
వాలధిసేతుమార్గమున వచ్చిరి వా రతనిఁ నుతించుచున్. 42

సీ. సర్వివార్ధివిశాలశైవాలభూమిళన్నీలపాళీనిగన్నిగలఁ గలసి
హాలాంబుధితరంగడోలాంబుబాలికాతాటంకమణిధగద్ధగల నొరసి

యిక్షుసాగరగర్భరక్షితామృతదంతిదంతావళీతళత్తళల నొలసి
క్షారపారావారశకులపుచొప్పిత్తిప్తమకరతోద్యచ్చకచ్చకల బెరసి
తే. సకలలోకాద్భుతక్రియాజనకశక్ర, చాపకర్బురవైభవోద్దీప మగుచు
ద్వీపవాసులు భయ మంద దీర్ఘలీల, వాలసేతువు చెలువొందె వనధులందు. 43

క. వదలఁడు సహరోదగ్రతఁ, గదలఁడు తా నున్నచోటు గగనాంతరమున్
దుదగన్న మేనితో నతఁ, డుదధులపై వాలసేతు వొదవించుసెడన్. 44

క. రూపింపవసమె హృదయ, వ్యాపారము లీల వాలవల్లిక సకల
ద్వీపము లబ్ధులు క్షణమునఁ, బ్రాపించె నటన్నఁ దత్ప్రభావ మొరులకున్. 45

ఉ. అంత నభస్వదాత్మజదయాగతి నిట్లరుదెంచుటన్ రుమా
కాంతవిభీషణుల్ రిపునిఁ గ్రమ్మఱఁ గ్రమ్మినదొమ్మిగాఁ గపుల్
చెంతలవృక్షముల్ గిరులు చేకొని శత్రునిమోఁద వైవ వాఁ
డింతలు నింత లై తునియ నేసె శితాస్త్రపరంపరాహతిన్. 46

ఉ. అందఱిశైలజాలము నిజాంగమునం దుసు రై ధరం బడం
గొందఱిఁ బాదఘట్టనలఁ గొందఱి బాహుమహోగ్రహేతులన్
గొందఱిఁబొర్లి ష్ణిఘాతములఁ గొందఱి జానుల బెట్టిదంబుగన్
గొందఱి ముష్టిసంహతులఁ గూల్వఁ గపీంద్రులు కాందిశీకు లై. 47

సీ. సంగ్రామమున నిల్వఁజాలక పగవాని కంగదుం డై పాఱె నంగదుండు
పరిపంథినిశ్వాసపవమానహతిఁ జన్ననలనామ మిరవయ్యె నలున కప్పు
డరిఖడ్గహతిఁ దూలి యంతరిక్షమునందు నీలలీల వహించె నీలుఁ డంత
రిపుదేహదీప్తి పర్విన మింటఁ గళలేని బుషరా జన నిల్పె బుషరాజు

తే. రంభుఁ డలరాకగతజయారంభుఁడగుచు, స్వేదుఁ డురుసాధ్వసోద్భవస్వేదుఁ డయ్యె
ముక్తుఁ డాజిక్రియోద్యోగముక్తుఁడయ్యె, దంభుఁ డాక్రాంతడంభుఁ డై దాఁగియుండె.

ఉ. చెప్పెడిదేమి వానరులు చిక్కినవారలు తత్పదాహతిం
గుప్పలు కుప్ప లై పడిరి కూలె విభీషణుసేన భూమిపై
నప్పుడు కాలకేయబల మంతముఁ జెందె రఘూత్తమానుజుల్
ముప్పిరిగొన్నకోపమున మువ్వురుఁ దాఁకిరి రాక్షసేంద్రునిన్. 49

ఉ. తాఁకి భయంకరాంబకకదంబవిశాలకృశానుకీలలం
గాఁక యొనర్ప దర్పమునఁ గన్నుల నిప్పుక లుప్పతిల్లఁ బే
రాఁకలిగొన్న సింహము సటాగ్రము లూఁచినఁ బోఁచునాకృతిన్
వీఁక నెదిర్చె రాత్రిచరవీరవరేణ్యుఁడు వారి మువ్వురన్. 50

చ. కరభరితాశుగాసశతకప్రవిముక్తశరప్రకాండవి
స్ఫురణ దివంబు రాతిరియు భూరికృపాణమరీచిపాళి రా
తిరి పగలై కనంబడ నుదీర్ణతఁ బోరెడుదైత్యనాథుతో
నరపతినందనుల్ రణమొనర్చిరి నాల్గునెలల్ క్రమంబునన్. 51

క. దొరకొని పోరఁగఁ బోరఁగ, నఱకువ తెఱకువయు లేనియసురదురములో
దొరసి తనుఁదా మె బడలిక, పొరసినసోదరులఁ జూచి భూవిభుఁ డనియెన్. 52

చ. అమరవిరోధి మార్కొనియ హస్తము లస్తిమితాస్త్రశస్త్రచం
క్రమణశయప్రశస్తిమెయిఁ గయ్యము సేయఁదరంబె? నాల్గుమా
సము లొకరీతిఁ బోరితిరి చాలుఁ గుమారకులార! మీపరి
శ్రమము దొఱంగి నిల్వఁ డని రాముఁ డుదగ్రభుజాబలోగ్రతన్. 53

శా. ఆటోపంబున నాంజనేయచరమాంగాగ్రస్థితుం డై ధను
ర్జ్యటంకారకఠోరరావ మఖిలాశాభిత్తికల్ హత్తి యు
ర్వాటింపన్ శతకంఠుమేనఁ గులిశోద్యత్కోరబాణంబులన్
నాటింపం గని బిట్టు నవ్వి కినుకం దైత్యేశ్వరుం డిట్లనున్. 54

ఉ. రావణు గీవణున్ సమరరంగమునం గుదియించినట్లు నా
లావున కోహటింపక నిలం గలవే రఘురామ? వేత్త వై
యీవెడ(కో)ఁతి నెక్కొనిన యేటికి వచ్చితి వింతదూర? మ
య్యో! విజయంబు నెంద గలఁ డోటు శతాస్యుఁ గడంగి రుద్రుఁడున్. 55

చ. ఎద ననుఁ వీరివారివలె నెంచితివేమొ శతాస్యుఁ డన్నచో
బెదరు సమస్తలోకములు భీతమృగేక్షణఁ గూడి సిగ్గు లే
కెదిరి రణంబు చేసెద విహీ యిది వీరగుణంబె బీరము
న్వదలక చూడు నాకడిమి నా విని రామనృపాలుఁ డిట్లనున్. 56

ఉ. బీరము గల్గియున్నఁ గనికింపుము వీతఁడిమాట లాడినన్
వీరుఁ డటందురే సమరవీథిక నీయిరునూఱుబాహువుల్
నూఱుతలల్ దళించి పలలోలత జంబుకకంకగృధ్రముల్
పోరొనరింపఁ జూచి మఱి పోవుదు మన్న శతాస్యుఁ డీసునన్. 57

ఉ. ఘోరశరావళుల్ వఱపి కోయని యార్చిన రాముఁ డుగ్రుఁ డై
యూరక దివ్యబాణపటలోద్ధతి జర్జరితాంగుఁ జేసినన్
బోరనఁ గ్రమ్ముతద్రుధిరపూరకణావళు లెన్ని యన్నిటన్
ఘోరముగా శతాననులు దోఁచిరి కోటులసంఖ్య లయ్యెడన్. 58

మ. పెడబొబ్బల్ ఘనసింజినీధ్వనులు గంభీరాట్టహాసార్భటుల్
పిడుగుంజప్పుడు లప్పు డుప్పతిల నాభీలక్రియాలీల నే
కడలం జూచినఁ దామ యైన వనరుద్ధర్మాండమధ్యంబు గ
న్పడియెఁ భీకర మై శతాస్యమయ మై భావింప నప్పట్టునన్. 59

మ. తనపైఁ గ్రమ్మి శతాస్యకోటు లురుశస్త్రంబుల్ మహాస్త్రంబు లే
సిన శ్రీరాముఁడు ద్రుంచుఁ ద్రెంచు నడుచున్ జించున్ విదారించుఁ ద
త్తనువుల్ కంకటముల్ కిరీటములు కోదండంబు లొక్కుమ్మడిన్
దనకోదండకళాగురుత్వము సుధాంధశ్రేణి కీర్తింపఁగన్. 60

మ. వసుధానాథుఁడు వింటఁబూన్చి వెస శైవబ్రాహ్మ్యనారాయణా
ద్యసమాస్త్రంబులు వైవఁ గ్రమ్మఱఁ దదీయాస్త్రంబులం ద్రుంతు ర
య్యసురుల్ దచ్ఛరముల్ దళించు నృపుఁ డిట్లన్యోన్యశస్త్రాస్త్ర పా
తసముద్భేదితదేహు లై ప్రసవితోద్యత్కింశుకశ్రీ తగన్. 61

సీ. హారకేయూరకోటీరకాంతులతోడ ధగధగద్ధగితనేత్రములతోడఁ
జటులదంష్ట్రాభీలశతవక్త్రములతోడ బ్రహ్మాండభేదనార్భటులతోడ
నక్షత్రలలితకుండలమండలులతోడ గగనరోధోద్ధురాంగములతోడ
బాతాళనిర్భేదిపదఘట్టనలతోడఁ జలదసిద్ధిశతహస్తములతోడ

తే. మఱియు మఱియును నెత్తురుల్ దొరఁగుకొలఁదిఁ
గొలఁది మీఱి శతాననకోటు లొదవ
నందఱకు నంద యై తోఁచు నవనివిభుఁడు
హనుమ యొక్కరుఁ డారహస్యం బెఱుంగు. 62

క. మనుకులమణి శతముఖవ,ర్ధనమున కస్త్రములు వైవఁ దత్తులశతా
ననవర్ధన మగుటకుఁ దన,మనమునఁ గినుక గని హనుమ మహిమాధికుఁ డై. 63

మ. సకలాలోకనభీకరాకృతిశతాస్యవ్రాతదివ్యచ్ఛిరో
మకుటంబుల్ నిజపద్మరాగయుగమంజీరాగ్రరత్నప్రభా
నికురుంబంబున కంకురంబు లయికన్పింపఁ యుగాంతాంబుభృ
ద్వికటధ్వానము మీఱి వీరరస మావేశించి పెల్లార్చుచున్. 64

•

స్రగ్ధర.—

కట్టల్కుం దిట్టు మట్టున్ ఘనచరణయుగీఘట్టనన్ బిట్టు తోఁకన్
గట్టున్ గొట్టున్ ధరిత్రిన్ గటతట మదరన్ గాటమౌ రక్తధారల్

పుట్టించుక్ బెట్టు మించుక్ బొడమిన నడుచుక్ భూరివజ్రాభముష్టిక్
గిట్టించుక్ బట్టి త్రుంచుక్ గిటగిట రదముల్ గీటు ద్విటోక్కోటి మోటుక్. 65

వ. వెండియు నతం డఖండప్రభాచండిలప్రళయమార్తాండమండలప్రదీప ప్రతాప
ప్రదీపితాటోపవ్యాపారంబున నేపు మీఱి కోపంబు రూపంబుఁ బ్రాపించినకోపున
నజాండంబు నిండి చండకరకులీనప్రకాండప్రచండభుజాదండమండితకోదండముక్త
కాండప్రకాండంబుల మెండున నాఖండలారిమేసికాటుకకొండనుండి జొటజొటఁ
దొరఁగుక్రొత్తనెత్తురు సెలయేటివఱదల కరుదుపడక బిరుదు విడక సురరిపువివృత
కరాళవదనంబులు నిబిడనిశాతరదనంబులు వెడఁదచూపులు నిడుదరూపులు శతశిరం
బులు ద్విశతకరంబులు గలిగి హుంకరించుచు నహంకరించుచుఁ గేక వేయుచువీఁక
డాయుచుఁ బరుసంబు లాడుచు హరుసంబు గూడుచుఁ గత్తులజతనంబు జిత్తులయ
తనంబు నొక్కటియై మికుటంపుఁగడిమి నెక్కువ తక్కువ నొందక పెక్కువ
డిందకయొకొక్కపరి పొడమురక్కసులు లెక్క కెక్కువయై పిక్కటిల్లిన నజ్జ
గజెట్టియట్టియెడ గట్టులగొట్టు దెగగొట్టుపట్టెంపువేల్పువట్టెంబు గట్టి నిట్టట్టు నెట్టు
పదఘట్టనంబుల మట్టియాడునప్పు డకాండతాండవక్రీడోద్దండతాప్రచండుం డగు
రుండవదండధరారి మెండు నిండింపుచుఁగాలదండంబుదండియుఁ జక్రంబువిక్రమం
బును శూలంబువేలంబును జరణతలఖరనఖరముఖరచిత్రప్రహారంబులం జూపుచుఁ
గరములు శిరములు నరములు నుఱుముచేసియుఁ బక్కలు డొక్కలు పిక్కలు
ప్రక్కలించియు నొడళులు తొడలు మెడలు నడలించియు నెమ్ములు ఱొమ్ములు
సొమ్ములు దుమ్ముచేసియుఁ జర్మంబులు వర్మంబులు మర్మంబులు నిర్మూలించియుఁ
బౌనఃపున్యంబుగాఁ బొడముకొలఁదిఁ బొడవడంగఁ ద్రొక్కనెడ ఖంగునం దునుక
లై పడుమణిమకుటంబుల నికటంబునఁ బట్టిల్లునఁ బగిలినకరోటికోటులఁ గలసిపెళ
పెళ విఱిగి పొడిపొడి యగునమ్ములదుమ్ములఁ గ్రమ్మి మెదడునం గదడుకొని రుధి
రపూరంబు తోరంబుగాఁ బ్రవహింప ననేకశతముఖపరంపరలఁ బిపీలికలపోలిక
దోమలసామాన్యంబునఁ జెదలుపురువులహరువునఁ గాల మెట్టి నేల రాచియుఁ
బోద్రోచియు మహదంబరాడంబరంబున నవధిం బొరయక నిరవలేపరూపంబున
ఘోషించుచు ఝుంఝూసమీరంబుతీరున బలిమి దక్కక యెక్కడం జిక్కక
దిక్కులు ధూళిధూసరితంబులు గావించుచుఁ గాలాగ్నిలీల వేఁడిమి వీడక జగతి
ప్రక్కలించుచుఁ బ్రళయసముద్రంబు రౌద్రంబున మిన్ను ముట్టి శతముఖప్రపం
చంబుఁ గీలాలధార మించుచు నప్పంచముఖహనుమత్కపి పంచముఖుండు వియ
చ్చరుల కచ్చెరువున శతముఖశతశతకంబులకు రౌద్రంబును దచ్చమూపతులకు

భయానకంబును నిజసైనికులకు సంతసంబును స్వామికి భృత్యభావంబును సుగ్రీవాదులకు సౌహార్దంబును గనిపించుచుఁ బోరునం బెంపు మీఱినవెఱపు దీఱి నరవానరాసురబలంబులు కలకలంబులం బొదలినయుదుటుఁదనంబున శతముఖమూలబలసంఘాతం బసంఖ్యాతం బై యడరి యుడవిచిచ్చు దొడర వచ్చు మిడుతలచెడుతలంపునం గవిసినగవుసెన దివిచి పరివాదిని మొరయించుచుఁ బోరు దిండిపాఱుఁజు తీరుమానంపుఁదానంబు లాని విచ్చలవిడి నిచ్చ మెచ్చుకొన నచ్చరవెలుఁదిమందిమందిరంబుల సందడి గ్రందుకొన నందఱుం క్రిందుపడఁ గేలఁగొట్టియు గాల మెట్టియు నవలీల శవలీల లొందించె నట్టిక్రందునఁ దద్రణస్థలి నుద్రేకించి భద్రగజచర్మంబు లూలిచి విద్రూపంబుగాఁబయిం గప్పికొని యప్పు డప్పుడమిం బెగిపడినబెడిబంపుటడిదంపుఁదునుక లందుకొని యక్కడక్కడ నొక్కొక్కకండ ఖండించి నోట నిడి గసగసమలి చవి గొని సొక్కి పెక్కురీతులఁ బాతరలాడుభూతతతుల మతుల కతులప్రియంబు లొదవింప బెవపెవతల లొక్కొక్కపరిం దెచ్చి వ్రక్కలించి యొక్కడుమెదడుముద్ద లొక్కొక్కకడ రాసి చేసి దక్కినపునుకులం గుటంబులం గదియించి కొఱవిపయ్యంబులు రవులుకొలుపుమంట లంటినక్రొత్తశవంబుల వడిసినతైలంబు పదిలంబుగా నిడి పులుసుకంపుగొననిపొలసురుచికొని యొండెడ నిండించి ఖండఖండంబు లగుగొంతుక్రోవులు తుత్తునుక లైనమాంసమాంస లాస్థిశకలంబు లొకవంకం బొంకించి యంగుళంబు లొరయనిచేతులు పదతలంబులొకతలంబునందుఁ బొందించి నజ్జునజ్జగుమజ్జ నుజ్జగింపక ప్రేవు లొకతావునఁ బ్రోవులు గావించి తండతండంబుగాఁ గండమెండుకొనుగుండియ లొండుచోట నిండి నిండువేడుక నేపుపండువు భుజియింపరం డని బ్రహరక్షోమండలంబుఁ దోతెచ్చి బంతులు సాగించి యవి యన్నియు నిడి యెండనెడఁ బడసినపదార్థంబు లనుమయ్య దయ సమగ్రంబు లడిగి పెట్టించుకొనుండఁ గొడివి కడునియమంబున భోజనంబులిడి శాకినులు వెనుకటిబంతి కాయిత్తఁ జనుదెం డనిపంచినఁ గన్నులకుఁ గోరగించుక్రొన్నెత్తురుకాలువలగుబులుగుల్లానం దమికి యొండొరులు చల్లులాడుచుఁ బాయుచుఁద్రోయుచుఁ బట్టుచుఁ దట్టుచుఁ బెక్కుభేదుల నీఁదులాడుశాకినులడాకకు వీఁక వీడక మూఁక గూడి స్థూలంబు లగుమస్తజాలంబులు గ్రక్కునఁ ముక్కునం బొడిచికొని యొక్కటికొక్కటి తల కడచి బంతులుగొని పాఱుబోరువలపొంతలవంతుల మింతుమనుమంతునన నంత నింత దూఱి కొంత దేఱి చెంతఁ జేరి బెగడు డిగి ముంగాళ్ల నిగిడి యమ్ములం గ్రమ్మిన యెమ్ము లొడలం గడలుకొనకుండునట్టి లెంతయుఁ గ్రుంగి బలిమికలిమిం గలగొంతుక్రొవ్వంతయుం

బెకలిరాఁ గఱచుకొని పఱచునక్కలకుం దక్కనియ్యక పెక్కుగతులఁ బెనంగుచు
నాలుగైదుమూఁద బిస్సనక్ ప్రాలినం బెగడుకుడిచి కడచి చనువానియవటుతలంబు
లగలఁ దన్ని తద్దయు గద్దరితనంబున నోటిమాంసంబు లొడియుగద్దలయుద్దవిడిఁ
గైకొనక యొక్కదిక్కునఁ బెక్కుకూటువ గూడుకొని ఖరనఖరధారమర్మంబులు
ద్రెంచి భటకళేబరచర్మంబులు సించి నంజుడు దినుచెడఁ గ్రొవ్వున ఱివ్వునం దూఱు
గూబలకు జడిసి నలుగడలం బఱచువాయసంబులునుం గలిగి సగుణవృద్ధిపదం బై
వ్యాకరణంబుజోక, నవయవనిగ్రహస్థానంబై తర్కంబుకర్కశంబున, బహుచక్ర
సూచిత గ్రహచారంబై జ్యోతిశ్శాస్త్రంబురీతిని, బరుషశూలగదావళిప్రభంజనంబై
వైద్యవిద్యపద్ధునం బెద్దయు భీతివిస్మయబీభత్సహేతు వయ్యె నట్టియెడ. 66

క. ఇక్కరణిఁ బెక్కురక్కసి, రిక్కదొరల హనుమ సంహరింప రఘువరుం
డెక్కటిపో రొనరింపఁగ, నక్కజపడె జగము వారియలవుకలిమికిఁ. 67

మ. శరవర్షంబునఁ బెక్కుతూపులు జనించఁ మించి వీరత్వముఁ
బెరవుఁ లావుఁ బలంబు వీడక మరుద్విద్వేషి పోరాడఁగా
నరరే మేలని మెచ్చి శ్రాంతి గనిన ట్లాత్మీయకోదండముఁ
శరధిద్వంద్వ మొసంగె దాశరథిపార్శ్వద్యోతముఁ సీతకుఁ. 68

ఉ. ఇచ్చినమచ్చికఁ వినయ మేర్పడఁ గైకొని వీరపత్నియా
టిచ్చరణంబు నేయుతమి హెచ్చినసిగ్గున మోము వాంచె నా
ముచ్చట తా నెఱింగి చెలి మో మరవంచఁగ నేల రక్కసుం
జెచ్చెరఁబోరఁ జీరు మని శ్రీరఘునాయకుఁ డానతిచ్చినఁ. 69

మ. దరహాసాంకుర మాస్య సీమ దళుకొత్తఁ భర్తయగ్రస్థితిఁ
సరసాలోకనలీల మ్రొక్కి శరముల్ చాపంబుఁ జేఁ బూని య
య్యరవిందాస్య గుణంబు దీఁటుచును బ్రత్యాలీఢపాదాబ్జ యై
నెఱిబీరంబునఁ గాళరాత్రివలెఁ గన్పించెఁ సురారాతికిఁ. 70

ఆ. కినుక గడలుకొనినఁ గెంపుకన్గొనచాయ, మొదట నెట్టి నైన ముదితతూపు
లసురఱొమ్ము దూరి యావలఁ జనునప్పు, డేకరీతిఁ దోఁచె లోకములకు. 71

చ. పిడికిట లస్తకం బెనయుపెంపు గుణంబున వాఁడిబాణముల్
దొడిగెడిసొంపు శత్రుపయిఁ దోరముగాఁ నిగిడించుతెంపు వాఁ
డుడుగక యేయునస్థితతు లొక్కటఁ ద్రుంచుతలంపు నింపుగాఁ
బడఁతుక భండనద్రఢిమ భర్తకుఁ గన్నులపండువై తగెఁ. 72

శా. కోపం బూని శతాస్యుఁ డాత్తశతదోర్దండకోదండచం
డాస్త్రప్రా
రాపారంపరి మూప నేకధనురుగ్రవ్యాళదివ్యాశుగ
వ్యాపారంబున నన్నియుం దునిమి యవ్యచ్ఛాపవిద్యానవ
ద్యోపాధ్యాయి యనం దనర్చెను బ్రయోగోత్సర్జనోద్యోగతన్. 73

తే. సాహసోద్వృత్తిఁ గపి వరాకోహ యైన, యవ్వరాకోహపై డైత్యుఁడపుడునించు
శరము లరిమోఁద నిగిడించుజనకతనయ,యస్త్రములు నిండి నీరంధ్రమయ్యెనభము. 74

సీ. కమలాక్షి తెలివాలుగన్ను లేగతిఁ జూపెఁ గాలానలజ్వాల నేలుడాలు
మగువ లేనగవారు మొగ మేకరణిఁ దెల్పెఁ బ్రళయకాలాభీలభానులీల
నబలశింజినిమ్రోత యది యెట్లు ప్రకటించెఁ గల్పాంతదీర్ఘనిర్ఘాతరవముఁ
గలకంఠియలఁతిహుంకార మెమ్మెయి దాఁటె నిలయఘుంఘూమరుద్విహరణంబు
తే. నతివమార్దవ మెటులు క్రౌర్యంబు నెఱపె
లలనసౌశీల్య మెటులు దౌర్లభ్యమయ్యె
బాలముగ్ధత యెటు లనిఁ బ్రాఢి మెఱసె
నని వెఱఁగుఁజెందె రాముఁ డయ్యవసరమున. 75

క. తనఘనశరములు దునుముచుఁ, దనపై విశిఖములు గురియుదనుజేశ్వరునిన్
దన కతిదుస్తరుఁ డెట్టు లని, తనలోఁ జింతించి కాంత తదవసరమునన్. 76

సీ. ఏమంత్రరాజంబు నేమంబున స్మరింప వివిధసంసృత్యుపద్రవము లడఁగు
నేమంత్రము జపించి పామరత్వము డించి వాల్మీకి సత్కవీశ్వరతఁ జెందె
నేమంత్రమహిమచే నీశ్వరత్వము గాంచి హాలాహలాహారి యతిశయిల్లె
నేమంత్రమణి ధరావహించినవిభునందుఁ బ్రకటించెఁ దారకబ్రహ్మసంజ్ఞ
తే. యట్టిశ్రీరఘురామమాలాభిధాన
మంత్రము స్మరించి వింట నంబకము పూన్చి
సత్యనిధి రాముఁడేని నే సాధ్వినేని
వీనిఁ దునిమెదు నిది యని విడుచుటయును. 77

క. అక్కడిఁదిశరము దిక్కులు, ప్రక్కలు గా మంట లంటి వనధులు గలఁగన్
రక్కసిజేనిపయిం బడి, యొక్కటఁ దల లెల్ల డుల్చి యుర్విం గూల్చెన్. 78

సీ. బర్హ్యర్ధ్యఖానందబాష్పవర్ష ముతోడ సంతానసూనవర్షంబు గురిసెఁ
దపసివీణానూనతానమానంబుతో గాంధర్వమానినీగాన మెసఁగె
సకలలోకశ్రేణి చల్లనియూర్పుతో నాలితేమ్మెరహళి గీలుకొనియె
మునిమానసములఁ బాయనికలంకములతో జలధులఁ గలకలంకలును దేఱె

తే. చెలి లుడిగి వేల్పుదొరలు జేజే యటంచు
రామసీతాంజనేయులఁ బ్రణుతి చేసి
రఖిలవానరవీరులు హర్ష మొంది
రని శతాననదనుజేం ద్రుఁ డడఁగినపుడు. 79

మ. తనచేఁనున్న ధనుశ్శరంబులు సుమిత్రాసూతికిన్ భర్తపం
పున లే నవ్వాలయంగ నిచ్చి విజయంబున్ వీరశృంగారముల్
తనరూ పొందెనో నాఁగఁ గ్రొంజెమరునిద్దాచెక్కుటద్దంబులన్
మొనయం గారవమింపు సొంపు నెనయన్ మ్రొక్కెన్ రఘుస్వామికిన్. 80

క. మ్రొక్కినచక్కెరబొమ్మను, మక్కువ పెక్కువగనంగ మన్నించి విభుం
డెక్కటిగారామునఁ దన, చొక్కపుమణిహార మొసఁగఁ జూచి సతి యనున్. 81

శా. ఘోరాస్త్రాహత మైనశాత్రవునిమ్రొక్కొన్నెత్తుటన్ బుట్టి పెన్
బారుల్ దీరుశతాస్యకోటిమశకప్రాయంబుగా స్వాంఘ్రిసం
చారస్ఫూర్తి నడంగఁ ద్రొక్కిన నభస్వత్సూతికే గాకనీ
హారం బన్యులు దాల్వ నర్హులె త్రిలోకాశ్చర్యచర్యాధికా! 82

మ. శతకోట్యర్బుదసంఖ్యలం బవహతిం జక్కాడి యాయొక్కనిన్
హృతి గావించఁగలేక డించెనె జగం బెల్లన్ భవత్ప్రీతి నన్
స్తుతి గావింపఁ బలంచి గాక మనకున్ సూనుండు సద్బంధుఁడున్
హితుఁడున్ భృత్యుఁ డమాత్యుఁ డాప్తుఁ డిఁక లేఁ డేతాదృశుం డెయ్యెడన్. 83

క. మీకారుణ్యనిధానం, బీకరువలిపట్టియే బహిఃప్రాణము నా
కేకమతి మీకు నితఁడే, గాక తదన్యుండు కలఁడె కాకుత్థ్సమణీ! 84

శా. ఆజిం జేసె మహోపకారములు దౌత్యం బూని యన్యోన్యరా
జ్యాజీవాతువనం జెలంగె మతివాక్ఛారీరనానాక్రియల్
మీజాడన్ వెలయించె నుంచె మది మిమ్మే వాయుజుం డీబుణం
బేజన్మంబునఁ దీర్చుకోఁగలమొకో యింకన్ నృపాలాగ్రణీ! 85

క. భావింప జగములందు మ, హావీరుఁడ వీవొకండ వస్త్రద్రఢిమన్
మీవెనుకఁ దాపకీయక్ష, పావని జగదేకవరుఁ డనిలజుఁ డధిపా! 86

క. ఒక్కనిఁ జంపితి మీదయ, నిక్కువముగ నే నితండు నేలనె రాచెన్
బెక్కండ్ర నెక్కడక్కడ, నిక్కలిగినజయవిధాన మితనిదిగాదే? 87

క. ఇచ్చటికి మనల నందఱఁ, దెచ్చినవాఁ డసురవరులఁ దెగఁజూచి జయం
బిచ్చినవాఁ డితఁ డుండఁగ, నిచ్చిరతరహార మెవరి కిచ్చెద రధిపా! 88

సీ. ఏరమ్యమతిసత్కథారత్నహారముల్ ఘనమతుల్ కంఠభాగములఁ దాల్తు
రేమహామహుదృష్టి కీరేడులోకంబులసదుకుండలదొంతు లై కనఁబడు
నేవీరవరుదేహ మావహించినదీప్తి మిహిరాదులకు మిఱుమిట్లు గొలుపు
నేకపీంద్రునియున్కి మీకీర్తివల్లికాజాలకంబున కాలవాల మయ్యెఁ

తే. గంఠ చరమాంగ ఫాలభాగముల మనుజ
దనుజ వానరసేనలఁ దాల్చె నెవ్వఁ
డట్టివిశ్వాధికునకు మీాయనుఁగుఁబట్టి
కాంజనేయున కొసఁగుఁడు హార మనిన. 89

మ. ప్రియురా లాడినమాటలంబతి నిజప్రేమైకపాత్రత్ మరు
త్ప్రియపుత్రత్ బహుకార్యనిర్వహణతాభీరుప్రభావప్రతా
పయశశ్చిత్రచరిత్రు దివ్యకరుణాపారీణదీవ్యత్కథా
శ్రయదృష్టిందిలకించి యిట్టు లనియెత్ బ్రావృట్పయోదార్భటిన్. 90

క. నీ వెప్పుడు మాతాపిత్ర,భావమునను మమ్ముఁ గొలిచి ప్రబలితి గానత్
భావిబ్రహ్మపదశ్రీ, బ్రోవంగల మహిమ మింకఁ బొందెదు తండ్రీ! 91

శా. బ్రహ్మజ్ఞాననిధానమానసమునత్ భావింపఁగా నవ్యయ
బ్రహ్మత్వం బనుభూత మైన దయినత్ బాహ్యంబునత్ నిశ్చల
బ్రహ్మత్వంబు వహించి భావిసమయప్రాప్తప్రభావోన్నతిత్
బ్రహ్మాండోద్ధరణప్రసక్తి మనుమా భాషాధృతిం బుత్రకా! 92

సీ. ఈరత్నహారంబు నారాయణుఁడు దొల్లి సృష్టికిఁ బ్రభునిగాఁ జేయుసపుడు
బ్రహ్మ కొసంగె నాబ్రహ్మ యుగ్రతపంబునకు మెచ్చి యిక్ష్వాకునకు నొసంగె
నారాజయోధ్యఁ బట్టాభిషేకమువేళ ధరియించెఁ గానఁ దద్వంశభవులు
తరతరంబులనుండి తాల్తు రన్య లనర్హులిది కంఠమునఁ బూన నిదియుఁ గాక

తే. కామరూపాన్వితము సార్వభౌమచిహ్న,మీవు ధరియింపు నీ కర్హ మిది ధరింప
మత్కుమారుఁడ వగుట విమ్మహితహార,ధారణంబునఁ గాననయ్యె వీరవర్య! 93

క. అని పల్కి రాముఁ డాశ్రిత,జనసురభైచికి ధరాత్మజకు సంతోషం
బినుమడిగాఁ దనహారము, హనుమ మెడత్ వైచె దివిజు లలరులు గురియన్. 94

క. ఆహారము భావిజితసు,రాహారము హనుమ మేన నలరె భవిష్య
ద్వ్యాహారమోహనాంగ్యుప,గూహనపులకాంకురములకొమరు దెలుపుచున్. 95

ఉ. ఆరఘురాముఁ డిట్లు జనకాత్మజతోఁ బరమాప్తు సింహికా
వైరి బహూకరించి సురవర్యులు ధాత్రిపురోగముల్ దనుత్

జేరి నుతింప వారినుతిఁ జేకొని వారలఁ బంపి పోరిలోఁ
దాఁటినయాత్మసేనల సుధామయవీక్షలఁ దెల్పి గ్రక్కునన్. 96

మ. సకలానీకముతో ససోదరముగా ఛాయాపహారాపరాం
గకసీమాగ్ర మలంకరించి సతితోఁ గైలాసముం జేరి చం
ద్రకళోత్తంసునిప్రార్థనన్ నిలిచి తద్భక్తిప్రహృష్టాత్ముఁ డై
సకలవ్యాప్తి రహించురూపు గనిసించన్ విస్మయస్వాంతుఁ డై. 97

ద్విపదగర్భితసీసము.—

తారకబ్రహ్మమంత్రవిహార! సుగుణహార! కృపానిధీ! యని రాజధరుఁడు
వ్యష్టిసమష్టిజీవసమగ్రరూప! యష్టమదాపహా! యని శాంభవియును
బుగ్యజుషాదివర్ణిత! నిన్నుఁ గంటి భాగ్యము దగె నని పవనాత్మజుండు
కించుల మము విలోకించి రక్షించు మంచును నమ్రులై యలసోదరులును

తే. దక్కనసురవరోత్తము లొక్కమతిని, బెక్కువినుతులు సల్పిన సొక్కవాయు
సూనుని మొగంబు చూచు చమానుషంబు, మాన కతఁడు వహింపంగఁ దోన కదలి.

క. అనుజులు మనుజులు దనుజులు, తను జయపెట్టంగ భానుతనుజాదికపుల్
మొనసి కొలువఁగను బహువిధ, జనపదములు వననదములు సతికిఁ దెలుపుచున్. 99

మ. చని కాంచెన్ రఘువంశచంద్రుఁ డెదుటన్ సాకేతమున్ వజ్రమో
హనవప్రానిలభుక్ప్రభూన్నతఫణోద్యచ్ఛృంగసంఘాతమున్
వనజాతప్రియరాహుమోహకలనావష్టంభసౌధాగ్రకే
తనసీలాంశుపటీపరీతము సమస్తప్రాభవస్ఫీతమున్. 100

తే. కాంచి శుభలగ్నమునఁ బ్రవేశించి నగరి, వాకిట సుమిత్రసోదరానీకమునను
జానకియుఁ దాను బవమానసూను డిగ్గి, విడుదులను దండనాథుల విడియఁ బంచి.

తే. హనుమ కైదండ గొని రాముఁ డవనికన్య, యెడమకడ రాసహోదరు లెనసికొలువఁ
గతిపయజనంబుతో నిజాగమనము విని, సంతసముఁ జెందుతల్లులచెంత కరిగి. 102

ఉ. మ్రొక్కిన నక్కునం బొదివి మూర్ధము మూరొక్కని హర్షబాష్పముల్
మిక్కిలిగాఁ గుమారకులమేనుల ముంపుచు వారు రామ! నీ
వెక్కరణిన్ శతాననుఁ జయించితి వన్నఁ ద్రిలోకకంటకుం
డక్కటినాత్ముఁ డంచుఁ బవనాత్మజుఁ జూపి రఘూద్వహుం డనున్. 103

సీ. మట్టుమీఱినమహామహిమ మై చద లెల్లఁ గప్పినలోకవిఖ్యాతుఁ డితఁడె
లెక్క కెక్కువ యైన పెక్కుసేనల మేన సంభరించినమహాసత్వుఁ డితఁడె

నిమిషములో సముద్రము లెల్లఁ గ్రమియించుసరిలేనిఘనవేగశాలి యితఁడె
శాకాంతరీపభూస్థలినుండి లంకకు వాల మర్చినజగద్వంద్యుఁ డితఁడె
ఆ. యప్రమేయధృతి శతాస్యకోటులఁ గాల, మెట్టినట్టి గట్టిదిట్ట యితఁడె
వేయిమాట లేల? వినుఁడు పోరున మాకు, విజయ మిచ్చినట్టివీరుఁ డితఁడె. 104

తే. తల్లులార! పురంధ్రీమతల్లులార!, యితనిసాహాయ్యమున నయ్యె నింతకార్య
మనిన గౌసల్య మొదలైనయతివ లతని, నానతశిరస్కుఁ గని కొనియాడిరపుడు.

క. అత్తలకు మ్రొక్కి జానకి, యుత్తమసతివని యభీచితోక్తులఁ బొగడన్
చిత్తమున నలరె రఘువరుఁ, డత్తఱిఁ జనెనగరి కనిలజాదులతోడన్. 106

తే. అరిగి యభ్యంతరగృహంబునం దొకయెడ, నిష్టగోష్ఠి వసించి యొకింతసేపు
నకు విదేహన్యపాలకన్యాలలామ, చెలియ జలకంబులాడ విచ్చేయుఁ డనిన. 107

తే. అడవిదిరుగుడువడుగురా జడుగుఁ బాయ, కరుగుదేరంగఁ జని రాముఁ డలరుతావి
గులుకుపన్నీట జలకమై జిలుఁగుమడుఁగు, లమరధరియించి మాధ్యాహ్నికము లొనర్చి,

మ. తనచెంతఁ గృతకృత్యుఁ డైనహనుమం దర్శించి రావోయి పా
వని! యంచుం గర మూఁది తోడుకొని దీవ్యద్భాసురామ్నాయమం
త్రనినాదాన్విత మార్యసోదరహితాప్తభ్రాజితం బైనభో
జనశాలాంతరసీమ సొచ్చి రఘువంశస్వామి యప్పట్టునన్. 109

ఉ. ఉత్తమరత్నపీఠమున నుండి కుఱుంగటఁ దక్కగిన్నియల్
పుత్తడిమేలిపళ్ళెరము ముందర నుంచిన నందుఁ జేరి రా
కత్తరి నోసరించుమరుదాత్తజుహ్వస్తముఁ బట్టిపట్టి! నా
పొత్తున నారగింతు వెటు పోవక రమ్మని పల్కు మక్కువన్. 110

చ. కుడియెడఁ గూరుచుండ నిడికూరిమి నందఱిఁ దాల్చి వచ్చుటన్
బడలెఁగదా! శరీర మనిపాణి స్పృశించుచు నొయ్యనొయ్యనం
గడిమి నుతించుచుం గరుణగన్నడ సారెకు మోము చూచుచున్
వడుగు ముదబ్ధిఁ జేల్చెఁ బతివత్సలతాగతి యేమి చెప్పుదున్. 111

చ. మొగ మొకయింత వంచి కయిమోడ్పునఁ గుండలకాంతి చెక్కులన్
ధగధగ లీన దేవునిపదద్వయి చూచుచు నేవికారముల్
దగులనిచిన్నిరూపున నతండుగనంబడె రాముచెంగటన్
మగుదతనంబు సద్వినయముల్ భయముల్ బ్రియముం బెనంగొనన్. 112

సీ. అడుగుఁ గెందమ్మిచాయలు చందురాకట్టుజగతిప్రాఁ గెంపురాజగతి సేయఁ
బైఠాణిసరిగంచుబలమించుతెలినభంబులకాంతులకు మేలుముసుఁగు వేయ

మొలనూలిచిఱుఘుంటికలనాదు నవరత్నకరకంకణధ్వని గారవింప
నికరంపుకెంపుటందియలసందడి నొంది గిలుకుమట్టెలరవల్ గులకరింప
తే. నఖుతఁ దొడిగిన తెలిముత్తియంపుఁగూర్పుఁ, బనులజంటిఱవికమీఁదిపైఁటచెఱఁగు
వెనుకబిగియంగఁదిగిచి నీవికడఁ జెక్కి, బంతివడ్డింప జానకీకాంత వచ్చె. 113

తే. కాను చలియింపఁగా నెమ్మొగము సెమర్పఁ, జెదరి పాపటచేర్చుకక్కు చిందుద్రొక్కఁ
జెలు లొసఁగుహేమపాత్రలు చే ధరించి, రాముబంతిని వడ్డించె భూమికన్య. 114

మ. కలమాన్నంబులు పప్పు లప్పడములుఁ గారెల్ వడల్ బూరెలుఁ
ఫలముల్ చక్కెర లుక్కెరల్ సిగరలుం బచ్చిల్లు సద్ధ్యోఘృతం
బులుఁ జేనెల్ పరమాన్నముల్ పలురసంబుల్ కూరలుఁ మున్నుగాఁ
గలనానావిధభక్ష్యభోజ్యములు వేడ్కఁ సీత వడ్డించినఁ. 115

మ. అనఘాచారులు బ్రాహ్మణుల్ మునుపుగా నాపోశనంబుల్ ధరిం
చిన సర్వత్రసుభోజ్యమ స్తని రఘుశ్రేష్ఠుండు నాపోశనం
బును బ్రాణాహృతు లైన మారుతిమొగంబుం జూచి యాహారముం
గొను మాతండ్రి! క్షుధాగ్ని దీఱి నని వాక్రువ్వఁ భయం బొందుచుఁ. 116

క. ప్రాంజలి యై నృప! మీరలు, భుంజింపక మున్నుగాఁగ భుజియింపఁగ నా
కుం జన దనవుడు రఘువరుఁ, డంజనిసుతు నాదరించి యాఁగా కనుచున్. 117

ఆ. మొదటఁ గొన్నికబళములు గొని యిఁక నైన, నారగింపు మనిన నాంజనేయుఁ
డధిప! మీర లఱిక యారగింపుచు నున్నఁ, గాని భుక్తిసేయఁ బూన ననిన. 118

క. ప్రతికబళమునకు శ్రీరఘుపతి, భుజియింపు మని పల్కఁ భాగ్యంబిదిగో
కృతకబళుఁడ నయ్యోద నని, యతఁ డనఁ బరితుష్టి గాఁగ నశనం బైనఁ. 119

క. భూజనపతి సంతుష్టిగ, భోజన మొనరించినంత బ్రీద్దును వినయ
వ్యాజమునఁ గడపి పిమ్మట, భోజనభాజనము వేగఁ బుచ్చుకొనుటయుఁ. 120

ఉ. పొత్తున నారగింపకయె భోజనభాజన మిట్టు లేల నీ
వెత్తుకపోయెదన్న జగదీశ్వర! దేవరభుక్తశేష మే
నిత్తఱి మత్కులప్రజల కెల్లను బెట్టి భుజించువాంఛమైఁ
బుత్తడిపల్లెరంబు గొనిపోయెద నంచు నమస్కరించినన్. 121

తే. అలఁతినగవునఁ గడు మంచి దట్లుసేయు, మనిన నతఁ డేఁగఁ దమ్ముల నవనిసురులఁ
గాంచి కంటిరె? హనుమంతుగాఢవినయ, సనయచాతుర్యములు నిదర్శనము గాఁగ.

సి. భుక్తశేషము మనంబున సెంచి యధికారి నౌనో కానో యని యడుగ వెఱచెఁ
బొత్తున నాతోడ భుజియింప రమ్మన్నఁ దగవు గా దనక యొద్దనె వసించె

నేఁ దుష్టి గనకము న్నెత్తుక సనరామిఁ దగునీతి వహీయించి తామసించెఁ
గపులలోఁ దానునొక్కఁడ స్వామిహితు లౌట నందఱి కిడుదునం చభిలషించె

తే. నిట్టినిరహంక్రియాస్ఫూర్తి యిట్టివినయ, మిట్టిభయభక్తు లెవ్వనికేనిఁ గలవె?
యనుచుఁ బొగడుచు నుత్తరాపోశనంబు, గొని కరంబులు వార్చెఁ బావనియనంత.

తే. తళుకుబాగరుకుండలంబులు చలింప
హారములు జన్నిదంబుతో ననఁగిపెనఁగఁ
బాణియుగమునఁ బల్లెరంబుఁ బట్టి వడుగు
మొగము చెమరింపఁ బఱతెంచి యగిసె కెగసె. 124

చ. గునగున వచ్చి యట్లగిసెకొమ్మపయిఁ వసియించి చుట్టునుం
గని కపులార! దైవతశిఖామణి డించిన సుప్రసాద మేఁ
గొని చనుదెంచినాఁడ మిముఁ గూర్చి ప్రియం బగునేని మీరు ఁగా
రన నిది స్వీకరించుటకు రాఁగదరో యిట కంచుఁ జాటినఁ. 125

సీ. ప్రావృడ్బలాహకార్భటుల నాకర్ణించి దివి బలాకశ్రేణి గవియుకరణిఁ
బూర్ణచంద్రోదయంబు గనుంగొని చకోరనికరంబు నల్ దెసల్ నిండినటులు
సరసవసంతావసరమున భసలముల్ కుసుమమంజరి మూఁగికొనువిధమునఁ
గపటనారాయణికరసుధాకలశంబు గని తారసిలుదివౌకసులవరుసఁ
బెఱవారిఁ జొరనీక పెఱదారి తమిమీఱి తేనెయ్యాఁగలు బారుదీరుకరణి

తే. నఖిలవానరు లరుదెంచి యగిసెచుట్టు, నట్టు లెత్తుక మాకు మా కని యడుగుచు
నిడుదచేతులు చాఁపుచు నిక్కి నిక్కి, రంతుఁ గావింప హనుమ తదంతరమున.

క. కపు లావరింప నొక్కొ, క్కపులాకము లెక్క నొక్కొకనికి నిడంగా
నపుడుం జాలమి నగి సా, కపరిమితంబుగను డుస్సి యనిలజుఁడు దయఁ. 127

క. ఒడయనిమణిభాజనమునఁ, దుడిచి తుడిచి వైవ నొక్కతునుకయుఁ బుడమిం
బడకుండఁ బట్టి లోఁగొని, యొడ లెత్తినఫలము నేటి కొదవె నని కపుల్. 128

చ. తళిగప్రసాద మందఱికి దక్కువ యెక్కువ లేక మార్చి మా
కలుషము లెల్ల మార్చి హితకార్య మొనర్చిననిన్ను దీనవ
త్సల! నుతియింప శక్తులమె? సర్వశరణ్యబుధాగ్రగణ్య యం
చెలమి దలిర్ప నెంచిరి కపీశ్వరు లందఱు వాయునందనున్. 129

క. మా కందఱికును బ్రాణము, లాకలన నొసంగి ప్రోచి తైహికసుఖముల్
లోకేశుశేష మొసఁగి ద, యాకలనం గలుగఁజేసి తాముష్మికమున్. 130

మ. భవపాశంబులు వాసెఁ బేశలదయాపాంగావలోకామృత
ప్లవక్లిష్టాత్ముల మైతి మిందఱము శుంభద్భక్తిముక్తిప్రదా
నవిధానాత్మ కొలల్ దొలంగె నని యానందాశ్రువుల్ జాఱఁగాఁ
బ్లవగేంద్రుల్ నుతియించి రంచితహితాలాపావనిం బావనిన్. 131

ఉ. ద్వాదశినాఁడె మానివసుధారుహ మెక్కి ప్రసాద మియ్యఁగా
నాదటఁ జాలకున్న నగిసాకులొసంగుట నాఁటనుండియున్
గాదె జగత్ప్రసిద్ధిగ నగస్త్యతరుచ్ఛదపాళి ద్వాదశీ
ద్వాదశి మాన రార్యులు సదాగతిసూతి పరిగ్రహించుటన్. 132

ఉ. తారకమంత్రరాజము సదా పఠియించునగస్త్యు పేరిటన్
మీఱిన దౌట నయ్యగిసె మేదినిఁ బూజ్యముగాఁ దలంచి నీ
తారమణాన్నభాజనము దాల్చి వసించుట గాక లేనిచో
వేఱొకచెట్టు లేదె? రఘువీరునిపల్లెముఁ బూని నిల్వఁగన్. 133

సీ. రమణీయమణికుండలమరీచివల్లిక లంబరన్యగ్రోధ మావరింపఁ
దనుకాంతిహరిదంతదంతిదంతనులకు నికరంపుబంగారునీరు వ్రాయఁ
గటిఁ గట్టుకొనినబంగరుపట్టుపంచెపై ముప్పేట మిసిమిగ్రొమ్ముంజి వెలయ
మాకు మా కనుచు నుద్రేకించుకపులందుఁ దనచూపు కరుణామృతంబు గురియ

తే. మునిమహీరుహశాఖాగ్రమున నొకింత, యొఱిగి డాకేలఁ బల్లెరం బూని రామ
చంద్రునిప్రసాద మొసఁగుప్రసన్నమూర్తి,మారుతి ఘటించుఁగోరికల్ మాదృశులకు.

ఉ. అంబుజసంభవాదికసుధాశనదుర్లభరామభక్తశే
షంబు లభింపఁజేసి కపిజాతికిఁ బుణ్యపదంబుఁ జూపి యు
ల్లం బలరించె వానరకులప్రభుఁ డాతఁడు తన్నుమాలియై
నం బరబంధురక్షణ మొనర్చుట పెద్దలశీలమేకదా. 135

క. మారుతిఁ బోలినవంశో,ద్ధారకుఁడు వసింపఁబట్టి దనరెఁ గపికులం
బేరీతి నైనసద్గుణ,పారంగతుఁ డున్నకులము ప్రబలకయున్నే. 136

క. ఏలికకుం బ్రియుఁడై కుల,పాలకులకుఁ బ్రియ మొనర్చి ప్రబలినహానుమ
ల్లీలలు విన్నకృతార్థుఁడు శ్రీలం, బెనుపొందు నని వసిష్ఠుఁడు పల్కన్. 137

క. విని గౌతమసూతి వసి,ష్ఠునికిం జేదోయి మొగిచి శుభమతి రఘురా
మనృపతిరాజ్యంబున దిన, దినముం బావని ఘటించుతెఱఁ గేది యనన్. 138

క. దినకరవంశపురోహితుఁ, డనియెన్ వినవయ్య మున్ను హనుమయ్య దినం
బును రామరాజ్యమున నడ,చినగతిపరిపాటిఁ దెలియఁ జెప్పెద నీకున్. 139

క. సామీరిరహితకార్యం, బే మున్నది? రామనృపతి కితనికి రామ
స్వామివినా పరకార్యం, బే మున్నది? యింతదెలుప నే శక్తుఁడనే? 140

మ. శతకంఠాసురునిం జయించి యిటులం జాయాసమేతంబుగాఁ
బతి సాకేతపురంబునం బ్రబలసంపత్కీర్తి వర్తించుచుం
కృతకృత్యుం డయి యొక్కనాఁడు కరుణాదృష్టిం నిజాసీకినీ
పతులన్ మైత్రి విభీషణాదికుల సంభావించి తా నిట్లనున్. 141

మ. శ్రమముం జెందితి రన్నలార! బహుసంగ్రామంబులన్ మీసఖి
త్వమునం గార్యము లెల్లఁ జేకుఱె యథాస్థానంబులం బొందుఁ
డంచు మణిస్వర్ణవిభూషణాంబరము లచ్చో నిచ్చి వీడ్కొల్పినం
గములై వారలు నేఁగఁగా హనుమ యొక్కండుండెఁ దత్సన్నిధిన్. 142

క. మనుకులనృపహేళి సహా, సనమజ్జనభోజనాదిశయనగమనుఁడై
హనుమం బాయఁడ హస్తము, లనితరసామ్రాజ్యపాలనాన్వితుఁ డయ్యెన్. 143

సీ. శ్వాసుతాచుంబనాసక్తవీటీరసాక్రాంతశోణాంతనేత్రములతోడ
సీతాదృష్టస్రగాశ్లిష్టకుంకుమపంకలక్షితవక్షస్థలంబుతోడ
జనకజానయనఖంజనరంజనాంజనాడంబరస్ఫుటలలాటంబుతోడ
స్వప్రియాధరపానసమయగల్గవ్యాప్తకరయుక్తహారిద్రకాంతితోడఁ
తే. దావిపీడెంపునునుఁగెంపు మోవితోడ
నుదయమునకంటె ముందుగా నిదుర లేచి
రాముఁ డలకేళికారామభూమి వెడలఁ
బాదుకలచప్పు డాలించి పావనియును. 144

మ. జననాథాగ్రణి కేళిమందిరముపజ్ఞా గెంపురాగోడవం
కనె పొంకంబగు కుందనంపుజిగిబల్కంబుదారిన్ దన
ర్చినశేరాయలరాలతిన్నియపయిం జెల్వొందుటన్ లేచి గ్ర
క్కున సాష్టాంగ మొనర్చి నిల్చినతడుం గైదండ వాటింపఁగన్. 145

క. సరయూతీరంగిణీపతి, సరణిం జని యచట స్నానసంధ్యాజపముల్
నెరవేర్చి భద్రకరివైఁ, బరగుపతికి గొడుగుపట్టి పావని నడచున్. 146

క. వేదండము డిగినప్పుడు, కైదండ యొసంగు నోలగం బున్నయెడన్
బాదుకలచెంత దక్షిణ, పాదము కెంగేలఁ బూని భక్తివసించున్. 147

క. కొలువునఁ బ్రసంగవశమున, నిలరాయఁడు పలుకరించె నేనియుఁ దాఁ బ్ర
లలితయథోచితరచనా, కలనం దత్తత్ప్రసక్తిఁ గార్యము దెల్పున్. 148

తే. ధర్మతంత్రంబు సలుప మంత్రంబు దెలుప
నన్నిట సమర్థుఁ డయి స్వామియాత్మ దెలిసి
తదనురూపసనీషావిధానరీతిఁ
బగటికొలువున వర్తించుఁ బవనసూతి. 149

తే. కొలువు చాలించి పిమ్మటఁ డిగ్గుతఱి రాము
నకుఁ గడానిమెఱుంగుపాదుకలు దొడుగు
దక్షిణభుజంబుమీఁద హస్త మిడి నగరి
లోని కరిగెడుపతివెంటఁ దాను నరుగు. 150

మ. తనతో మజ్జనభోజనప్రముఖకృత్యంబుల్ నివర్తించి రా
మనరేంద్రాగ్రణి తన్నుఁ దోడుకొని ప్రేమం గేళికారామ మొం
దినచో జానకి వీడె మిచ్చి చన నెంతే తేటగా నానతి
చ్చినవేదాంతగతుల్ వినుఁ శిరము కించిత్కంపనం బొందఁగన్. 151

క. మంతనమునఁ దా నడిగిన, దంతయు రఘునేత దెలుప నాలింపఁగఁ ద్ర
య్యంతపదార్థవ్యాఖ్యా,నాంతరమున రవియుఁ బశ్చిమాబ్ధి మునింగినఁ. 152

క. సాయంసంధ్యాకృత్యము, లాయెడ రచియించి చెలువ మలవడఁ గొలువై
పాయనివై భవమున రఘు,నాయకుఁడు వసింపఁ బవననందనుఁ డంతఁ. 153

సీ. తారచించినదాది శ్రీరామబిరుదైకగద్యముల్ వందిమాగధులు చదువఁ
దనశిక్ష చెంది గీతప్రబంధాదులు వీణెల వైణికుల్ వినికిసేయఁ
దనకు ముఁ వినిపించఁదగిన కావ్యములందుఁ గలరసస్థితిమహాకవులు దెలుపఁ
దనసహాయతవహించినరామచరితప్రసంగానుగతి సభాసదులు పొగడఁ

తే. గంబళాశ్వమతంగాదికథితనర్త,నాగమోక్తమతప్రౌఢి నధిగమించి
తా నొనర్చినభరతశాస్త్రక్రమమునఁ,జెలులు నటియింప హనుమఁడుగొలువు సేయు.

క. కూరిమిపుత్రులకును జొరఁ, గారానితదీయకేళికాకనకగృహ
ద్వారప్రదేశమున నతుఁ, డై రేలు గ్రమించు వారియనుమతిఁ బేర్మిఁ. 155

చ. హరువుగ నొక్కరాగ మనుమా యనుమా యనుమాట వీనులం
బొరసిన స్వామి కింపయినపోలిక రాగము దా ననంగ రాల్
గరఁగి ఘళింఘళార్భటిఁ జెలంగిన నీదగురాగర శ్మిమెఁ
గరఁగెడుసౌధలక్ష్మి యని కొఁగిటఁ జేర్చు నృపాలుఁ డొక్కఁడన్. 156

మ. సరిప్రొద్దప్పుడు నిద్ర లేచి రఘువంశస్వామి వైదేహి ని
ద్దుర సెందఁ శ్రమమెయిందెఁ గూర్కి హనుమంతుం డిప్పు డప్పారవో

తక్కరవార్తల్ వినివత్తు వేగ నని లోఁ గాంక్షించి తా నున్నకొ
వ్వరిపాఁ కొవ్వయ్యన డిగ్గి గూఢకలనావేలా ప్రభావోన్నతిన్. 157

ఆ. నీలిదట్టి గట్టి కేలఁ బట్టెము వట్టి
పొసఁగ నసితపటము ముసుఁగు వైచి
తలుపు లొయ్యఁ దెఱచి తరలుచో మూయుచో
సద్దు సేయ కరుగుసన్న యెఱిఁగి. 158

ఈ. అంతిపురంబుఁ బాసి మనుజాధిపుఁ డావలఁ బోవఁ జూచి తా
నంతకుమున్న నిద్ర గనినట్లు సమస్త మెఱుంగుఁ గాన భూ
కాంతునిజాడ పట్టుకొని గాడ్పుకొమారుఁడుఁ బోవు వీటిలో
నింతట నంతటఁ నృపతిదృష్టికిఁ దోఁపక గూఢచాతురిన్. 159

క. ఒంటిఁ జనుపతికిఁ దో డని, వెంట నరుగఁ డధిపుఁ డెంతవీరుం డయినఁ
ఒంటిఁ జన వెంట నంటుట, బంటఱికపుఁబాటి గానఁ బవనజుఁ డరుగున్. 160

చ. పురిఁ బలువీథులం దిరిగి భూవరుఁ డింటికి మళ్లి వచ్చుచో
ప్పరసి సమీరణాత్మభవుఁ డంతకు ముందర వచ్చి యేమి తా
నెఱుఁగనివానిచందమున నెప్పటిభావునఁ బవ్వళించి ని
ద్దుర సనినట్లు లుండుఁ బతితోడన వచ్చి నిశాంత మొందఁగన్. 161

క. ఉదయమున మున్ను నొడివిన, చదురున వర్తించుసీడచందమున నృపున్
వదలక యిది మరుదాత్మజు, సదమలమైనందిన ప్రచారం బనఘా! 162

క. జనకసుతాధిపదాసుని, దినచర్యలు విస్తరించి తెలిపెద మన్నన్
జను బహుకాలము లిటువలె, వినుమాతఁడు పదునొకండుపేలేం డ్లలరెన్. 163

ఉ. ఆపవనాత్మజన్మనిమహత్త్వము లివ్వియె కావు రాఘవ
క్ష్మాపకులేశ్వరుండు హయసత్ర సహస్రము లాచరింపఁగా
నాపనికై యొనర్చెను సహాయము లవ్విధ మెట్టు లన్న వా
చాపటిమన్ వచింతు నని సంయమి గౌతమసూతి కిట్లనున్. 164

క. రవికులచూడామణి జగ, దవనార్థము వాజిమేధయాగశతంబుల్
సవరింప నెంచి నేమము, సవరించి సమంచితోక్తి సామోరి కనున్. 165

క. భువనాధికగతిఁ గరమొ, ప్పవనాటతఁ గనియు శౌర్యబాహుళ్యము చూ
పవవాఁటికి నేఁటికి సలు, పవ నాసవనాశ్వరక్ష పవనాత్మభవా! 166

క. నీ కెదు రెవ్వరు సను మను, కాకుత్స్థనియాజ్ఞ మస్తకస్థలి నిడి శో
కాకులు లై పగతురు చీఁ, కాకుపడఁక హయముఁ బఱుఁదఁ గపిపతి చనఁగన్. 167

మ. నిమిషో త్తీర్ణ చతుస్సముద్రుఁడు సమున్నిద్రాంఘ్రిసంఘట్టన
స్తిమి తా నేకశతా ననుండు హనుమద్దేవుండు రామాధ్వరా
శ్వము వెంటం బఱ తెంచె శూరు లిలలో వ ర్తించినన్ బట్టుఁడన్
క్రమ మష్టాపదపట్టలేఖఁ గనియుం గర్వించి దేశాధిపుల్. 168

క. తమరు మహో త్తమరుచిచే, త మరుద్గతిచేత నమరుదాశరథిహవో
త్తమరుచిరాశ్వము గొన ధూ, తమరుత్పరిపంథి యగుసదాగతిసుతుఁడున్. 169

క. రోధించుం బురిఁ దగ దని, బోధించుఁ వినక తన్నుఁ బొదివిరయేనిన్
గ్రోధించుఁ బలయుతముగ, వేధించుఁ విపులనృపులవిపులభుజా ప్తిన్. 170

క. దశదిశల నొరయునార్భటి, నశనిసదృశముష్టినిహతి నధిపులు మూర్ఛా
పశు లై కృశు లై పొలిసిరి, మశకీకృతరాక్షసునకు మానుసు లెదురే? 171

మ. అవనీజాధిపసప్తతంతుహయరక్షో స్తోమ వాయుజుం
డవనీనాథులతోడఁ బోరుచుఁ దదీయారీణబాణాసతం
తువులం ద్రెంచుటె కాని తత్ప్రియవధూస్తోమస్ఫురత్కాంతతం
తువులం ద్రెంపఁడు భీతు లైనృపులె మున్తుట్టం దనుం గొల్చుటన్. 172

చ. ఎదను సపత్ను లన్నను సహింపసిగంధవహోత్త్మజుండు త
న్నెదిరినరాజకోటి నలయించి పరాజయ మొందఁజేయఁ ద
న్మదవతు ఁచ్చలో జయరమ వహియింప సపత్ని యంచు నీ
ర్ష్య దొరసి వారున చేరినఁ బరాఙ్ముఖలీల వహింతు రంచునో. 173

మ. హనుమంతుం డట నశ్వపాలనరతుం డయ్యాకె! యమ్మేటి మా
ర్కొన మే మెంతటివార మంచు హరియుం గ్రోశద్వయిన్ రా భయం
బున దండంబులు పెట్టిపోదు రవసేభుక్కుంజరుల్ కొంద ఱా
యనలా వెంచక పట్టి యిత్తు రనిచాయన్ గొందఱుద్రాభంతు లై. 174

క. తండము లై హయములు వే, దండంబులుఁ గొలువ హనుమఁ దార్కొని తమదో
ర్దండంబులగం డడఁగిన, దండంబులు పెట్టుదురు వెతం గొంద ఱినిన్. 175

మ. క్షితి యొక్కొక్కెడ నూతనక్షతజకాశ్మీరార్ద్ర యై మూర్ఛిత
క్షితిపాస్యాంబుజమాలికాకలిత యై కేతుచ్ఛటాచ్ఛాంబరా
వృత యై స్వర్ణకిరీటకాంతిమయహారిద్రాంగి యై మూక్తిక
ద్యుతిరేఖాస్మిత యై చెలంగెఁ గపిబాహుశ్రీసఖిత్వంబునన్. 176

సీ. ప్రాగ్దేశభూపాలపాలికాబాలికాకేళికావసవాటిఁ గేలి సలిపి
దక్షిణక్ష్మాభృద్దాగకవాటస్థలీగరుడోపలచ్ఛాయఁ గసిమసంగి

పశ్చిమాశాధీశభర్మసోపాననిర్మిద్రదీర్ఘికలలో నీరు ద్రావి
యుత్తరోర్వీశవరోత్తమప్రాసాదనవనీయవీథుల నటనచూపి
తే. యితరవిషయాధినాయకహృదయసరసి
జాతములతోఁ దదీయయాభుంతధాత్రి
ఖురపుటాహతిఁ బెకలించికొనుచుఁ దిరిగె
హయము హనుమత్సహాయత నభయ మగుచు. 177

క. ధర యంతయుఁ ద్రిమ్మరి హరి, హరి గొనిరా మఖ మొసర్చె నధిపతి యిటులే
పరచించెఁ బెక్కుక్రతువులు, తరణికులుం డసిలజునిప్రతాపమువలనన్. 178

ఉ. అక్కపిచంద్రుఁ డిట్లు నిమిషార్ధముఁ బాయక సేవ సేయఁగా
నొక్కదినంబునం దినకులోద్వహుఁ డాతనిభక్తియుక్తికిన్
మిక్కిలి మెచ్చి పల్కె నవనీయగుణాకర! నీప్రపత్తికిం
జొక్కితి నీకు దక్కితిఁ ద్రిశుద్ధికి మాటలు వేయు నేటికిన్. 179

చ. ఒకగుణరీతి నైన వినయోన్నతినైన విరక్తినైన శౌ
ర్యకలననైన నామదికి రాగ మొనర్పఁగనేర రన్యులీ
వొకటనె కా దనేకగుణయోగసమగ్రత మెచ్చఁజేసినా
వీక ముద మంది నాఁడ నన నేటికి నీమది నేనె యుండఁగన్. 180

ఉ. నాదయ నామనూత్తమము నాదగుభక్తియు నీస్వరూప మై
మేదిని నిల్చి లోకులకు మే లొనరింపఁ దలంచి సూర్యచం
ద్రాదులు నాయశంబు చతురాగమముల్ గలయంతకాల మ
త్యాదరలీల వర్తిలఁ జిరాయువు గల్గ వరం బొసంగితిన్. 181

చ. వనచరలీలఁ గింపురుషవర్షములోపల గంధమాదనం
బనునొకశైల మున్నది తదగ్రమునన్ రహి మించుమంచికాం
చనకదళీవనం బతివిశాలతలంబును గామరూపకం
బును నయి యందుఁ గల్పతరుమూలమునన్ వసియింపు నింపునన్. 182

క. కింపురుషవర్ష వాసులు, సంపద్విజ్ఞానమోక్షసౌఖ్యార్థము పూ
జింపం గలారు వారల, కింపైనవరంబు లొసఁగు మీ వధిపతి వై. 183

క. ప్రతియుగవేళల మావలెఁ, బ్రతిమారూపములఁ బూజ వడసి జనుల కీ
ప్సితదాయి వయ్యె దీనుడి, కత గా దని పలికి స్వామి కొఁగిటఁజేర్చన్. 184

శా. సాష్టాంగం బొనరించి వాయుసుతుఁ డయ్యా! తావకాంఘ్రిద్వయీ
ద్రష్టృత్వం బెడఁబాసి యెందుకడఁ జేర న్నేర నస్మన్మనో

దృష్టిస్థిరు వసింప నాత్మదృఢభక్తిం జెంప నాలింపఁగా
నిష్టంబై నభవత్కథల్ వినఁగ నూహింతుం బ్రసాదింపవే. 185

క. మనమునఁ దలఁచుచుఁ బలుకుల, నిను స్మరియించుచును జెవుల సీదివ్యకథల్
వినుచున్నఁ గాక యూరక, మనవచ్చునె! యనిన నృపతి మారుతి కనియెన్.

శా. నీవాసించినపోలిక నీమనములో నేఁ దోఁచెదన్ దైలధా
రావిచ్ఛిన్ననిరూఢి నీతలఁపు నాయం దుండు నీచెంత నా
నావిద్యాధరముఖ్య లచ్చరలు వీణామానియుం దుంబురుం
డేవేళన్ వినిపింతు రాత్మకథ లీ వింపొందుమీ పొందుగన్. 187

మ. హనుమద్వానరవీర! యీకదళికోద్యానంబు వానాజను
ర్జనితానేకవివేకపాకసుకృతాచారంబులన్ మీరుస
జ్జనరింభోళికిఁ గాక యన్యులకు నశ్రాంతంబు గన్పింపఁబో
దనఁగా నెంతటివారు శక్తులు త్వదీయాకార మీక్షింపఁగన్. 188

శా. ఈడెవ్వారును లేకయుండు మిఁక నీ వేజాడఁ గీర్తింతు వా
జాడన్ నే వసియింతు నన్న నుడికిన్ సందేహ మేలా కపి
క్రీడాశ్లాకమనస్త్రినేత్ర! యని సూక్తిం దెల్పి రా జప్పుడున్
వైడూర్యోజ్జ్వలహార మిచ్చి పనిచెన్ వాత్సల్యకల్యాత్ముఁ డై. 189

ఉత్సాహ.—

గాంధవాహి రాముఁ డిట్లు గారవించి పంచినన్
గంధమాదనంబుఁ జేరఁ గాన సీవిధంబు దో
షేంధనాగ్నికీల యం చహీనవాక్ప్రథాసుధా
సింధుబంధురార్భటిన్ వసిష్ఠమౌని క్రమ్మఱన్. 190

క. ఏతాదృక్చాతుర్యవి,నీతివివేకాతిగుప్తనియమైకగతుల్
వాతాత్మజునకె కా కీ, క్ష్మాతలమున నేరి కైనఁ గలదె? యతీంద్రా! 191

క. తర మగునె? నాకు హనుమ,చ్చరితము నుతియింప రామచంద్రుఁడు మొదల
చ్చెరువ వతనిచరిత మని మం,త్రరహస్యము లడుగుఘటజునకు వివరించెన్. 192

క. ధీవర్య! యింక నొక్కపు,రావృత్తము కలదు వనచరప్రభుమహిమ
శ్రీ వెలయించెడునది విను,మా వివరించెదను నిరుపమానమ్యదూక్తిన్. 193

ఉ. ఊర్వి వడంకు నెవ్వనితనూద్భతి కెవ్వఁడు కేలు సాఁచి సౌ
పర్వసరిత్సరోజములఁ బట్టి నభంబుల గిల్లి నట్టిదో

ర్గర్వ్యధురంధరుండు ఘటకర్ణుఁడు మున్ను సుతాభిలాషి యై
శర్వు గుఱించి మంచిమతి శాంతి వహించి తపం బొనర్పఁగన్. 191

చ. మిసమిస లీనుమంచు తెలిమేనిపసల్ దెస లెల్లఁ దెల్లఁగా
బసవని నెక్కి తత్ప్రసవబాణనిరోధి ప్రసన్నుఁ డై వరం
బొసఁగెద వేఁడు మన్నఁ దనయోపయకాంక్ష వచింప నుగ్రశౌ
ర్యసహితు లిర్వ రాత్మభవు లయ్యెద రంచు నదృశ్య మూటయున్. 195

చ. అభవువరంబునం గనె దశాననుతమ్ముఁ డదభ్రఘోషసం
క్షుభితదిగంతకుంభుల సకుంభనికుంభుల వారు తండ్రికం
టె భయదమూర్తు లై కడుఁ గడిందిమగంటిమి వృద్ధిఁ బొంది
రెల్లభువనజంతుకోటికిఁ దలంకును దోడన వృద్ధిఁ బొందఁగన్. 196

శా. ఆపుత్రుల్ వసియింపఁగాఁ దగినచో టర్థించి వార్ధిం జయ
ద్వీపం బక్కపురి గట్టి యగ్రసుతు నవ్వీటన్ బ్రభుం జేసి మా
యోపాయజ్ఞునిఁ గుంభుఁ జెంత నిడి సరోష్మక్రుష్టబాహాబల
వ్యాపారంబునఁ గుంభకర్ణదివిజేంద్రారాతి వర్తిల్లఁగాన్. 197

క. ఇరువురు నురువున నొకనా, డిరవు వెడలి కడలికడ రహిం గనువనిలోఁ
దిరుగుచు గురుసుత దొరసిన, మరులున దిట్టువడి బెట్టు మదకరు లగుచున్. 198

మ. తమయిచ్చం జరియింపఁగాఁ దొడఁగి రంతన్ రామభూమీశ్వరో
త్తముఁ డాకాలమునందె రావణు సపుత్రభ్రాతృపౌత్రాప్తమి
త్రముగాఁ ద్రుంచి విభీషణుం బ్రభుతఁ జెందం జేసి వేంచేయ వై
త్యమదేభంబులు నప్పులస్త్యదయఁ బూర్వాకారసంపన్ను లై. 199

మ. ఎదురుం దమ్ము నెఱుంగ కెల్లసురలన్ హింసింపఁగా వారితో
నెదు రై సంగర మాచరింప వసగా కిం ద్రాదు లీదుష్టు లె
ట్టుదయం బందిరొ మున్నె పట్టి ముఖముఖ్యుల్ మ్రగ్గి రం చూడఁగా
బెదరంగా నొకనాఁడు నారదుఁడు తత్ప్రీత్యర్థ మై వేడుకన్. 200

తే. అల సకుంభనికుంభులనిలయమునకు, నరిగి వారిచ్చునర్ఘల కొలఁది కరల
మడిగి యొక్కింతప్రొద్దు లో కాభిరాము, ములు వచించి ప్రసన్నుఁ జేయఁదొడిగి.

శా. రక్షోనాయకులార! మీరలు కటారం బెత్తినంతన్ సహా
స్రాక్షశ్రీ పరు వెత్తు మీచటులగర్జాప్రౌఢతన్ బైపప
ద్మాక్షీవీక్షలబాష్పముల్ గురియు బాహాశక్తి నాహా హిర
ణ్యాక్షారిత్రిదశారులం గనమె? మీయట్లొప్పెనే? వారలున్. 202

V.R. NARLA R.R.I. Acc. No. LIBRARY MEMORIAL

మ. పరమాశ్చర్య మొకండు వింటిరె? శచీప్రాణేశ్వరుం డుగ్రసం
గరరంగంబుల మి మ్మెఱింగియునికిం గాయంబు భీతిజ్వర
స్ఫురణా గ్రాగ్రగ బులోమకన్య బరితంపుంగాక యేలయ్యె? నా
సరగ్ నీవరుదేరమిం బొడముకంజా తాస్త్రితాపం బరుగ్. 203

శా. మి మ్మేవేళ దలాచుటుగ్ నిదుర లేమిగ్ గుంది యస్వప్న నా
మమ్ముల్ గన్నసుధాశనాగ్రణులు భామాగాఢసంశ్లేషసౌ
ఖ్యమ్ముల్ చెందియు భీతి మేనులు వశంకగ్ జెమ్మటల్ గ్రమ్మగా
నమ్మే కొమ్మలు వేడ మోహగుణ మం ద్రామాటల్లో మాటుచుగ్. 204

శా. మీసంగ్రామజయానకార్భటుల భూమిస్వర్గపాతాళముల్
గ్లాసిం జెండె యశఃప్రతాపముల మీలా గెవ్వరున్నా రనగ్
మీసంబుల్ వడి గొల్వుచుగ్ నగుచు నేమీ మమ్ము గయ్యంబులో
నోసామీ! యెదిరింపగాఁ గలుగఁడొక్కఁ? డొకఁడుగ్ నావుచుగ్. 205

ఉ. రావణకుంభకర్ణుల దురంబునఁ ద్రుంచినరాముసాజ్ఞలం
కావిభుఁ డానిభీషణుఁడె కాని తదన్యుఁడు మిమ్ము మార్కొనగ్
లావరి లేఁడు నావుమఁ గలంగి పితృప్రహృతివ్యథావిరో
ధావిలచిత్తు లై వగచి యప్పినతండ్రిఁ దలంచి క్రూరతగ్. 206

శా. శుండాస్ఫూత్కృతిఁ బుట్టుతుంపురులచే శుండాలకాండంబు లు
ద్దండాశ్వాంఘ్రిఖురాహతక్షితిరజోధ్వాంతం బడంపగ్ దినేం
ద్రుం డాఖండలవైరిఖడ్గ చికేతుస్ఫూర్తి నిష్కాంతిగా
దండెత్తెగ్ దశకంధరానుజసుతద్వంద్వం బొగిగ్ లంక పై. 207

ఉ. ఇట్టుల యెత్తివచ్చి పురి కించుకదవ్వుల సేన డించి తోఁ
బుట్టువ వయ్యె నగ్రజులఁ బోర వధింపఁగఁజేసి పట్టమున్
గట్టకయున్నవాఁడ విట గష్టమతీ! నరుఁ గొల్చి య న్నుడుల్
బెట్టుగ దిట్టి రమ్మని విభీషణుచెంతకు దూత నంపినగ్. 208

ఉ. వాఁడు విభీషణుం గదియ వచ్చి సకుంభసురారి యాడుమ
న్నాఁడని కొన్నిమాట లనినగ్ విని యాతఁడు నిష్ఠురోక్తులగ్
వేఁడిమి చూపినగ్ మఱచి వేగమె చెప్పిన నెట్లు నిల్చునో
నేఁ డని లంకఁ జుట్టుకొని నెట్టగ లగ్గలు పట్టసాగినన్. 209

క. అప్పటి కొకగతి రిపుచేఁ, దప్పి సనఁగసీక శరగదాకుంతములగ్
గుప్పి విభీషణుసేనలు, కుప్పలుగాఁ బరులఁ బోర గూలుచువేళన్. 210

ఉ. రామునివంశకర్తనయి రాముఁడు నిల్పినయీనిశాచర
గ్రామణి వీడు శత్రువులు గాడ్పఱిపం దడ విందు నిల్చుటల్
ప్రేమము పెంపు గా దనెడురీతి దివాకరుఁ డస్తమింప సం
గ్రామము మాని యప్పటికిఁ గంటకులుల్ శిబిరంబు చేరినన్. 211

శా. తద్వ్యోత్థతమిస్రముం దొరసి చింతాధ్వాంత మంతంతకుల్
హృద్వ్యథిం గలయల్ విభీషణుఁడు వీ రెవ్వారిచే బాహుసంప
ద్వైకల్యముఁ జెంద రాజి నిఁక రామస్వామియే దిక్కటుం
చుద్వ్యగంబున నేఁగె వాయుజున కన్యోపాధి సూచింపఁగన్. 212

చ. చని కాబేరదిశాంతరంబున దశాస్యభ్రాత శ్రీగంధమా
దన మల్ పర్వతరాజముం గని తదూర్ధ్వస్థానలోకైక మో
హనరంభావనమధ్యవీథి శశికాంతాశ్మస్ఫురద్వేది దిం
చనినిష్ఠ వసియించియున్న హనుమచ్ఛాఖామృగగ్రామణిన్. 213

క. సందర్శించి నిటాలము,నం దంజలి సేర్చి ప్రోవవయ్యా! కరుణా
కందళితహృదయ యని పలు,కం దనకను దెఱచి చూచి కరువలిసుతుఁడున్. 214

క. రావోయి విభీషణ! నేఁ, డీవనమున కరుగుదేర నేమి నిమిత్తం
బావహిలెఁ? దెలుపు మనవుడుఁ, బావనికి విభీషణుండు పలికెం దెలియన్. 215

ఉ. నీకరుణాకటాక్షమున నేకద నేను నిశాచరోత్తమ
శ్రీకొడయుండ నైతి రఘుశేఖరకింకర! యిన్ని నాళ్లు నే
నేకమతిన్ సుభోన్నతి వహించితి నిప్పుడు దాయ లిర్వ్వ ర
స్తోకభుజుల్ మదీయపురిఁ జుట్టుక వత్తిలఁ దెల్వ వచ్చితిన్. 216

శా. వా రెవ్వారని యంటివేని భువనవ్రాతాధికప్రాభవ
స్ఫారాహంకరణైకశీలురు మహాశౌర్యుల్ మదీయాగ్రజుం
డై రాణించినకుంభకర్ణసుతులయ్యా! దుర్జయుల్ నిల్వఁగా
లే రావీరులఁ బోర మార్కొని ధృతిన్ లేఖర్షభేశాదులున్. 217

శా. ఆదిన్ నన్ గపటాత్ముఁ డంచు రఘువంశాధీశుతో నర్కపు
త్రాదుల్ తెల్పినఁ గాదు సాధు వని దైన్యంబార్చి నీవేకద
య్యా! దిక్కైతివి? నాఁడు నేఁ డరుల మాయం జేసి రక్షింపఁగా
నీదే భారము వాయుపుత్ర! యని విన్నింపం గపిస్వామియున్. 218

శా. నీకేలా పరితాప మాశ్రితజనానీకామరానోకహం
బాకాకుత్థ్సకులాగ్రగణ్యుఁడజితుం డై క్షోణి రక్షింపఁగా
నాకష్టుల్ నిల నేర్తురే? రణములో వ్యర్థోక్తి లిం కేల ర
మ్మీ కార్యం బెఱిఁగింత మానృపున కం చెంతే జవం బొప్పఁగన్. 219

శా. సాకేతంబున కేఁగి రాముఁ గని సాష్టాంగంబు సేవించి సీ
తాకాంతుం డిది యేమి? వాయుసుత! యీవై త్యేంద్రుఁడుఁ నీవు నేఁ
డేకార్యంబున కీనిశాసమయమం దేతెంచినా రింతయుఁ
నాకుండెల్పుఁడు నాఁ గపీంద్రుఁడు వచోనైపుణ్య మే పొందఁగఁ. 220

మ. విను సాధుప్రియ! కుంభకర్ణసుతు లుద్వేలప్రతాపుల్ సకుం
భనికుంభాఖ్యులు తండ్రికంటె నధికుల్ పాకారిముఖ్యామరే
శనికాయంబుల గెల్చి తండ్రుల ననిం జంపించినాఁ డంచు నీ
యనపై మార్పడి లంకపై విడిసినారయ్యా! సమీకస్పృహన్. 221

శా. ఆబాధం బడలేక మీ కెఱుకసేయన్ వచ్చినాఁ డియ్యెడన్
మీబం టన్న రఘూద్వహుండు హనుమన్ వీక్షించి యిన్నాళ్లు న
ద్దూబల్ గన్నడ కేడ నుండి? రన నద్ధుర్మార్థ లిన్నాళ్లు తే
జోబాహుళ్యము మానియుండిట్లనున్. 222

మ. త్రిజగద్ద్రోహి దశాస్యసోదరుఁడు మధ్యేవార్ధి పుత్రార్థ మై
విజయద్వీపము పేరిప్రో లొకటి గావింపం దదావాసమం
దజహత్ప్రీతి వసించి యొక్కదినమం దాడాడఁ గ్రీడించుఁ బు
ద్ధి జనింపం బురి వాసి వార్ధివరి నేతేరన్ నిజాగ్రస్థలిన్. 223

శా. చూచె న్మానవనందనద్వితయ మచ్చోఁ గేసరాశోక పూ
గీ చాంపేయ కురంటకామలక కంకేళీ వటాశ్వత్థ రం
భా చూతాదులఁ బ్రోది గాంచువనసీమం గ్రీడ గావించుఁ బు
ణ్యాచార్యాత్మజ దేవయాన నవఫుల్లాంభోజపత్రేక్షణన్. 224

శా. ఆలోకించి ప్రసూనబాణవిశిఖవ్యాధూత చేతస్కు లై
యాలోలేక్షణఁ జేరి యోపడుచ! నీయందంబు డెందంబులన్
మే లన్వారిధి ముంచె నీకుఁ బ్రతియౌ మిథ్యావలగ్నన్ నిజం
బేలోకంబునఁ గాన మేలు దగ మాయాయిద్ధఱిం దొక్కినిన్. 225

క. నీచన్నులు నీకన్నులు, నీచొక్కపుఁదొడలు నడలు నీచెలువంబుల్
జూచినఁ దమి నిలుపఁగ లే, మోచెలి! దయఁ జూడు మనిన యుగ్మలి కినుకన్.

శా. ఓరీ రాక్షసులార! శుక్రసుత యం చూహింపకే సోదరిం
గోరంగాఁ దగునే? మదాంధు లయి యీఘోరంపుఁబాపంబునన్
మీ రిర్వు ర్మదవారణంబు లయి భూమిం ద్రిమ్మరుం డం చనన్
వారల్ మ్రొక్కి భయార్తిఁ దిట్టుకడ యెన్నండంచుఁ బ్రార్థించినన్. 227

శా. ఓశక్రారితులార! మీఁదటఁ బులస్త్యుం డన్ మునిశ్రేష్ఠుచే
మీశాపంబులు వాయుఁ బొం డనినఁ గుంభిత్వంబుఁ బ్రాపించి నా
నాశైలాటవులందుఁ ద్రిమ్మరుచు నానాఁ డాజికిన్ రాక నేఁ
డాశాపంబు దలంగఁ దండ్రిపగ వాయన్ పచ్చినా రం చనన్. 228

మ. విని సీతావిభుఁ డవ్విభీషణునితో వీరేమి యోయీ శతా
స్యునికంటెన్ బలవంతులే యతఁడు వాయుప్రోద్భవోత్సాహశ
క్తి నిలం గూలఁడె? యెంతకార్య మిది యీధీరుండు సాహాయ్య మై
చనుదేరం జను మెల్లి వత్తు మని పంచన్ మంచిదం చేఁగినన్. 229

మ. మనుపంశాగ్రణి యాంజనేయ! యిటు రమ్మా యీనిమేషంబునన్
బని దీర్పన్ ఘనుఁ డెవ్వఁ డీవెకద! పొమ్మా పూర్వశైలాగ్రసీ
మ నినుం డానకమున్న సేనలను దెమ్మా యన్న ఛాయావిభే
దనుఁ డాలీలనె భానుజాదికపిసంతానంబుఁ దోతెచ్చినన్. 230

శా. ఆమోదించి రఘూద్వహుం డఖిలదేశాధీశులున్ వానర
స్తోమంబుం దనుఁ గాంచి వా రతులతేజోధుర్య లై వెంట రా
సౌమిత్రిం బురి నుంచి యాభరతుఁడున్ శత్రుఘ్నుఁడున్ గొల్వ లం
కామార్గంబున నేఁగి వారినిధివంకం బాశ్రమం డించినన్. 231

శా. ఆవృత్తాంతము వేగువా రెఱుకసేయన్ గుంభకర్ణాత్మజుల్
లావుం జేపయుఁ గల్గువీరుల రణోల్లాసాప్తిమెఁ బంప వా
రావాయుప్రియనందనాదికపిబాహాశక్తి వైవస్వతున్
సేవింపం జనఁ గోపగించి తమరే సేనాసమేతంబుగన్. 232

మ. అని సేయం జనుదేర వానరనరేంద్రానీకముల్ వారి మా
ర్కొని పోరాడఁగ మృత్యుదేవి కిరవై ఘోరాజి మీరన్ సకుం

భనికుంభుల్ రఘువీరు డాయఁ గని తదాభ్రీతల్ రణోద్వృత్తి చూ
పినఁ గోపించి సకుంభదానవుఁడు గప్పెన్ వారి బాణావళిన్. 233

శా. ఆబాణంబులు రాఘవానుజులు బాహాహంకృతిం ద్రుంచినన్
శాబాసిందున డెంద మెంతయును మెచ్చన్ దోర్బలస్ఫూర్తి నన్
నేన్నే బంటుం గెరలింపఁగా వెఱచుమీ రేపాటివా రీజయ
శ్రీబాలామణిపట్లఁ గ్లీబత విసర్జింపంగ నేఁ డంచనన్. 234

క. శత్రునిఁ గని నగుచు భరత,శత్రుఘ్నులు చిఱుతపిడుగు చాలదె? యోరీ!
గోత్రము దెమల్ప నిలు నీ, గోత్రముతో నిన్ను నేలఁ గూలుతు మన్ననన్. 235

ఉ. దానవుఁ డాగ్రహించి తమతండ్రికి ముజ్జమఁ డియ్య నయ్యెడం
దానది ఫూని యయ్కి- యమదండము గైకొని బెట్టు గొట్ట ఝుం
ఝానిలశక్తిఁ గూలెడుమహీధరణీజములో యనంగ రా
మానుజు లుర్వపైఁ బడిరి యామరశోకదృగంబుధారతోన్. 236

ఉ. తమ్ములపాటు చూచి వసుధాపతి నెమ్మది రోషశోకముల్
గ్రమ్మ నికాటనందనులఁ గట్టెదురం గని తిట్టి వాయుబా
ణమ్మున వారిధిన్ బడి సనన్ వడి నేసి సహోదరద్వయిన్
గ్రమ్మఱఁ జేరి ప్రాకృతునికైవడిఁ బైఁబడి దైన్య మందఁగన్. 237

శా. ఆసంతాపము చూచి మంత్రి లిటు లేలా? నీకు శోకింప స్వా
మీ! సామీరి సమస్తకార్యఘటనామేయప్రభావాఢ్యుఁ డై
నీసాన్నిధ్యమునందె గల్గి మును సౌమిత్రిం బ్రబోధింపఁ డే
దా సంజీవని దెచ్చి పంపుఁ డిపుడుం దాదృక్క్రియావ్యాప్తికిన్. 238

శా. ఆన్నన్ ఖిన్నత మాని రాఘవుఁడు రావన్నా మరుత్పుత్ర! యీ
వన్నా! తమ్ముల ప్రాణముల్ సరగ లేవన్నా మహాఖ్యాతిఁ బో
వన్నా యాపద కైనచుట్టమవు నీవన్నా విమర్శింపలే
వన్నా నీకు నసాధ్యముల్ వినుతిగోవన్నా బుధశ్రేణిలోన్. 239

క. ఆకాలంబుననుండియుఁ, గాకుత్థ్సులఁ బ్రోవ వ్రతము గైకొంటిగదా
యోకారుణికాగ్రేసర!, యీకడ వింతగ నుతింప నేమిటి? కనినన్. 240

శా. కేలుండోయి విశాలఫాలపదవిం గీలించి లీలాశివుం
డేలా జాలి? భవత్సహోదరులమే నెట్లొందెనో మిత్తి దాఁ

గాలుం డేగతిఁ బంపెనో విధి సమీకక్షోణి దండించుమం
చీలా గప్పన వెట్టినక్ దమకు ది క్కేదో విమర్శించెదక్. 241

శా. సీతమ్ముల్ సమరంబులోఁ బడుటయే నిక్కంబు గావించినక్
సీతానాయక! విశ్వ మంతయును హానిం బొంద కే ట్లుండెడుక్
నాతోడక్ గలహించి దేవవిభుఁ డైనక్ నిల్చునే పోయి వి
ఖ్యాతం బౌనమృతంబు దెచ్చెద నటంచాస్వామికిక్ మ్రొక్కుచున్. 242

మ. విలసత్సౌధసువర్ణకుంభములఁ దద్విశ్రాంతకాంతాముఖం
బుల నైకార్కశశాంకశంక లిడు నేప్రోలేపురం బాహవ
స్థలముక్తాంగులకుక్ హవాన్వితులకుక్ దావై ప్రవర్తిల్లు నే
స్థలి మందాకిని యట్టినాకమున కుద్యద్వేగి యై పోయినక్. 243

మ. అతఁ డల్లంతట రా నెఱింగి భయభక్త్యన్వితుఁ డై దేవతా
పతి చింతామణిపీఠి డిగ్గి యెదురై భాగ్యంబు చేకూరె నా
యతనంబుల్ ఫలియించె నాయతనమయ్యా పావనం బయ్యె నేఁ
డతివేగంబున నేఁగుదెంచుటకుఁ గార్యం బేమియో నావుడున్. 244

మ. అమృతాంధోవర! రాముతమ్ము లరిబాహాస్ఫూర్తి మూర్ఛిల్లి నా
రమృతప్రాప్తిని గాని కోలుకొన రిమ్మా సర్వలోకోపకా
రముగా నీ వమృతంబు నావుడు శచీప్రాణేశుఁడుక్ భాగ్యమా
యె మఱేమిో? యనుచుక్ సుధాకలశ మియ్యం గొంచు నేతేరఁగక్. 245

శా. గంగాభంగతరంగరంగతలరంగత్పద్మసంక్రాంతచ
క్రాంగాధ్యక్షవశక్షపక్షవిధుతోద్యద్బిందుపారంపరీ
సాంగత్యాదితుషారసౌరభము మించం దండ్రి తోడ్తోడ నా
త్మాంగశ్రాంతి హరించుచుం గదిసి రా నాస్వామికిక్ మ్రొక్కినక్. 246

శా. ఆశ్లేషించి రఘూద్వహుం డనియె నన్నా! లక్ష్మణుం బ్రోచి ము
న్నశ్లీలంబు హరించి తట్లమృత మాహా! యింతలోఁ దెచ్చి పు
ణ్యశ్లోకంబు వహించితే యనుజులక్ నన్నుం బునర్జన్మభ
వ్యశ్లాఘాఢ్యులఁ జేసి యిప్పుడె భవిష్యత్కీర్తిఁ బ్రాపింపఁగక్. 247

ఉ. మానసవేగి వౌట క్షణమాత్రన స్వర్గముఁ జేరు టద్భుతం
బౌ ననరాదు సర్వభువనాధికకీర్తికి దేవతార్చలం
బూనుట దొడ్డుగా దమృతమూర్తికి నీ కమృతాప్తి హెచ్చుగా
దే నుతియింప వింతగుణ మెయ్యది నీయెడ నంచు నెంచఁగక్. 248

మ. పవమానుండు భవత్ప్రతాప మిది నీబంటుం బ్రకీర్తింపనే
ల? వెసం దమ్ముల మేలుకొల్పుఁ డనునాలాపంబు లాలించి య
య్యవనీశుం డమృతంబు సోదరులసర్వాంగంబుల న్నించి యీ
యవశత్వంబు హరింపవే యిఁక జగత్ప్రాణా! యనం జెచ్చెరన్. 249

మ. శ్వసనుం డట్టుల సేయఁగా భరతుఁడున్ శత్రుఘ్నుఁడున్ లేవ సం
తస మొప్పం బిగియారుకౌఁగిట జగత్ప్రాణాత్మజున్ దమ్ములన్
వసుధేశుం డలరించి పోర వివశత్వప్రాప్తి నిద్రించువా
రి సుధన్ లేపి సుధాఘటం బనిలుచే వృత్రారి కంపెం గృపన్. 250

మ. రణసంరంభవిజృంభణోద్ధతి దలిర్పన్ గుంభకర్ణాత్మజా
గ్రణి తోఁబుట్టువు నేనలుం గొలువ రా రాముండు పోరాడఁగాఁ
దృణసంజాతునిచేతఁ జావ మునిచేఁ దిట్టొంది రంచున్ విభీ
షణుఁ డాడం గుశుఁ డట్టివాఁడె యగుటన్ సాధించె నవ్వీరులన్. 251

తే. అల జయద్వీపమును లంకయట్టు లేలు
మని విభీషణునకె యిచ్చి యవనినేత
యింతయును నీవకా నిర్వహించి తనుచు
హనుమఁ బొగడుచు సాకేతమునకుఁ జనియె. 22

క. ఈయితిహాసముఁ జదువుచు, వ్రాయుచు నాలించుచున్నవారి కొసఁగు దీ
ర్ఘాయువు నారోగ్యంబును, శ్రేయము హనుమత్ప్రియుండు శ్రీరాముఁ డనన్.

ఆశ్వాసాంతము.

మ. చతురాజ్ఞాపనయజ్ఞగోపన! నయజ్ఞశ్రవ్యవిజ్ఞాపనా!
యతిబోధావనవాద్యభావనవవాద్యవ్యాద్యసద్ధాపనా!
గతబాధాదరసాకభేదర! రసాకన్యానురోధాదర
క్రతుమత్సత్తమసారచిత్తమమసారశ్రీనివాసత్తమా! 254

క. నవఘనవిగ్రహ! కృతదా,నవఘనవిగ్రహ! సమగ్రనాకుభవమహా
కవనార్హా చరిత! నతలో,కవనాధికమధువిలాస! కరుణోల్లాసా! 255

పృథ్వి.—
సుధీజనసుధీరగస్ఫురితదివ్యహంసాకృతీ!
సుధాశివసుధాధరస్ఫుటమహోరిరంసాకృతీ!
విధాతృవివిధార్థభృద్విమలిరూపవద్వాఙ్మతీ!
విధూజ్జ్వలవిధూననావృతముఖాబ్జశోభారతీ! 256

గద్య. ఇది శ్రీమదంజనాతనయవయూరసలసత్కటాక్షవీక్షామహత్వసంప్రాప్తకవిత్వ విద్యావధాన సగుణనిర్గుణధ్యానవాసనానిధానమానసబిసపుష్పపుష్పగిర్యప్పనార్య కుమారసమాశ్రితబుధాచార గురుజనవిధేయ తిమ్మనామధేయప్రణీతంబైన సమీర కుమారవిజయం బనుమహాప్రబంధంబునందుఁ గపికాలకేయాది యుద్ధంబును, వాలసేతువర్ణనంబును, సుగ్రీవవిభీషణపునరాగమనంబును, భరతాదివీరులయుద్ధ పరిశ్రమంబును, పంచముఖావతారంబును, శతముఖసహస్రకోటిమర్దనంబును, జానకీ సంగరోపక్రమంబును, శతాననవధయును, బ్రహ్మాదివరప్రసాదంబును, కైలాస యాత్రయు, విశ్వరూపప్రదర్శనంబును, అయోధ్యాపురప్రవేశంబును, రామభుక్త శేషస్వీకరణంబును, రామదినచర్యయు, అశ్వమేధాశ్వానుసరణంబును, రామవర ప్రసాదంబును, కింపురుషవరాధిపత్యంబును, సకుంభనికుంభోపాఖ్యానంబును, హను మంతుండమృతంబుదెచ్చి భరతశత్రుఘ్నులంబ్రతికించుటయు నన్నది పంచమా శ్వాసము.

శ్రీరస్తు.

షష్ఠాశ్వాసము.



రఘుకులచంద్ర! మరు
ద్వైరివధూవరహారప్రతాపవిధూతాం
భోరుహసఖశిఖిచంద్రా!
సారయశశ్చంద్ర! రామచంద్రనరేంద్రా! 1

తే. అవధరింపుము భూతదయాగరిష్ఠుఁ, డగువసిష్ఠమునిశ్రేష్ఠుఁ డాత్మనిష్ఠుఁ
డనిలపుత్రువిచిత్ర మోహనచరిత్ర, లమృతరసపూర మూర ని ట్లానతియ్య. 2

భుజంగప్రయాతము.—

శతానందుఁ డాలించి సద్భక్తిఁ బల్కెన్
ప్రతిశ్రేష్ఠ! ము న్నీరె వాక్రుచ్చినా రే
గతిన్ మంత్రజాలం బగస్త్యుండు వేఁడెన్
హితప్రౌఢి శ్రీరాముఁ డే మాన తిచ్చెన్? 3

మానిని.—

అప్పటిమంత్రరహస్యములో మరుదాత్మజుపై భవ మమ్మునికిం
జెప్పిన దేమి విశేష మశేషము చెప్పుఁ డటన్న వసిష్ఠుఁడు మే
లిప్పుడు సీవిన నెంచిన దెవ్వఁడు నెవ్వని కెన్నఁడు నెన్నఁడు నా
చొప్పునఁ దెల్పెద సూక్ష్మతరోక్తుల సొంపుగ నీ కనుచుం బలికెన్. 4

లయగ్రాహి.—

వారిజహితాన్వయవిహారి శతకంధరసురారి జయమొంది పురిఁ జేరి ఘనలక్ష్మిన్
మాఱి యొకనాఁడు కనఁగోరి ఘటసూతిచనుదేర వివిధార్చన లుదారవినయం బిం
పార నొనరించి తన చేరువ మణిమయమహారజతపీఠ మిడి మీరు సుఖు లై యు
న్నారుగద! బాధకులు లేరుగద! యన్నరఘువీరునకు నిట్టులనియాబుషివచించెన్.

శా. సాధుద్రోహవిధానదోహదభుజాశాఖాపలాశిచ్ఛటన్
సాధింపన్ జనియించి రాజ వయి విశ్వం బీవు రక్షించుటన్
సాధుల్ సాధులు గాక యెంతయు సముత్సాహాప్తి వర్తిల్లఁగా
బాధల్ మా కొనరింప నెవ్వ రని సంభావింతు సీతాపతీ! 6

క. ప్రతివిశిఖసంజనితశో, ణితబిందుపరంపరావినిర్మితవితతా
యుతశతనిజావతారుని, శతకంఠునిఁ ద్రుంచు టెంత సంస్తుతి చేతున్. 7

క. వెఱవేఁకి మానె వేలుపు, దొరలకుఁ దెఱఁగంటఁజెలులతుందుడుకులతోఁ
జెఱ లుడిగెఁ దపసిమూఁకల, మొఱ లడఁగెన్ మీకటాక్షమున నని పొగడన్. 8

మ. కలశీసంభవుఁ జూచి రాముఁ డను లోకద్రోహియా నూఱుమో
ములరే ద్రిమ్మరి గ్రుమ్మినన్ జగము లా మోవించు టాశ్చర్యమే
కలిగెన్ మాకిటువంటికీర్తిరమ యక్షద్వేషి తోడ్తె తగన్
బలవంతుం డగుబంటుగల్గుదొరకున్ బ్రఖ్యాతి రాకుండునే? 9

క. శ్రీహనుమన్నామస్మృతి, యూహవమున విజయ మొసఁగు ననఁగా నతఁడే
సాహాయ్యమై వహింపఁగ, నాహవమున విజయ మొందు టరుదె? మునీంద్రా! 10

క. ఇ న్నేల? యితఁడె రణమున, మున్నై న జయ మిచ్చెఁ బంచముఖముల హానూ
మన్నామస్మరణము గై, కొన్నకుమారుండు తారకుని గెల్వండే. 11

క. హనుమత్కవచము మాలా, మనురాజప్రముఖనిఖిలమంత్రములు జపిం
చినవాఁడె లోకవిజయము, గనఁగా శతకంఠుఁ డెంత గలఁ డతని కనన్. 12

క. ఆమాటలు విని విస్మయ, మా మోదము భయము వినయ మైక్యంబుగ లో
పాముద్రాపతి రాముని, మోము గనుంగొని కరాబ్జములు మోడ్చి యనున్. 13

ఉ. ఈమతిమత్స్వరూప మది యెట్టిది? షణ్ముఖుఁ డెన్నఁ డీకపి
గ్రామణి సంస్మరించి రిపుగర్వ మడంచెఁ? బ్రభావమెద్ది? మా
లామనుముఖ్యమంత్రజపలక్షణ మెయ్యది? యందునన్ ఫలం బే
మి? యుపాస్తి యెద్ది? నచియింపఁగ డే! యన రాముఁ డిట్లనున్. 14

ఆ రాముఁ డగస్త్యునకు హనుమన్మంత్రమాహాత్మ్యము చెల్లుట.

చ. మునివర! నీవు సత్పురుషముఖ్యులలోన సుబుద్ధి వౌటమా
హనుమరహస్యముల్ వినుట కాత్మ దలంచితి గావునన్ ముదం
బెనసె స్వరూపమంత్రవిధు లెల్ల గణించెద సూక్ష్మపద్ధతిన్
వినుమిటువంటి వెల్ల విన వేఱొక ధర్మ్మ లె? నీవు దక్కఁగన్. 15

ఆ. పంచముఖుఁడు త్రిపురభంజనుఁ డార్యాభి
మతుఁడు ఫాలనయనుఁ డతనువైరి
శంకరుం డితండు నింక భేదం బేమి
హరునియందు నష్టహరునియందు. 16

క. జవరాలి కపుడు సగమై, కవ వాయక యుండి యుండి కడు వేసటి ని
త్యవిరక్తి నిలుప వచ్చిన, శివుఁడుసుమీ! యితఁడు వేఱు సేయకు మనఘా! 17

క. ఏకాంతభక్తుఁ డితఁడే, గా కన్యుఁడు లేఁడు నా కొకఁడు సత్యము నే
నాకార మొందుటకు నీ, లోకోత్తరుభక్తి రంజిలుటయె ఫల మగున్. 18

మ. తను వంతఃకరణంబు నాత్మయును దత్తత్కర్మముల్ నావశం
బని స్వాతంత్ర్యము మాని మద్భజన సేయం బూనె భారంబు వీ
డినఁ జుల్కఁందన మొందు భారవహుమాడ్కిఁ నేను నామేను నా
దనియాత్మాకృతి నేన కాఁ దలఁతు బాహ్యాభ్యంతరవ్యాప్తులన్. 19

మ. హరి యై వైష్ణవపూజ్యుఁ డయ్యెఁ బరమేశాంశస్థుఁడై శైవభ
వ్యరతిం గాంచె భవిష్యదబ్జభవుఁడై హైరణ్యగర్భార్చనా
విరళత్వంబు వహించె జ్ఞానఖనియై వేదాంతవిద్యోన్నతిఁ
బరఁగెఁ దా నొకఁ డయ్యుఁ బెక్కుగతులం బాటించి కుంభోద్భవా! 20

తే. ఆస్పటసమర్థుఁ డనవద్యుఁ డన్నియెడల
నంచితుఁడు నాత్మహితుఁ డీతఁ డఖిలనుతుఁడు
ఇష్టవస్తువు నాకంటె నెఱుఁగఁ డీతఁ
డితనికంటెను నాకు లేఁ డిష్టతముఁడు. 21

శా. భాషేశాదులు మేము ధారుణి జనింపం దాము నేతెంచి శు
శ్రూషల్ సేయఁ దలంచి బుభుక్షకిరాడ్రూపంబులం బుట్టి రి
ట్టిషడ్భేదము లేక యట్టిగమిలో నీవాయుజుం డగ్రియుం
డై షడ్భావవిదూరుఁ డై పరమభక్త్యస్వీతుఁ డై వర్తిలున్. 22

తే. మూఁడుమూర్తుల కిరవైన వేఁడివేల్పు,పుట్టినప్పుడె పట్టెడిదిట్టతనము
గలిగి త్రైగుణ్యదూరుఁ డై తెలియరాని, జ్ఞానరీతి ననిర్వాచ్యుఁ డైనవాఁడు. 23

శా. నన్నాలించు ననుఁ గణించుఁ దలఁచుఁ నామూర్తి నఁ బేర్కొనుఁ
నన్నర్చించు నముం గనుంగొను మదిఁ నాయంబె మోదించు నా
యన్నఁ నన్నను దల్లిదండ్రులని పెంపానించు సర్వాత్మనా
నన్నే కాని భజింపఁ డన్య నితఁ డన్నా! యెన్న సామాన్యుఁ డే? 24

తే. మత్పరాయణుఁ డగుహానుమత్స్వరూప, మిట్టి దని యన్య మెంచక యెవ్వఁడేని
యతనిదృఢభ క్తి భజియించునట్టివాని, కతనివంటిమహా త్మ్యంబు లగు నిజంబు. 25

సీ. అవి యెవ్వి యన నజేయత్వ మమ ర్త్యత్వ మిష్టకామప్ర దాతృత్వ మమిత
వాక్పటుత్వము కవిత్వప్ర దాతృత్వంబు కామరూపత్వంబు కాలసూత్ర
గతివిధానత్వంబు కాలకాలజ్ఞ దాతృత్వంబు మోక్షదాతృత్వ మఖిల
కాలకర్మగుణాతిగత్వ సర్వజ్ఞత్వతత్త్వసౌఖ్యప్ర దాతృత్వములను

తే. నిగ్రహానుగ్రహత్వంబు నిర్మలత్వ, మవ్యయత్వంబు మొదలైనయధికమహిమ
ములు స్వతస్సిద్ధములు మంచుమలకుమారి, జఠరగోళంబునను పసించకయమున్న. 26

ఆ. నీవు నిట్టిసూక్ష్మభావంబు భావించి, హనుమఁ గొలువు మనిన మునివరుండు
పంచముఖుఁ డటంచుఁ బలికితి రవ్విధం, బేమి? స్వామి! యనిన రాముఁ డనియె.

క. పంచముఖవీరహానుమ, చ్చంచద్దివ్యస్వరూపసంపద గిరి జా
చంచలనయనకు శివుఁడు ప, చించినపరిపాటిఁ దెలియఁ జెప్పెద నీకున్. 28

శా. ఆకైలాసనగాగ్రసీమ నొకనాఁ డార్యామహాదేవి తా
నేకాంతంబున నున్నశంభుఁ గని స్వామీ! లోకరక్షేచ్ఛ ల
క్ష్మీకాంతుం డవతారముల్ వొరయుభంగిన్ మీరు నీరూపమే
గా కన్యాకృతి దాల్చినం దెలుపుఁ డాకర్ణింతు నే నావుడున్. 29

శా. హాసాంకూరము మోముఁ గ్రమ్మఁ బతి ప్రోయాలిన్ విలోకించి దు
ర్వాసోముఖ్యులు మామకాంశజులు గారా? వార లధ్యాత్మవి
ద్యాసంపత్తినె కాని నావలె మహా త్మ్యం బొందలే దంటినే
నేసంపూర్ణశుభాకృతిందనరు టెంతీ! విన్ము వాక్రుచ్చెదన్. 30

ఉ. జ్ఞాన విరక్తి భక్తి నయ సాత్త్విక సాహస శాంతి దాంతి వి
ద్యా నిపుణత్వ సత్వ జప ధర్మ దయా గుణ ధైర్య నిశ్చల
ధ్యాన తపః ప్రభావగతు లన్నియుఁ దాల్చి పటుత్వ మొంది పం
చాననయుక్తి శ్రీహనుమదాఖ్య వహించితి నేనె పార్వతీ! 31

తే. ఏగుణంబునఁ జూచిన నితనికంటెఁ
దక్కొరుఁడు లేఁడు ఘనుఁ డనఁ దనరినాఁడఁ
బంచముఖములు నిశ్చలబ్రహ్మచర్య
మమర లోకోపకారార్థ మై మృగాక్షి! 32

క. ఈపదునాలుగుజగముల, లోపలిజను లట్టినను విలోకించికదా
యేపట్ల సకలకర్మ, వ్యాపార మెఱుంగికొనఁగవలయు లతాంగీ! 33

క. ఈరూపం బారూపము, నారూపము లగుట వే అనఁగరా ద్రైనక్
ఈరూపు నిన్నుఁ బాయని, దారూపము సంగరహిత మగుట ఘన మగుక్. 34

మ. అలరుం గీశ నృసింహ పక్షి కిటి వాహాస్యంబులం దూర్పు గు
బ్బలిపై నుబ్బెడిసూర్యకోటిరుచితో బాహాదశాగ్రంబులక్
హల పాశాంకుశ శూల ముద్గర కపాలానోక హోద్యద్గదా
చల ఖట్వాంగము లూని హైమపటి మించక్ వానరుం డెప్పుడుక్. 35

తే. షడ్డశాక్షరమంత్రప్రసన్నమూర్తి, నాపహించినపంచముఖాంజనేయు
మంత్రముజపించి భక్తిసంపత్తి బుధులు, ధ్యాన మొనరించుక్రనుము నీవాలకింపు.

సీ ప్రాగ్దిశాసౌమ్య మై బాలార్కరమ్య మై కామితార్థము లిచ్చుఁగపిముఖంబు
దక్షిణాభీల మై దంష్ట్రాకరాళ మై శీకరం బగు నారసింహాముఖము
పశ్చిమోద్దండ మై పటువజ్రతుండ మై గరళాపహృతి మించు గరుడముఖము
నుత్తరోదార మై యురురుక్ష్ణహార మై కృష్ణదీప్తి ఘటించుఁ గిటిముఖంబు

తే. ఊర్ధ్వ మొరసి సురారుల నుక్కడంచు
హయముఖముగూడఁ జొవంచయాననములు
పరగుఁ బదియైదుకన్నులు బాహుదశక
కనకచేలంబు లూహింతు రనఘమతులు. 37

క. ఈయన పదిబుజములఁ దగు, నాయుధములు పదియుందలఁచునతఁ డొందు జగ
ద్ధేయప్రభావ మఖిల, శ్రేయము లరిభయదబలవిశేషము లతివా! 38

తే. అయిదుముఖములు మాఅనాయాసవేల్పు, లాసఁగుఫలములుదానియ్యనోపుఁగానఁ
దనస్వరూపమునందే నిదానమయ్యె, సర్వదేవాత్మకత్వంబు చంద్రవదన! 39

మ. తను నానాభరణాభిశోభితమహోదారాంగ రక్తానులే
పను రక్తాంబరు రక్తమాల్యధరు శుంభద్రక్తవర్ణక్ మనం
బునఁ జింతించిన నిచ్చుఁ బంచముఖుఁ డాపూర్ణేప్సితార్థంబు లా
యన మంత్రంబుఁ ద్రిసంధ్య లెంచిన వశం బౌ మూఁడులోకంబులుక్. 40

క. ఈమంత్రశిరోమణిగా, దే మున్ను కుమారకునకు దేవజ్యేష్ఠుం
డామూలాగ్రము దెలిపిన, నామహిమ వహించి విజయ మాతఁడు గాంచెక్. 41

చ. వినుమది యెట్టు లన్న మును విశ్వభయంకరమూర్తి తారకుం
డనుపొలదిండిమన్నెదొర యూజి సుధాంధుల నేలఁ గూల్చి యు
క్కునఁ దన కీడుగాన కనిఁ గోరి యెదిర్చినఁ బెక్కుగాలముల్
మనకొమరుండుఁ బోరి విసుమానముతో వసపోకయున్నెడక్. 42

తే. వేల్పు లబ్బారి నలువకు విన్నవింపఁ, జిలువఖాణంబులుఁగ తేజీవజీరుఁ
జేరి వెఱఁగందుదురె చెండి పోర నిట్టు, లనుచు నల్లనఁ బలుకుఁబ్రోయూలిమగఁడు.

శా. ఏకాంతంబునఁ బల్కె శత్రుఁడధికుం డీ వెంతయున్ శాంతియున్
గైకొన్నా వటు గాన నాత్మబలరేఖన్ గెల్వ లేవిం కిటన్
లోకాతీతుఁ డిలోకవంచితుఁ గృపాళుం బంచవక్త్రాన్వితున్
శ్రీకంఠాత్మకు నాంజనేయు మదిలోఁ జింతింపుమా షణ్ముఖా! 44

క. అని పంచముఖహనూమ, న్మను వుపదేశించి చనఁ గుమారుఁడు దానన్
దనశ్రమము దీఱి నొకపరి, మనమున స్మరియించి శక్తి మార్తుని వైవన్. 45

క. తారకుఁ డంగారకనిభ, తారకుఁ డురుమస్తచలితతారకుఁడు బలో
దారకుఁ డపహృతదైవత, దారకుఁ డపు డుప్పకడలిఁ దాఱునఁ బడియెన్. 46

క. పంచముఖమంత్రయంత్రము, మించున్ భవపంచకము సమిజ్జయచంచ
త్కించుక మపహృతపాతక, పంచక మవితాఖిలప్రపంచక మగుచున్. 47

క. అనిన విని షోడశాక్షర, మనురాజము గాక యెన్నిమంత్రములు గలా
వనిలజుఁ డాయామనువుల, ననువొందెనురూపు లెట్టి వనిన శివుఁ డనున్. 48

క. భావిబ్రహ్మవరంబులు, గావే పర్ణంబు లతఁడె కాఁడే తత్తా
ద్దైవము తన్మంత్రంబులు, గావే శ్రుతు లెన్ని దెలుపఁగా నాతరమే? 49

ఆ. ఐన వినుము పాప్తి నఖిలార్థములు శీఘ్ర, మిచ్చుమంత్రమణుల నేర్పరించి
తత్తదర్చారూపధారియౌ సామీరి, ధ్యానవిధి గణింతుఁ దలిరుఁబోణి! 50

సీ. తప్తకాంచనభగద్భగితదివ్యశరీరు నానావిధప్రసూనమయహారు
బాలార్కకోటిప్రభాభాసికముఖాబ్జు నుపవీతధవళకాంత్యపగతాబ్జు
ఫాలలోచనకుండలాలంకృతకపోలుఁ గటిబద్ధకౌపీనకనకచేలు
సురవిద్విషద్భయంకరటంకగిరిహస్తు త్రైవర్యాత్మకత్వప్రశస్తు
తే. మేరుగిరిధైర్యు గురుశౌర్యుధీరవర్యు, రమ్యగుణవాసు సువిలాసు రామదాసు
సారమనుమంతు హనుమంతు సత్యవంతు, మతిఁ దలంతు గణింతు నమస్కరింతు. 51

పంచచామరము.—

జపాప్రసూనకాంతిమంతు శాంతిమంతుఁ ద్ర్యక్షరీ
జపాత్మకస్వరూపశాలిశాపకేళికోన్మన
స్తపస్విదుస్తరప్రచారుఁ దత్తదంగసంగకా
ర్యపారభూషణాభిరాము నాంజనేయుఁ గొల్చెదన్. 52

శా. లంకాదాహవిధావధానుఁ గరుణాలక్ష్మీహరిద్రప్రభా
శంకాసంగపిశంగనేత్రు విలసచ్చారిత్రు లోకస్తుతా
లంకారాంచితు హీరవర్ణు నమృతాలాపుక్ శుభాష్టాక్షరీ
పంకేజాళిమహాహనూజ్జ్వలముఖుక్ భావింతు భావంబునన్. 53

ఉ. ద్వాదశవర్ణమంత్రమణిదామవిభావిభవాభిరాముఁ గుం
తాదిరణోగ్రసాధనమహాభుజభీము నవోదయస్ఫుర
ద్ద్వాదశభానుబింబనిభధాము సుధామధురోక్తిధాము నా
నాదురితాపహప్రవణనాము వలీముఖసోముఁ గొల్చెదన్. 54

పంచచామరము.—

త్రయోదశాక్షరీవిరాజితస్వరూపు జానకీ
భయావహప్రతాపుఁ బద్మబంధుపుత్రబాంధురా
శయాను గాంచితానులాపుఁ జంద్రహీరతారకా
పయఃకళాకలాపు భావిభారతీపుఁ గొల్చెదన్. 55

మ. భయసంసారవిదూరుఁ జిత్రరుచిసంపచ్ఛాలఁ బాశాంకుశా
భయటంకోగ్రచతుర్భుజుక్ మకరికాప్రాణాపహారక్రియా
లయు దేవాసుర సేవితాంఘ్రియుగు మాలామంత్రదీవ్యన్మణీ
మయసింహాసన మధ్యభాసితు జగన్మాన్యుక్ హరిం గొల్చెదన్. 56

క. అని యివ్విధమున ధ్యానం,బున కనుగుణఫణితి హనుమఁ బొగడినయేసిక్
జనుఁ డఖిలాఘచ్యుతుఁ డై, తనతలఁచినచింతితములు తడయక చెందున్. 57

తే. అష్టమి చతుర్దశి విశేష మర్కమూల
మున వసించి హనూమంతుఁ బూజసేయ
నతివ! ముఖ్యంబు ద్వాదశి యంతకంటె
నర్కవారంబు హనుమత్ప్రియం బొనర్చు. 58

చ. వనితరొ యర్కమూలమున కాయజురూప యొనర్చి రక్తచం
దనకుసుమాదులం దొలుతఁ దత్పదపూజఘటించి జ్ఞానవం
తుని ద్విజునిక్ సపర్యఁ బరితుష్టునిఁ జేసి భుజింపఁబెట్టి యి
ట్లనయము పర్వపర్వ మిడునాతఁడు చెందు నభీప్సితార్థముల్. 59

క. ఎక్కడి దనిలజపూజా,భాక్కర్మఫలకును శస్త్రపవనసఖమరు
ద్ధిక్కాలభయము లిటు లిం, పెక్కినజనుఁ డఖనిధి బొగడు టెఱిఁగింతు నిఁకన్.

శా. సీతాశోకదవానలాపనయవర్షీయస్సుధాబంధువా
ర్ధాచతుర్వ్యత్సకు రామపాదయుగళీసంసేవనాసన్నదృ
ష్ట్యేతగపద్మ్ము దశాననాదిదనుజశ్రేణీమదోద్భేదని
ర్ఘాతప్రోద్ధతముష్టిఘాతు గిళితోగ్రద్యోతు నేఁ గొల్చెదన్. 61

సీ. ఫలమనీషాహృత్ప్రత్యగ్రమార్తాండ! యాపదంధతమిస్ర మాపవయ్య
పంచవక్త్రత్వసంభరితగారుడవక్త్ర! బహురుజాభుజగాళిఁ బాపవయ్య
బ్రహ్మాస్త్రకృతపాశబంధనిర్బంధన! భవబాధముల హరింపంగదయ్య
శాఖామృగవ్యాజసాక్షాన్మహేశ్వర! లసమానవిభవంబు లొసఁగవయ్య
తే. యమితబాహ్యాంతరారిసంహరణశూర!, నావిరోధుల నాశ మొనర్పవయ్య
సేవకమనోగణేయ! సంజీవరాయ!, మన్మనోదుఃఖనివహంబు మాన్పవయ్య. 62

మ. అని సంకల్పవికల్పదూరుఁ బరమాత్మాకారు ధూమ్రాక్షము
ఖ్యనిశాటాభ్రసమీరు మేరునగధైర్యాధారుఁ గీర్తించుస
జ్జనుఁ డిష్టార్థసమృద్ధిఁ దత్కృపరహించం బుత్రపౌత్రాభివృ
ద్ధినిరాతంకవిశుద్ధబుద్ధి నజహత్తేజోధికుం డై మనున్. 63

శా. హాహాకారముఖాంతనిర్యదనలోద్యజ్జ్వాలికాభీల మై
బాహాభావితశైల మై పటుతటిద్భాభోభినేత్రాంతవీ
క్షాహంకారకరాళ మై కహకహాధ్వానాగ్నటిక్ దైవసం
దోహం బెచ రహించు వీరహనుమద్రూపంబు రూపింపఁగన్. 64

క. జ్వాలాహనుమద్రూపము, కాలానలకీర్తికాప్రకాశము బహుబే
తాళవ్యాళభయాపహ, మాలోకింపఁగను దుస్సహం బెవ్వరికిన్. 65

శా. సాకేతాధిపదివ్యకోమలపదాబ్జన్యస్తహస్తాబ్జ నా
ళీకప్రోద్భవముఖ్య దైవనుతికేళీలోలు వజ్రోపల
వ్యాకీర్ణాంచితహైమకుండలయుగ్ వాయూద్భవుక్ భక్తితో
నేకీభావము చేసి భావమున నూహింపక్ శుభం బిం పగున్. 66

క. అని తెల్పె శివుఁడు పార్వతి, కనినం గలశజుఁడు రాఘువాధిప! మటియుక్
హనుమత్పరమంత్రంబులు, వినిపింపు మటన్న రామవిభుఁ డి ట్లనియెన్. 67

క. అమరుక్ షట్త్రింశద్వ్యర్ణమయం బై యొక్కమంత్రరాజము తద్వ
ర్ణముల నిజాంగన్యాసము, సమకూర్చినజనుఁడు చెందు సకలేప్సితముల్. 68

క. ఇందున బ్రహ్మయు ఋషియును, ఛందము దై వంబు బీజశక్తులు కల్పిం
చిం దెలిసి బుధుఁడు తత్పతి,యం దూనెడుధ్యాన మెట్లు లనిన వినుఁ డికన్, 69

సీ. సుందరోన్నతపీఠిఁ జుట్టి వచ్చిన వాలవల్లితో జిగిపాలవెల్లితోడఁ
బరిపూర్ణ చంద్రబింబము విడంబమునేయు మోమునోఁ జిఱునవ్వు మోమునోడ
రత్నకుండలకాంతిరంగు లీనుకపోలపాళితో ముత్యాలతాళితోడ
మగరాలతెగరాలఁ దగుశుభ్ర రదనాళిరూపుతో నునుఁబచ్చమాపుతోడ
తే. హైమయజ్ఞోపవీతపీతాంబరాజి, నాపరాంగవిలంబశిఖాంబుజాత
కీలితకరద్వయాకారలీలతోడఁ,దనరుగుణవంతు హనుమంతుఁ దలఁపవలయు. 70

క. భవభయదారిద్ర్యోప, ద్రవవిద్రావణనిరూఢదారుణముద్రల్
నవముద్రలు నవముద్రలు, నవరించినపుణ్యశాలి సర్వజ్ఞుఁ డగున్. 71

క. లోకారాధ్యము శుభదీ, ప్రాకారాస్పదము భవభయాపహ మగ్ని
ప్రాకారమనువు వజ్ర, ప్రాకారము సాధకునకు పరమమునీంద్రా! 72

క. హనుమద్గాయత్రీస్మృతి, ననఘా! నశియించు బ్రహ్మహత్యాదిమహా
ఘనికాయము జీయించినఁ, గనరాదె? యభీప్సితములు కైవల్యంబున్. 73

పంచచామరము.—

అనుష్టుభాఖ్యమంత్రరాజ మష్టభూతిదాయకం
బనేకముద్వ్యధాయకం బపాస్తశత్రుసాయకం
బు నై చెలంగు నేకవర్ణపుక్ మనూత్తమంబెకా
యనేకవర్ణసిద్ధిఁ జేయు నాశ్రయించువారికిక్. 74

పంచచామరము.—

మహావిభూతు లియ్యనేర్చు మాయనేర్చుఁ జిత్రకా
మహాసుఖాబ్ధి నోలలార్చు మానసాస్తిహవ్యభు
జ్మహోర్చు లార్చు నిట్టి దంచు మాకు నెంచ శక్యమే
మహావిభూతినామదివ్యమంత్రమాత్మవిన్మణీ! 75

క. చింతామణి దానాహృత, చింతామణి యనఁగ వేఱె చెప్పఁగ నేలా?
చింతించినంత సంతత, చింతితసంతానఫలవిశేషము లొసఁగున్. 76

ఉ. కంబునిభోపవీతలత కైరవబంధుసహస్రకాంతి హే
మాంబరముక్ భుజాయుగ ముదంచితకుండలముల్ పిశంగనే
త్రంబులు జ్ఞానముద్ర యరుతమ్మియుఁ గల్గి యనుష్టుభాఖ్యమం
త్రంబునఁ దేఱిల్లుపరదైవము శ్రీహనుమంతుఁ డెప్పుడున్. 77

క. అక్షారిఁ గూర్చి నాలుగు, లక్ష లనుష్టుపు జపించులలితాత్ముఁడు స
ర్వక్షేమంకర మగుత, త్సాక్షాత్కృతిఁ గాంచి నిత్యసంపన్నుఁ డగున్. 78

తే. ప్రకటమధ్యాహ్నరవివర్ణ రత్నకుండ,లాకలితవర్ణ జ్ఞానముద్రాక్షవలయ
దీపితుఁ దలంచి విజ్ఞానదీపమంత్ర, మాఱులక్షలు జపియింప హానుమ మెచ్చు. 79

సీ. ఇచ్చ నెచ్చినకోర్కు లిచ్చు మెచ్చులచెట్టుచుట్టు నెట్టనిచందు చట్టుదిన్నె.
నున్నమిన్నలవన్నె గన్నసింగపుగద్దె నిరువంకఁ బెఱుఁగంటిదొరలు గొలువ
నెలకొని పసిఁడిఱింగులరంగు గలవింతవగవ్రాఁతపని బైరవాసుపసిమి
కనుదోయి పున్నమకలువనెచ్చెలిహెచ్చునెమ్మోము వేల్పువస్త్రినివింటి

తే. వంటినిడుఁదోఁక వెఱుఁ బాపి వలయాతలఁపు
లొసఁగు టెఱిఁగించుకేల్దోయి పొసఁగువేల్పుఁ
దలఁచి మది నైదులక్షలు తలఁపుమిన్న
గొణఁగికొన్న ఫలించు లోఁ గోర్కు లెల్ల. 80

క. మును నొడివినయష్టాక్షరి, యెనిమిదిలక్షలు జపింప నింపగుసద్భ
క్తిని బదిలక్షలు నొడివిన, మునినాథ! దశాక్షరంబు ముదమిచ్చు ననఘ. 81

తే. కలశజుఁడు రామచంద్రునిఁ గని యనుష్టు,భాఖ్యమంత్రంబు జపియించినందువలన
నగుప్రయోజన మిదమిత్థ మని వచింపుఁ, డనిన ని ట్లని రఘురాముఁ డానతిచ్చె.

సీ. షణ్మాసజపమున సత్కవిత్వము నేర్పు నొకయేట సుజ్ఞానయుక్తి నలరు
హాయనద్వయమున నపమృత్యువుఁ దరించు మూఁడేఁడులను గాలమును హసించుఁ
దనరు వర్షచతుష్కమునఁ జిరాయువుఁ జెంది యారోగ్యవంతుఁ డౌ నైదుసమల
భోగభాగ్యసమృద్ధిఁ బూను నాఱేఁడుల సప్తవర్షంబుల జరఁ గ్రమించు

తే. నెనిమిదిటఁ దొమ్మిదింట సర్వేప్సితంబు, లింద్రియజయంబు గనుఁ బదియేఁడులకును
సకలభువనవశంకరప్రకటమహిమ, మెనయు జాపకుఁ డిది సిద్ధ మనఘవర్య. 83

సీ. ఇరువదేఁడుల మింట నెగిరిపోవఁగనోపు మొనయుఁ నెచ్చటికైన ముప్పదింట
నలువదివత్సరంబుల మనోవేగి యా నితరాంగనులఁ జొచ్చు నేఁబదింట
నఱువదిసమలఁ బాయక కామరూపి యా డీకొను గిరియైన డెబ్బదింట
నెనుబదివర్షంబులను సిద్ధుఁ డై మించు దొరయుఁ భూతుల నెల్లఁ దొంబదింట.

తే. సిద్ధసంకల్పుఁ డై సదాశివునిలీల, హాయనశతంబులఁ గృతార్థుఁ డగుబుధుండు
అభిలషించిన నపవర్గమైనఁ గలుగు, నమ్మహామంత్రమహిమ మే మని గణింతు. 84

ఆ. వేయిసుద్దు లేల వినుము భూతప్రేత, శాకినీపిశాచసముదయములు
సంస్మరించినంత జరగుఁ గుష్మాదిక, దుష్టరోగములును దూలిపోవు. 85

క. సంకెలలఁ దగిలినాతఁడు, శంకింపక యొక్కదినము జపియించినచో
సంకల్పించినపోలిక, సంకెల లవి తమకుఁ దామె సడలు మునీంద్రా! 86

క. మతి భుజబలంబు కీర్తిగు, ధృతి నిర్భయ మజడభావరీతి యరోగ
స్థితివాక్పటుత్వ మనిలజు,స్మృతిఁ గల్గఁగ మంత్రజపముసేయఁగలేదే? 87

క. తేలియరు గాక మనుష్యులు, దలఁపఁగ మాహాత్మకంటె దైవతము న్మం
త్రలలామంబునకంటెను, బలమంత్రము గలదె? యేల బహుభేదంబుల్? 88

శా. కల్పోక్తోజముఁ జేరి కాయఁ దనకుం గాంక్షించిన ట్లల్పసం
కల్పంబుల్ వహియింప కాత్మసుఖమే కాంక్షించి శశ్వద్దయా
కల్పక శంకరకల్ప భక్తపటలీకల్పక గుణాకల్ప హృ
త్కల్పస్థాయిగఁ జేసి తన్మనువు నిత్యంబుఁ జపింపందగున్. 89

మ. అనిశంబుఁ జపియింపఁడేని యొకనాఁడైనఁ దినద్వంద్వ మై
నను ఘస్రత్రయమైన నొక్కనెల యైనఁ వత్సరం బైన నో
పినచందంబునఁ గాలదేశగుణసంభేదంబు లీక్షించి త
న్మనురాజంబు జపించినం గలుగు సంపన్మోక్షముల్ కుంభజా! 90

క. హనుమన్మనుచింతామణి, మొనయక జనుఁ డెన్నిమంత్రములు గొణఁగినఁ గ
ల్గునె? స్వానుభూతిలీలా,జనితానందైక మోక్షసంపద జగతిన్. 91

క. జపఫలదుం డనిలజుఁడఁట, జపమంత్ర మనుష్టుభాభ్యసన్మనువఁట త
జ్జపిత కిహాముత్రానం,దపరంపర గలుగదో యనఁగనేమిటికిన్? 92

మ. పరదైవం బగునాంజనేయుని సదా భావించి రంభావనాం
తరవాసిన్ హనుమన్ దయాజలనిధిం దాసోహ మంచున్ నరుం
డురుభక్తిన్ స్మరియించెనేని యిహమం దుత్సాహి యౌనేకదా
జరగున్ నిత్యపదంబుఁ గూర్చి పిదపన్ సత్యంబు మున్మాటికిన్. 93

క. నా విని ఘటజుఁడు హనుమ,ద్దేవార్చన సేయువిధము దెలుపంగదవే
యోవిశ్వైకహితోక్తిసు,ధావైభవ! యనిన రామధరణీశుఁ డనున్. 94

తే. అనఘ! బ్రాహ్మీముహూర్తంబునందె లేచి
గురువులకు మ్రొక్కి యనుమతి గొని బుధుండు
ప్రాఙ్ముఖంబున నైన నుదఙ్ముఖంబు
గా నయిన నాత్మగృహసీమలోన నిలిచి. 95

క. ఎనిమిదియావరణములను, హనుమచ్చక్రము లిఖించి యందు హనూమం
తుని నావహించి ప్రణవ,ధ్వనితో వివిధోపచారతత్పరమతి యై. 96

సీ. గురువరగురువులఁ బరమేష్ఠి గురువుతో మొదటియావరణాగ్రమున భజించి
గజరాజముఖ చండికా భారతీ క్షేత్రపాలుర రెండవపరిధిఁ గొల్చి

యర్కజ జాంబవ దంగ దర్షభ నల నీలుల మూఁడవనేల నెంచి
యష్టదిక్పాలుర నవలినాల్గవభూమికాంతరంబునఁ బూజ లాచరించి
తే. యష్టశక్తుల కైదవయండ మ్రొక్కి, నారదాదుల కాఱవదారి నెరఁగి
చక్రవారణముఖ్యుల సర్వదివిజ,సమితి మిగిలినరెండుసాలములఁ బొగడి. 97

మ. ఫలుభక్ష్యంబులు పాయసాన్నములు రంభాముఖ్యనానాఫలం
బులు క్షీరంబులు లడ్డుకంబులు మహాపుండ్రేక్షుఖండంబులున్
తళిగల్ నీటి నివేద మిచ్చి మఱి మోఁదన్ బాద్యనీరాజనం
బులు పుష్పాంజలియున్ బ్రదక్షిణము లింపుల్ మీఱఁ గావించుచున్. 98

క. అమితప్రణామములు మీ,ఱి మహాత్మ! మదూర్జితాపరాధశతసహ
స్రములఁ దలంపక కరుణను, క్షమియింపం దగునటంచు సంప్రార్థనతోన్. 99

సీ. ఓంనమో వాయుదేవోద్భవాయ భవాయ లాంకారయే వార్ధిలంఘనాయ
సీతార్తిహారిణే శ్రీరామదూతాయ సిద్ధాయ కపిలోకశేఖరాయ
దశకంఠదోర్దర్పదళనోద్ధతాయాక్షధూమ్రాక్షహరణైకదోర్బలాయ
సుభగాత్మనే బృహత్కీర్తయే విజితేంద్రియాయ కపీశ్వరేశ్వరాయ
తే. పరమకవయే నమోస్తు మాం పాహి పాహి
యని నుతించి స్వకీయహృదబ్జవీథి
హానుమ నెలకొల్పువాఁడె కృతార్థుఁ డనుచు
మఱియు శ్రీరామచంద్రుఁ డమ్మాని కనియె. 100

మ. తమకాంక్షల్ ఘటియింప నింపగు సమిద్ధవ్యాజ్యలాజాపయ
ప్రముఖద్రవ్యము లర్పణైనగణనం బాటించి విధ్యుక్తకుం
డమునన్ వేల్చి కృతార్థులౌదురెకదా నట్టింట సామీరిరూ
పముఁ జిత్రించి భజించి చెందుదురు సౌభాగ్యంబు లార్యోత్తమున్. 101

తే. సర్వలక్షణసౌభాగ్యసంగతముగ, హానుమద్విగ్రహ మెనరించి మనుజుఁ డెవ్వఁ
డేని తనయింట నర్చించెనేని వాని, కరుదె సంకల్పసిద్ధియౌ టనఘచరిత! 102

ఉ. ఇంతయు నీకుఁ గాఁగ వచియించితి నన్యు లనర్హు లౌట నే
కాంతముగా వచింపు మధికారులు గల్గిన నంచు బ్రహ్మ సి
ద్ధాంతరహస్య మంతయుఁ గృపాన్వితుఁడై పరిపాటి రామభూ
కాంతుఁడు దెల్పఁగా విని యగస్త్యుఁడు కేల్గవ మోడ్పుతో ననున్. 103

ఆ. మీయనుగ్రహమున వాయుసూతిస్వరూప, మంత్ర జపవిధానమహిమ లెల్ల
వింటి నతనికరుణఁ గంటిఁ గృతార్థుఁడ, నైతి నని యథేచ్ఛ నరిగె నంత. 104

చ. మనుకులరాజమౌళి హనుమన్మహిమంబు జగద్ధితార్థ మ
మ్మునికి గణించుటల్ వినినపుణ్యుఁడు శాశ్వతభోగభాగ్యముల్
గను ననుచుఁ వసిష్ఠుఁ డను గౌతమసూతి ముసీంద్ర! తత్కథల్
విన విన నింపుపుట్టె మఱి వింతలుగల్గినఁ దెల్పవే యనఁ. 105

ఉ. అన్నయశాలి పల్కఁ వినవయ్య! ముసీశ్వర! వాయునందనుం
డెన్నివిచిత్రలీలలు వహించినవాఁడొ యుగాంతరంబులం
దన్నియు నెన్న నాతరమె? యార్యముఖంబుల నేను విన్నఁదిం
గన్నది తోఁచియున్నయది గౌరవలీల నుపన్యసించితిఁ. 106

శ్రీకృష్ణుఁడు హనుమంతునిచే గరుడగర్వభంగము చేయించుట.

సీ. ఏపక్షిపక్షవిక్షేపానిలోద్వృత్తిఁ గులపర్వతంబులు గునిసియాడు
నేపుల్గుపై పచ్చి యింద్రాయుధము రోమమాత్రదానమునకుఁ బాత్ర మయ్యె
నేవిహంగమునామ మించు కెంచినఁ జిల్వరాచవారలబిటారంబు లాఱు
నేఖగేంద్రునిడాక కెదిరింపఁగాలేక నాకలోకము గతాలోక మయ్యె
తే. నట్టివిశ్వంభరాశ్వమై యలరుతార్క్ష్య, వాలరోమాగ్రమున నేల వ్రాలఁ జేసెఁ
దుంబురుని నారదుని గెల్చెఁ దొడరిగాన,కలన నటువంటిహనుమ శక్యంబె పొగడ?

క. జవసత్వగానవిద్యా, ప్రవణుం డగుహనుమఁ బొగడ బహుముఖములు గ
ల్గి వెలయుశేషాదులతర, మవునె? యన వసిష్ఠునకు శతానందుఁ డనున్. 108

ఉ. ఏమని యంటి రిప్పుడు ముసీశ్వర! మిక్కిలివింత యయ్యెడున్
రామునిదూత యేయుగమునన్ గరుడోద్ధతి మాన్చెఁ? బాటచే
నేమినిమిత్త మామునుల నిద్దఱి గెల్చె? వివాద మేల? తా
సామురొనెన్? గణింప నగునన్న వసిష్ఠముసీంద్రుఁ డిట్లనున్. 109

ఉ. శ్రీరమణీమణీశయకుశేశయలీల శుభైకరేఖలన్
దీరగు ద్వారకాపుర ముదీర్ణహిరణ్మయగోపురాగ్రత
స్తారమృగేంద్రదర్శన ముథాగతసాధ్వస ధావదభ్రగం
గారుచిరాంబుపానకుతుకత్వరితోపగతేంద్రదంతి యై. 110

మ. శతమన్యూపలసౌధమేఘుతతికిన్ శ్యామామణుల్ చంచలా
లత లై కన్పడువీథికానదులకున్ లాలోస్యరంగత్తురం
గతతుల్ ఫేనమిళత్తరంగములజోకన్ దెల్పు కేళీనగ
ప్రతికిన్ శోణమణిప్రభల్ జడలతేవన్ తీవి గుల్కుంబురిన్. 111

ఉ. ఆపురి ద్వాపరాంతమున నంబుజనాభుఁడు భూమిభారమున్
బాపుటకై జనించి పరిపాలన సేయుచు శత్రురాజశి
క్షాపరతంత్రుఁడై సుజనసంతతిచింతితముల్ ఘటింపఁగా
నోపి యమానుషైకమహిమోజ్జ్వలసంపద నొప్పు నెప్పుడున్. 112

సీ. చెలువొందు నొకవేళ శ్రీరుక్మిణీకుచప్రసవమంజరులపై భ్రమరలీల
శయనించు నొకపూఁట సత్యభామాభుజాశ్లేషపంజరములోఁ జిలుకపోల్కి
సరిమించు నొకమాటు జాంబవత్యధరపల్లవరక్తి మదకోకిలంబు లేవ
మెల పొందు నొకరేయి మిత్రవిందానందకరవయస్సరసిలోఁ గలువకరణిఁ
తే. జెలఁగు భద్రాచపలమబ్బుబలె సుదంత, మణిశగర్జితములఁ గేకిమతిఁ గళింద
కన్య మొగమున లక్షణాకాంచిమృగమ, దేంద్రమణిరేఖ నొక్కొకయెడల నొరి. 113

చ. చికిలికడానికొమ్మెఱుఁగుచెక్కిలి నొక్కిన నొక్కసీలకై
శిక నిలువెల్లఁ బెంజెమటచిత్తడి హత్తఁగఁ గన్ను మోడ్చి చే
ష్టకుఁ బ్రతిలేక లోఁ బరవశస్థితి నూరకయున్న నెంతసా
త్వికమని భావగర్భితగతిక్ హరి ముంచుఁ ద్రపాపయోనిధిక్. 114

మ. వివిధోద్యానలతాకుడుంగముల గోవిందుండు మాధ్వీకబిం
దువులం దోఁగిన మాధవీలతికపొందుం జెందుపూఁగుత్తులక్
లవలీపత్రములక్ గణించి యొకతెక్ లజ్జాన్వితం జేయుచుక్
గవయక్ మైఁజనుదోయిఁ జెక్కుఁగవ వాఁకల్ గన్న స్వేదస్మృతిక్. 115

మ. ప్రసవాకల్పితతల్పసీమ నొకలేఁబ్రాయంపుఁబూఁబోఁడి నిం
పెసఁగక్ గూడి సుఖించి వేఱొకతెపేరే తప్పి వాక్కుచ్చి చి
ల్కసమాఖ్యం బ్రకటింప నల్కసన వాల్కందోయి బెళ్కక్ హసిం
ప సరోజేక్షణుఁ డెంచెఁ బూర్వభవసౌభాగ్యంబు భావంబునక్. 116

మ. ఒకమంథాచల మాత్మరూపమున నుద్యోగించి పై దాల్పనో
పక కూర్మాకృతిఁగన్నఁవెన్నుఁ డొకచోఁ బైకొన్నఁబ్రాయంపుబా
లిక బల్సిబ్బెపుగుబ్బగుబ్బలులు కేళిక్ లొమ్మునక్ గ్రమ్మి పా
యక యున్నక్ సహాయించుటం గనుట నైక్యంబంచు నెంచక్ దగున్. 117

ఉ. కావి మెఱుంగు మోవి నునుఁగాటుక రేక ప్రియాంఘ్రిలాక్షకుం
దావగు పేరురంబు గల తక్ గని వేఱొకయింతి కిన్క మో
హావలఁజేయఁ జూపు నలు పన్నను నవ్వినదాన నైల్యముం
బోవ నురోమణిప్రభలఁ బొందును శౌరి ద్వితీయశంకకున్. 118

క. ఈలీల సీలవర్ణుఁడు, స్త్రీలం దమి నేలుకొని విశేషించియు స
త్యాలోలేక్షణ నెంతయుఁ, బాలించుం జను వొసంగి పరమప్రీతిన్. 119

సీ. పట్టంపుఁజెలులలోపల నెల్లఁ దను మెచ్చి చన విచ్చి తమి హెచ్చి మనుచుననుచు
నొకపువ్వు భీష్మకన్యక కిచ్చె నని తాను గినుక: బూనిన వేఁడుకొనియె ననుచుఁ
దనతోడ గరుడవాహనము నారోహించి దేవతాపూజ లందించె ననుచుఁ
బారిజాతమును గెల్చి పారిజాతము దెచ్చి తనకేళివనములో ననిచె ననుచు

తే. సకలసౌభాగ్యసౌందర్యసౌకుమార్య, లక్షణంబులఁ దానె శ్రీలక్ష్మిననుచు
నన్యకాంతల సరకుసేయక మదించె, నంతకంతకుఁ బొంగి సత్యాలతోంగి. 120

ఆ. ఈగి మ్రానుఁ దెచ్చి యిచ్చి మచ్చిక సేయఁ, బంకజాక్షి యిటు లహంకరించె
నింగలంపుమంట నింధనంబులు వైచి, నెయ్యి వోయ మఱియుఁ నిగుడుకరణి. 121

వ. తత్కాలంబున. 122

చ. నరకుని ద్రుంచి వైజయంతవనద్రుమముం బెకలించి ద్వారకా
పురి కరుదెంచి పక్షికులభూషణుఁ గాంచి ప్రయాణశత్రుసం
హరణముఖప్రయోజనములందు భరించుట కీవు గల్గ దు
ష్కరపుఁబనుల్ ఫలించె నని కౌరి ఖగేంద్రుని గారవించినన్. 123

సీ. జవసత్వములయందు సకలలోకములలోఁ దనయంతవాఁడు లేఁ డనెడుమాట
వైష్ణవాగ్రణులలో వైనతేయుఁడె గాక ఘనుఁ డెవ్వఁ డని పెద్ద లనెడుమాట
యేకార్యమునకు నీవేకదా! సాహాయ్య మని జనార్దనుఁ డప్పు డన్నమాట
విశ్వంభరుం డైనవిష్ణుని భరియించు నెంతవాఁ డని భక్తు లెంచుమాట

తే. దనమనంబున గోచరించిన నొకించు, కేనియు వివేక మెంచక దానవారి
కెపుఁడు దనకంటెఁ బరమాప్తుఁ డెవ్వఁడనెడు, గర్వము జనించెనావేళ గరుడునికిని.

క. వినతానందన సత్యా,వనితాదుర్మదము లెఱిఁగి వనజాక్షుఁడు త
జ్జనితాహంకృతు లడఁచుట, కొనరిక గలయొకయుపాయ మూహించునెడన్.125

సీ. కైలాసశిఖరిఁ బేరోలగంబై పార్వతీదేవితోఁ గూడి దివిజు లెన్నఁ
బరమేశుఁ డున్నఁ దుంబురునారదులుపచ్చి కొలువు:మ్రొక్కి లొనర్చి గూరుచున్న
తఱిఁదుంబురుఁడు మున్ను తాను గానము చేసి రక్తి గన్పింప నారదుఁడు వెనుక
వినికిచేసిన మెచ్చి విశ్వేశుఁ డిప్పుడు పాట నీటయ్యె నన్నాట పలుకు

తే. నంతఁ దుంబురుండు నాదుగానములోన, నితనిగానములోపల నెద్ది రక్తి
యనిన నీరక్తి నలువ సత్యముగఁ జేర్చు, సత్యమున కేఁగుఁడన్నఁ బ్రసాద మనుచు.

చ. ఇరువుర త్రోవలోఁ జనుచు నెవ్వఁడు నావలెఁ బాటపాడ నే
ర్పరి? యని సారె నారదుఁడు పల్క నిఁకేటికిఁ బాలు నీరునే
ర్పఱుచుహుమాయి నెక్కుదొర పల్కుడు నూరక నమ్మటంచుఁ దు
మ్బురుఁ డన నిట్టు లొండొరులు పోరుచుఁ జెచ్చెర ధాత్రపాలికిన్. 127

చ. చని భూపాధిపుఁ గాంచి మ్రొక్కి యని రోస్వామి! మహేశానుకూ
ల్యన సంగీతము చేసి గానమున మాలో రక్తి యెవ్వారి ద
న్నను గౌరీపతి బ్రహ్మ దీర్చు జతుఁ డన్నన్ గీతనిర్ణేత వీ
వని యే తెంచితి యేర్పరింపఁగదవే యన్నన్ వచోనాథుఁడున్. 128

మ. వరసంగీతకళానిరూఢి సము లై వర్తిల్లియున్ దుర్మద
స్ఫురణం బోరెడువీరి క్రొవ్వడఁతు నంచున్ బుద్ధి నూహించి నా
తరమే? తీర్పగ మీపరస్పరవివాదం బార్వఁగా ద్వారకా
పురవాసుం డగు హైమవాసుఁ డెఱుఁగున్ బొండన్న లో నుబ్బుచున్. 129

చ. నలువకు మ్రొక్కి తుంబురుఁడు నారదుఁడుం దమతారతమ్యముల్
దెలియుటకై ధరాస్థలి కుదీర్ణరయంబున డిగ్గి పర్వతం
బులు పుర ఘోష పక్వ తపోవనభూములు చూచుచుం గుశ
స్థలి మణిసౌధశృంగగతతారక ద్వారకఁ గాంచి వేడుకన్. 130

చ. శరనిధిఁ బుట్టువంది బహుసంపద సొంపయి లోకమోహన
స్ఫురణ వహించి మేలుగని సొంపరి పోవని నీటుమీఱుగా
హరి కనురక్తిగుల్కఁ గలయప్పురలక్ష్మి నుతించుచున్ వియ
చ్చరమును లందుఁ బోయి హరి సత్యగృహంబున నప్పు డుండుటన్. 131

ఉ. అంతయుఁ దా మెఱింగి చని యంతిపురంబునఁ గొన్నికొన్నిక
క్ష్యాంతరముల్ గ్రమించి మఱియావలఁ బోవఁగరామి స్వామి యే
కాంతముపేశఁ గాన నొకకంచుకిఁ బిల్చి మదాగమంబు శ్రీ
కాంతున కింత చెల్పు మన గ్రక్కున వాఁడును బోవ నయ్యెడన్. 132

సీ. చెలి యానుమడుపు లిచ్చినఁ గైకొనక పంటఁ గొఱికి యి మ్మని వేఁడుకొనుచెడంగు
నంగన యటు లియ్య నంచుచో మోవిచుఱుక్కున మొనపంట నొక్కుదుడుకు
కినిసి యందులకు బంకెనతోడ విరిఁబోఁడి మోమునలంచిన మ్రొక్కుహాయలు
నందున నొకకొంత యలుకదీఱిన ముద్దుగుమ్మచెక్కిలి ముద్దుగొనువిలాస

తే. మమర సకినలపట్టెమంచమునఁ దలిరు
పాన్పుపై సత్యతో నున్న పద్మనాభు

తోడ నీవలికడ నుండి తుంబురుఁడును
నారదుఁడు స్వామి! వచ్చియున్నా రనుటయు. 133

సీ. ఆనుడి చెవిఁ బడ నంత బంగరు చేలచెఱఁగులు నేలపై జీరియాడఁ
దటుకున లేచి పుక్కిటికప్పురపువీడె ముమిసి యత్తఱి నున్న యూడిగంపు
నెలఁతచే గిండిపన్నీట గండూషించి యడుగుఁగెందమ్ములఁ దొడిగియున్న
మినుకుపావలు విడ్చి కనుసన్న సత్య కెంగేలఁ దమ్మిపసిండిగిండి పూని
తే. వెంట నేతేర దేవర్షి విభుని కెదురు
గాఁ జని నమస్కరించి యర్ఘ్యంబు పాద్య
మొసఁగి తగురీతిఁ దుంబురు నుపచరించి
తోడుకొని తెచ్చి బంగారుమేడమీఁద. 134

ఉ. వారిజరాగపీఠములు వారిరుహాక్షులు మున్నె యుంచినన్
వారలఁ గూరుచుండ నిడి వారియనుజ్ఞ సువర్ణపీఠిపై
ఖారి వసించి నాయెడకుఁ జయ్యన మీరిపు డేఁగుదేరఁగాఁ
గారణ మేమి? తెల్పుఁడగు గాయకరత్నములార! నావుఁడున్. 135

శా. వీణామాని పచించెఁ గృష్ణ! విను మద్విఖ్యాతగీతోన్నతిన్
స్థాణుం బల్లవితాత్ముఁ జేయ నతఁ డెంచన్ మేము మాపాటలన్
రాణింపం గల దెద్ది? యన్న విధి దీర్ప న్నేర్చు నాఁ బోవ నా
వాణీదేవుఁడు మిమ్ముఁ జూపెఁ దగ మావాదంబు దీర్పం దగున్. 136

క. ఆకృతి నేకం బైనను, గాకము పిక మనుచు స్వరముగతి దెలియుఁగదా!
యేకడ మాధవసన్నిధి, మా కేల వివాద మనిన మాధవుఁ డాత్మన్. 137

చ. మొకరితనంబుతో వెనుకముంద రెఱుంగక తామె గాక వి
ద్యకుఁ బ్రభు లైనలీల దురహంకృతిఁ బోరెడువీరితోడ స
త్యకు ఖగరాజుకుం గలమదం బడఁగింపఁగ వేళ యయ్యె నే
నొకటికిఁ జూడఁ దోడుపడె నొండొకనేత విధాతచాతురిన్. 138

ఆ. గానలీల వీరి ఘనశౌర్యజవములఁ, బక్షిరాజు భక్తిపటిమ సత్య
నడఁప సుగుణవంతు హనుమంతుఁ బిలిపింతు, నని తలంచి వారి కనియె శౌరి.139

శా. మీసంగీతకళావిలాసములలో మే లెంచ గానాదినా
నాసారస్యరహస్యవేది సకలామ్నాయాంతవిద్యాభ్యభా
మాసర్వంకష శేముషీనిధి హనూమద్బ్రహ్మ యట్లాట నేఁ
డాసర్వజ్ఞునిఁ బిల్వఁ బంతు నని నాగారాతిఁ జింతించినన్. 140

సీ. తెలిదీవికడనుండి దిగ్గన నెగయుచోఁ బసిఁడిపేరిసుము నల్ దెసల మసలఁ
దళుకుబంగరువుఱెక్కలగాలివడి దూలి లెక్క కెక్కువగాఁగఁ జుక్కలురుల
నుదధులు మెయి వీఁకఁ జెదరిపో బలిసద్మమందలిఫణు లిట్టు నట్టు సురుఁగ
బలుమేని కెంజాయ నలినభాండకటాహ మట నిండి రవితేజ మపహరింపఁ
తే. జిలువమేపరి తలఁపులోపలనె వచ్చి
వినతుఁ డై యిచ్చఁగలగచ్చుతనము హెచ్చ
నేమికార్యంబు ఘటియింతు నెఱుక సేయుఁ
డనిన లేనవ్వుతో శౌరి యతని కనియె. 141

మ. ఘనతేజోబలయుక్తి నీసములు వక్కాణింపలేరేకదా
విను వీ రిర్వురు గీతనిర్ణయము గావింపంగ నక్ గోరి వ
చ్చినవా రిప్పని గంధమాదనగిరిక్ జెన్నొందుసామీరిచే
త నగుం గావునఁ దోడి తె మ్మిచటి కుద్యద్వేగి వై నావుడున్. 142

ఆ. చెఱుకువిల్తుతండ్రి చెప్పినమాటలు, మొఱుకుఁదనముకల్మి సరకుగొనక
కఱుకుకడిమి నతని బెరుకుగా నెంచుచు, నెఱుక మాలి గరుడుఁ డిట్టు లనియె. 143

శా. నాసత్యోన్నతి నాజవద్రఢిమయున్ నాభక్తిసంపత్తియున్
గాసిం జెందఁగఁజేసి క్రోతిఁ బిల వేగం బేఁగు మన్యాస నా
యాసంబేల ఘటించి తిట్టిపని నా కర్వాంబె నానాఁటికా
హా! సన్మానము లెస్స చేసితివి బాగాయెన్ యశోదాత్మజా! 144

శా. హీనాధిక్యము లెంచి పంచితివో! న న్నేమాడ్కిఁ బొమ్మంటి వా
హీనాత్మం గపిమాత్రుఁ బిల్చుటకుఁ బోసే యొక్కవేగంబునం
దైనన్ నాకు సమానుఁడే? పలుకు లేలా? నీవె యిట్లాడఁగా
నేనా కా దనువాఁడ నం చడలుపక్షీంద్రున్ నిరీక్షించుచున్. 145

క. ప్రౌఢాస్మదీయమాయా, ప్యూఢాత్ముఁడు గాన కానఁ డూహాపోహల్
మూఢాత్ముఁ డని తలంచుచు, గాఢాలింగనము చేసి కమలాప్తుఁ డనున్. 146

శా. పక్షిశ్రేష్ఠ! విచార మేమిటికి? మాభక్తుండ వై యుండియున్
సాక్షాదీశుఁడు వైష్ణవాగ్రణి భవిష్యద్బ్రహ్మ సామాన్యుఁడే
యక్షద్వేషి? తదుజ్జ్వలత్కదళికోద్యానంబు దుర్లక్ష్య మా
త్ర్యక్షబ్రహ్మలకంటె నున్నతుఁడ వీ వా టెంచి యి ట్లాడితిన్. 147

క. లావరి వని బలురయమునఁ, బోవఁగలా వనియు నిన్నుఁ బొమ్మన్న నయో!
నావచనము జవదాఁటుదు, రే? విహగకులేంద్ర! యనుహరికి గరుడుఁ డనున్. 148

ఆ. ఉత్తమంపుఁగెంపు నిత్తడిఁ జెక్కిన, రతనమునకు నిందరానిలీలఁ
దారతమ్య మెఱిఁగి దాసు నేలనిజేని, కింతె కాని వాని కేటిహాని? 149

ఉ. తావకభాషితంబు జవదాఁటుదునే యిది గంధమాదన
గ్రావముఁ జేరి వానరుని రమ్మనిపిల్చెద రాకయున్న నా
లా వెఱుఁగండె యంచు నిటలంబున నంజలి సేర్చి మ్రొక్కి ప
శ్చావహాటకాద్రి యొకదా! యన నాయన సత్వరోద్ధతిన్. 150

శా. వ్యోమాధ్వంబున నేఁగసాఁగె నురుపక్షోద్వేగఝుంఝూమరు
త్సామర్థ్యంబున గట్టుగుం పదర యోపాయుక్తి వైమానిక
స్తోమంబుల్ చెదరన్ దిశాళి బెదరన్ దోయ్యగంగ పాంసుచ్ఛటా
సామగ్రిం గదురం దురంతజవచంచత్సాహసాహంక్రియన్. 151

వ. చని చని తనయగ్రభాగంబున నుగ్రకరాదిగ్రహనివహోపరిమార్గపరిగ్రహణో
దగ్రజాగ్రన్నిజశిఖరముఖరచితగంగాతరంగిణీ రంగద్ధాంగేయకమల ముఖాస్వాదనం
బును నిజాధిత్యకాస్థితాదిత్యకాంతశాంతకాంతాతిశీతలగీతలహరీసల్లలితవల్లకీవాద
నంబును ఘనఘనిస్థలీఘనీభవద్ధగద్ధగితబహిర్గతమణిగైరికధాతురాగవిచిత్రప్రభాస
చిత్రాంబరలక్ష్మీసమాచ్ఛాదనంబును విలోకమాత్రప్రవర్తితానేకజనుస్సంపాతకల్మష
పరంపరావిభేదనంబును నగుగంధమాదనంబు గనుంగొని తద్ధరాధరమధ్యంబున మలయ
పవనచలితలలితసువర్ణపర్ణంబులు మెఱిపులయొఱపు నెఱిప నసమకుసుమగుళుచ్ఛ
గళజ్ఝరీభూతమరందబిందువులసోన వానపోలిక భూనభోంతరాళంబుల సరా
ళంబు లెనయఁ దదీయవాసనలపై నాసచేసి డాసినమిళిందరవంబు లాఱుములగరిమ
పెరిమ గన నప్పటప్పటి కుప్పతిల్లుకప్పురంపుఁటురవడివడగంటిచాలు నేలుకొన
నంబరంబొరసి దట్టంపునీడలగబ్బిం బ్రబ్బునబ్బురంపునుబ్బులయుబ్బునం బొదలుకద
ళంబులయిరువంకలఁ గ్రేంకారంబు లొనర్చుఁ బురులు విచ్చుచు విచ్చలవిడిఁ
బేరెంబులు వాఱుమయూరంబులబారు చేరువయిూఱింబులదారిం దారసిలుతెఱగంటి
యొప్పులకుప్పల జిగిగొప్పుకొప్పులయొప్పు తమచొప్పున మెప్పు గనంగఁ బెనంగొను
ననుంగుఁదనంబునం గదియ నుదరిపడి కరకంకణంబులు గల్లనఁ జప్పటలు చఱచి
వెఱచి పఱచి గొల్లున నవ్వుజవ్వనుల మవ్వంపునవ్వువెన్నెలఁ గరంగి జాలువాఱు
నెలరాలనీరు పటికపుబానల ముంచి తమప్రోదినేయుగొజ్జెంగపాదుల నుజ్జగించు జడ
దారిపడఁతులనడలబెడం గభ్యసించుటకుం చలసంచరించునంచలచలద్ధరుదంచలవ్యజ
నంబులు శ్రమం బపనయింపఁ దపంబు లొనరించుతపోనిధులకధిష్ఠాననిదానంబు లై
యభీష్టప్రదానంబుల నిరవుకొని పరిపరివిధంబుల మున్నువిన్నకిన్నరుల చిన్నప్రా

యంపుఁగన్నియల పాటలదీ టులరార రాగంబు లొనర్చుకోయిలయెలనాఁగలబా
గలవడుమరుత్కుమారుపారావారలంఘనాదిబిరుదప్రచారంబులు గావించుకీరకా
శారికావారంబులపొల్పు దెల్పుకల్పతరుశాఖల ప్రేలుచెలు లన లతకూనలు చిఱుత
లేమ్మెరల మరలుటలనెపంబున నటింప మెచ్చి వసంతుం డొసంగుబిరుదుపావడలతే
వ లావుకొనఁ దావులకుఁ దావలం బై యీవళీవల నావహిలుపూవుఁదేనియ నాని
పుప్పొడిదుమ్ములఁ గ్రమ్మినపచేళిమఘలప్రచయప్రచురరుచివిలసద్రసవాహినులమోహ
నీయం బై యసమయంబున నైనం దలంచినఁ దత్తదుచితసుఖంబు లొసంగం గల
ప్రభావంబునం బొసంగి సంగీతరతావాసం బయ్యెను సంగీతరతావాసం బై పరిగత
సుమనోరజం బయ్యెను పరిగతసుమనోరజం బై బహుతరద్విజసంతానశోభితం
బయ్యెను బహుతరద్విజసంతానశోభితంబై నిత్యముక్తాస్పదం బయ్యెను నిత్యముక్తా
స్పదం బై మాధవాశ్రయంబు గావున సరసపద్మాకరం బై భాస్వత్ప్రభావభాసురంబు
గావునఁ దమోనివారకం బై దుర్నిరీక్ష్యంబైనకన రంభావనంబు పొడఁగని. 152

శా. ఛాయావర్ధనవైఖరిం గళితభాస్వద్బింబదీవ్యత్ఫల
శ్రీయుక్తిఁ సురసాదృతిస్ఫురితకీర్తిం గేసరప్రీతిసం
ధాయిత్వాప్తి నిజేశుఁ బోలినవనిం దాఁ జొచ్చి యింద్రాయుధ
చ్ఛాయఁ లోపల వాలసాలము రహించం గాంచి చిత్తంబునన్. 153

సీ. శ్రీగంధమాదనాభోగకర్బురమణి శ్రీ లెల్ల నొకదారిఁ జేరెనొక్కొ
యారామలక్ష్మి శృంగారార్థము సహించుకాంచనాంచితరత్నకాంచి యొక్కొ
సిద్ధయోగీశ్వరుల్ సిద్ధౌషధము లొక్కకడ నించి యుంచినకణజమొక్కొ
కడుఁబెద్దకాలంబు భుజమిఁ దాల్చినశ్రాంతి యడఁగిపోఁ గూర్కుశేషాహియొక్కొ
తే. గాక తను నెవ్వరికిఁ గానరాకయుండ
గాడ్పుకొమరుండు గట్టిగాఁ గట్టినట్టి
వజ్రసాలంబొకో యని వైనలేయుఁ
డంతికంబున కరుదెంచి యట్టె కాంచి. 154

ఉ. పోల నెఱింగి హా తెలిసెఁబో యొకసాలముపోలికఁ వృథా
స్థూలము వాలముం బెనఁచి చుట్టును జుట్టుకయున్నఁ బక్షివ
ర్గాలవిఖండనప్రవణశస్త్రభయాపహమద్దరుచ్ఛటా
భీలమరుత్పరంపరలు భేదిలఁజేయక రిత్తవోవునే? 155

ఆ. చుట్టు నట్టుకొట్టి యిట్టట్టు పడఁబెట్టి, గట్టిచట్టుపలను బుట్టుగాడ్పు
బిట్టు మట్టుపెట్టి యట్టెపైఁ దొట్టగ, నిట్టిక్రోతినలఁపకేల? కలఁగు. 156

చ. తుదమొద లేమియుం గనక తుచ్ఛపుఁబుచ్ఛపుఁగోటలీల నా
కెదురుగ నొడ్డి తా నడుమ నెంతయు రాజసవృత్తి నున్నవాఁ
డెదురును ద న్నెఱుంగఁ డతిహీనుఁ డనంగను శౌరి తద్దయున్
జదురులు చెప్పె జొప్పడునె జాతికొలందియె కాక బుద్ధియున్. 157

చ. మహి వడు గొక్కరుండె శతమర్కటతుల్యుఁడు నాఁగఁ గ్రోఁతియై
యహహా! వటుండు నైన మఱి యంతటికంటెను జేష్ట లెచ్చవే?
తహతహఁ జెంద నేమిటికిఁ? దా నెదురౌనొకో మద్గరున్హరు
న్నిహతికిఁ జూత మంచు ఖగనేత భయంకరహుంక్రియార్భటిన్. 158

క. ప్రళయాబ్ధినడుమ నైకత, మొలసినగతి విలయకాలహుతవహు నార్పన్
సులభమతి నొరయుశలభము, బలెఁ గపివాలంబు విహగపతి కదిసి వెసన్. 159

సీ. పటపటార్భటి దిశాపటలి దీటుకొనంగఁ గఱకుఱొక్కలగాడ్పు గడలుకొల్పి
కహకహధ్వనిఁ ద్రిలోకములు నాకంపింపఁ జండతుండంబున సారె వొడిచి
చిటచిటార్భటి నేత్రశిఖి నిప్పు లొప్పారఁ బదనఖాంకురహతుల్ పరిఘటించి
కలకలధ్వని సుధాంధులగుండె లదరంగ మింటి కుద్ధతి దాఁటి మీద దుమికి

తే. పట్టు దప్పింప నిట్టట్టు చుట్టు దిరిగి, వీగి సన నొక్కఁడెస వేఁగుగాఁగ దూతి
యంగము సెమర్వ నాదిమధ్యాంతరహిత, వాలసాలంబుఁ దెమలింపఁ జాలకపుడు.

సీ. మత్పటుప్రక్షేప మారుతాహతి పకావక లగు నాచక్రవాళ మైన
మచ్చంచునిహతి దుమార మా జరఠకూర్మాధినాథునిచరమాంగ మైన
మత్ఫాదనఖరముఖ్రోత్ఫాదనమునకు ధూళి యా శక్రదంభోళి యైన
మద్దివ్యమూర్తిశుంభద్ఘృణంబున గులగుల లా నాదిఘోణి యైనఁ

తే. బగుల దగలదు నొగులదు బలుపు చెడదు, వానరునితోఁక కిట్టిదుర్వారమహిమ
యెట్టు ఘటియించె ననియెంచి యాసుపెంచి, తోఁక కెగఁబాఱియవతలదుముకదలఁచి.

ఉ. అండజమండలేశ్వరుఁ డుదగ్రహిరణ్మయపక్షదీధితుల్
చండమరీచిరోచులకుఁ జాటొనరింపఁ బ్రచండమారుతో
ద్దండజవంబుతో నెగసి దారున నేఁగఁగసాఁగె బద్మగ
ర్భాండము దాఁటి చన్నఫ్లవగాధిపువాలపుఁగోట వెంబడిన్. 162

మ. గణుతింపక వసపోనభానునికడక ఖద్యోతముక సింధురా
గ్రణిచెంతక మశకంబు పూర్ణశశియోరం జుక్కయుం బోలి త
త్ఫణివిధ్వంసి కపీంద్రువాలలతికాప్రాకారమధ్యంబునం
దణుమాత్రంబుగ గానుపించె సురులత్యాశ్చర్యముం బొందఁగన్. 163

చ. పొడవుగఁ బోయి పోయి ఖగపుంగవుఁ డంగము చెమ్మరింపఁగా
వడి చెడి గుండె తల్లడిల వక్త్రము వెల్వెలఁ బోవఁ బాదముల్
తడఁబడ నీఁకలం జడిమ దారొక్కని మారుతివాలసాలమున్
గడ గనలేక కాఁకఁ బడి గర్వము దక్కియుఁ దక్క కక్కడన్. 164

ఉ. దంటతనంబె కాని యుచితజ్ఞత లేదు వనాటుఁ డౌట నా
వంటిమహామహుండు దనవాలముఁ బ్రాఁకఁగ నూరకున్నవాఁ
డొంటమి యేల? ముందరఁ బ్రియోక్తులఁ బిల్చెదఁ బల్కఁడేని నా
బంటుతనంబు జూపఁగ నెపం బగుఁ గా కని నిశ్చితాత్ముఁ డై. 165

ఉ. బెట్టుగ నోకపీంద్ర! నినుఁ బిల్చుకరమ్మనె శౌరి ద్వారకా
పట్టణవాసుఁ డచ్యుతుఁడు పద్మదళాక్షుఁడు కృష్ణుఁ డింపు లోఁ
బట్టఁగ వేగ రమ్మనుచుఁ బల్మఱుఁ బిల్చిన రామభక్తిసం
ఘట్టితబుద్ధి యౌటఁ గపి కర్ణపదంబునఁ బెట్టకున్నెడన్. 166

మ. అవు రా! క్రోఁతికి నింత వచ్చె నిదిగాదా వింత! బ్రహ్మాదిదై
వవరుల్ సైతము భీతి నెవ్వనినుడిక్ వర్తించుచుం గొల్తు ర
ట్టివిభుం డంపెను రమ్మటన్న విని రాఁడే మారు మాటాడఁడే
చెవుడా యిట్టివివేకహీను నిఁక నే శిక్షింతు నం చుద్ధతిన్. 167

చ. పదనఖరాజిఁ బై నదిమిపట్టి శతారము మీఱుముక్కునం
బొదివి కపీంద్రువాలలత బోరన వెన్కకుఁ బెల్లగిల్ల నీ
డ్చెద ననిఁ కంట నిప్పుకలు చిప్పిల నిట్టటు చుట్టు నూఁగఁగా
నది మదిలో నెఱింగి దరహాసముతోఁ గపిసార్వభౌముఁడున్. 168

సీ. అలవోకవోలె వాలాగ్ర మొకించుక విదలించినంత నవ్యూహగవిభుఁడు
మొదటఁ బట్టినపట్టు వదలి తన్మారుతోద్రేకంబునను సేకరింపలేక
మురమురఁ బొక్కలు మొరయ నుద్భ్రాంతుఁ డై గిరగిర చక్రంబుక్రియఁ దిరుగుచు
వెఱ బెండువడి యొడ లెఱుఁగక దిగచెమ్మటలు గాలువలువాఱ బలిమి జాఱఁ.

తే. బృథివి చలియింప దశదిశల్ బెగడు కుడువ,జగము లచ్చెరుపడ మేరునగము వెకలి
వచ్చెనో! యని ద్వారకావాసు లగలఁ గొలువులో వచ్చి గుప్పునఁ గూలఁబడియె.

క. పడి వడి యడంగి నెత్తురు, బుడబుడఁ గ్రక్కొని యొడలిపోఁడిమి చెడి సొం
పెడలి బలుపొక్క లగలం, బడలిక మూర్ఛిల్లి విన్నఁబాటున నున్నన్. 170

ఉ. అన్నలినాభుఁ డాతఁడు నిజాగ్రతలంబున వీతచేతష్టుఁ డై
యున్నవిధంబు లో నెఱిఁగియున్ మఱియేమి యొఱుంగనట్లు యు

ట్లెన్నఁడు విన్నఁబాటు గనఁ డెవ్వరిచే నిపు డేమి వచ్చె నీ
పన్నగవైరికం చుదరిపాటునఁ బీఠము డిగ్గి గ్రక్కునన్. 171

ఉ. బంగరుచేల జాఱి నిరుప్రక్కల రుక్మిణి సత్య యేఁగుదే
రంగ విహంగపుంగవుకుఱంగటికిం జని కూరుచుండి య
య్యంగమునం దొఱంగురుధిరాశ్రుకణశ్రమవార్ష్యరంబు లె
ల్లం గడిగించి యెత్తి.తొడలం గదియించి దయాసమగ్రత. 172

సీ. మేనిక్రొందడి డింద మిహికుందనపుఁజేలచెఱఁగునఁ దుడిచి మైఁ బొరలిపడిన
యురవడి నిటు నటు నెరయు పేరెఱికలఁ గలచిక్కు లెడలించి కలయ దువ్వి
తల కెత్తుగాఁ గేలుదామర యిడి కర్ణములఁ బాఱఁ గపురంపుఁబలుకు లూఁది
విరిఁబోఁడికెంగేలిమరువంపుసురఁటినెత్తావి తెమ్మెరసోఁకుఠీవి నొసఁగి

తే. తత్తదవయవవేదనల్ తలఁగ నల్ల
నల్లఁ చడవుచు నిజకటాక్షామృతమున
నుసురు నెసకొల్పఁ బిమ్మట యుడిగి పులుఁగు
కన్నుఁగవ విచ్చి నలుదెసల్ గలయఁ జూచి. 173

మ. తొడపైఁ దన్నిడి శ్రాంతి వాపెమముకుందుం గాంచి లజ్జించి దం
దడి నెందం దల వాంచియున్నపులుఁగుం దర్శించి యిం దీగతిం
బడ నేలా? నినువంటివాని కిటులం బాటిల్లెనే! మారుతిం
దొడరంబోవుగదా! వనాటుఁ డని నీదుర్బుద్ధి ప్రేరేపఁగన. 174

ఉ. హెచ్చినభక్తి రాము భజియించుచుఁబల్కఁగయున్న గర్వి గా
నెంచి యశక్తిదుర్జనత లేమి ఘటించితో? రాముకింకరుం
డించుక కోపగించిన సహింతువె? యాతఁడు దక్క నిన్నుఁ గా
రించఁగ నన్యుఁ డేఁడి? వివరింపుము మాటికిఁ గొంక నేటికిన? 175

మ. హనుమంతుం డను పేరు కర్ణముల డాయఁ బ్రహ్మరుద్రాదు లా
త్మనె కీర్తింతురు నాఁగ నన్యులను గ్రోధం బూనఁగావచ్చునే?
వినయోక్తుల్ ప్రకటింతువేమొ యని యవ్వీరాగ్రణిం బిల్వఁబో
మ్మని నిన్నంపితిఁ గాక యిట్లయిన నాహా నిన్నుఁ బొమ్మందునే? 176

ఉ. నా విని వైనతేయుఁడు ప్రణామము చేసి యెలుంగు రాల బా
ష్పావృతనేత్రుఁడై పలికె నచ్యుత! నాకిఁక నేటికొంకు సం
జీవనదేవువాలలతచే నుడివోయె మదీయశౌర్యలీ
లావిభవంబు యుష్మదనులాపము గైకొనకున్క నావుడున. 177

ఉ. నవ్వి ముకుందుఁ డోయి ఖగనాయక! యెంతటివాని కొక్కెఁడం
ద వ్వగు బుద్ధి యేల పరితాపము నే నని చివ్వ కీవు కాల్
ద్రవ్వకచువ్వె! జానకియు రామునిఁడు రమ్మనిరంచు నొక్కమా
టవ్వటుఁ బిల్వ మిక్కిలిరయంబున వచ్చిన టన్న భీతుఁ డై. 178

చ. ఒకపరిపోవఁ దోఁకతుద నూడ విదిర్చిన నింతవచ్చెగా
యిఁక నొకమాటు వోయి పిల నెక్కడ దోఁకనె చుట్టికొట్టునో
తికమక కోర్వఁజాల వడి దీరె గతుల్ గడతేఱె రాపునే
యకు మిఁకఁ గృష్ణ! నే వెఱతునయ్య సమీరజుదారిఁ జేరఁగన్. 179

చ. అన విని కౌరిచిత్తమున హాస్యరసంబును వత్సలత్వముం
బెనఁగొనఁ బల్కి నేమిటికి భీతిలెదోయి ఖగేంద్ర! రాముపం
పునఁ జనుదెంచినా ననిన మున్నటిలీల వహింపఁ డీవు పొ
మ్మనుచుఁ గవుంగలించిన జోహారిడి యాయన పోయి చెచ్చెరన్. 180

ఉ. వానరచక్రవర్తిబలువాలముచెంగట నిల్చి యోవిధీ
శానముఖాదితేయనుత! సద్గుణరత్నవిధేయ! యాంజనే
యా! నిను సీతయంత రఘుకులాగ్రణి రమ్మని రిప్డు ద్వారకా
స్థాననివాసు లై యనువచస్థితి యించుక వీనులం బడన్. 181

మ. అతిశీఘ్రంబున లేచి కన్గొలఁకులఁ హర్షాశ్రువుల్ జాఱ నా
నతుఁ డై కేల్గవమోడ్పు నెన్నుదుటఁ జెందఁ మిక్కిలిం గొంచెమై
యతనిం గాంచి మహాత్మ! నీవలన నేఁడాలించితిఁ భక్తసం
తతచింతాఘభిదాసమర్థములు సీతారామనామార్థముల్. 182

మ. జపముల్ మేల్కనె నాతపంబు లలరెఁ సంకల్ప మీడేఱెఁ నఁ
విపులాకన్యయు స్వామి పిల్వ మనఁగా నీ విందురా నైన నీ
కపరాధం బొనరించితిం దెలియలే కజ్ఞాని మన్నింపు మీ
కృప నన్నఁ ఖగరాజు నమ్రుఁ డయి పల్కెఁ భక్తి సామీరితోన్. 183

మ. త్రిజగల్సేవ్యుఁ డవప్రతర్క్యమహిమోద్దీప్తుండ వశ్రాంతరా
మజపధ్యానసుధాధురీణమతి వామ్నాయార్థనిర్ణేత వీ
వజహద్ధైర్యుఁ డవిట్లు పల్కుదగునే యయ్యా మదీయాపరా
ధజనుష్కోటిఁ దలంప కేదఁగదవే త్వద్దాసుఁడఁ నావుడున్. 184

శా. పక్షీశ్రేష్ఠుని నిండుకొఁగిటను సంభావించి వెన్వెంట ధూ
మ్రాక్షధ్వంసనుఁ డేఁగుదేర వినయవ్యాప్తిఁ దోకొంచుఁ బు

ణ్యక్షేత్రక్షితిభృత్తటాకతటినీనానాశ్రమశ్రేణికా
వీక్షానందముఁ జెంది ద్వారకపురోవీథిఁ బ్రదీపించినన్. 185

శా. సందర్శించితె ద్వారకాపురి ధరాజామాత సీమాతతో
నిందున్నాఁడని పుల్లుఱేఁ డనఁ బ్లవంగేంద్రుండు కేల్దోడ్చి మ్రొ
క్కిందోడ్తో దరియంగఁజొచ్చి హరిరంగన్నండిరాళిందమున్
జెందం దా నట పోయి శౌరిఁ గని వచ్చెన్ స్వామి దాసుం డనన్. 186

శా. శ్రీరామాపతి సత్యభామ కను నీరేజాక్షి! పామీరి సీ
తారామున్ పిలిపించినా రనిన సత్యం బంచు వచ్చెం దదా
కారంబుల్ వహియింపకున్న నగునే కాఁబట్టి నేఁ జెందెదన్
శ్రీరామత్వము నీవు సీత వగుమా శీఘ్రంబుగా నావుడున్. 187

శా. క్రీడారూఢి మొగంబు వాంచి మిగులన్ రీఢాత్మ యై మారుమా
టాడం జాలక రూపభాగ్యజనితాహంకారముల్ దాఱుటన్
గోడం జిత్రములీల నున్న నగుచున్ గోవిందుఁ డుద్యద్భగ
క్రీడాప్రౌఢచరిత్రభీష్మకసుతం గ్రేగంట నీక్షించినన్. 188

సీ. నెలవంగడపురాచకలువరాజన్నంపుఁ బుడమి నాఁగేటికొమ్మునను బొడమి
వలిగట్టుదొరఁబుట్టుచెలువచుట్టమువింటికోపు మోపడపుటుంకువకు నొదిఁగి
యడుగునోఁకున బాతినలరుఁ బాయపునాతి గానొనర్చినజేనిఁ గలసిమెలసి
కవయేనుతలలరక్కసిమిక్కుటపుటుక్కుకడఁజెక్కు పూనిక్కి వడి గడించి
తే. తనరు నేకాంత యాకాంత తానె యగుచు
నట్టె యాకస్మికంబుగా నుట్టిపడిన
యట్టు కొలువున నున్నవా రచ్చెరుపడఁ
జెలువ సాక్షాత్కరించిన శ్రీహరియును. 189

సీ. తనునీలసౌధాగ్రతలమిళద్రత్నకుంభంబు నా మణికిరీటంబు వెలుఁగ
మాళికల్పకసూనపాళి మరందేచ్ఛ దొరయుతేం ట్లనఁగ ముంగురులు వఱిల
లలితగల్ల చ్ఛద్మలవలీదళోత్ఫుల్ల కుసుమవైఖరి మందహాస మెసఁగఁ
గంధరాశ్రీగంధగంధలోలవినీలభుజగంబు లన దీర్ఘభుజము లమరఁ
తే. దత్తదవయవసుచితోదాత్తరత్న, భూషణోద్భాసితమునుపటిపొలుపు దెలుప
దాను శ్రీరాముఁ డై యంకతలమునందుఁ, గాంత నుంచి గరుత్మన్ముఖంబు గనిన.
ఆ. స్వామిచిత్త మెఱిఁగి సామీరియున్నక, క్ష్యాంతరమున కరిగి యనఘ! రమ్ము
సమయ మయ్యె రామసంసేవ కన విని, నధికభక్తియుక్తి నరుగుదెంచి. 191

సీ. కులుకుమోవులదారి మొలకనవ్వులపేరి జిలుఁగువన్నెలగూరి చెలఁగువారిఁ
గొలుచుపుణ్యులకోరికల నెల్ల నవ్వారి నొసఁగుకూరిమి మీఱి పొసఁగువారి
మెఱసిపోనిమిటారిమెఱుఁగు చేరువవారి దము దెల్పుకళ లూరి తనరువారి
దనమనోగతి జారి చనక మించినభూరితరలీల నటఁ జేరఁదగినవారి

తే. జానకీరాఘవులఁ గాంచి సంభ్రమించి
యాత్మ నద్య కృతార్థోస్మి యని తలంచి
యనిలతనయుఁడు సాష్టాంగ మాచరించి
యంజలిఘటించి యిటు లని యభినుతించె. 192

రగడ.—

శ్రీధరిత్రికూర్మపుత్రి క్షేమదాత్రి శరణుశరణు
సాధులోక బోధనైకజాగరూక శరణుశరణు
కమలనేత్ర కలుషజైత్ర ఘనచరిత్ర శరణుశరణు
సుమతిదీప శమిదురాప శ్రుతికలాపశరణుశరణు
కిసలపాణి భసలవేణి కీరవాణి శరణుశరణు
అసమధైర్య ప్రసవకార్య హారిచర్య శరణుశరణు
కరటి యాన సుఖవిధాన గతినిదాన దానశరణు
సరసవేష పరమతోష సద్విశేష భాష శరణు
కరసరోజసురసమాజగతపయోజపూజ శరణు
తరణితేజ నతహరాజ త్యాగరాజరాజశరణు
శతకఖండ సమయచండచటులకాండకాండ శరణు
వితతధామ క్షితిపసోమ విమలరామ రామ శరణు
జనని నన్నుఁ గనిననిన్ను సకలసన్నుతాత్మఁ గంటి
ఘనతార్తి హననకీర్తి గలయమూర్తిఁ జూడఁగంటి
సగుణపాళి నెగడుహోళి సలుపుకేళి వెలయు దీవ
జగము లెన్నఁదగి ప్రసన్నజనుల నున్నస్వామి వీవ
యెలమి హెచ్చి కలిమినిచ్చి హెచ్చు మచ్చెకంటివీవ
జలధిలోన సకల మీనఁ జాలుమీనమూర్తి వీవ
కోరి యెంచువారి మంచుకూర్మి మించుబోటి వీవ
వారిప్రాపుఁ జేరి వీఁపువంక మోపుగొంటి వీవ
జడిమ మాని నుడవరానిసరణిఁ బూని వెలుఁగు దీవ

కడిమిదేరఁ బుడమికోరఁ గడిమి మీఱ నోపు దీవ
మదిని దృష్టి నొదవుసృష్టిమలయుయష్టి నొందు దీవ
కదిమిపుత్రుఁ బొదువుశత్రు గళితగాత్రుఁ జేసి తీవ
మిన్ను గాలి మన్ను కీలి మించుహేలఁ గాంచి తీవ
చిన్నిమాయ పన్నిదాయసిరులు వాయ మించి తీవ
వికృతి లేక ప్రకృతి నైకవిధులజోక కెక్కి తీవ
సకలరాజనికరభూజశమనతేజ మెనసి తీవ
పురములందు దొరయుచిందుఁ బొందుచందుతోడ వీవ
శరధి గట్టి యరిని గొట్టి జయము జట్టిగొంటి వీవ
బలువినోద మొలయువేదభరితనాదమూర్తి వీవ
బలుఁ డనంగ ఖలుల భంగపఱప నంగ మొంది తీవ
తలఁపులోన మెలఁపుతోన తగినదాన వౌదువీవ
యెలమి గొల్లచెలులచల్ల యెల్లఁ గొల్ల లాడి తీవ
కడమ గాక జడిమ లేక గలవివేక మెనయు దీవ
వెడఁగుబుద్ధి నొడివిసుద్ది విడఁగఁ గొద్ది మీఱి? తీవ
కలిగియుండికలుగకుండికలిమినిండి యుందువీవ
ఖలులు దాఱఁ గలికిపేర ఘనత మీఱఁ గలుగు దీవ
యలసభావ మొలయుంత్రోవ లడఁచి ప్రోవవమ్మ నన్నుఁ
దెలివి గ్రాలఁబలుకు లేల తెలియఁజాల నయ్య నిన్ను. 193

క. అని యాతఁడు కొనియాడినఁ, బునరుపగతరామమూర్తి బొసఁగినహరి పా
వని బిగికౌఁగిటఁ జేరుచు, కొని కనుఁగొనఁ గరుణ గడలుకొన నిటు లనియెన్. 194

శ్రీకృష్ణుఁడు హనుమచేఁ దుంబురు నారదుల గర్వ మడగించుట.

ఉ. ఓయనిలాత్మజన్మ మమునుల్లము లోపల నెల్ల వేళలం
బాయక చింతసేయుచుఁ దపంబునెపంబున నున్ననిన్ను నేఁ
డీయతిచంద్రగాయకుల యిద్దఱిపాటల మేలు దెల్పఁగా
నాయెద నెంచి పక్షీకులనాథునిఁ బంచితిఁ దోడితేరఁగన్. 195

క. ఆలాగున వచ్చితిగద, యీలస్యం బేల యింక ననోన్యవివా
దాలాప ముడిపి పాటల, మే లిది యని తెలుపు మన సమీరసుతుండున్. 196

శా. హస్తద్వంద్వము మోడ్చి మీనుడికి మారాడంగ నే నోడుదున్
శస్తప్రాభవసర్వలోకపతి యై సర్వజ్ఞతాస్ఫూర్తిఁ బ్రా

శస్త్యం బొందినమో రెఱుంగరె యి దేసంకల్పమో యేల నై
కస్తోకోక్తులు నాయెఱింగినటులే గానంబు మే లెంచెదన్. 197

మ. జవసూత్రంబులవాఁడు త్రిప్పగతులం జంత్రంపుబొమ్మల్ నటిం
చువిధం బింతియ కాక జంతువుల కెచ్చో మిమ్ముఁదక్కన్ స్వతం
త్రవిధుల్ గల్గునె యంచు మ్రొక్కి పతిసన్నం బాదపీఠంబుచెం
త వసీతిన్ వసియించి తుంబురుని వీణామౌని సీక్షించుచున్. 198

ఉ. గాయకచంద్రులార త్రిజగన్నుతతావకహృద్యగానవి
ద్యాయతతారతమ్యగతులారయ శక్యమె యైన జానకీ
నాయకుదివ్యపాదనలినద్వయసన్నిధిఁ దేఱునిర్దఱున్
తాయిగ నొక్కరాగ మనుఁడా పరివాదిని నన్న వారలున్. 199

సీ. గవుసెనల్ సడలించి కవవీణె లూని తంత్రులు దీటి మఱి బీరడలు బిగించి
యనురాగమున రాగమున కనుసారికగా శ్రుతు లొనఁగూర్చికరివె నివిరి
జాఱువాటుగ నొక్కసారి మీటి యొకింతజాఱినసారెలు చక్కనొత్తి
సరసస్వరసందర్భవిస్ఫూర్తి మీఱఁగా గమకంబు వేఱుపడఁగ
తే. సారె మొరయించి తగునలంకారసరణిఁ, గొన్నిగీతప్రబంధముల్ గులుకఁ దేనె
లొలుకఁ బలికించి తాయంబు లొదవఁదాన, మానములు రాగముల రక్తిగానుపింప.

మ. స్వరసందర్భ మయూరె! మేల్ శ్రుతులు! మజ్జారయ్య తాయంబు! బా
పురె! యూలాపము స్థాయి యూర! గమకంబుల్ మమ్ము! గీతంబు ల
ద్దిర! ముక్తాయము చాఁగురే! యని మరుద్దేవాత్మజన్ముండు తుం
బురుదేవర్షుల మెచ్చె గానరస మింపుక్ సొంపు గావింపఁగన్. 201

ఉ. ఈరహి వారి మెచ్చి బళిరే! యిటువంటిసుగీతచాతురిన్
దేరిచి పల్క నాతరమె దేవుఁ డెఱుంగెడు మీదుముందరన్
నేరుతునంట గా దయిన నేనును నేర్చినకొన్నిగీతముల్
శ్రీరఘునేతకున్ వినికినేతు వినందగు మీరు నావుడున్. 202

ఉ. అందుల నొక్కయింతదరహాసముతోఁ దమపాటముందరన్
గందళ మొందునే? యితరగానము లంచుఁ దలంచి మంచిదే
యిందఱిరక్తిఁ గుల్కుఁ డని యిద్దఱువీణ లొసంగవచ్చుచో
నొందు నతిప్రియోక్తి వినయోన్నతి ధూర్తత గానిపింపఁగన్. 203

క. దేవర్షి చేతివల్లకిఁ, దా వినయమునం గ్రహించి తంత్రులు మొరయన్
జీవాళిఁ గూర్చి రక్తిగఁ, బావని పలికింపసాగెఁ బరమప్రౌఢిన్. 204

క. క్రమ మొంప నాభజావళి, గమకముగా శుద్ధసాళగములును సంకీ
ర్ణము లొగి పుంఖింపఁగ మం,ద్రము మధ్యము తార మత్యుదారత మీఱ్ఱ. 205

క. ఘనవిధము రక్తివిధమును,దనరఁ గ్రియాసావధాన తానంబులచేఁ
గనిపింప నింపుసరళియు, మునుకొన హరికొన్నిగీతములు పలికింపన్. 206

సీ. మధువిలాసస్ఫూర్తి నధిగమించుటఁజేసి పరగించె మోటులఁ బల్లవములు
ఘనసుధాకరరక్తిఁ గాంచి మించుటఁజేసి నిగిడించె నెలరాల నిర్ఝరములు
ఆతనుసౌభాగ్యసంగతిఁ బొసంగుటఁజేసి మొనయించె సకలమోహననిరూఢి
మిత్రలాలిత్యవైచిత్రి హత్తుటఁజేసి యలరించె జనహృదయాంబుజములు
తే. సారజీమూతయుతసుభద్రారవాప్తి, కలిమిఁ జేసి నివాసబర్హ్ములకుఁ బ్రమద
మావహించె నయారె! యక్షౌహృద్య,మాద్యదనవద్యవల్లకీవాద్యమహిమ. 207

తే. శ్రుతుల బెరయుట స్వరములచొప్పు విడక, ఘనవిధముగాన షడ్జతఁ గలసిమెలసి
సాలశుద్ధతఁ గనుట దోసములఁ బాసి, వానరస్వామి గాన మనూనమయ్యె. 208

సీ. బహువిధాలంకారపర్యాప్తి చిత్తముల్ గరఁగించుటను వారకాంతఁ బోలి
పటుతరాలాపసంబంధప్రబంధనిర్వహణవైఖరిఁ గవివాణిఁ బోలి
మహితాంగరాగసంపత్తి గ్రామస్ఫూర్తి బహుళమై నృపునివైభవముఁ బోలి
వరతారకాంతరస్ఫురితనాదప్రౌఢిఁ దగి మహాయోగికృత్యంబుఁ బోలి
తే. వెండియు భుజంగమోహనోద్వేలరక్తిఁ, జాలమాధుర్యగతి మించి రాలు వెలయ
పారవశ్యకహేతు వై పవనసూను, మానితానూనవల్లకీగాన మమరె. 209

సీ. కనుదోయి మోడ్చి నిక్కముగఁ జొక్కనిబోటి నిలు వెల్లఁ గరఁగకుండినవధూటి
ప్రమదాశ్రు లొందనిప్రమదాశిరోమణి చెయ్వులు దక్కఁ రంజిలనిరమణి
మది పల్లవింప సొమ్మసిలనిలతకూన యొడ లెఱుంగక మ్రానుపడనిచాన
చెలి యని కొమ్మపైఁ జేతు లూఁదనికొమ్మ మునిముద్రఁ దాల్పనిముద్దుగుమ్మ.
తే. యాసభాస్థలి లేదయ్యె ననుచు వింత,గా నుడువ నింత యేల యాకాశగాంగ
జలవిహారపథామరీజనములోన, నైన నారీతిఁ గరఁగనియదియు లేదు. 210

మ. బలురాలం గరఁగింప నోపినమహాభావ్యబ్జభూవల్లకీ
కలనాదంబున కెంత దొడ్డు? దలఁపం గైకొన్నచోఁ గందుర్రొం
దలిరుంబాఁకులజోక డిందుపడుకాంతాస్వాంతపంకేరుహ
మ్ములరక్తిం గరఁగించి కన్గొలఁకులన్ మోదాశ్రువుల్ నించుటల్. 211

సీ. కారుకమ్మి బలాహకము లాకసము నిండెఁ గొంచెంబుగా వాన కురియుచుండె
నీలకంఠంబులు నృత్యసంపద హత్తెఁ బాతాళమున ఫణుల్ పడగ లెత్తెఁ

గొలువువారలరత్నములసొమ్ములు గరంగె శశిమణిస్తంభాంబుఝరు లెసంగె
వైమానికులపారవశ్యవైభవ మెచ్చె హరిరాగలహరు లాహారుని మెచ్చె
తే. జటిలగంధర్వమదశిఖిజ్వాల డిందె, జీవదంతంపుబొమ్మలు జీవ మొందె
నాఘనరసౌఘురంజకమేఘురంజి, మంజులానూనబహుతానమానములను. 212

సీ. మేటి యై మజ్జారె! మీటుమీటు వహించె నింపయ్యె నయ్యారె! కంపితంబు
నానంద మొందించె నాదోళితం బౌర! బళిబళి! మూర్చన బాగుమీఱె
శ్రుతులగతుల్ మమ్మ! శ్రుతులకు హితవయ్యె మేలు! డాలు విరాళి గీలుకొలిపెఁ
జల్లనై యోహోరె! యుల్లాసిత మొసంగె స్ఫురితవిస్ఫూర్తి బాపురె! స్ఫురించె.
తే. నని నిజస్వామిభామతో నభినుతింప, ననిలసుతుఁడు త్రిలోకమోహనముగాఁగ
మేఘురంజి యొనర్చి యమేయతాన,లహరిఁ జెంగటిగండోపలంబు గరఁచె. 213
క. చండింపక తాళంబు లి, టిం డని కొని కరఁగురాతియెడ నిడి ప్రౌఢిన్
గుండుక్రియం గావించిన, గండోపల మెప్పటట్ల కఠినం బయ్యెన్. 214
క. ఇటువలెనఘటనఘటనా, పటుఁడు వటుఁడు రాగగరం బంధించి మరు
జ్జటిచేతికి వల్లకి యై, ప్పటిపటిమ నొసంగి యిటులు పలికెఁ బ్రియోక్తిన్. 215
క. ఈగుండు కరఁగి పోవఁ, రాగం బనితాళములు గొనంగలవారే
పో గానవిద్య నధికులు, నాఁగ విజృంభించి యపుడు నారదమునియున్. 216
క. ఘనవిధము పంజరంబును, బెనఁగొనఁ బలికింప మఱియు బిగియంగఁ దొడం
గెను రాయి చదువఁ బెట్టిన, మునుపటిమతి వోయె నను టమోఘము గాఁగన్. 217
క. తన కాస్తియైనతానము, లని యని వస గాక కాఁక నతివిహ్వలుఁ డై
మని యున్నఁ దుంబురుండును, దనచే నైనటులు చూచి తహతహ గదురన్. 218
ఉ. వల్లకి నేల నుంచి తల వాంచి యహంక్రియ డించి సిగ్గుమై
నుల్లము తల్లడిల్ల వెత నూరక చెయ్వులు దక్కియున్న చోఁ
జెల్లరె గానవిద్యలఁ బ్రసిద్ధులు రాగరఁగింపలేకపోఁ
జెల్లనె? యిట్టు లైన నిఁకఁ జెప్పెడి దేగతి తారతమ్యముల్. 219
క. జగతి బయకారిపద్దున, నెగడెడిమీ కింతచింత నిజతాళంబున్
దిగవిడిచిపోవు టుచితం, బగునే యని యాంజనేయుఁ డాడిన వానిన్. 220
శా. చేతు ల్మోడ్చి వచించి రో త్రిజగతీ శ్రేయోవిధానక్రియా
చాతుర్యాత్మక! యెంతయైనఁ గల దెంచ మామదోషవ్రాతి యే
లా తద్విస్మృతు లుగ్గడింప నగుఁ బాటాయెంగదా యిం కిటన్
మాతాళంబులు మాకు నెప్పటివలెఁ మన్నింపవే సత్కృపన్. 221

LIBRARY MEMORIAL
V. RAMANARAO
D. P. R. I.
Acc. No.

క. ఎంతటివారము మే మీ, చెంతనుగానంబు సేయ శ్రీరామమహా
హంత వహించినదుర్మతు, లింతేనియు నెదురుఁ దమ్ము నెఱుఁగంగలరే? 222

శా. గ్రావంబుల్ గరగింపనోపిన భవత్కల్యాణసంగీతవి
ద్యావిస్ఫూర్తికిఁ దీటుగాఁ దెలియలే కజ్ఞస్థితిన్ గ్రమ్మఱిన్
మావీణల్ మొరయింపఁబోయితి మహో మాచెడ్డముల్ మాకుమా
కే విభ్రాంతి ఘటించెఁ బ్రోవఁగదవే హీనాత్ములన్ మమ్మికన్. 223

ఉ. ఈపదునాల్గులోకముల నెల్లఁ జరింపఁగలేదొ గానవి
ద్యాపరతంత్రులం గదిసి తద్విధముల్ వినలేదొ యిట్లు రా
రూపులు నీరు సేయఁగలరూఢి యెఱుంగము గాక వింతయే?
యీపని శబ్దసంజనన హేతుమయాత్మకు నీకుఁ బావనీ. 224

సీ. భానుతేజుఁడ వని ప్రస్తుతించెద మన్నఁ బుట్టినప్పుడె భానుఁబట్టినావు
వనధిగంభీరుండ వనినుతించెద మన్నఁ గడలిమైవడిలోఁతు గాంచినావు
వజ్రకాయుఁడ వని వర్ణించెద మటన్న హనుతటోద్ధతి వజ్రమడఁచినావు
శైలధీరుం డని సన్నుతించెద మన్న వాలాగ్రమున గిరుల్ వ్రాల్చినావు
తే. ఒకగుణంబున నొకవిద్య నొకకసఱి, నీకు సరి యెంచవచ్చునే లోకమునను
సాటిమీరితి వన్నిటమేటి వౌదు, మహితరుచిచంద్ర శ్రీహనూమత్కపీంద్ర. 225

చ. కృపణుల సాపరాధుల విహీనమనస్కుల మమ్ముఁ బ్రోవవే
కృప నని పెక్కువాక్కులను గీర్తన చేసిన గారవించి య
య్యుపలము మేఘురంజి మఱియుం గరఁగించి తదీయతాళముల్
నిపుణతఁ బుచ్చి యిచ్చి కపినేత వచించె సమంచితోక్తులన్. 226

శా. గానప్రౌఢిని మీర లిర్వురు సమఖ్యాతిం బ్రవర్తిల్లియున్
హీనాధిక్యము లెంచి వచ్చిన విభుం డీలాగు గావించినాఁ
డే నంచుం గణుతింపనేల చనుఁడా యింకన్ మిథోవాదముల్
పూనంబోకితరేతరప్రియగుణాపూర్ణాత్ములై నావుడున్. 227

మ. తమలోఁ దా రరుదంది మారుతిప్రసాదం బొంది నీసాటి గా
నము గా మూఁడుజగంబులం దని యమందస్ఫూర్తిఁ దత్కీర్తి గా
నము గావించుచు స్వామి వీడుకొని సన్నన్ వాయుపుత్రుండు భూ
రమణీజం బతి నెంచి తత్కృపకుఁ బాత్రం బైనచిత్తంబుతోన్. 228

క. పని గలయప్పుడు దలఁచినఁ, జనుదెమ్మని స్వామి పనుప స్వామి ప్రసాదం
బని గంధమాదనాద్రికిఁ, జని నిశ్చలభక్తి తపమొసలుచు నుండెన్. 229

క. శ్రీకృష్ణుఁడు సతితోడ ని,జాకృతి ధరియించి సత్యహోమిక గరుడో
ద్రేకము గాయకగర్వము, లీకరణిం బాయ నాత్మ నింపు వహించెన్. 230

క. ఈకథ విన్నకృతార్థుల,కాకల్పాయుతచిరాయురారోగ్యంబుల్
చేకుఱు ఫల్గునసఖుని ద, యాకలితకటాక్షవీక్షణాతిశయమునన్. 231

ఆశ్వాసాంతము

మ. శరణార్థ్యాదరణా! రణార్థిహరణా! షడ్వర్గహృత్కారణా!
పరిభూతప్రకృతీకృతిప్రియకృతీ! పద్మాస్త్రరమ్యాకృతీ!
ధరణీజానుభవా! భవాతివిభవా! త్రయ్యంతసత్కీర్తిభవా!
పరమార్థగ్రథనా! ధనార్తినిధనా! బ్రహ్మైక్యసంబోధనా!. 232

క. నారదనుత! రుచినారద, శారదఘనకీర్తితులితశారదలీలా!
కారణకార్యనికారణ! వారణముఖజనకహృదయవారణరూఢా!. 233

తోటకవృత్తము:—

సరసాదరసాగర! సాంద్రమదా
హరణాచరణా! చరణానతికృ
ద్వరదా! ద్విరదాసురదారిధను
ర్ధరతావిరతావరతాంతహరా!. 234

గద్యము. ఇది శ్రీమదంజనాతనయదయాకరసలసత్కటాక్షవీక్షామహత్వ సంప్రాప్తకవిత్వ విద్యావధాన సగుణనిర్గుణధ్యానవాసనానిధానమానసబిసపుష్పపుష్పగిర్యప్పనార్య కుమారసమాశ్రితబుధాచార గురుజనవిధేయతిమ్మనామధేయ ప్రణీతం బైనసమీర కుమారవిజయం బనుమహాప్రబంధంబునందుఁ గుంభసంభవాగమనంబును, హనుమన్నామాహాత్మ్యవర్ణనంబును, పంచముఖాంజనేయస్వరూపకథనంబును, తారకాసురమథనంబును, మాలామంత్రాదిసకలమంత్రజపయంత్రాచరణమానసపూజావిశేషంబులును, ద్వారకానగరవర్ణనంబును, అంగజగురుశృంగారభంగీప్రసంగంబును, తుంబురునారదాగమనంబును, వాయుజువాలవిక్షేపంబున గరుఁడుండు వాసుదేవునిసన్నిధిం గూలుటయు, హరి యతని నూఱడించి మరలఁ బనుచుటయు, హనుమ యరుదెంచుటయు, సీతారాములస్తోత్రంబును, సత్యగర్వనిర్వాపణంబును, హనుమంతుండు తుంబురునారదుల తాళంబు లపహరించి తనగానమహిమంబున రాయి గరఁగించి యందు వైచుటయు, అందునఁ దద్గర్వపరిహారంబుచేసి మరల వారి తాళంబు లొసంగుటయు నన్నది షష్ఠాశ్వాసము.

శ్రీరస్తు.

సప్తమాశ్వాసము.

మహితకరణదక్షా!
స్వామితచరితామృతాయతార్యహృదక్షా!
భామావైరాగ్నదశా
వైముఖ్యపదక్ష! రామవసుధాధ్యక్షా! 1

తే. అవధరింపుము భూతదయాగరిష్ఠుఁ
డగువసిష్ఠుఁడు దనచెవులందుఁ జింద
వెలయుహానుమత్కథాసుధావృష్టిఁ దుష్టి
యెసఁగ కున్క శతానందుఁ డిట్టు లనియె. 2

మత్తకోకిల.

ఓవసిష్ఠతపోగరిష్ఠ! మహోవరిష్ఠుఁడు వాయుజుం
డేవిధంబున సవ్యసాచికి నిష్టుఁ డయ్యెనొ తత్ప్రతా
కావహుం డని విందు మింతయు నాలకించెదఁ దెల్పవే
నా విజృంభితవాగ్విలాసమునక్ వసిష్ఠుఁడు నిట్లనున్. 3

క. దుర్జనదోర్జవఖర్జూ, భర్జనతార్జితయశోభి ప్రభవించుట న
య్యర్జునుఁడును భేదితయమ, ళార్జునుఁడును మున్నొకానొకప్పుడు వేడ్కన్. 4

సీ. ద్వారకాసౌధకాంతానిరంతరనిరీక్షావాప్తి ననఁగ నైల్యము రహింప
జలబాలికాసముజ్జ్వలదరస్మితచంద్రికలు నాఁగ డిండీరకాంతి నిండ
శైవాలజీమూతజాతసౌదామినీలతలు నాఁగఁ బ్రవాళతతులు పొదల
వరుణాగ్రశరదంతికరదండకల్లోలకంచుకిధ్వని నాఁగఁ గ్రందు సెందఁ
తే. దమరు చనుదేర నంతకంతకు నిజాంత, రంగమునఁ బొంగెడు ననంగఁ బొంగెసంగఁ
జెలఁగుక్షారపయోరాశిఁ జేరి తీర,వాలుకారామసీమలో వార లపుడు. 5

క. డెందంబు లలరఁ బలికెడి, యందంబులు గులుకుచిలుక లందెడునవమా
కందములం గుందములం, గందములం గడలుకొనెడుకడలఁ దిరుగుచున్. 6

శా. ఆకృష్ణుండు కిరీటిఁ జూచి యదె నిమ్నావర్తవీథీభ్రమ
ద్వ్యాకీర్ణాంబుదమందరాద్రిమథనత్వావాప్తి నీరేభశం
ఖాకూర్మాండజశంఖశైవలములన్ నానాంగకభ్రాంతిరా
నీకంధిం బునరప్సరోజనన మూహింపం దగుం జంచలన్. 7

ఉ. గట్టులఁజేనిపట్టి బలఘుస్మరుచేఁ బడనీక ముమ్ము చే
పట్టినతప్ప నీ వతనిపట్టివి గావు మటంచు దండమున్
బెట్టెడుకేలు నాఁ దరఁగ మించె గభీరత దానఁ బాయుటన్
దొట్టినదుర్యశం బనఁగఁ దోఁచెఁ గనుంగొనుశైవలచ్ఛటల్. 8

ఉ. ఉప్పర మంటి పాఱుచటులోర్మితురంగమపట్టికొ నెక్కి పై
నొప్పెడువాలుగల్ కరసమున్నతఖడ్గనిరూఢిఁ దెల్ప మైఁ
గప్పెడుబుద్బుదచ్ఛటలు ఘర్మకణంబులడంబు చూపఁగా
నెప్పుడుఁ గ్రీడఁబాయరు రహిన్ జలమానుషబాలకాగ్రణుల్. 9

మ. దరులన్ బాలమరుత్వరంపరలచేతన్ రాలుమవ్వంపుఁగ్రొ
వ్విరు లుత్తుంగతరంగహస్తవశతన్ వేవోయి సీలోపలో
త్కరకాంతిం దొరయం బొసంగెఁ బ్రియకాంతారత్నధమ్మిల్లమున్
వరుణుం డిట్టు లలంకరించె నన దీవ్యన్నౌక్తికశ్రీలతోన్. 10

మ. ఒకశాఖామృగభర్త దాఁటి నొకరా జుగ్రాస్త్రధారాగ్రమా
క్తికమాత్రాంగకుఁ జేసె నొక్కమునిఁ బ్రింగెం దుస్తరత్వంబు దు
శ్శకభావంబు దురావహాఖ్య యిఁక నెంచన్ మించునే యంచు మా
టికి లోఁ దాపమునం గలంగెడును గంటే వారిధిన్ నావుడున్. 11

క. కేశవుఁ గని యనియెఁ గుడా, కేశుఁడు కోదండవిద్యఁ గేవలుఁ డయ్యెన్
దాశరథి శరము లుండఁగ, దాశరథి నదేల శైలతతిఁ గట్టించెన్? 12

క. క్షోణీనాయకుఁ డిట్టిప్ర, వీణత సీతావియోగవేదనఁ గనఁడో
తూణంబులలో నక్షయ, బాణంబులు లేవొ తెలియఁబలుకు మనంగన్. 13

క. ఆశౌరి నవ్వి పలికెద, యాశరథికి దాశరథికి నమ్ములు లేకన్
ధీశాలి కాక కాదు శు, భాశయ! కల దొకరహస్య మది యెటు లన్నన్. 14

•

స్రగ్ధర.—

ధీరుల్ వీరాదివీరుల్ దివిజకుధరసంజేహ దేహాగ్రదీర్ఘా
కారుల్ కల్పాంతవేళాకలితజలదసంఘాతసంఘాతజాత

స్ఫారుల్ నిర్ఘాతపాతస్వనపరిహాసనస్వానని ర్భేదితాశుల్
శ్రీరామస్వామి చెంతక్ జెలఁగుమ రథికశ్రీనివేశుల్ కపీశుల్. 15

శా. ఆవీరుల్ పదఘట్టనల్ సలుప నిట్టట్టై పటాపంచ లై
పోవుం గావున నంపకట్టై లిడ కంభోరాశిఁ గట్టించె న
ద్దేవుం డంబఱటుండ నీయొకమరుద్దేవాత్మజుం డుగ్రవే
గావష్టంభత డాసినక్ నిలుచునే యాయమ్ములుం గిమ్ములుక్. 16

క. అతనికి నక్కపు లంబఱు, శతాంశమునఁ బోలలేరు శతముఖహాననో
ద్ధతి నంబఱి మై నిడుకొని, చతురబ్ధుల కవలఁగాడె క్షణమునఁ జేర్చెక్. 17

చ. అన విని యాంజనేయుఁడు బలాధికుఁడైన శరాళి సేతుబం
ధన మెఱింతు నాతనిపదప్రహతుల్ ప్రకటింపఁ బంపుఁ డీ
రని నరుఁ డాడ లేఁతనగ వాననసీమ రహించ మంచిదే
యని హరి లోపలం దలఁచినంతఁ గపీంద్రుఁడు చెంత నిల్చినక్. 18

అ శ్రీకృష్ణుఁ డర్జునునిసేతుబంధనమును హనుమచే భంగపరించుట. అ

ఉ. వెక్కుఁడు గారవించి కపివీర! నరుండు శరాళి సేతువుం
బక్కెడు నీపదాహతులఁ బాయునొ పాయదొ యన్న సంశయం
బున్నది సమ్మతింపు మని యోయి ధనంజయ! కట్టు మన్న గ
ర్వోన్నతి నంపకట్టెలఁ బయోనిధిసేతు వతండు గట్టఁగన్. 19

మ. అమరాధీశకుమారగాండీవధనుర్జ్యావల్లికా మోఘశ
బ్దము లొక్కుమ్మడిఁ గ్రమ్మ శబ్దరహితత్వం బొందె వారాశి శ్యా
మ్థముగా శబ్దవిజృంభ మొందు జడులుద్యన్నిర్ఝరాధారతన్
గొమ రౌసద్గుణశబ్దయుక్తి కెదురై ఘోషింపఁగా నేర్తురే? 20

మ. తనపై నీనరుఁ డేయునస్త్రములు చెందన్ వచ్చునే వీని మా
ర్కొనుని యాస్త్రీయశరంబులం జెఱుకు నన్ గోధంబునన్ వార్ధి వ
చ్చెనొ నా గట్టిసుమంత దాఁటి యలవాసెన్ గ్రమ్మఱన్ బెక్కువా
హినులన్ సత్వసమృద్ధిఁ జంచలుల కెంచేనిన్ జయం బిచ్చునే? 21

మ. పురుహూతప్రియసూతుఁ డేయుశరముల్ పుంఖానుపుంఖంబు లై
పరిమాణోత్తరరీతి సేతుగతిఁ బైపై నాటినన్ వాహినీ
శ్వరుఁ డై జొత్తిలునెత్తురో యనఁదగన్ వ్యాళస్ఫుటారత్నభా
స్వరకాంతుల్ జలజేవతాకరయుతంచద్రక్తపద్మద్యుతుల్. 22

శా. నాఁ డిక్ష్వాకుకులేశ్వరుం డిడిన బాణజ్వాలలం దాఱి యం
న్నాఁడక్ నేఁడు శితాస్త్రములో పటుపు టన్యాయంబు సైరింపు మీ
వేడక్ వచ్చెద నంచుఁ జేతు లెదుటక్ వే యెత్తి వారించుచు
న్నాఁడో వార్ధి యనం గరళ్లు చదలంటక్ మ్రోసెఁ దోరంబుగక్. 23

శా. క్రూరాస్త్రంబుల నైంద్రిభర్తకు వృథాక్షోభంబు గావించినక్
దోరంపుక్ వెత గంగ వార్ధిపయిఁ దోడ్తో నించుబాష్పంబులో
నా రోదోభయదారవప్రదరసంతానాహుతిక్ స్వర్ణది
జేరం బోయినబుద్బుదాళి మరలం జెందుం బయోరాశిపై. 24

మ. బహుదివ్యాస్త్రపరంపరం బలుపుగాఁ బైపై సమున్మోలదూ
ర్మిహతిం గ్రుంగకయుండు నట్లలవుకల్మిం గట్టి గాండీవిపా
ణి హరిం గన్గొని పంపుఁ డింక హనుమక్ మీ రన్న నాడాడ దు
స్సహబాణాళి బలించినావె యనుచుక్ సామోరిఁ గన్గిట్టినక్. 25

సీ. కరులు దెబ్బునఁ గూల ధరణి గొబ్బున బ్రాలఁ జక్షుశ్శ్రవోభర్త నంచలించె
హరులపగ్గము లూడ నంత బెగ్గిలి చూడ సప్తాశ్వుఁ డెప్పటిసరణి దప్పె
నుడుపుమంత్రము మాని వెడఁగుతంత్రముఁ బూని పరమేష్ఠిచిత్తంబు బంభ్రమించెఁ
గలఁక లప్పుడు మించి యలలచప్పుడు డించి పారావరము లెల్లఁ బంకమయ్యెఁ
తే. బుండరీకాక్షునాజ్ఞ నప్పాండుతనయు, గాండివవిముక్తకాండప్రకాండసేతు
విశసనోద్యుక్తిఁ గేసరిశిశు వొనర్చు, కపికపోర్భటి లోకముల్ గ్రమ్మినపుడు. 26

ఉ. అప్పవనాత్మజున్మఁ డిటు లార్చి జవోద్ధతి నంపకట్టపై
నప్పుడు గుప్పునం దుమికినంతనె దారున విచ్చి నుగ్గులై
గప్పె శరప్రకాండశతఖండము లంబుధినెల్ల ఫేనముల్
జొప్పడెఁ గట్టకట్టునరుఁ జూచి పయోధి హసించెనో యనక్. 27

మ. శరరీతిక్ శరముల్ చనం గుభగుభస్వానంబులం దోయ మం
బరమార్గంబున కుగ్ర మై యెగసి తద్భాగంబునందుండి క్ర
మ్మఱి వార్ధిం బడు టొప్పె నండబహిరంభఃప్రచార మూర్ధ్వంపుఁగ
ర్పర మక్షారినదాప్తి విట్టవియఁ బైపై జాజెనో నా వడిక్. 28

మ. శతకోట్యర్బుదమందరాద్రిమథనోజ్జాతారవం బంజనా
సుతసంఘర్షమునం జనింప నుదధుల్ క్షోభించి నేకాయుధో
గ్రతరంగాహతి నూర్ధ్వలోకములు నాకంపించెఁ బాతాళసం
గతనానావిధజంతుసంతతియుఁ గాంక్షల్ జాసెఁ బ్రాణాలపై. 29

క. ఈరీతిఁ దా నొనర్చిన, దారుణశరసేతు వడఁగఁ దద్దయు రోషం
బీరసము వీరరసముం, దారసముగఁ బాండురాజతనయుఁ డలవునన్. 30

ఆంజనేయార్జునులు పరస్పరము పన్నిదము సఱచుట.

ఉ. పావనిఁ జూచి యింక నొకపారి ఘటించెద నిల్వదేని గాం
డీవముతో శిఖిం బడుదు నిక్క మనన్ భవదీయసేతు విం
కేవడి దూఁకినన్ నిలిచెనేనియు సీచెలి నై ధ్వజంబునం
దే వసియింతుఁ బోర ననియెన్ హనుమంతుఁడు శౌరిచెంగటన్. 31

శా. స్రోతస్విన్యధినాథుఁమీఁద సురరాట్సూనుండు గాండీవసం
జాతాస్త్రంబులచేత సేతు వొనరించన్ గట్టితేయంచు న
వ్యాతూలాత్మజుఁ డుగ్రుఁ డై కహకహాస్యానోద్ధతిన్ దీర్ఘని
ర్ఘాతస్ఫూర్తులు మీఱ మేరుగిరిజోకన్ వీఁక గుప్పించినన్. 32

క. నరుఁ డొనరించినశపథము, నేఱవేర్వఁ దలంచి రుక్మిణీపతి మును మం
దరము ధరించినరూపున, శరసేతువు క్రింద నుండె జాఱఁగనీకన్. 33

ఉ. బోరన దూఁకినన్ బెదరిపోనిశరావళిఁ జూచి వాయుజుం
డీరస మొంద కింతయును గృష్ణుమహత్త్వ మటంచు నెంచి య
వ్వీరుఁ గవుంగిలించి సఖవృత్తి వహించితిఁ డెక్కి మెక్కిదన్
బోరున నంచుకౌరిఁ గని మ్రొక్కి యతం డటువోవఁ గృష్ణుఁడున్. 34

క. బొడబొడ నెత్తురు గ్రక్కిన, గడు నివ్వెఱపడి యిదేమి కారణమొకదా!
నుడువఁగదే! యని యర్జునుఁ, డడిగిన దగ దొట్టికొనఁగ హరి యిట్లనియెన్. 35

సీ. గంధబంధురబాహుసింధురోగ్రకరాగ్ర సౌగంధకితస్తసైంధవుండు
మసృణజంఘాలతాప్రసృతమధ్యస్థలీసలిలోపమితచతుస్సాగరుండు
పరచంక్రమక్రియాప్రాదేశపరిమితాయతపూర్వపశ్చిమక్షితిధరుండు
విత తవాలలతాభిగతమహామారుతప్రతిహతాంభోజసంభవశరుండు
...మపావనుండు పవమానతనయుండు, దుముక సీశరాళి దునిసెనేనిఁ
దప్పఁ గార్య మనుచుఁ దా మేటిబలెఁ గ్రింద, నుండినాఁడ నగుట గుండె పగిలె.36

తే. వీఁపు బ్రద్దలువాఱె మైయేపు దీఱెఁ, జూపు బెడఁగాఱె మున్నటికోపు దీఱెఁ
దూపుగమికట్ట క్రిందటిమోపుగన్న, మూఁపుపై వానరుం డంఘ్రిమోపుకొనిన. 37

క. అప్పటిచొప్పది యేమని, చెప్పుదు గుప్పమన గుండె చెల్లాచెదరై
నొప్పివడి మూర్ఛ గప్పిన, నిప్పటి కొకయింత దెలిసి యిటు లున్నాఁడన్. 38

త. ఆతనిఘాతకు నీశర, సేతువు లేకున్న నెటులు చెదరక నిలుచుక్
సీతోడికూర్మి నిటువలె, నైతి ననిన సవ్యసాచి యాశ్చర్యమునక్. 39

ఆ. హరికి మ్రొక్కి తెలియ నైతి హనూమంతుఁ, డింతవీరుఁ డగుట నిపు డెఱిఁగితి
నతనిఁ జూడఁగంటి నస్మద్ధ్వజారూఢి, విజయ మొదవె ననుచు విజయుఁ డలరె. 40

ఉ. సారసగర్భనిర్మితము సర్వశుభావహ ముగ్రవానరా
కారము నగ్నిదత్తమగు గాండివిటెక్కెమునీఁద నెక్కి య
క్కారవరాజుసైనికులకన్నులకున్ మిఱుమిట్లు గొల్పుచున్
మారుతి మున్ను దా ననినమాట నిజంబుగ నిచ్చె సౌఖ్యముల్. 41

సీ. బాహపళించి యుప్పరముపై గొప్పరూ పొప్పారఁ గనిపించు నొక్కమాటు
కహకహార్భటులు దిక్కులహరాంతరము లెక్కనుద్ధతుఁ డై యార్చు నొక్కమాటు
చండిమన్నెఱికంబుగుండెదిగ్గు రనంగ హుంకార మొనరించు నొక్కమాటు
మిహిరరశ్మికి మాఱు మిఱుమిట్లు కవియించు నుగ్రకాంతి వహించు నొక్కమాటు
తే. ధార్తరాష్ట్రులు పాండునందనులు భూమి, మండలాపేక్ష భండనోద్దండు లగుచు
నొండొరు లఖండధృతిఁ బోరుచుండువేళ, గాండివిపతాక యెక్కి యక్కపివిభుండు.

ఉ. దుర్భరకాంతికిన్ బెదరి దోర్యుగళం బొగి నప్పళించు ఘూ
ర్ణార్భటి గుండెలుం బగిలి యట్టిటు చూచుచు భీతు లై సమీ
ర్ణార్భకునుగ్రహుంక్రియల నర్థము చచ్చినశత్రువీరులన్
స్వర్భవనాధినాథతనుజాతుఁ డడంచు రణాంగణంబునన్. 43

క. సామీరినామ మొకపరి, నేమమునం దలఁచినంత నిర్భరరిపుసం
గ్రామవిజయంబు లొదవఁగ, సామీరియె తోడు నేయ జయమగు టరుదే? 44

ఉ. గంధవహోత్తజన్ముఁ డని గాండివికిం జయవైభవోన్నతుల్
సంధిలఁ జేసెనే కద విలాసమతిన్ సతిఁ గూర్చి హైమసౌ
గంధికబంధురేచ్ఛఁ జనుగాడుపుఁబట్టికి యక్షదైత్యని
ర్గంధనశౌర్యమిచ్చె నన గౌతమజుం డది తెల్పవే యనన్. 45

పంచచామరము.—

వసిష్ఠమూని పల్కె వింటివా మునీంద్ర! తొల్లి పాం
డుసూను లీసుతో సుయోధనుండు వంప ద్రౌపదీ
రసాకటీసమేతు లై యరణ్యసీమ నున్నవా
యుసూతి గంధమాదనాచలోపరిస్థలంబునన్. 46

భీముఁడు మానుమవాలము నెత్తలేక పరిభవపడుట.

మ. నవకంబౌ నునుమల్లెపూఁబోదలలోనఁ బాఱుపస్నీటికా
లువపజ్జం దగుగుజ్జుమామిడులచాలుం గ్రమ్ముపున్నాగభూ
జవితానంబులలోఁ గళానిధిశిలాంచద్భూమి పాంచాలరా
జవరేణ్యప్రియనందనం గలసి స్వేచ్ఛం గ్రీడ గావింపఁగన్. 47

మ. వనలక్ష్మీసతి ద్రౌపదీప్రియసఖిత్వప్రాప్తిఁ గైదండ సాఁ
చినభంగిన్ దివిజాపగాజలరుహశ్రేణిన్ సుధాంధోవధూ
జనముల్ కోయఁగ నొండు జాఱెనో యనఁ జంచద్గతిన్ గాడ్పు కాం
చససౌగంధికపుష్ప మాత్మజవధూసంప్రీతికై వైచినన్. 48

శా. ఆసౌగంధికసూనవాసనలు లీలారామసంఘల్లవ
ల్లీసూనోభయసంభ్రమద్భ్రమరపాళిం బిల్వ మున్నాడి య
త్యాసక్తిం బయిపై నటించె ద్రుపదక్ష్మాధీశకన్యానిరీ
క్షాసంఘూంచితచంచరీకము లసంఖ్యల్ మూఁటి తోరంబుగన్. 49

క. ఆబిడ యిష్టం బెఱిఁగి మ,హాబలనందనుఁడు తాదృగంబురుహంబుల్
తేఁబూని శరశరాసగ,దాబంధురపాణియై ముదంబున నెమరన్. 50

సీ. పూచినసహకారములపొంత సురపొన్నపుప్పొడి గప్పినపొదలనడుమఁ
బ్రవహించుసెలయేటిపజ్జఁ బాయనినారికేళంపుఁదరువులక్రిందఁ జెందు
చందురాతిన్నెలసందులఁ దెఱఁగంటితెలిగంటు లెపుడు వర్తిల్లురచ్చ
పట్టునెత్తమ్ములపైఁ జని ముందరనందమూకనకపుటనఁటితోఁట
తే. యొకటి గనుఁగొని కనుదోయి కుత్సవంబు
బలియఁ జేయుతదీయవైభవము మెచ్చి
చొచ్చి పోవుచుఁ బవమానసుతుఁడు శంఖ
కలితనినదంబు చదలఁ బిక్కటిలఁ జేయ. 51

క. ఆధ్వనిఁ జెవి నిడి ధూమ్రా,క్షధ్వంసనుఁ డుదరి యోగసంగతి నిద్రా
ప్రధ్వంసమైన నితఁడు శ,తాధ్వరతనయాగ్రజన్ముఁ డని యెఱిఁగి మదిన్. 52

ఆ. అతనిబలపరీక్ష యాచరించునపేక్ష, నతఁడు వచ్చుతోవ కడ్డముగను
నిడుదతోఁక సాఁచి పుడమిపైఁ బడి చెట్టు, లప్ప డీడ్చెఁ జప్ప డుప్పతిల్ల. 53

శా. సాలంబుల్ ధర డొల్ల వన్యమృగదృగ్జాలంబు భీతిల్ల ది
క్కూలంబుల్ దుఱిఁగిల్ల నానిమమహాకోలంబు ఘూర్ణిల్ల లాం
గూలాస్ఫాలన మాచరించుతఱిఁ దద్ఘోరారవం బభ్రగ
ర్జాలీలోద్ధతి వీనులం బడిన నాశ్చర్యప్రమగ్నాత్ముఁ డై. 54

మ. చని కొంతేయుఁడు గాంచె హేమకదళీషండస్థలీమధ్యభా
గనిశాపాలశిలాశయాళు మరువక్షస్కంధుఁ గించిన్నమ
ద్దనుఁ దామ్రోష్ఠుఁ బిశంగనేత్రుఁ జపలత్వాసక్తు నాజానుబా
హు నితాంతస్థవిరత్వదేహు గతమోహుఁ యోగనిద్రారతుఁ. 55

క. కని తన్నిద్రాభంగం, బొనరింపఁదలంచి రవళి యొనవించిన మె
త్తన మేల్కాని హనుమంతుం, డనిలజుదెస గాంచి యపు డనాపృతిఁ బలికెఁ.

భుజంగప్రయాతము.—

జరారోగతప్తాంగు సంప్రాప్తనిద్రా
భరాకుంచితాపాంగు భ్రాతృధ్వనిత్యా
దరస్ఫూర్తి పోనాడి ధర్మంబొ శ్రాంతి
స్ఫురచ్చిత్తు నన్నిట్లు బోధింప నీకుఁ? 57

శా. తిన్యజ్ఞాతులు ధర్మముల్ దెలియ వింతే కాక నీవంటిస
త్కార్యాకార్యవివేకవంతు లిటులుం గావింతురే? యి త్తెఱం
గార్యా! కా దన లేదు భూతదయ లేదా బుద్ధి నీకన్న దు
శ్చర్యల్. మాదృశవృద్ధజంతులమనస్సంక్షోభ మొందింపవే? 58

చ. నరుల కగోచరం బగువనం బిది యేకికిఁ జేరఁగూడ దె
వ్వరితనయుండ? వీ విటకు వచ్చిన దేమిటు? మీఁదఁ బోవ ఖే
చరగతి లేనివారల కసాధ్యము పోకు సుఖోపమంబు లీ
తరుఫలముల్ భుజింపు జవదాఁటకు నాపలు కన్న భీముఁడుఁ. 59

క. క్షత్రియుఁడ బాండురాజ,క్షేత్రంబున వాయువరవిశేష మొదవుటఁ
గాత్రముఁ జెందితి బుధనుతి, పాత్రుఁడ నే భీముఁడనఁగఁ బ్రబలినవాఁడఁ. 60

తే. ఏ నొకప్రయోజనముఁగూర్చి యేఁగుచున్న,వాఁడఁ దెరు విమ్ము నీవీనినాఁడు నాఁడు
కడలి లంఘించుహనుమకైవడిని వడిని, బొసఁగ గిరితోడ నిటుఁ దాఁటి పోదు ననిన.

క. భీమునిఁ గని యక్షాసుర,భీముఁ డనియె నేమిటికిఁ గపిప్రభుఁడు సరి
త్కాముకుని దాఁటెఁ దెలిసిన, నామూలాగ్రముగఁ దెల్పు మన నతఁ డనియెఁ.

మ. అమరప్రార్థితుఁ డై ముకుందుఁ డినవంశాంభోధి శ్రీరామరూ
పమునం బుట్టి గరూక్తిఁ గానఁ జరియింపఁ వచ్చినఁ సీతఁ బ
త్కీర్తిముఖుం డెత్తుకసన్న నామెఁ బరిశోధింపం బ్రభుం డంపఁ దా
గ్రమియించెఁ లవణాబ్ధి వాయుజుఁ డనంగా విందు నే నెందులఁ. 63

క. నే హనుమంతునియంతటి, బాహుబలాటోపసత్త్వభావాఢ్యుఁడ నా
సాహసము సూచెడే యన, నాహనుమ నిగూఢమందహాసాననుఁ డై. 64

శా. అన్నా! నేముదివాఁడ లేవ వడిలే దెందెందొ నీ వేఁగఁగా
సన్నాహంబున వచ్చినాఁడవుగదా! జాగేల నీకేల నీ
సన్నంబైన మదీయపుచ్ఛ మొకపార్శ్వంబందుఁ బొందించి పొ
మ్మన్నన్ దన్మహిమం బెఱుంగ కుదితాహంకారపంకాత్ముఁ డై. 65

క. ఆమధ్యమకాంతేయుఁడు, మేమదమున నతనితోఁక మెచ్చక నిగుల్
సామాన్యముగా నెంచుచు, వామకరంబునఁ గదల్చి వసపోకున్నన్. 66

సీ. శరశరాసనములు సడలించి పుట్టంబు గట్టిగాఁ బిరిచుట్టుచుట్టుకొనుచు
డానంక గద యుంచి డాకతోఁ గపితోఁక నిమ్ముగాఁ జేదోయి నెత్తెవ నని
బలిమిమై నిటు నటు పట్టి పల్మఱు నూఁగి తనబాహుసత్వ మంతయును మెఱసి
మోఁకరిల్లఁగఁబడి మొగము వెల్వెల్ల నై తల వాంచి దిగు లూని తల్లడపడి
తే. ఘర్మసలిలార్ద్రదేహుఁ డై కాపురుషుఁడుఁ,బోలె: దొల్తటివడి గుంది జాలిఁ బొంది
భూరివిశ్రాంతిఁ గొంతసేపునకుఁ దెలిసి, మరలఁగను విచ్చి యమ్మహామహునిఁజూచి.

క. అడుగులపైఁ బడి కేల్గవ, వెడఁదనిటాలమునఁ జేర్చి వినయం బెనయన్
గడగడ వడఁకుచు నాలుక, తడఁబడ భయభక్తియుక్తిఁ దగిన ప్రియోక్తిన్. 68

క. నీమాహాత్మ్య మెఱుంగక, యే మేమొ వెడంగుమాట లేనంటిఁ జుమీ!
సామాన్యుఁడ గుణహీనుఁడ, స్వామీ! నామీఁద దయదవ న్నింపఁగదే! 69

క. ఈకీశత వహియించిన, లోకేశుఁడవో యమర్త్యలోకేశుఁడవో
యీకాశకేశుఁడవొ లే, కాకేశవుఁడవొ వచింపు మని వేఁడుటయున్. 70

మ. హనుమద్దేవుఁడు నవ్వుచుం బలికె నన్నా! నేఁ జుమీ! వాయునం
దనుఁడన్ రామకథాసుధాంబునిధి యెన్నా ళ్లుండు నీన్నాళ్లు నా
తను వింపొంద వరంబు లిచ్చి రలసీతారాము లిట్లాటు నిఁ
దనిశంబున్ వసియింతు నన్న భయభక్త్యామోదముల్ మీఱఁగన్. 71

పంచచామరము.—

కృతప్రణాముఁడై యతండు కేలుదోయి మోడ్చుతో
స్తుతామితప్రతాప నిన్నుఁ జూడఁగంటి మత్పురా
కృతైకసత్క్రియల్ ఫలించెఁ గిల్బిషం బడంచితిన్
గృతార్థతానుభూతి నాపహించితిన్ రహించితిన్. 72

క. ఐన నొకవిన్నపము గల, దానాఁ డంబుధిఁ గ్రమించునప్పటిరూపం
బేను గనుంగొన నెంచెదఁ, గానఁబడఁజేయవయ్య కపివర! యనుడున్. 73

ఉ. గాడుపుఁబట్టి వాని కనుఁ గ్రవ్వలి మున్నటిరూపు చూపఁగాఁ
గూడునె? కాలభేదములఁ గొంచెముఁ జెందినచోటఁ గాలమున్
జూడ ననేకమార్గములఁ జూపడు వానిఁ గ్రమింపఁ బద్మగ
ర్భోద్భవమాళివిష్ణులకు నోయికుమార! దురంత మెంతయున్. 74

క. కా డైనఁ జూడ వీ డగు, వీడగునెడఁ గాడుపడును విభవోన్నతుఁడే
కీ డొందుఁ గీడుసెందిన, వాఁడే మేలందుఁ గాలవశమునఁ గాదే. 75

సీ. ప్రత్యూషసమయసంప్రాప్తపద్మవిభూతిఁ గంటిమె? రజనీముఖంబులందుఁ
బ్రావృడంభోధరప్రబలనిర్ఘోషంబు వినఁబడునే? శరద్వేళలందుఁ
బౌర్ణమాసీనిశాపూర్ణచంద్రజ్యోత్స్న వహిఁ జెందునే యమావాస్యనాఁడు
సరసమాధవలసత్సకలసాలసమృద్ధి జరగునే శిశిరావసరములందు

తే. బాల్యకౌమారయౌవనప్రముఖవికృతు
లీయెడలు చెందు నెందుఁ బర్యాయమునను
గాలవశమున వృద్ధత గన్న వెనుక
మునుపటిస్వరూప మేరీతి ఘనయవచ్చు. 76

క. ఒకదినములోనె చూడఁగ, నొకతఱిఁ గనఁబడుప్రకార మొకతఱిఁ గనిపిం
పకపోగా నొకయుగగతి, యొకయుగమునఁ జూపవచ్చునోటు కుమారా! 77

క. యుగములు నాలుగువగ ల, య్యుగముల కనురూపరూప మొందు సకలభూ
తగణం బన వినియతఁ డ, య్యుగలక్షణ మడుగఁ గపికులోద్వహుఁ డనియెన్.

ఆ హనుమంతుఁడు భీమునకు యుగధర్మములం దెల్పుట.

సీ. ఉభయలోకములఁ బెంపొలయించు వెలిగిత్త నాల్గుపాదంబుల నడుచు నెందుఁ
దనవిభుత్వము యథార్థము చేసె ననో వెల్లనై కఱివన్నె వే ల్వలరు నెందుఁ
దొలుకబ్బ మొకటఁ గోర్కిలొసంగసత్క్రియలొనరించి ప్రజనేమ మొందు నెందు
మదము గర్వము దక్కి మత్సర ముదుటు నివ్వెఱకీము చల మీసు పొరయ నెందు

తే. నట్టిది కృతంబు త్రేత మూఁడంఘ్రులందు
ధర్మ వందుల జనులు సత్యప్రధాన్య
లమితయజ్ఞతపోదానసమితి నొదవు
సుగతి హరి రక్తవర్ణుఁ డయ్యుగమునందు. 79

క. ద్వాపరమునఁ జరణద్వయి, చూపడువృషవృషభ మచట శ్రుతి వెలయుఁ జతూ
రూపముల సత్యశమదమ, లోకము కామార్థముఖములుం బ్రజ కొదవుఁ. 80

క. నల్లనివాఁ డై లోకుల, నెల్లను రక్షించువిష్ణుఁ డీయుగములలోఁ
గల్లరియుఁగంబు కలియుగ, మెల్లెడ ననృతాభిసారహింసలె వెలయుఁ. 81

సీ. అన్యధనంబు గంగామృతప్రాయంబు పరవధూసంగంబు ప్రాణపదము
కపటప్రచారంబు కరతలామలకంబు నిందాపరత్వంబు నిత్యకృత్య
మాచార్యవిద్వేష మాత్మస్వభావంబు బ్రాహ్మణాపహృతిపాపంబు తృణము
హాలాహలాస్వాదలీల లీలాజాల ముగ్రహింసాసక్తి యునికిపట్టు
సత్యేతరోద్యుక్తి సంతతాభ్యాసంబు పరమనాస్తిక్యంబు పట్టుఁగొమ్మ

తే. గాఁ జరింతురు జనులు దుష్కర్మ లగుచు
ధర్మనిర్మూలనము లైనదుర్మతముల
నెమ్మిఁగని కొమ్మలను నమ్మి తమ్మెఱుఁగరు
కలియుగముజాడ యేమని పలుకువాఁడ. 82

సీ. మాకుఁ జెప్పెడిబుద్ధి మీ కేల లే దని శిష్యులు గురుల దూషింతు రనియు
మగఁ డేమి? మనసు కింపగువాఁడె మగఁ డని యింతులు స్వేచ్ఛ వర్తింతురనియుఁ
గృతకర్మఫల మెవ్వఁ డెఱుఁగుఁబో మ్మనిద్విజుల్ విహితకృత్యంబులువిడుతురనియు
జదివితిరే వేదశాస్త్రంబు లని బుధశ్రేణి శూద్రులు పరీక్షింతు రనియు

తే. నధికవర్ణులు సిచు లై యడఁగ నీచు, లధికవర్ణాధ్యు లై మింతు రనియు మఱియు
వైపరీత్యంబుగా బుధుల్ పాపకర్మ, కారణంబుగఁ జెప్పిరి కలియుగంబు. 83

క. పీతాంబరుఁ డయ్యుగమునఁ, బీతద్యుతి నలరు నెంతపెద్దలు కాలా
తీతులు గారనఁగా నిఁక, నాతరమే యనఁగఁ బొండునందనుఁ డనియెన్. 84

సీ. కాల మిట్టిది యంటగాక నీకడ్డమే? కాలంబు కాలాతిగస్వభావ!
యిదియు నొక్కవిలాసమే? కాక వృద్ధత్వ మున్నదే నీకు షడూర్మిరహిత!
బ్రమియింపఁగల వేడబముగాక శాఖామృగంబవే నీవు సాక్షాన్మహేశ!
కావలసిన నీకు. గానిది యేమి యున్నది యఘటనఘటనాధురీణ!

తే. యేల వంచన గావించె దే భటుండ, నింతె నీరూప మొకయింత గాంతుఁ గాని
పింతుగా కని ప్రార్థించుభీముఁ జూచి, మందహసితాస్యుఁడై హనూతమత్స్భుండు.

హనుమ భీమునకు విశ్వరూపంబు చూపుట.

చ. ఇదె కనిపింతుఁ జూడు మని యించుకసేపటిలో బెడంగుగాఁ
బదలును దిక్కులుం బొదివి సర్వజగజ్జనదుర్నిరీక్ష్య మై

పొదలెడు మేను చూపి ఘనపుచ్ఛము చుక్కలచక్కి నిక్కఁగా
నెదుటఁ బెలంగ నింత కని యెంతయుఁ మేను వడంక భీతుఁ డై. 86

క. అక్కపిచంద్రునిసన్నిధి, దృక్కమలద్వయి మొగిచ్చి దిట వుడిగి శిరో
దిక్కలితప్రాంజలి యై, యెక్కువగద్దదిక భీముఁ డిట్లని పొగడెన్. 87

రగడ. జయ జయ త్రిజగజ్జనశుభపాలన! భయవర్జిత! పాలితబంధుర ఖేలన
యాంజనేయ పరమార్థవిధాయక మంజుయశోధన మతిశుభదాయక
తరణిశతద్యుతి దాసవశంకర! కరుణింపుము శాఖామృగశంకర!
యల్లత్రివిక్రమునాకృతినాఁటికిఁ గల్ల నిజంబై కనఁబడె నేటికిఁ
గనుఁగవఁ దప్పక గనియెద నన్నను దను విది మనమునఁ దలఁచెద నన్నను
మిక్కిలి జగ మిఱుమి ట్లొదవించెను బెక్కుదెఱంగులఁ బెరిమ వహించెను
గోటిరవిశ్రీకోమలసద్మము నీటు వహించెను నీముఖపద్మము
కొదుక కింతసిగురులాంగూలము విదలించినఁ బడు విష్టపజాలము
లక్ష్మాంతక! నీయాకృతిసేడను నీక్షింపఁగనే నెంతటివాఁడను
జెదరఁగఁ గన్నులఁ జీఁకటి కవిసెను గదలనినామదిఁ గలధృతి యవిసెను
ఇంచుకయును మది నీయవరోధము గాంచక వేఁడితిఁ గల దపరాధము
ఇది పరమాద్భుత మిఁకఁ జాలింపుము కదుమక ననుఁ గింకరుఁ బాలింపుము
అభయ మభయ మోయాశ్రితరక్షణ! యభిమతఘటనాయత్తవిచక్షణ! 88

క. అని వేఁడిన మునుపటిరూ, పున నిలిచి కపీశ్వరుఁడు రిపులు గన నీరూ
పునకంటె నేనుమణుఁగులు, ఘనతర మురుగాత్ర మనినఁ గొంతేయుఁ డనుఁ. 89

సీ. మొలపూసలో పాదముల గజ్జెలో చుక్క లెఱిఁగింపు నీకు లోకేశవినుత!
విరిబంతులో సన్నవిడిరాలూ నీకిలాధరములు వివరింపు పరమధైర్య!
పల్వలోపమమొ గోష్పదమొ తెల్వము సముద్రము నీకుఁ గారుణ్యరససముద్ర!
మక్షికలో లేక మశకంబులో నీకు దనుజులు వచియింపు వైద్యహరణ!

తే. యీర! నీయంతవాఁడు తోడయి నడవఁగ
రావణు జయించు టేదొడ్డు రాఘవునకు
నని యథార్థంబుగాఁ బల్కి వినుతి సేయుఁ
భీము నీక్షించి కపిసార్వభౌముఁ డనియె. 90

ఉ. నన్నొకవింత చేసి పవనప్రియనందన! వింతగా నుతుల్
పన్నగ నేల? నీవును దలంప మదీయసహోదరుండ వౌ

టెన్ని నిమేషము న్నిలుప నిచ్చ జనించె నిసర్గమైత్రి నీ
కెన్నెద నొక్కబుద్ధి వినుమెప్పటి కిప్పనిదప్ప కొప్పుగన్. 91

క. నీవుచనుకార్య మెఱిఁగితి, భావంబున నెలమి నింతబహుసాహసకృ
త్యావహలీలలు దొడఁగెదు, దైవతములమీఁదికినుక తగునే నీకున్. 92

క. బలియుని బలహీనునిఁగా, బలహీనుని బలియుఁగా విపన్నుల సుఖవం
తులఁగా సుఖుల విపచ్చలి,తులఁగా ఘటియింప నోపుదురు దైవతముల్. 93

ఆ. ధ్యాన దాన హోమ తంత్రమంత్ర తపో వి,ధాన బలివితాన తర్పణముల
భక్తిసాధ్య లైనబర్హ్మర్షులు శక్తి,సాధ్య లనుచు నెటులు చనెద వటులు. 94

క. ఆర్యులసమ్మతి గాకే, కార్యముఁ బూనంగరాదు కాదని గర్వా
దార్యమునఁ బూనెనేఁ ద,త్కార్యము కాదెకద తాను గడునార్తుఁ డగున్. 95

క. తనకంటె నధికగుణవం,తుని మతిమంతుని మనోహితుని గని యోజిం
పఁ నగును గాలము దేశము, గనుఁగొని మఱి మీఁద వలయుఁ గార్యముఁ బూనన్.

క. కాలము దేశ మెఱుంగక, బాలిశుఁ డై యాత్మబలము ప్రాధాన్యముగా
నాలోకించిన నాపద, పాలుపడున్ వాఁడెపో ద్విపాత్పశువు ధరన్. 97

క. నీవతిధైర్యపరుండవు, గావున నీ వాచరింపఁగడఁగినకార్యం
బేవిఘ్న మొంద దిన్నియు, భావింపఁగవలసి తెలియఁ బల్కితి నీతోన్. 98

ఉత్సాహ.—

వార్త లింక నేల? వైభవంబు దాను జెంది మి
మ్మార్తిఁ గుందఁజేసి జూదమాడి గెల్చినట్టి యా
ధార్తరాష్ట్ర సోదరాన్వితంబుగా భుజాబల
స్ఫూర్తి గెల్తు నన్నయన్నఁ జూచి భీముఁ డిట్లనున్. 99

ఆ. స్వామివారి కింత మామీఁదఁ గరుణాక,టాక్ష మెప్పు డుండెనపుడె శత్రు
లడఁగి రింతమాత్రకై మీరు గడఁగుప్ర,యత్న మేల యనిన హానుమ పలికె. 100

సీ. అలలఁ గేరెడుగీము కొలలఁ జీరెడునోము కళలుదేఱెడు మోము గలుగువాఁడు
శ్రుతులు దెచ్చినయేపు యతులు మెచ్చినరూపు గతుల నిచ్చినమూపు గలుగువాఁడు
అరినివై చినయాలు గిరినిమోచినకేలు కరిని గాచినమేలు గలుగువాఁడు
నలువఁ బెంచినయన్న చెలువ నుంచినవిన్న కలువ ముంచినకన్ను గలుగువాఁడు

తే. చొక్కపుకడాని ఱొక్కలజక్కవాఁడు, కంటి మనుభక్తపాళిపాలింటివాఁడు
కడలిఁ గలమిన్న బలువన్నె గన్నవాఁడు, నెసఁగు భూపాల! మీపాల నితరులేల?

క. నీపై వాత్సల్యంబున, నీపగిది వచించినాఁడ నీవు రణములో
నాపేరు దలఁపు నరునిధ్వ,జోపరి వసియించి నీబలోద్ధతిఁ జూతున్. 102

తే. కార్యసిద్ధి ఘటిల్లెడుఁ గదలు మింక, నిదియె చెంగల్వకొలనికై యేఁగు త్రోవ
యనుచు భీమునిఁ గౌఁగిట నాదరించి, యంతరితుఁడయ్యె నంతలోననిలసుతుఁడు.

క. కాంతేయుండును శ్రీహను,మంతునిపరిరంభణమున మహితబలశ్రీ
మంతుఁ డయి యక్షరాక్షస, సంతానము గెలిచి తెచ్చె సౌగంధికముల్. 104

తే. అని వచించి వసిష్ఠుఁ డిట్లనియె మఱియు
విను శతానంద! యిఁక నొక్కవింత గలదు
రామకింకరుకరుణమై భీమసేనుఁ
డింపు చెందినయది యది యెట్టు లనిన. 105

భీముఁడు పురుషమృగము దోడ్తెచ్చుట.

ఉ. శిష్టనుతుండు పాండుసుతశేఖరుఁ డిష్టసుహృద్విసృష్టతో
త్కృష్టతరాఘనిష్కృతి వహింపఁదలంచి విశిష్టమౌనిని
ర్దిష్టవిధాశ్వమేధ మొనరింప బహుద్విజభోజనాత్యయో
చ్ఛిష్టసమష్టిసృష్టి గన శ్రీహరిఁ గన్గొని ధర్మజుం డనున్. 106

మ. సతతబ్రాహ్మణభోజనక్రియలఁ గృష్ణా! యాగశాలాంతర
క్షితిసమ్మర్దము గ్రమ్మి శుద్ధిఁ బెడఁబాసెఁ నిత్యసంశుద్ధిగాఁ
గ్రతువుల్ సాంగముగా ఘటింపు త్రిజగత్కల్యాణసంధావిధో
న్నతచాతుర్యుఁడ వీవ కావె? యన శ్రీనారాయణస్వామియున్. 107

సీ. పురుషభావము మృగస్ఫురణ యేజంతువు నెమ్మేన నైక్యమై నివ్వటిల్లు
నేవన్యసత్వంబు నిచ్చఁ ద్రివారంబు పఠియింప దుస్వప్నభయములడగు
నేమృగోత్తమ మున్న యెడ నెంతయంబైనఁ బరమపవిత్రమై పరిఢవిల్లు
నసమానశౌర్యధైర్యప్రతాపనిరూఢి నేజీప మధిక మై తేజరిల్లు

తే. యక్షరాక్షససిద్ధవిద్యాధరాహి,పతులసుకృతసపర్య లేప్రాణిఁ గాంచు
నట్టిపురుషమృగాభిఖ్య నలరుమృగము, వెలయు నిష్పురుషగ్రావవిపినసీమ. 108

క. ఆపురుషమృగేంద్రముఁ దే,నోపును మనభీముఁ డని వృకోదరుఁ గని నీ
వీపని సేయఁగలావు ద,యాపరుఁ డగునాంజనేయుననుజుఁడ వగుటన్. 109

ఆ. ఆంజనేయుఁ డేయుపాయంబు వచియించె, నాక్రమమునఁ జని మహామృగంబుఁ
దెమ్ము పొమ్ము నాయుధిష్ఠిరాచ్యుతుల వీ,డ్కొ-ని బకాసురాంతకుండు నేగి. 110

క. అతిభక్తి నాంజనేయుని, స్తుతిచేయఁ బ్రసన్నుఁ డైనచోఁ బురుషమృగే
ప్సితవార్త దెలిపి యది యే,గతి లోనగు ననుచు వేఁడఁగా నతఁ డనియెన్. 111

క. సుర లైనఁ జేర వెఱతురు, పురుషమృగాటవికి నిన్నుఁ బురుషోత్తము లం
పిరి గనుక శంక మానితి, స్థిర మైనయుపాయ మొకటి చెప్పెద నీకున్. 112

మ. తనచెంతన్ వెఱి పింత లేక యశనిధ్వానోద్ధతిన్ గర్జ చే
సినవానిన్ వెనువెంట నంటి కినుకం బెండాడి గా కేఁగ ద
వ్వనసహ్యం బది వెంబడిం బడ బలవ్యాపార మేపార నె
వ్వనికిం గూడదు వేగ నేఁగ నిలఁగా వారింపఁగా నొంపఁగాన్. 113

సీ. కాన ఁ బ్రాణభయంబు గావింపక మృగంబు నీవెంట వచ్చుట కెఱుకసేతు
నట కేఁగి గర్జింపు మది వెఱ నంటిన బడలిక లేకనంతదడవు నడవు
మఱికొంతచేరువ కరుదేర నే నిప్ప డిచ్చెరోమంబు లేడింటిలోన
నొకటి ముందర వైవ నొదవులింగము గన్నఁ బూజ సేయకరాదు పురుషమృగము
తే. పూజసేయుచు నందున్న భూరిశక్తి, నెంతదవ్వైన నీ వేగ మింతలోన
జాడఁ బట్టుక యేతేర దోడుతోడ, నిటుల యెలయించి కొనిపొమ్ము స్థిపురికి.124

క. అని పలికి సప్తరోమము, లనిలజునకు హనుమ యెసఁగ నతివినయముతోఁ
గొని మ్రొక్కి యతని వీడ్కొని, చనసాగెన్ భీముఁ డుగ్రశైలాటవులన్. 115

వ. చని చని తనచెంగట నుత్తుంగవిస్ఫులింగచ్ఛటాభీలకీలాజాలసమారాధితదిగంబరా
డంబర విజృంభిత దవానలదందహ్యమాన సమీపధరావిరాజితధరాధరసుందరకందర
ప్రదేశప్రజాతవేణుసంభూత సంవేష్టితానర్గళగరళజ్వాలికామాలికా సమాకుల
కాకోదరానీకానేకఫణాగణపన్నగనిస్ఫుటస్ఫుటారావభయావహంబును, మహానీల
సంకాశశరీరసంరంభగంభీరకుంభీంద్రసంభృతమదాంభశ్శుంభత్కుంభస్థలవిలంఘన
విదారణావసరనిజారవాకర్ణనసముదీర్ణవేగసమాగతశరభసంభూత సముత్సాహదోహ
లసముజ్జృంభితకుంభివిశ్వంభరావతీర్ణహర్యక్షపీడాక్షయ్యవక్షుభ్యద్భద్రప్రకాండంబు
ను, నిజలతావాసపరిసరధరాంకురితఘాసగ్రసనవ్యసనాపేక్షాతిహరణహరిణనికరగళ
గ్రహణజాగ్రద్ధరాగ్రహసమగ్రశీఘ్రవ్యాఘ్రసముత్కరోత్కటఘుటఘుటధ్వని
ధ్వంసితవిశారంగరంగత్సారంగపుంగవశ్రవణాంతరంగంబును, దుర్ధర్షతరామర్షవ
శావేశిత సైరిభసంఘసంఘవర్షణావసరోత్థిప్తమాంసమాంసలజిహ్మృక్షాగచ్ఛత్సమస్త
కంకగృధ్రకాకాదివిహంగమపరస్పరసంగ్రామసంఘటిత నిర్ఘోషభీషణంబును, దివా
కరకిరణపాళికాపిపీలికా ప్రవేశ దుర్లభనిరంతరదురంతధ్వాంతనిశాంత రసారుహా

లతాతానచ్ఛాయావితానంబును, త్రిభువనాక్రమవిక్రమక్రమప్రదక్షిణోపక్రమ
సల్లలితవచఃపల్లవోష్ఠీవల్లభ ప్రభవభల్లూకతల్లజసుల్లాసోత్ఫుల్ల లీలావహమఖలిలిఖా
క్షీణసహస్రాక్షశతారధారాకఠోరతరనఖరశిఖాదార్యమాణపరివృత్తనిర్లోకవల్మీకముఖ
వికీర్యమాణధగద్ధగన్మణిగణ స్ఫుటస్ఫుటాహిచ్ఛటాలాతశంకాపాయమానభద్రదం
తావళవికాకరిహికాకాశ్రవణమాత్రాతిగాత్రవేపథుకళత్రత్రాసనివర్తనోపేతకిరాత
కరాఘాతధరాతలనిదారణదారుణజ్యారవాకీర్ణనోదీర్ణరోమకషాయితాక్షమస్తకస్థల
పతద్ధస్తవిహస్తావస్తానీక్షణానవలోకితజనధావకలితనికుంజకుంజమూర్ధోద్భూతనపరిగళ
దభ్లాచ్ఛభల్లప్రతానేతస్తస్సమీపాఘూరంబును, సకలక్షోణిపాటచ్చరహాటకాక్ష
రక్షిక కులాధ్యక్ష శిక్షాదక్షాధ్వర క్రోడచూడారతోన్నపరిపతత్పీహర్షదివిజర్షభ
వర్షితకుసుమవర్ష సంసూచకవరవరాహకరాళదంష్ట్రాంకూరవిదార్యమాణవేణు నిర్ముక్త
ముక్తాఫలోత్కరకుండలిరాజాండమనీషాఖండనోద్దండశిఖండిప్రకాండమండలక్రీం
కారసంకులితంబును నగునొక్కకాఱడవిం గాంచి దటియం జొచ్చియచ్చట.116

మ. ప్రళయాబ్ధాశనిపాతశబ్ద మచటన్ బ్రత్యక్ష మానట్లు గ
ర్జిలఁ దద్ఘోష మొకింత వీనులఁ బడన్ శీఘ్రంబునన్ లేచి క
న్గొలుకుల్ నిప్పుల గుప్పతింపఁ ద్రిజగత్క్షోభంబుగా నార్చి నా
నెలవందెవ్వఁడొ క్రందు చేసె నని నిర్ణిద్రప్రచారోద్ధతిన్. 117

క. నడతెంచి వడముడిసి గని, చిడిముడిపడి నున్నఁ బరికహసించెన వోకే!
వొడ లెఱుఁగక నాదృష్టిం, బడి తేటువోయె దని వెంటఁ బడి వడి రాఁగన్.118

క. హనుమత్కటాక్షవీక్షా,ఖని యగుటను దమపవిష్టగతి మారుతియున్
దనజవముఁగొల్దిఁ బరువునఁ, జనుదేరఁగ నదియుఁ బొదువ శ్రమ మెఱ నొదవన్.

క. వెకలితనంబున నీఁక జనఁ, దికమకగొనుఁ గార్య మనుచు దృఢనిశ్చయుఁ డై
బకవైరిమెకముమొగమున, నొకరోమము వైచి చనుటయును నంతటిలోన్. 120

సీ. వెలుఁగొండె నచ్చోట విశ్వజన్మక్రియాశిష్టమాయాస్ఫూర్తి లింగమూర్తి
యమరె నాముందరఁ గమలకైరవముఖశ్రీకరంబు సకోరుహాకరంబు
చెలఁగె నయ్యెడ హైమశిఖరాగ్రచుంబితగోపురంబులు రత్నగోపురములు
కనుపట్టెనచ్చుట్టు ఘనసూనసంతానపరిమళంబుల పేట విరులతోఁట

తే. యీశ యొకకోమలమె యొనర్చె నభవసృష్టి, వినుతి గాంచినహనుమ కేవేల్పులీడు!
చూడుఁ డా యని జేజేలు జోడుగూడి,యాడికొన నాడ మగమెకంబభవుఁగాంచి,

మ. అతిభక్తిం దొర మాని యొం హర హరా! య న్నైగమోక్తి నమ
స్కృతి గావించి సరంబులో మునిగి మేల్ కెందామరల్ కల్వలుల్
జతగాఁ జెంగటితోఁటలో వివిధపుష్పవ్రాతముం దెచ్చి వి
స్మృతనిష్ఠ శివపూజ చేసి పిదపన్ రెట్టించుక్రోధంబునన్. 122

క. నానెలవు మాన్పి తెచ్చిన, హీనాత్మకుఁ డెంతదూర మిటు కేఁగెడినో
నేనుం జూచెద నని చల, మాని కిలార్చుచును వెంట నరుదేరంగన్. 123

ఉ. చేరువ యైన నెప్పటివిశేషముఁ జూపుచు లోను గాకయే
మారుతి పోవఁబోవఁ బలుమాటును వెంబడి నంటి యంటి వే
సారినదై మృగంబు పురి చయ్యనఁ జొచ్చె నతండు తద్గృహ
ద్వారము దూఱి పోవఁగఁ బదం బొడియంబడె నందుపాటుగన్. 124

క. మృగ మిట్టులు దగ దొట్టిన, జగజట్టిం బట్టి తివియసాగిన నది యె
ల్లఁ గనుంగొని హరిఁ దోకొని, సుగుణాఢ్యుఁడు వచ్చి ధర్మసూనుఁడు పలికెన్.

క. పరుగెత్తి భయముతో మా, శరణము సతతంబు దనకు శరణం బనుచున్
శిర మిటుగాఁ ద్రిల్లినసో, దరునిం గఱకటే యొనర్పఁదగునే? సీకున్. 126

ఉ. శిష్టమృగంబ వీవె యిటు సేసిన నే మనువార మన్న సం
తుష్టి వహించె సీసుకృతదోహళబుద్ధికి నామనంబు నీ
యిష్టము దెల్పు మన్నను మృగేశ్వర! నామఖ మైనయంతకున్
స్పృష్టి దొలంగ నీయెఱ వసింపఁగ దే యన నుండె నయ్యెడన్. 127

ఉ. అంతజవంబు నంతధృతి యంతబలోన్నతి యంజనాసుతా
త్యంతకటాక్షవీక్షనెకదా మరుదాత్మజుఁ డొంది భక్తి న
శ్శాంతక! యాంజనేయ! యసినంత మహామృగభీతి మానఁగా
వింతయె యమ్మహామహునివెండ్రుకలన్ మృగభీతి మానుటల్. 128

క. సామీరియట్టియబ్భ, సామర్థ్యము లెవ్వరికిని జగముల లేవే
యామేటిరోమమునఁ గల, సామర్థ్యము గలదె? యమరసంఘంబులకున్. 129

క. మచ్చిక మును రామునఁడు వా, క్రుచ్చినగతి నతఁడు కింపురుషవర్షమునో
నిచ్చలు హెచ్చుట విను మని, యచ్చతురుఁ డరుంధతీశుఁ డనియెన్ మరలన్.

సీ. గళితార్కదివ్యమంగళవిగ్రహమె కాని వేఱుక వేఱొండు చూడబోవ
రక్షోపహారి ప్రదక్షిణంబుల గాని తివిరి యొండొకచోటఁ దిరుగఁబోరు
లంకాపురోద్భేదిసంకీర్తనలె కాని బాళిఁ దక్కినవానిఁ బాడఁబోరు
గంధవాహకుమారుకైంకర్యములె కాని చిక్కినకార్యముల్ సేయఁబోరు

తే. మిత్రహితపుత్రమిత్రసంస్తోత్రపాత్ర, చిత్రచారిత్రములె కాని శ్రోత్రయుగళి
మైత్రిఁ జొనుపరు పరకథాసూత్రములను, గింపురుషవర్ణనుల వర్ణింపఁదరమె. 131

శా. ఆరామాధిపదాసభాసురదయాప్రాంచత్కటాక్షామృతా
పారప్రాప్తిఁ దదీయనిర్మలకథాసంపూర్తి ధన్యాత్ము లై
యారోగ్యంబులు భాగ్యముల్ గలిగి దీర్ఘాయుఃస్సమన్వీతు లై
దారల్ దారు సుఖింతు రెంతయు సిరిల్ దద్భోగభూమిల్ జనుల్. 132

క. ఆభోగభూమి సంతత, మాభోగసువర్ణకదళికారామమునల్
శోభితకల్పద్రుధరి, త్రీభర్మమయాసనోపరిల్ హనుమ దగుల్. 133

సీ. సీతామనోనాథగీతంబు లొకవంక మొనసి గంధర్వులు వినికిసేయఁ
గౌసలేయగణేయగాథావిశేషంబు లొకచాయ మునివర్యు లుగ్గడింప
లక్ష్మణాగ్రజపరోల్లాసలాస్యవిలాసగతుల నచ్చర లొక్కకడ నటింప
దశరథోర్వీశనందనహృద్యగద్యపద్యము లొక్కచోఁ జారణాళి చదువ

తే. యక్ష కిన్నర సిద్ధ విద్యాధ రాహి
గరుడ భాస్వరతుషితాదిగణము లొక్క
చక్కి మిక్కిలి నయ మెక్కి మ్రొక్కి కొలువఁ
బెద్దకొలు వుండు హనుమత్కపిప్రభుండు. 134

మ. బలభిద్వహ్నియమాసురాబ్ధిపమరుత్కోలస్త్యముఖ్యామరుల్
లలనాసంగతి నేఁగుదెంచి తను సంలక్షించి యొక్కొక్కవే
ళలఁ బూజింపఁగ భావిపద్మభవలీలల్ నేడె కల్పింపఁగాఁ
జెలఁగుం దుంబురునారదాదు లలరం జేయంగ వీణాదులల్. 135

సీ. అటు మొన్న శశిరేఖ ఘటియించినటులుండ వలెనుమీ యభినయంబు లనురంభ
చెలఁగి కర్పూరవాసిని నిన్న రక్తిచూపినత్రాణవీణ గన్పించు హేమ
యూర్వశి మొన్నమా పూనినగతి వన్నె కెక్కుమీ జక్కిణి ద్రొక్కి తార
యల్లనాఁడు ఘృతాచి యనిన మెచ్చున మెచ్చమరి పాటపాడుమీ మంజుఘోష

తే. యితరదై వతసభలలో నిచ్చ వచ్చి
నటులు మురిసినగతి గాదు హనుమ సకల
కళల నెఱిజాణ యని యంద్రు చెలులఁ గూర్మి
నచ్చరలు వాయుసుతు గొల్వ వచ్చునపుడు. 136

మ. తళుకుంబంగరు చెక్కుజేరలకుఁ బత్రంబుల్ మెడం దోఁచుకొ
న్నెలకుం గందపునిండుపూఁత మలుఁగొందెం జొక్కపున్నోవికెం

ఫులు మాటంగనుపాయ మేమి యిటులం బోవ భయం బయ్యెడిన్
బొలతీ! వాయుజునేవ కంచు నొకవేల్పుంగొమ్మలోఁ జింతిలున్. 137

చ. పరమవిరక్తిశాలి మనపాటలరక్తి వహించె నట్లసం
హరుఁడు ప్రియంబు పూని మనయాటల నేత్రసుఖంబుఁ జెందెన
చ్చెరు వని యెంచనేల రఘుశేఖరువర్ణన లౌట వేడుకం
బరగు నటంచు వచ్చి భయభక్తులఁ గొల్వ ఘటింతు రచ్చరల్. 138

మ. పదముల్ దొట్రిల రానిదివ్యుఁడు నుతింపం బూని యెంతేని గ
ద్గదికం దాల్పనివేల్పు మ్రొక్కుచు వడంకం బోనిగీర్వాణుఁడున్
గదియన్ వచ్చి విచేష్టఁ బొందనిదివౌకశ్శ్రేష్ఠుఁడున్ జూడఁగా
నొదవం డయ్యెడ భక్తి సాధ్వససమాయోగప్రభావంబునన్. 139

ఉ. వారనిభక్తి సీభరతవర్షమునందుఁ ద్రివర్గకాంక్ష న
క్షౌని భజించుపుణ్యులు హితార్థము లిక్కడఁ గాంచరేని దు
ర్వారవిభూతిఁ గింపురుషవర్షమునం జనియించి తృప్తులై
చేరుదు రవ్యయాస్పదము సిద్ధము గౌతమవంశవర్ధనా 140

సీ. తుంబురునారదాదు లగుగాయకులకుఁ దాను బెట్టినభిక్ష గానవిద్య
తనతర్కనాగమంబున సహస్రాంశంబు నందనేర్వరులు రంభాదిసతులు
తనమహామహిమాబ్ధిఁ గనలేమి నణుమాత్ర మెఱిఁగినవారు దేవేంద్రముఖులు
తనవాక్యములు వహించినజ్ఞానలేశంబువలన ముక్తులు మానివర్య లెల్ల
తే. నని జగత్త్రయి పొగడ మీటగదయాస,రస్వతీశు భవిష్యత్సరస్వతీశు
గగనమణికోటిసంకాశుఁ గపికులేశు, ననిశము భజించువారు కృతార్థు లనఘ; 141

క. ఈసామీచరిత్రం, బేసుజనుఁడు చదువుకొన్న హితమతి విన్నన్
వ్రాసిన మఱి వ్రాయించిన, నాసాత్వికుఁ డిహపరంబులందు సుఖి యగున్. 142

తే. అని సకలభూతజాతదయాగరిష్ఠుఁ,డగువసిష్ఠమునిశ్రేష్ఠుఁడాత్మనిష్ఠుఁ
డానతిచ్చినహనుమన్మహత్త్వ మెల్ల, విని శతానందుఁ డానందమునఁజెలంగె. 143

ఆశ్వాసాంతము.

మ. భవనాళీకశశాంక శాంకరధనుర్ధ్రప్రస్ఫీత కద్రూవధూ
భవనాశాండజరాజరాజసమత్తప్రచ్ఛన్నభీమన్మనో
భవనాత్యుజ్జ్వలభావ భావజశతప్రత్యగ్ర సౌందర్యవై
భవ నాసత్యసమాన మానవకులాబ్జాతాటవీభాస్కరా! 144

క. రజతామృతకర సితసీ,రజతారా హీర కలశరత్నాకరవా
రజతార్క్ష్య బలద్విషదవ, రజతాద్రిశచరణభవ ఝురస్ఫురితయశా. 145

ఉత్సాహ—

దారుణప్రయోగబాణధారణానివారణా!
వారణాభియాతిశౌర్యవైభవాతికారణా!
కారణాత్మచిన్మనోలగత్తమోనికారణా!
కారణాతిదూరదైత్యగర్వహృన్మహారణా! 146

గద్యము.—

ఇది శ్రీమదంజనాతనయదయారసలసత్కటాక్షవీక్షామహత్వసంప్రాప్తకవిత్వవిద్యావధానసగుణనిర్గుణధ్యానవాసనానిధానమానసబిసపుష్పపుష్పగిర్యప్పనార్యకుమార సమాశ్రితబుధాచారగురుజనవిధేయ తిమ్మనానామధేయప్రణీతం బయిన సమీరకుమార విజయం బనుమహాప్రబంధంబునందు అర్జునశరసేతుభంగంబును, భీమునకు వరం బొసంగుటయు, బురుషమృగాగమనంబును, గింపురుషవర్షవర్ణనంబును నన్నదిసర్వం బును సప్తమాశ్వాసము.

సమాప్తము.

చెన్నపురి : 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము — 1929.

ఆంధ్రగ్రంథములు.

		ప్రతి 1-కి రూ.	అ.
అచ్చతెనుఁగురామాయణము, శుద్ధప్రతి	...	1	4
అధ్యాత్మరామాయణము, పద్యము, క్రొత్తకూర్పు	...	1	8
అనంతునిచందము, ఛందోదర్పణము	...	0	14
అనిరుద్ధచరిత్రము	...	0	8
అప్పకవీయము, విపులమైనవిమర్శతో చక్కగముద్రితము	...	2	8
అంబరీషోపాఖ్యానము, సటీక	...	0	4
ఆంజనేయదండకము, హనుమద్దండకము	...	0	2
ఆంధ్రభాగవతము, చక్కనిప్రతి	...	5	8
డిటో అత్యుత్తమప్రతి 2 సంపుటములు	...	7	8
ఆంధ్రభారతము, 7 సంపుటములప్రతి	...	14	0
డిటో 3 సంపుటములప్రతి	...	13	0
ఆది, సభాపర్వములు గలసంపుటము	...	2	0
ఆరణ్యపర్వము ,,	...	2	0
విరాటోద్యోగపర్వములు ,,	...	2	0
భీష్మద్రోణపర్వములు ,,	...	2	0
కర్ణశల్యసౌప్తిక స్త్రీపర్వములు,,	...	2	0
శాంతిపర్వము ,,	...	2	0
ఆనుశాసనిక, ఆశ్వమేధ, ఆశ్రమవాస, మూసల, మహాప్రస్థానిక, స్వర్గారోహణపర్వములు	...	2	0
ఆంధ్రభారతవిమర్శనము	...	0	8
ఆదిపర్వము, పెద్దచ్చు, చిన్నసైజు	...	1	8
ఆనందరంగరాట్ఛందము	...	1	8
ఆంధ్రశ్రీమద్రామాయణము, కావ్యతీర్థ జనమంచి, శేషాద్రిశర్మ కృతము, 3 సంపుటములు	...	12	0
డిటో 7 సంపుటములు	...	14	0
ఆంధ్రభాషాభూషణము	...	0	2
ఆంధ్రభాషార్ణవము	...	0	12
ఆంధ్రనామసంగ్రహము, శేషము, సాంబనిఘంటువు	...	0	12
డిటో కాలికోబైండు	...	1	0
ఆంధ్రచంద్రాలోకము, సటీక	...	0	8
ఉత్తరరామాయణము, మేలుప్రతి, చక్కనికూర్పు, కాలికోబైండు		2	0
ఉత్తరహరివంశము	...	1	8
కవికర్ణరసాయనము	...	1	8
కళాపూర్ణోదయము	...	2	4

		ప్రతి 1కి రూ. అ
కాశీఖండము, క్రొత్తకూర్పు	...	1 8
కుచేలోపాఖ్యానము, సటీక, (భాగవతము)	...	0 4
డిటో గట్టుప్రభువుకృతము	...	0 6
కృష్ణరాయవిజయము	...	0 8
గజేంద్రమోక్షము, సటీక, కాలికోబైండు	...	0 8
గోపీనాథరామాయణము, 2 సంపుటములు	...	7 8
చాటుపద్యమణిమంజరి, ప్రథమభాగము	...	1 4
డిటో రెండవభాగము, మేలుప్రతి	...	1 10
చెన్నబసవపురాణము	...	1 2
జైమినిభారతము	...	1 0
తెనుఁగుసమస్యలు	...	0 2
దశావతారచరిత్ర, నూతనముద్రితము	...	2 0
దసరాపద్యములు	...	0 1
నరసభూపాలీయము, అట్టబైండు	...	0 10
నలోపాఖ్యానము, సటీక	...	0 6
నలచరిత్ర, ద్విపద	...	0 14
నిర్వచనోత్తరరామాయణము	...	1 0
నిరంకుశోపాఖ్యానము	...	0 6
నీతిపద్యసంగ్రహము, సటిప్పణము	...	0 4
నీలాసుందరీపరిణయము	...	0 4
నృసింహపురాణము	...	1 0
పంచతంత్రము, నారాయణకవిది	...	0 12
డిటో వేంకటనాథరాజకవికృతము	...	1 8
దశకుమారచరిత్రము, పద్యకావ్యము, కేతనకవికృతము	...	1 4
ప్రభావతీప్రద్యుమ్నము, క్రొత్తకూర్పు	...	0 10
పారిజాతాపహరణము, చిన్నసైజు	...	0 8
బ్రహ్మోత్తరఖండము	...	1 0
భాస్కరరామాయణము	...	4 0
భోగినీదండకము	...	0 1
భోజరాజీయము, అనంతామాత్యకృతము	...	1 2
మనుచరిత్ర, సటీక, వావిళ్ల. రామస్వామిశాస్త్రిగారివ్యాఖ్యానముతో చిన్నసైజున మేలుకాగితములమీఁద స్ఫుటమైన అక్షరములలో చక్కగముద్రితము	...	12 0
మార్కండేయపురాణము, మారనకృతము	...	1 12
మొల్లరామాయణము, చిన్నసైజు	...	0 10

V.R. MEMORIAL LIBRARY
V.R. NARLA
D.P.R.
Acc. No.

		ప్రతి 1-కి రూ.	అ.
రత్నపరీక్ష, సాంధ్రకావ్యము	...	0	3
రసికజనమనోభిరామము	...	0	12
రంగనాథరామాయణము, ద్విపద	...	3	8
రంగరాయచరిత్రము	...	0	8
రాఘవపాండవీయము, సటీక	...	2	4
రాజయోగసారము, ద్విపద	...	0	4
రాజశేఖరవిలాసము	...	0	8
రామరాజీయము, చక్కనిప్రతి	...	0	12
రామాభ్యుదయము	...	1	4
రుక్మిణీకల్యాణము, సటీక, చక్కనిప్రతి	...	0	8
రుక్మిణీపరిణయము, శుద్ధప్రతి	...	0	8
రుక్మాంగదచరిత్ర, ఏకాదశీమాహాత్మ్యము	...	0	10
లంకావిజయము, (రావణదమ్మీయము), సటీక, పిండిప్రోలు లక్ష్మణకవికృతము	...	1	4
వసుచరిత్ర, సటీక, అనేకనూతనాంశములుగల చక్కని క్రొత్తకూర్పు		4	0
వసుచరిత్రవిమర్శనము, శ్రీచినసీతారామస్వామి శాస్త్రికృతము, అత్యద్భుతములగు క్రొత్తవిషయము లనేకము లిందుగలవు.		1	0
వసిష్ఠజనకసంవాదము	...	0	4
విక్రమార్కచరిత్ర, జక్కనకవిప్రణీతము	...	1	8
విజయవిలాసము, చేమకూర వేంకటకవికృతము	...	0	8
విదురనీతి, సటీక, ఆంధ్రభారతములోనిది	...	0	5
వీరభద్రవిజయము, బమ్మెర పోతరాజకృతము	...	0	12
వేంకటాచలమాహాత్మ్యము, తరిగొండవేంకమ్మది	...	1	0
వేమనపద్యములు, చక్కనికూర్పు	...	0	6
డిటో బ్రౌనుదొరగారి ఇంగ్లీషుతో	...	1	4
డిటో 2700 పద్యములు, కాలికోబైండు	...	1	12
వేమనపద్యములు, 2700 పద్యములు, తాత్పర్యసహితము, ఇందుగ్రంథవిమర్శ, కవిజీవితము మొదలగునవి చేర్పఁబడినవి. చక్కని క్రొత్తకూర్పు	...	3	8
వైశ్యపురాణము	...	1	4
శత్రకంటరామాయణము, క్రొత్తకూర్పు	...	0	10
శకుంతలాపరిణయము, కృష్ణకవికృతము	...	0	12
శశిరేఖాపరిణయము, అప్పప్పకవికృతము	...	0	16
శివలీలావిలాసము, కూచిమంచి తిమ్మకవిప్రణీతము	...	0	2
శృంగారవైషధము, శ్రీనాథకవిది, క్రొత్తకూర్పు	...	1	0

MEMORIAL LIBRARY

		ప్రతి 1-కి రూ. అ.
శృంగారశాకుంతలము, పినవీరభద్రకవిది	...	0 12
సహస్రకంఠరామాయణము	...	0 12
సప్తమస్కంధము, సాధారణప్రతి, (భాగవతము)	...	0 6
సారంగధరచరిత్రము, చేమకూర వేంకటకవికృతము	...	0 8
సానందోపాఖ్యానము, శ్రీ శివరామకవివిరచితము	...	1 0
సీతారామాంజనేయసంవాదము, సటీక, అనేక నూతనాంశములు చేర్చి చిన్నసైజునముద్రించినారము. టీక, వివరణము మిక్కిలి విపులము. ఈవఱకుప్రకటితమైన ప్రతులకన్న బాగుగనున్నది, సాధారణప్రతి	...	2 0
డిటో మేలుకాకితములు. గిల్టుపేరు, కాలికోబైండు	...	3 8
సులక్షణసారము, సటీక	...	0 8
హరవిలాసము, శ్రీనాథకవి	...	0 12
హరివంశము, క్రొత్తకూర్పు	...	3 0
హరిశ్చంద్రోపాఖ్యానము, శంకరకవిప్రణీతము	...	0 12
భక్తిరసశతకసంపుటము, మొదటి సంపుటము	...	2 0
,, రెండవ సంపుటము	...	2 0
నీతిశతకసంపుటము	...	2 0
ఆంధ్రనాయకశతకము	...	0 4
ఉద్దండరాయశతకము	...	0 2
ఒంటిమిట్టరఘువీరశతకము	...	0 2
కలువాయిశతకము, సటీక	...	0 4
కాళహస్తిశతకము	...	0 2
కాళహస్తీశ్వరశతకము, ధూర్జటికవిది	...	0 2
,, శ్రీనాగభూడి కుప్పస్వామయ్యగారిది	...	0 4
కామేశ్వరీశతకము	...	0 2
కుమారీశతకము, సటీక	...	0 3
కుక్కుటేశ్వరశతకము	...	0 3
కృష్ణశతకము	...	0 2
గొట్టుముక్కలరాజగోపాలశతకము	...	0 2
చంద్రశేఖరశతకము	...	0 2
చాణక్యశతకము	...	0 2
చిత్తబోధశతకము, సటీక	...	0 3
చెన్నమల్లుసీసములు	...	0 2
జగన్నాయకశతకము	...	0 2
జానకీవరశతకము	...	0 2

		ప్రతి 1-కి రూ. అ.
జ్ఞానప్రసూనాంబికాశతకము	...	0 2
దాశరథిశతకము, సటీక	...	0 4
దేవకీనందనశతకము	...	0 2
నారాయణశతకము	...	0 2
నృసింహశతకము	...	0 3
పార్థసారథిశతకము, పానకాలరాయవిరచితము	...	0 3
ప్రసన్నరాఘవశతకము	...	0 3
భక్తచింతామణిశతకము	...	0 2
భద్రాద్రిరామశతకము	...	0 2
భాస్కరశతకము, సటీక	...	0 2
మహిజామనోహరశతకము	...	0 4
మహిషాసురమర్దనశతకము	...	0 2
మాతృశతకము	...	0 1
మాధవశతకము	...	0 2
మానసబోధశతకము, సటీక	...	0 3
మారుతిశతకము	...	0 2
ముకుందశతకము	...	0 2
రఘువీరశతకము	...	0 2
రఘుతిలకశతకము	...	0 2
రమానాయకశతకము	...	0 2
రంగేశశతకము	...	0 4
రమాధీశ్వరశతకము	...	0 2
రాజగోపాలశతకము	...	0 4
రాజశేఖరశతకము	...	0 2
రామశతకము, జయంతి కామేశంపంతులు	...	0 2
రామలింగేశశతకము	..	0 3
రామతారకశతకము	...	0 4
రామప్రభుశతకము	...	0 2
రామరాఘవశతకము	...	0 2
రామరామశతకము	...	0 2
రుక్మిణీపతిశతకము	...	0 2
రేఫాల రాజలింగశతకము	...	0 2

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండు సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

224

BCI

A10A104B112

భక్తిరసశతకసంపుటము—౧

భక్తిరసశతక మొదటిసంపుటములో భక్తిరసోద్బోధకములగు ఈక్రింది శతకములను చేర్చి ముద్రింపించితిమి. శతకములన్నియు నిర్దుష్టముగ మనోహరముగ ముద్రింపఁబడి విపులములగు పీఠికలతో నలరారుచున్నవి. 1 వృషాధిపశతకము, 2 చెన్నమల్లుసీసములు, 3 సర్వేశ్వర, 4 ఒంటిమిట్టి రఘువీర, 5 దేవకీనందన, 6 నారాయణ, 7 దాశరథి, 8 సింహాద్రినారసింహ, 9 కృష్ణ, 10 మాతృ, 11 ఉన్నవరాజగోపాల, 12 మానసబోధ, 13 చిత్తబోధ, 14 ఆంధ్రనాయక, 15 ప్రసన్నరాఘవ, 16 రామతారక, 17 రామరాఘవ, 18 రామప్రభు, 19 భద్రాద్రిరామ, 20 మారుతి శతకములు గలవు.

వెల రూ. 2 0

భక్తికసశతకసంపుటము—౨

ఇందు 1 సూర్యనారాయణశతకము, 2 రామలింగ, 3 రఘుకులతిలక 4 మహిషాసురమర్దని, 5 ఉద్దండరాయ, 6 గొట్టుముక్కులరాజగోపాల, 7 రుక్మిణీపతి, 8 జ్ఞానప్రసూనాంబికా, 9 ముకుంద, 10 శి[illegible] 11 రఘూధీశ్వర, 12 భక్తచింతామణి, 13 సీతాపతి, 14 మహిజామనోహర, 15 పార్థసారథి, 16 రాజశేఖర, 17 రంగేశ్వర, 18 మాధవ, 19 కామేశ్వరీ, 20 విశ్వనాథశతకములు గలవు. వెల రూ. 2 0

భక్తికసశతకసంపుటము—౩

ఇందు 1 నారాయణశతకము (పోతనకవి), 2 కాళహస్తీశ్వర, 3 రమణీమనోహర, 4 భద్రాద్రిరామ, (వేదాంతము), 5 యాదగిరీంద్ర, 6 నృకేసరి, 7 నృసింహ, 8 భద్రాద్రి, 9 వసుదేవనందన, 10 వీరనారాయణ, 11 సదానందగౌరి, 12 శివ ముకుంద, 13 రామరామ, 14 సుపంగిమన్న, 15 శ్రీకృష్ణ, 16 లక్ష్మీ, 17 రంగశాయి, 18 కాళహస్తి, 19 ముకుందరాఘవ, 20 సర్వేశ్వరశతకములు గలవు.

రూ. 2 0

నీతిశతకసంపుటము—౧

ఇందు 1 సుమతిశతకము, 2 భాస్కర, 3 వేంకటేశ, 4 గువ్వలచెన్న, 5 చంద్రశేఖర, 6 వేమనపద్యములు, 7 శరభాంకలింగ, 8 కుమార, 9 కుమారీ 10 కోలంక శ్రీమదసగోపాల, 11 నీతి, 12 జగన్నాయక, 13 కుక్కుటేశ్వర. 14 రామలింగేశ, 15 నమశ్శివాయ, 16 బాలనీతి, 17 రామచంద్ర, 18 కృష్ణనీతి, 19 మానసీ, 20 రఘురామసుబోధయశతకములు గలవు.

వెల రూ. 2 0

ఈశతకసంపుటములు చిన్నసైజులో పెద్దయక్షరములతో ముద్రింపఁబడి ముద్దులు గులుకు చక్కని కాలికోబైండుతో నలరారుచున్నవి.

వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,
292, ఎస్ప్లనేడ్, చెన్నపురి. ఈ.

BC

ముసము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	AOUA104B112
పుస్తకం పేరు	సమీరకుమారవిజయము
తారీఖు	31 December 2025
ముందు అట్ట	YES
వెనుక అట్ట	YES
మొత్తం పేజీలు	255
పెద్ద సైజు పేజీలు	NIL
ఖాళీ పేజీలు	C.I BCI No
లేని పేజీలు	
తయారు చేసినది	P. Jayalakshmi
పేజీలు విడదీసినది	P Jayalakshmi Hadimat
స్కాన్ చేసినది	
పరీక్ష చేసినది	SARANYA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
వంపిణి	Good